UNIVERSAL
LIBRARY
OU_204269
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. 183 V46V Accession No. 14807

Author వేంకట పార్వతీశ్వర

Title వంగ విజయ. 1950

This book should be returned on or before the d. last marked below.

SMANIA UNIVEI.

వంగవిజేత

ఇది

రమేశచంద్ర దత్తు గారి వంగభాషలోని మూలగ్రంథమునకు

గావింపబడిన కర్ణాటక పరివర్తనము నుండి

వేంకట పార్వతీశ్వర కవులచే

నాంధ్రీకరింపబడినది.



ప బ్లిష ర్సు :

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు,

శ్రీ సత్య సా రా య ణ బుక్ డి పో

రా జ మం డ్రి.

1950

2-0-0

రైటు] [వెల

దండనాయకులు తమతమ మండలములయందలి భూములను తమకు లోఁబడియున్న కృషికుల కొసంగుచుండిరి. ఆదండనాయకులు నిజముగ వంగదేశాధీశ్వరునకు లోఁబడకుండుటయేకాక సమయము దొరకినప్పుడు తమ మండలమునకుఁ దామే ప్రభువులై స్వతంత్రపరిపాలనము చేయుచుండిరి.

పఠానుల ప్రభుత్వమునందు హిందూజమీందారులకు విశేషాధికారములును, ప్రభుత్వములును లభియించి యుండెను. పఠాను ప్రభువులలో నొక హిందూప్రభువుకూడ నుండెను. క్రీస్తుశకము పదుమూఁడువందల యెనుబదియైదు సంవత్సరమునందు గణేశరాజను నాతఁడు వంగదేశమున నేఁడు సంవత్సరములవఱకును తన ప్రభుత్వమును స్థాపించి నిరపాయముగ రాజ్యమును బరిపాలించి యుండెను. ఆతఁడు మొట్టమొదటఁ జున్న జమీందారుఁడై యున్నను, బాహుబలంబునను సాహసమునను వంగదేశసింహాసనము నవలీలగ సంపాదించెను. తరువాత నాతనికుమారుఁడు ముసల్మానుమతము నవలంబించి యాతఁడును నాతని వంశమువారును నలునదియేండ్లు పర్యంతమును వంగదేశమును పరిపాలించిరి.

మొగలాయీలు వంగదేశమును జయించినప్పుడు జమీందారులయొద్దనున్న సైన్యమంత స్వల్పముగానుండలేదు. ఎనిమిదిలక్షల కాల్బలమును, నిరువదిమూఁడువేలగుఱ్ఱపుదళమును, నాలుగువేలయుద్ధపుటేఁడలను నుండెను. ఆజమీందారులలోఁ జాలమంది కాయస్థులైయై యుండిరి. వారే యాదేశమునకుఁ బ్రభువులై యుండిరని చెప్పవచ్చును. దేశమునందలికృషికులును, ప్రజలనుసంపూర్ణముగవారియధీనమునందే యుండిరి. ప్రజలలోఁ బరస్పరాభియోగవ్యవహారాగికము లున్నయెడల వానినాజమీందారులుగాని, వారలకుఁ గార్యనిర్వాహకులగునుద్యోగులుగాని తీర్చుచుండిరి. చోరులు మొదలగుదుష్కర్మలనుబట్టి

వారే శిక్షించుచుండిరి. ప్రతిగ్రామమునందును వారే శాంతి నెల కొల్పి ప్రజలను కాపాడుచుండిరి. ప్రజలకందఱికును వారే తల్లిదండ్రులై యుండిరి. మొత్తముమీఁద జమీందారులే ప్రజలకుఁ బరిపాలన కర్తలును, విచారణకర్తలు నైయుండిరి. వారే ప్రజలకు రక్షకులును, రాజులు లైయుండిరి. ఈవిధముగాఁ బఠానులయధీనమునందున్న వంగదేశమున హిందువులపరిపాలనమే ప్రబలమైయుండెను.

క్రీస్తుశకము పదునేనువందల డెబ్బదిమూఁడవ సంవత్సరమునఁ బఠానుప్రభుం డగుదాయూదుఖానుఁడు వంగదేశసింహాసనమునధిష్ఠించెను. ఆమరుసటిసంవత్సరముననే యగ్బరుషహా దేశమునుజయింప నిశ్చయించి స్వయముగా వచ్చి పాట్నానగరమును స్వాధీనపఱచుకొని మనాయిమఖానును నచ్చట సేనానాయకునిగా నొనరించి మరల డిల్లీకిఁ బోయెను. మనాయిమఖానుఁ డచ్చట నామమాత్రదండనాయకుఁ డుగనే యుండెను. క్షత్రియచూడామణి యగుతోడరుమల్లుఁడు దాయూదుఖానని మాటిమాటికిఁ నోడించి తుట్టతుదకు కటకముకడ జరిగిన మహారణమున సంపూర్ణవిజయలాభమునందెను. అందువలన దాయూదుఖానుఁడు భయపడి పదునేనువందలయిరువదినాలుగవసంవత్సరమున వరగబీహారుదేశములను మొగలాయీలకు వదలివైచి "బరిస్సా" ప్రదేశమును మాత్రము తనయధీనమునం దుంచుకొనియెను ఈప్రకారము సంధిజరిగినతరువాత తోడరుమల్లుఁడు డిల్లీకి బయలుదేరిపోయెను ఇట్లుజరిగినతరువాత దాయూదుఖానుఁడు సమయము దొరకినదని యెంచి సంధిమాటయే మఱచి దేశమును మరల స్వాధీనపఱచుకొనియెను. పదునేనువందలడెబ్బదియాఱవసంవత్సరమున నగ్బరుషహా హుసన్‌కులీఖానుని సేనానాయకునిఁజేసెను. ఆతఁడు పేరునకు మాత్రము దండనాయకుఁడైయుండెనుగాని తోడరుమల్లుఁడే మరల స్వతంత్రముగ రెండసారి వంగదేశమునకు వచ్చి రాజమహలునొద్ద

మహారణముచేసి దాయాదుఖానును నోడించెను ఆఫ్ఘోరయుద్ధమునందు దాయాదుఖానుడు మరణించెను. అప్పుడు డిల్లీశ్వరుడగునగ్బరు హాసన్‌కులీఖానుని వంగబీహారుదేశములకు శాసనకర్తనుగా నియమించెను. తోడరుమల్లుడు తిరిగి డిల్లీకిఁ బోయెను. పదునేనువందలయెను బదియవసంవత్సరమునమరలవిద్రోహానలముప్రజ్వలించినది. జమీందారులుకూడ విద్రోహులై కల్లుకట్టి తిరుగఁబడిరి. అగ్బరుమహా విశేషబుద్ధిమంతుఁడగుసార్వభౌముఁడు మొట్టమొదట రెండుసారులు శత్రువులగుపఠానులను జయించినవీరుఁడు హిందూసేనానాయకుఁడే యగుటవలన హిందువులుకూడ నితరజాతివారు వంగదేశప్రతినిధులయినచో దేశీయులసాహాయ్యమునుతీసికొని రాజవిద్రోహులనుఁడఁగింపఁజాలరని యగ్బరు బాగుగ గ్రహించి పదునేనునందలయెనుబదియవసంవత్సరమున తోడరుమల్లు నచ్చటసేనానాయకునిగను శాసనకర్తగను నియమించి వంగదేశమునకుఁ బంపెను. నిర్భీకుఁడగునావీరపురుషుడు మూఁడవసారి వచ్చి వంగదేశమును జయించి బరిస్సావఁగబీహారుదేశములను పరిపాలించినరెండుసంవత్సరములలోను జరిగినచర్యల నవలంబించి యీగ్రంథము వ్రాయఁబడుచున్నది కావున నాసమయమునందు హిందువులకును ముసల్మానులకును, జమీందారులకును, ప్రజలకును, పఠానులకును, మొగలులకును గలపరస్పరసంబంధమునుఁగూర్చి ప్రప్రథమమున సంక్షేపముగఁ దెలుపవలసివచ్చినది.

ఒక దినమునఁ బ్రాతఃకాలమునం దొక బ్రహ్మచారి నదియామండలమునఁ ప్రవహించుచున్న యిచ్ఛామతీనదీతీరమునందున్నరుద్రపురమనుసౌకపల్లెటూరి కభిముఖుఁడై పోవుచుండెను. నలుదెసలను పచ్చనిపైరులతో నిండియున్నపొలములు దృగ్గోచరములగుచుండెను. ప్రభాతమందమారుతము చల్లగ వల్లనల్లన వీచుచు నాసస్యములపై నాడుచుండెను. మనోజ్ఞములై శ్యామలవర్ణసంశోభితంబులగునాసస్య

ములుకూడ మెల్లమెల్లగఁ జలియించుచు నాప్రభాతవాతములతోనా డుకొనుచున్నట్లుండెను. చాలదూరమువఱకువ్యాపించియున్న యాపొల ములకవ్వలఁ జేసీచాటుననొకటిరెండుపల్లెలున్నట్లు కానవచ్చుచుండె ను—ఇండ్లగపడుటలేదు. అందందు దట్టముగఁ బెరిగియున్న చెట్లగుం పులలోచనగోచరము లగుచుండెను. ఆకాశము నీలవర్ణమునుదాల్చి యుండెను. కలవిహంగములు గానముచేయుచుండెను. పల్లెనుండివేలు వడిన పైరులుకూడ మార్గమధ్యమున నత్యుత్సాహముతో గానము చేయుచుండిరి. ఆమార్గమధ్యమునఁ బోవుచున్న బ్రహ్మచారి మఱి యొకమార్గస్థునిఁ జూచి "రుద్రపుర మింకెంతదూర మున్నది?" అని యడిగెను.

మార—ఎంతయోదూరము లేదు. ఒక్కమైలున్నది. అదిగో! ఆయెదుటనున్న చెట్లగుంపు దాటినచో నూరగపడును.

ఆమార్గస్థునకు నలువదివత్సరముల వయసుండవచ్చును. జాతి యం దాతఁడు క్షత్త్రుఁడు అతఁడు బ్రహ్మచారికి నమస్కరించి "స్వామీ! మీరు రుద్రపురమునకుఁ బోయెదరా? నేనాయూరివాఁడనే మీతోఁగూడ నచ్చెదను. మీనామధేయ మేమి? మీ దేయూరు?" అని ప్రశ్నించెను.

బ్రహ్మ—నాపేరు శిఖండీవాహనుఁడు నేనిచ్చామతీనదీతీర మున నున్నమహేశ్వరమందిరమునుండి వచ్చుచుంటిని. నీపేరేమి?

మార్గ—నాపేరు నవీనదాసుఁడు. ఇక్కడ నాకుఁ గొంతపొల మున్నది. దానిని చూచుకొన పోవుచుంటిని.

శిఖం—ఈసంవత్సరమునఁ బైరులు, పంటలు నెట్లున్నవి?

నవీ—స్వామీ! ఇప్పుడు నాకు నలువదియేండ్లున్నవి. ఈయేఁ డుపండినంతపంట నేనెన్నఁడును చూచియుండలేదు. ఈసంవత్సర మునఁ బరమేశ్వరుని పరిపూర్ణకాల్యమునకు మేరయే లేదు.

ఇట్లు చెప్పి నవీనుఁడు కొంతసేపూరకయుండిమరల ''స్వామీ! మాజమీందారునికుమారునిసంగతియెట్లున్నదోవింటిరా?'' అనియెను

శిఖం—లేదు. ఎట్లున్నది?

నవీ—అతఁడొకమాదిరిపిచ్చి వానివాలె నైపోయెను. కారణమేమియో యెవ్వరికిని దెలియలేదు. అతని కారోగ్యముంగూర్పవలయునని తండ్రి మిగుల శ్రమపడుచున్నాఁడు కాని యంనువలన నేమియును లాభమగపడుట లేదు. మీరు చాలఁదెలిసినవారివాలె నగపడుచున్నారు. ఆతనిపిచ్చి కుదురుట కేమైన నుపాయము చేయఁగలరా?

శిఖం—శాస్త్రములయందు పిచ్చియనురోగముసంభవించుటకనేకకారణములు తెలుపఁబడియున్నవి. బంధువియోగమో భామాప్రణయమో—

నవీ—అట్టివేవియును కావు. రాజకుమారుఁ డెల్లప్పుడునేమేమో పరస్పరసంబంధము లేని మాటలాడుచుండును. ఆమాటలకు సమయము సందర్భము లేదు. తుది మొదలు లేదు చాలఁజదువ్పటచే మతిచెదరినదని యనుకొందును.

శిఖం—అతఁడు నిరంతరము నెట్టిమాట లాడుచుండునో చెప్పఁగలవా?

నవీ—అతఁ డొకసారి 'వైరినిర్యాతనమే పరమసుఖము' అనియు, నింకొకసారి 'సతీరత్నమే సర్వోత్తమరత్నము' అనియు. మతియొకపారి 'బంధుహత్య పరమపాతకము' అనియు, వేఱొకసారి 'ప్రజలకష్టములను చూచుచు సూరకుండుటకంటెఁ బ్రాణముల ద్యజియించుటయే మేలు' అనియుఁ బలుకుచుండునని నేను వినియుంటిని.

శిఖం—(చాలసేపాలోచించి) అతఁ డేదియో యతిదారుణం బగునొక పాపకృత్యము నాచరించి యుండును. మహాపాపము చేసినచో మనోవైకల్యము కలిగి తుదకుఁ బిచ్చియెత్తుటకూడఁ గలదు.

నవీ—ఆతఁ డెట్టిపాపకార్యమైన నెన్నఁడైన జేసియుండు నని నేను నమ్మఁజాలను.

అనిచెప్పి నవీనదాసుఁ డేవియో పూర్వవృత్తాంతమును జ్ఞప్తికి దెచ్చుకొనువానివలెఁ గొంతసేపూరకుండి పిమ్మట మరలఁ జెప్ప నారంభించెను 'స్వామీ! అతిసయంతఃకరణ మతిదుఃఖశీతలమైనది. అంతటిభూతదయాపరవశు డగునాతఁ డెట్టిపాపము చేయఁగలడు? ఇప్పటికి బ్రహ్మండువత్సరములకు ముందు నేనొకసారి మారాదిధాని యగునిచ్ఛాపురమునకుఁ బోయి యుంటిని. అప్పుడు నలుగ్గురు పేదబ్రాహ్మణులు తమదుఃఖమునన్ను చెప్పుఁజాలక చెలిసాలయందుంపఁ బడిరి. మారాడకుమారుని కప్పటి కెనిమిదేండ్లయిఁ డుండవచ్చును. అప్పుడాతఁ డెవ్వరు నెఱుఁగకుఁ డా గారాగారద్వారమునొద్దకువచ్చి తలుపులను ఎఱచి లోనికిఁ బోయి యొక్కొక్కబ్రాహ్మణునకు రెండేసిసూ పాయల నిచ్చెను. అప్పు డాబ్రాహ్మణులు తమపన్నులను చెల్లించి బంధవి ముక్తులై పరమానందమున నింట్లకుఁ బోయిరి.

శిఖం—తరువాత?

నవీ—మిమ్మల నందఱకు నాశ్చర్యము కలిగును. ఈ పేదబ్రాహ్మణు లకుఁ బన్ను చెల్లించుటకు ధనమెచ్చటనుండి వచ్చినది? ఎవ్వరిచ్చి యుందురు? అని సందేహించిరి. కాని యెవ్వరిని బోధపడలేదు. తుదకు బ్రాహ్మణులందఱును వారియిండ్లకుఁ బోయినతరువాత రాజపురుషులు మహాభయముతోఁ దండ్రియొద్దకుఁ బోయి తాను చేసినదంతయు నాతని కెఱిఁగించెను. తండ్రియగునాచేంద్రనాథుఁ డాసంగతి విని కుమారు నెత్తుకొని తొడలపైఁ గూర్చుండఁబెట్టుకొని ముద్దాడెను. ద్వారమునొద్ద నిలిచియున్న నేనప్పు డంతయుం జూచి పరమానందబాష్పముల విడిచితిని.

ఇట్లు సంభాషించుకొనుచు వారిరువురును చంద్రపురమునఁ బ్రవేశించిరి. ఆగ్రామమునకుఁ జుట్టును వివిధములవృక్షములు విశాల

శాఖాప్రకాండములచే మిన్నుముట్టి పెలుపలనున్నవారి కట నొక యూరున్నదని గ్రహియించుట కవకాశము లేకుండఁ జేయుచుండెను. తరుప్రతాంతరాళంబులమండి సూర్యకిరణంబులు వెలువడి క్రిందబడి యున్న జీర్ణపర్ణతరంగములమీఁదను, గ్రామమునకు; బోవుచున్న మార్గమునీఁదను ప్రసరించుచుండెను. తరుశాఖలపై వివిధంబులగు సుందరవిహంగములు గానముచేయుచుఁ తమతమహృదయోల్లాసము లను సూచించుచుండెను. అక్కడక్కడనున్న పుర సరోవరములయందున్న సరోజముఖకుసుమంబులు వికసించి పరిమళించుచు సరసౌందర్యముల సతిశయింపఁజేయుచుండెను. ఒక్కొక్కచోఁ దరుషండములయం దొకటి రెండుగుడిసెలు కానవచ్చుచుండెను. అందొకరిద్దఱుకృషికులు నిరాతంకముగఁ బొడుకొనుచు దారిపట్ల పొలములకుఁ బోవుచుండిరి. కృషి యువతులు జలప్రపూర్ణంబులగుమృణ్మయ పాత్రములను సంది ట నిరికించుకొని గ్రామవృత్తాంతములం గూర్చి సంభాషించుకొనుచు మెల్లమెల్లగ నిండ్లకుఁ జేరుకొనుచుండిరి.

శిఖం—"మహాశ్వేత" యను పేరుగలవిగతభర్తృకయగు నొక కాంత యీగ్రామమునందున్న దని వినియుంటిని. ఆమెయిల్లెక్కడ?

నవీ—ముందునకు నడవవలయును. నే నామెగృహమును చూపించెదను.

ఇరుప్రుటను కొంతదూర మరిగినతరువాతనవీనుఁడు మహాశ్వేత గృహమును నాబ్రహ్మచారికిఁ జూపించెను,

శిఖండివాహనుఁడు మహాశ్వేత యింటియతిథి యయ్యెను. ననీనదాసుఁడు బ్రహ్మచారికి నమస్కరించి యాతని పాదపరాగమును దనశిరంబునఁ దాల్చుకొని సెలవంది వెడలిపోయెను.

రెండవ ప్రకరణము



She stole along, she nothing spoke,
The sighs she heaved were soft and low,
And naught was green upon the oak,
But moss and rarest mistletoe:
She kneels beneath the huge oak tree,
And in silence prayeth she,

Coleridge,

ఒకటి రెండు వాక్యములు కడచియుండవచ్చును. నాడుఁగొన్నపటి చతుర్దశి. కాని, మేఘము లాకసమున మూసికొనియుండెను. గ్రామము, భూమి, వనము మొదలగునవి యన్నియు నంధకారమున మునిఁగిపోయియుండెను. ఖద్యోతసమూహికలు తరులతాదులపై నున్న నిబిడాంధకారమును మెఱయించుచుండెను. ఇచ్ఛామతీనదీ పులంకమున నిండి తరంగ సంఘాతికలచే దొలఁకుచుఁ బ్రవహించుచుండెను. నిశామారుతవేగమునఁ దరంగఘోషము లెగసి పడిపోవుచుండెను. సాంద్రారణ్యమునందలి పొదలనుండి గాలి రివ్వురివ్వున వీచుచుండెను. ఆ వాయునిస్వనమును, తరంగశబ్దమును తక్క మఱియెట్టిధ్వనియును వినవచ్చుట లేదు. జగమంతయు నిద్రాముగ్ధమై యుండెను.

అట్టిగాఢాంధకార సమయమున నంతటిచలిగాలిలో శుభ్రవసనధారిణియగు నొకకాంత నేఁ కాకిసైకత సన్నిధిలో స్నానము చేయుచుండెను. ఆమె యేదియో నియమవ్రతము వహించుచున్నట్లు తోఁచుచుండెను. ఆయంధకారమున నామె నెవరించిన నెఱుఁగనివ స్త్రీమణులకఁ బ్రమాణమేమియు నగపడుట లేదు. ఆమె స్నానముచేసినతరువాత వనమునందలిపుష్పములను గోసికొని వచ్చి సమీపమునఁనున్న పురాతన వటవృక్షమునఁగ్రింది శివాలయములోనికిఁ బోయి పూజలు మూసికొనియెను.

ఆ దేవాలయమున శ్వేతశిలానిర్మితంబగు చిన్న శివలింగము కలదు. ఆ దేవుని పార్శ్వమున నొక దీపము ప్రజ్వలించు చుండెను. ఆ వెలుతురామె మేనిమీఁదను, వస్త్రముమీఁదను ప్రసరించు చుండెను. ఆమెకు యౌవనావస్థ గడచి చాలకాల మైనది. నలువది యేండ్లకు మించియుండవచ్చును. కళావిహీనమై వాఁడియున్న యామె శరీరమును; తలయందలి యొకటిరెండు శ్వేతకుంతలములను చూచి నచో నామె కేఁబదియేండ్లు మించినను మించియుండ వచ్చునని తోఁచును. శరీరము కాంతి విహీనమైనను సమున్నతమై, కోమలమై యుండెను. లలాటమున్నతమై ప్రశస్తమై యున్నను చింతా రేఖలచే గంభీరముగఁ జిహ్నితమై యుండెను. విరిసినకుంతలములు కపోలము లను, వక్షమునను గుచ్ఛగుచ్ఛములుగఁ బడియుండెను. ఆమె నేత్ర ములకుఁ గలకాంతి తరుణీమణుల కన్నులయందుఁగూడ నుండఁబోదు. కాని యది యువతీనేత్రద్యుతి వంటిదికాదు. హృదయచింతానల స్ఫులింగములు నేత్రములనుండి యుట్టిపడుచున్నట్లుండెను. పెదవులు చిన్ననయ్యును దృఢప్రతిజ్ఞను సూచించుచుండెను. ఆపాదమస్తక మును గంభీరమై యున్నతమై వితంగువుల పుచితంబగు వస్త్రముచే నావృతమై యతి పవిత్రతానోద్యోతకమై యుండెను. ఆమె తాను తెచ్చిన వనపుష్పములచే దేవుని బూజించి సాష్టాంగదండప్రణామ మాచరించెను.

ఆమె యట్లు చాలసేపు పూజ చేయుచుండెను. వాయువేగము క్రమక్రమముగఁ బ్రబలమగుచుండెను. అప్పుడప్పుడు దేవాలయ ద్వారకవాటములు గణగణకొట్టుకొనుచుండెను. వీథిశూన్యంబగుటచే నాలయమునందలి దీపము క్రమముగ హరించుచుండెను. కాని యామె మొగమునఁ గొంచెమేని వైలక్షణ్య మగపడుట లేదు. కన్నులు మూసికొని నిశ్చలావయవయై స్థిరహృదయముతో జీవ

నేపటివఱకును దేవు నారాధించుచుండెను. ఆమె ప్రార్థనమేమియో, ఎందుకొఱ కామె యట్లారాధించుచున్నదో, మేమెఱుంగము. మాకా సంగతినిగూర్చి తెలిసికొనుటకు సాహసమును లేదు.

పూజయైనతరువాత నామె యీవలకు రానించి దీపముచేతం బట్టుకొని వచ్చి తలుపులను దెరచెను. తోడనే వాయువేగమున దీప మారిపోయెను. అంధకారమయం బగు నా యర్ధరాత్రిసమయ ముస శుభ్ర-శరీరయగు నాకాంతి కొంచమేని జంకులేకుండ మెల్ల మెల్లగ ప్రకృతగమాస్తూనుబట్టి కూరాభిముఖిస్తం బయలుదేరెను. ఆమూర్త మతి నికటముగ నుండెను. ఇక్షుప్రక్క లను మహారణ్యము నిబిడతరుగుల్మ ప్రకర్ణ ములగుచున ధ్వంకారము ద్విగుణీకృతమైయుండెను. అం ద్రతారకసుధాకరములం దొక్కొక్క కుడిచెమాత్రం మగపడు చుండెను. కాని చుట్టుపట్ల ప్రవాహోల్లాసను నిద్రాముద్రితులై యుండిరి. జీవజంతుపుల యలుకుడేని లేదు. ఇట్లున్న యాత్రోవనుబట్టి మహా శ్వేత కొంతదూర మరిగి, తదనంతర మరణ్యము నెనుటకు వచ్చి నిలిచి తలుపుతట్టెను. తోడనే ద్వారము తెరవబడియెను. ఆకాంతి లోపలం బ్రవేశించినతోడనే చేత దీపమునట్లుంచియున్న బాలికయొకర్తు మరల ద్వారమును మూసివైచి చనిరి.

ఎంతయో విచారమును వచ్చినమ్మ మహాశ్వేత కాబాలిక నెమ్మొగము చూచినతోడనే మూఁగ విచారమంతయు దూరమై ముఖమండలమునను బవిత్రస్నేహభావ ముదయించి వికసించుటయు నామె 'సరళా! ఇంతకాత్రమ్మనమునిమరింపక మేల్కొనియేయుంటి వేమి? పోయి పరుండుముతల్లీ!' అని చెప్పి యామెను ముద్దుపెట్టుకొనియెను. "అమ్మా! చాలరాత్రియైనట్లు నాకుండలియ నేలేదు. బ్రహ్మచారి మహాశయులు మహాభారతకథను సంపూర్ణముండిరి. నేను సావధానముగ వినుచుంటిని. మహాశ్వేతకథను వినుమన్నచో నేయంతయు జాగరము చేయగలను" అని సరళ ప్రత్యుత్తరమిచ్చెను.

సరళ దీపమును తీసికొని తనశయనమందిరమునకుఁ బోవుచుండెను. తల్లి యామెవంక జాలసేపటివఱకు కన్నారఁ జూచి తనలోఁ దానే యస్ఫుటస్వరముతోఁ "నాసర్వస్వమును నీవొక్కతెవే! ఈఘోరారణ్యమును ప్రకాశింపఁజేయుటకు పరమేశ్వరుఁడింతటియమూల్యరత్నమును—ఇంతటిమనోజ్ఞకుసుమమును—సృష్టించియుండునా?" అని యనుకొనుచు బ్రహ్మచారియున్న చిన్నయింటికిఁ బోయెను.

సరళ పడకటింటికిఁ బోయి దీపమును క్రిందనుంచి తల్లికూడఁ బరుండుటకు వచ్చునేమోయని యప్పటివఱకు మేలుకొనియుండి తలుపు గుదియకుండ నుండెను—దీపముకుండ నార్పలేదు. ఆమెకుఁ బరుపరుండఁజేసిన యనుఁడసద్దుమణఁగెను. యీవన మింకను శాంతముగఁ దలచుకొనలేదు. అమె మొగముచూచినచో బాలికయనియే స్పష్టముగఁ దోఁచును. అవయవములఁగాని, నెమ్మొగమునఁగాని, రూపకళయు, లావణ్యసంస్థితియు విశేషించి యగుపడుటలేదు. కవులు వర్ణించుటకు సంభ్రమించుచుండునిలాసవతులగునొయారపుఁజెలులచెలువమింకను మనసరళకు వచ్చియుండలేదు. తనులతకోమలతాప్రపూర్ణమైనవదనపుఁదలమున దివ్యతేజమాధుర్యమును నారళ్యమును కానవచ్చుచుండెను. అమెహృదయము కేవల సౌశీల్యముతోడను సారళ్యముతోడను, మనుష్యసాధారణంబగుపవిత్రప్రేమముతోడను స్నేహముతోడను నిండియున్నట్లు చూచినంతమాత్రమునకే పొడకట్టుచుండును. అమెకుఁగలవి శేషసౌందర్యమునందామెనేత్రములు తల్లికన్నులవలె నుజ్జ్వలములైయుండుటయే విశేషము అనేత్రము లుజ్జ్వలములే యగునుగాని శాంతములై, సరళములై కోమలములైయుండెను పెదవు లంతచిన్నవి కావుగాని, మనోజ్ఞమధురములై మనోజ్ఞమధురమందహాసచంద్రికాలసితములై కానవచ్చుచుండెను. వినీలకుంతలములు గుచ్ఛగుచ్ఛములై యామెసరళకు ఘోరభావమును వర్ధిల్లఁజేయుచుండెను. సర్వాంగకములు సతికోమలములై

సుస్నిగ్ధముఁ జేయుండెను. పగలంతయును శ్రమపడియుండుటవలన నామెకు శయనించినతోడనే నిదురపట్టెను. అప్పుడా బాలిక వికసించిన కమలము మరల ముకుళించి మొగ్గపోలికఁ దాల్చినట్లుండెను.

తల్లియు నిద్దయు నివసించియున్న యీకుటీరము సామాన్యమైనది. చిన్నవంట యిల్లును, గోకపశుశాలయు, మఱి రెండు పెద్దగదులును కలవు ఒకగదియందు దల్లియు, నిద్దయు, గోకదాసియును శయనింతురు. మఱియొకగదియందు బగటివేళగృహకార్యములనిర్వహించుకొనుచుందురు. అతిథిని లెవ్వరైనవచ్చినచో నాదుశయనింతురు! పసులకొట్టముందు మూఁడునాలుగు చప్పరములు కలవు. ముంగిట నొకగాఁడ యున్నది. అందుఁ గొంచెము ధాన్యము మున్నది. ఇంటిచ్ఛాను చిన్నతోఁట యుండెను. అది గొన్ని ఫలవృక్షములు కలవు. సరళకొన్ని పూలకొండ్లను, పుష్పలతలను వేసి పెంచుకొనుచుండెను. కుటీరము సామాన్యమైనదే యైనను ప్రతిదినము మంచుమాని కాయింటివారు కేవలము సామాన్యులు కారని బోధయగుచుండును. ఇల్లంతయునతిపరిష్కృతినొయ్యలవస్తువులనుబట్టిశుభ్రతయుమెలయుండెనువారుధరించినవస్త్రములు సామాన్యములే యైనను శుభ్రముగానుండెను. ఇల్లును శుభ్రముగా నుండెను. ముంగిట నొకిగడ్డిపరకయైన లేదు. ఆకుటీరమునందున్న యీకొయ్యస్థయువతులు చూచారవ్యవహారములం గాంచి గ్రామవాస్తవ్యులందఱును మొట్టమొదట వారివిషయమై యేమేమో యనుకొనుచుండిరి. అయిదాఱుసంవత్సరములు గడిచినతరువాత వారియభిప్రాయములు మారెను. నుషశ్వేత గతించిపోయినయొక జమీందారుని రాణి యయ్యుఁడు సనియు, సర్వస్వమును పోపుటచే నంతఃపురమును వదలి స్వయముగా బిడ్డను వెంటఁబెట్టుకొనివచ్చియిట నివసించుచు నెనయనియు సప్తడాగ్రామస్థులూహించుకొనిరి.

మహాశ్వేత బ్రహ్మచారియగుశిఖండివాహనునిం జూచి మిగులభక్తితో నాతఁడు భుక్తియఁడేని పుణ్యుఁడు వాయుగోలవిగ ప్రాణాధార

మాచరించెను. తదుపరి బ్రహ్మచారిని పీఠమునఁ గూర్చుండఁజేసి తాను క్రిందఁ గూర్చుండెను. వారిరువురును రాత్రి యంతయుమాట లాడిరి. అసంభాషణమునఁ గొన్నిసంగతులను మాత్రము నూపాఠకు లకుఁ దెలియఁజేయుదము.

శిఖ—సోదరీ! నేనిప్పుడు చనుదెంచిన చంద్రశేఖరుని దయొద్ది నుండి వచ్చితిని. ఆయన తీర్థయాత్ర చేసికొని పిదప వచ్చియున్నాడు ఏడుసంవత్సరములలో నాతఁడు హేమకూటమునకు మొదలు కొనిపేరివఱకు నున్న తీర్థముల నన్నిటిని దర్శించి ధన్యుఁడై వచ్చియున్నాడు.

మహా—జనకుని జీవితము సార్థకమైనది.

శిఖ—తండ్రికు నంగదేశమునకువచ్చి పరిపాలనము రాజ్యము సలిపిపోయిన వనియు, డిల్లీపాదుషాసన్నిధి కాధిపత్యము వహించుమన్నను, ఈ దేశమును బయించిననియు వినుటయే కాని యీదేశమునందలి జమీందారులకుఁ దిలకగ్వహాపుఁడై యున్న సమరసింహుఁడు మర ణించె ననుసమాచారముకూడ వినియుంటిని. సన్యాసి యావలను నివవ లంబించిన వ్రతసమాచారమును మన మాశ్చర్యపడఁగలము. నివ్రత మునుగూర్చి యాతని యభిప్రాయమేమో తెలియఁజేయలేదు. కాని నాకొక భయముమాత్రమున్నది. ఈవ్రతమువలన నీదేశకు ప్రత్యే వాయము సంభవించునేమో యనిభయము మనస్సున్నది. తల్లీ! ఇంతటిభయో నీవీవ్రతమును నిలిపివేయుము. నీకు మూ డాగారి మనలము.

మహా—అన్నా! తొందరపడకుము. నిదానించి యోచింపుము. ఆవ్రతమే నాజీవితమున కాధారమైయున్నది. దానిమూలముననే నే నింతవఱకు జీవించి యుంటిని. ఇంతటిసుఖమును, ఇంతటిమనస్సంతో భమును సహించుకొని యింతటిభయంకి రావస్థయుంగు నేను ప్రాణ ములను బిగబట్టుకొని యుండుట యావ్రతబలమువలననే కాదా? ఆ వ్రతము మానివైచినదినమునఁ నే నాప్రాణములనుకూడ విడువవలసి వచ్చును.

మహాశ్వేతప్రత్యుత్తరము నాలకించి శిఖండివాహనుడు ప్రతమునుగూర్చిప్రస్తావింపక యూరకుండి పిమ్మట ''వైరిసంహరణమున కేదేనొకవిశేషోపాయ మూహించి యవలంబించితివా?'' అనియెను.

మహా—నేనొకసిద్ధపురుషుని యనుగ్రహమున నొకభీషణమంత్రోపదేశమును గాంచి యుటిని. అమంత్రసిద్ధికొఱకు చేయవలసిన యనుష్ఠానముకూడ దారుణమైనదియే. అట్టియనుష్ఠానమును నిర్వహించుటకు స్థిరప్రతిజ్ఞలనై యున్నానను. ప్రతిదినమును సంధ్యాసమయమున స్నానము చేసి భార్గవ పాంచజన్యములవఱకును దేవదేవుని నామంత్రముతో నారాధించుచుంటిని. మహాదేవుడు సంప్రీతుడై శత్రుసంహార మొనరించునఱకును నాయుష్షు యవివాహితయై యుండును. ఏడుసంవత్సరములలోపల నాయభీష్టము నెఱవేఱి దేవికన్యయైయున్న కుమారికను మహాదేవునకు బలియొసంగి నేనగ్నిప్రవేశము చేసెదను.

చాలసేపిరుపురును మౌనము వహించి యుండిరి. తరువాత బ్రహ్మచారి ''నీవ్రతమునుగూర్చి యంతయు నేనెఱుంగుదును. వైరిమారణమున కా యుపాయము గాక మఱియొకయుపాయ మేదేనాలోచింపలేదా?'' అని యడిగెను.

మహా—(గంభీరభావముతో) ఈవిశాలప్రకృతిసంసారమును సృష్టించినసర్వశక్తుడగు పరమేశ్వరుని పరిపూర్ణసాహాయ్యముకంటె నబలులం మఱియేయితరోపాయము నవలంబింప గలుగుదురు?

సరళస్వభావుడగు బ్రహ్మచారి వ్రతాచరణమునుండి యాతని హృదయమును మరలింపనలయునని ప్రయత్నించెను. మహాశ్వేత యాతనియుద్దేశము నెఱింగి 'నీవు వెనుకటిసంగతుల నన్నిటి నెఱింగియున్నచో నిట్లు చెప్పఁజాలవు. అంతయును చెప్పెదను వినుము. మహాత్ముడగుమనచంద్రశేఖరునకుఁగూడఁ దెలుపుము' అనియెను.

పూర్వవృత్తాంతము స్మృతికిఁ దోఁచినతోడనే మహాశ్వేత యొడలంతయు వడఁకుట కారంభించెను. ముఖమండలము వికృతమై సముజ్వలనయనములు ధగధగ మెఱయనారంభించెను. దీపము కాంతి నిహీనమై మినుకుమినుకుమనుచుండెను. నలుదెసలునిండియున్నగాఢాం ధకారమునందు ఝుంఝూమారుతము ప్రబలవేగమున వీచుచు మహాశ్వేతకుటీరము సూచివై చుచుండెను. పూర్వవృత్తాంతస్మరణము నం గలిగిన చింతామారుతమో—దానికి నూఱురెట్లు వేగముతో మహాశ్వేత హృదయకుహరమును భేదించుచుండెను, ఆమె చాలసే పూరకుండి పిమ్మట 'నేను పాపాత్మురాలనే యగుదును. పరులయమం గళమే ఫలముగాఁ గోరి యేడేండ్లు వ్రతముచేయునామె పాపాత్మురాలు కాకుండునా? కాని నాశత్రువులదౌర్జన్యము సాధారణమైన ది నని నేనింతటి కఠోరతరంబగుపాపవ్రతము నాచరింపుదానఁగాను. మనసుంచి వినుము చెప్పెదను' అనియెను. సరళాంతఃకరణుఁడగు శిఖండి వాహనుఁడాలకించుట కనువుగఁ గూర్చుచుండెను.

మూఁడవ ప్రకరణము

But O'er her warrior's bloody bier
The lady dropped nor flower nor tear
Vengeance deep brooding on the slain
Had locked the source of softer woe'
And burning pride and high disdain
Forbade the rising tear to flow
Scott,

మహాశ్వేత యిట్లు చెప్పదొడంగెను—

నాస్వామి యగుసమరసింహుఁడు కాయస్థకులాలంకారుఁడై కాయస్థభూపాలశిరోమణియై యుండెను. పఠానుప్రభుండగుదాయూను ఖానునకును, మొగలులకును యుద్ధమారంభమై, సార్వభౌముఁడగు నగ్బరు స్వయముగ వచ్చి పాట్నానగరమును ముట్టడించి గంగానది కవ్వలియొడ్డున నున్నహాజీపురముచు వశపఱచుకొనవలయు ననియూనిఖానునచ్చటకుఁ బంపినప్పుడు నానాభుఁవొకవేయిగుఱ్ఱపుదళమును తీసికొనిపోయి తనమహాపరాక్రమసాహసములం జూపి యానగరమును స్వవసము చేసికొనుటకు మూలకారణుఁడయ్యెను. అతనిశౌర్యసాహసములంగూర్చి యగ్బరు విని విశేషసంతోషము నంది కొలఁది కాలముననే పాట్నానగరము స్వాధీనమైనతరువాత నటఁదరిగినపెద్ద కొలుపునందు సకలసామంతప్రాంతవభూపాలకులందును నానాభునకే యగ్రస్థానము నొసంగి యనేక విధముల వినుతించెను. తరువాతనచిర కాలమునకే మొగలాయుసేనాసాగరతరంగములు వంగదేశమునపెల్లి నిరియ నారంభించెను. మహాయోధుఁడగు తోడరుమల్లుఁడా సేనలతోఁ గూడి పారిపోవుచున్నదా యూదుఖానుని వెన్నఁటిపోయెను—అప్పుడు మహారాజు సమరసింహుఁడుకూడ మహోత్సాహముతో తోడరుమల్లు ననుసరించి శత్రువాహినీప్రపూర్ణం బగు వంగదేశమున యుద్ధము చేయుటకు బయలుదేరెను. తాండానగరమునుండి వీరభూమికిని వీరభూమినుండి మేదినీపురమునకును, మేదినీపురమునుండి కటకమునకును తోడరుమల్లుఁ డెచ్చటెచ్చటికిఁ బోవునో, యచ్చటచ్చటకుఁ బోవుచు నానాభుఁడాతనికి దక్షిణభుజముగా నిలిచి మహారణమున సాహాయ్యమాచరించెను. తోడరుమల్లుఁడు జయించిన యుద్ధములం దెల్ల నాతనికి సమరసింహుఁడు తన స్వభావశౌర్యసాహసములను ప్రత్యక్షముగఁ జూపియుండెను. ఆ శౌర్యమునకును, సాహసమునకును పురస్కారమిదియేకదా!

కటకసమీపమునం జరిగిన మహాగణమున మొగలు సేనా నాయకుఁ డగు మనాయిముఖానుఁడు స్వయముగా వచ్చి శత్రువుల నెదిరించెను. అప్పుడు మొగలాయిసైనికుల కపజయము తటస్థింప నుండెను. మనాయిముఖానుఁడు రణరంగమును విడిచి పలాయితుఁ డయ్యెను. అలంఖానుఁడు రణనిహతుఁ డయ్యెను. ప్రభుశిరోమణి యగు తోడరుమల్లుఁడుగాని, భూపాలకుల చూడామణి యగు సమర సింహుఁడు గాని, భయమనునదియేమో యెఱుంగినవాఁడు కాఁడు. అప్పుడు తోడరుమల్లుఁ డతి గంభీరుఁడై ''ఆ అలంఖానుఁడు మరణించి నంతమాత్రమున నేమికష్టము? మనాయిముఖానుఁడు పారిపోయినంత మాత్రమున భయమేమి? సామ్రాజ్య మిప్పుడు మనచేతిలో నున్నది. ముందుఁగూడ మనచేతియందే యుండఁగలదు.'' అని ప్రోత్సహించిన తోడనే నానాఘుఁడు కోదమసింగమువఁ గర్జించుచు శత్రువ్యూహ మున నురికి చెల్లాచెదరుఁగఁ జేసివైచెను. అప్పుడు మొగలాయి సైనికులు వంగదేశసామంతభూపాలకుని సాహసముం గాంచి మరల రణోత్సాహులై వైరుల నెదుర్కొనుటవలన దాయూదుఖానుఁడు పరాజితుఁ డయ్యెను. అటుపిమ్మటనే పఠానులు వంగదేశమును వదలి మొగలులతో సంధి చేసికొనిరి. ఆసంధిసమయమున మనాయి ముఖానుఁడు దాయూదునిం జూచి ''పఠానుప్రభూ! ఒకసంవత్సరము నుండి మీరు మాతో యుద్ధము చేయుచుంటిరి. ఈ యుద్ధములందు ఢిల్లీశ్వరుని సేనాధిపతులతో నెవ్వరు విశేషసాహసమును చూపి యుండిరో మీరెఱింగియేయుందురు. అట్టి సాహసికుఁ డెవ్వఁడో తెలిపెదరా?'' అని యడిగెను. దానికిఁ బ్రత్యుత్తరముగ దాయూదు ఖానుఁడు ''మొగలుసేనానాయకులలో విశేషముగ సాహసముం జూపినవారిలోఁ బ్రథముఁడు తోడరుమల్లుఁడు. రెండవవాఁడు వంగ దేశపు జమీందారుఁ డగు సమరసింహుఁడు''అని చెప్పుచుండగనె

కోలువునం దెల్లెడల జయధ్వనులు సెలంగెను. ఆ మహారణమున నానాథున కేదేనసాయము సంభవించెనేమో యను భయముతో నేనప్పుడు చతుర్వేష్టితభీమకాంత దుర్గమునఁ బ్రవేశించి చూచితిని. నాశరీరము పులకరించినది. ఇప్పుడాస్థితి నాకన్నులఁ గట్టిన ట్లగపడు చున్నది—ఔరా! అంతటి మహాశూరశిఖామణియగు నిష్కపట హృదయుని—సమరసింహుని రాజవిద్రోహునిగ భావించి యాతని శిరచ్ఛేదనశిక్షకుఁ బాలుచేసివై చిరి. హా! పరమేశ్వరా! దేవదేవా! మహేశ్వరా! ఈ యిహలోకమున నంతటి చౌర్జన్యమునకు, బ్రతి హింసాస్వరూప మగు ప్రతీకారము లేనేలేదా? పరలోకముం గూర్చి విచారమే లేదా?—

ఇట్లు చెప్పుచుండ నాకస్మికముగఁ బగిలిపోయిన వీణియంబోలి మహాశ్వేతగంభీరస్వరము మందగించెను. అప్పుడు శిఖండివాహనుఁడు "సోదరీ! పూర్వవృత్తాంతస్మరణమువలన నంతటిపరితాపము కలుగు చున్నచో నిక ముందు చెప్పవలదు. విశేషించి సమరసింహుని యశస్సుంగూర్చి వంగదేశమున నెఱుంగనివా రెవ్వరు? సమరసింహుని ధర్మపత్ని యీసంగతుల నన్నిటిం దెలిసి యనుతాపపడు చుందులకు అనియెను.

మహా—సమరసింహుని ధర్మపత్ని కాదు. ఈమె యొక్కఁడు సమరసింహునిరాజమహిషియై యుండెను. ఇప్పుడో నిరాశ్రయ యగు వితంతువై యున్నది! నేనిఁక జెప్పవలసినది విశేషముగ లేదు. వినుము చెప్పి ముగించెదను.

"పఠానులపక్షమునందు సతీశచంద్రుఁడను నొక కార్యదర్శి యుండెను. ఆతఁడు పఠానులయొన్నత్య మంతరించుచుండుట గ్రహించి పఠానులను వదలి తోడరుమల్లు నాశ్రయించెను. వినీతుఁడగునా బ్రాహ్మణునకు నానాథుఁడభయమొసంగి తోడరుమల్లు నితోఁ జెప్పి విశేషసాహాయ్యముం జేసెను.

ఆబ్రాహ్మణుడు చతురమతియుఁ, గార్యనిర్వాహకుఁడ నైయుండెను. సైనికుల కాహారదార్ఢ్యములం గూర్చుటయుందును, శత్రువుల రహస్యమును గ్రహించి కపటతంత్రములచే వారిలోవారికిఁ గలహాములు పుట్టించి భేదముంగూర్చుటయందును నాతఁడు సమర్థుఁడైయుండెను. అందువలన తోడరుమల్లుని కాతనియందుఁ బ్రీతి యుదయించెను. క్రమముగా సతీశుఁడు రాజగురువు నందుఁ బేరుగలవాఁడై విశేషధన సంపదల నార్జించెను.

ఉన్నతి యొసఁగినకొలఁది నాతని కాశయు నధికమగుచుండెను అతనికి వంగదేశీయులందఱిలోఁ నగ్రపదమును పడయవలయు ననుకోరిక కలిగెను. అందునలన నట్టిపదవిచే సంక్రమించు సౌఖ్యమిచ్చి నాతని కీర్ష్య జనియించెను. పరుల కుపకృతి యొనరింపనటో వారు మనయెడలఁ గృతజ్ఞులై యుందురని మీవంటి వారందఱును నెరుఁగుదురు చెప్పుచుందురు నాస్వామి దరిద్రబ్రాహ్మణుఁడగు సతీశునకు గొప్పయుపకారముచేయుట మందిరమునందలి కాలసర్పమునకుఁ బాలుపోసి పెంచుటయే యగునది.

తోడరుమల్లుఁడు వంగదేశమును విడిచి దిల్లీకిఁ బోవునప్పుడు సతీశచంద్రునకు సమయము దొరికెను. అప్పుడాతఁడు పఠానురాజగు దాయూదుఖానునితో నానాథుఁడు గుదిచేసికొని పెట్టుకయసత్యప్రమాణపత్రికను సృష్టించెను! వంగదేశమునకు బిచ్చాలకుఁడుగ నియమింపఁబడిన ముసల్మానుసుబేదారుఁ డామాటలను విశ్వసించెను. ఉదారశీలుఁడగు సమరసింహుఁడప్పుడు రాజవిద్రోహిగాఁ బరిగణింపబడి మరణదండనమునకుఁ బాత్రభూతుఁడయ్యెను. పాపాత్ముఁడగు సతీచంద్రుఁడు మాయవేష విభవంబును, రాజ్యంబును బహుమానముగాఁ బడసి యిప్పుడీవంగదేశమునకే మంత్రి యయ్యెను.

అన్నా! నేను చెప్పవలసినది పూర్తియైనది. ఆదుఃఖభరంబున నేను పిచ్చిదాననై పోయితిని. నరహత్యకుఁ బ్రతిహింసాస్వరూపమగు ఫలసిద్ధికొఱకు నేనీవ్రతము పట్టితిని''

ఇరువురును కొంతసేపు మౌనమును వహించిరి. శిఖండివాహనుడు మహాశ్వేతాశ్రమమును వర్ణించుట వ్యర్థమని తెలిసికొనియెను. ప్రజలు వాసులంబున కొక్కజలబిందువు వైవినం మాత్రమున నేమగునని చింతించుకొనసాగెను. పిదపవాతి "అల్లయినచో జనకుని కీసంగతి నుచెను పన్నుటెటులనా?" అని యడిగెను.

మహా—చెప్పుము! పులోమయు భార్యాశ్చ్యవనునకుఁ గాలము సమీపించినదియు, వ్యర్థాంగీకృతకుసుమశిఖోసనుయమునమీపించినదనియు, మూడుసహస్ర సంగతదేశమునకు వచ్చియున్న తోడరుమల్లుని యుద్ధకార్యములు పూర్తియనతోడనే సమరసింహునిరాణి తననాథునిసందర్శించుటకై పల్లకి యొకాసముంగూర్చి విచారింపవలయునని తోడరుమల్లునిగూర్చి వ్రాయుటకుదలచియున్నదనియుఁ గూడఁ దెలుపుము. కపోతము నిర్ణయించిన వేటకాలిచేసంహరింపబడినప్పుడు కపోతి ప్రియునియోగక్షేమములనుసహించి బిడ్డలకు దుఃఖముతోఁ బ్రాణములను విడుచుననియు, మహాసిసయము సురిగకాంతియో, కాలితోఁ ద్రొక్కఁబడినంతనే వెనుదిరిగి యాఘాతకుని గనుచి పరమానందముతో ననాయాసముగఁ బ్రాణత్యాగము చేసికొనఁగలదనియుఁ జెప్పుము.

ఇట్లు చెప్పుచు నిలుతనుఅతసి కూరుచుండియున్నమహాశ్వేత చటాలున లేచి నిలువఁబడియెను. తామరతీగర మాపాదమస్తకమునుకంటకితమై వడంకుచుండెను! కెలుఁకులకు వచ్చి యింటితలుపు తెరచెను. ప్రభాతకాంతి యామెలలాటమునం బ్రతిఫలించుటచే నామె యప్రతిభయయ్యెను. వృక్షాగ్రములు తరుణారుణజాలంబులచే సువర్ణవర్ణమును దాల్చియుండెను. కొమ్మకొమ్మయందును, మనోజ్ఞవిహంగములు కాకలీస్వనంబున గానముఁ చేయుచుండెను.

నాలుగవ ప్రకరణము

We hermia, like two artificial gods,
Have with our needles created both one flower,
Both on one sampler, sitting on one cushion
Both warblimg of one song, noth in one key;
As if our hands, our sibes, voices and minds,
Had been incorporate, So we grew together'
Lilke to a double cherry seeniing parted,
And yet a union in partition,
Two lovely berries mouldel on one stem.

Shakespeare

పక్షులు తమతమకులాయములను వదలివచ్చి చెట్లుకొమ్మలపైఁ గూరుచుండి గానముచేయుటకు ముందుగనే సరళ లేచి గృహకృత్యములు నిర్వహింపనారంభించెను. ఇల్లు వాఁకిలి, ముంగిలి, మొదలగు వాని నన్నింటిని దుడిచి యలికిపరిశుభ్రముచేసిరంగువల్లికలతో నలంకరించెను. "సరళ రాజకుమారియైయుండియు నట్టిపనులను చేయఁగలదా ?" అని పాఠకులు సందేహింపఁగలరు. ఆబాలికకుఁ దాను రాజకుమారి ననుసంగతియే తెలియదు. ఆమె తండ్రిమరణించునప్పటికిఁ జిన్నపిల్లయైయుండుటవలన నాస్థితిగతులనన్నిటినిమఱచిపోయెను. ఆమె తల్లియైన నాసమాచారము నామె కెప్పుడును తెలిపియుండలేదు ఆబాలికహృదయమున నహంకారముగాని, యభిమానముగాని లేశమైనలేదు చిరకాలమునుండి కుటీరనివాసినియే యగుటవలన నామె తనతల్లి ప్రేమించుచుండవలయుననియు నిరుగుపొరుగులనున్న కృషికయువతులతోఁగలసివారితోఁసుఖముగసంభాషింపవలయుననియు నాశకలదై యుండెను. ఆమె కంతకంటె విశేషమగునాశ యేదియు లేదు. ఆమె యంతఃకరణమున మఱియొట్టియాశయును పుట్టనేలేదు.

ఆబాలిక యింటిపనులను ముగించి మృత్పాత్రమును దీసికొని స్నానమునకై నదికిఁబోవ బయలుదేరెను. ఆమె ప్రతిదినమును సూర్యోదయమునకు ముందుగనే స్నానము చేయును. అట్లునదికిఁ బోవుచు మార్గమధ్యమున నొకకుటీరమునెదుర నిలువఁబడి మృదుల స్వరముతో "అమలా!" అని పిలిచెను. ఎవ్వరును ప్రత్యుత్తర మీయలేదు. మరల నట్లే పిలిచినతోడనే లోపలనుండి "వచ్చుచున్నాను" అనుసుత్తరమువచ్చెను. తోడనేప్రఖరనయనయు, చంచల హృదయయు నగుయువతియొకర్తు వెలుపలకు వచ్చెను. ఆమె పట్టుచురంగుచీరను ధరించియుండెను. కంఠమున మంగళసూత్రము; కరములఁగంకణములు; కాళ్ళవెండిపాదము కాయగొలుసులును; కలవు అవచ్చినయాఁమె నవ్వుచు సరళకుంతలదామము బట్టుకొని "నీకు బుద్ధిలేదు. నేను నిండవపెండ్లియాతనికి భార్యనైతిని. నాస్వామిచిన్న వాఁడు కాఁడు. వయసుమదిరినవాఁడు ఇంతముందుగనే లేవనిమ్మనా? నీకేమి? నీవిట్టినిర్బంధము లేవియు నెఱుంగవు. నీకింకను నీతల్లి పెండ్లి చేయలేదు. నీకు రాత్రియంతయు యోచనలతో నిద్రపట్టక తెల్లవారినదేతడవుగ బయలుదేరగదవు. నీవిట్లు పెందలకడనేవచ్చుట కాటంకమేమియు లేదు" అని పలుకుచు నన్వి భుజముపైఁ జేయి వైచెను.

సర—అమలా! నీవు నన్ను రమ్మని చెప్పుటచేతనే వచ్చి పిల్చితిని.

అను—నేను చెప్పకున్నచో రానేరావా?

సర—రాకేమి? వచ్చెదను.

అమ—ఎందులకు వచ్చెదవు?

సర—ఏమోనేనెఱుంగను. తెల్లవారి లేచినతోడనే నీవేజ్ఞకి వచ్చెదవు. నిన్నొకనాఁడు చూడకున్నచో నింటిపనులకు నామనసుపోఁజాలదు.

అమలయు ప్రేమపూర్ణంబులగుకటాక్షములఁ బ్రసరించుచు సరళమొగంబును గ్రగ్గనియెను. ఆబాలికనెమ్మొగంబునను ప్రేమరసము తొలకుచుండెను. కొంతసేపైనతరువాత నమల "ప్రియసఖీ! జమీందారునికొలువునం దొకక్రొత్తవార్తపుట్టినదఁట! వింటివా?" అనియెను.

సర—లేదు. ఆసమాచారమేమి?

అమ—మనజమీందారుఁడు తనకుమారున కొకయైశ్వర్యవంతునితనయను దెచ్చి వివాహము చేయవలయునని నిశ్చయించెను. ఆమె చాలఁజక్కనిది—మెఱుపుతీఁగవలెనుండునఁట?—ఆమె నేత్రములు—నల్లకలువపూవులవలెనుండునని చెప్పుచున్నారు.

సర—సరియే. తరువాత?

అమ—పెండ్లి నిశ్చయింపఁబడినతరువాత రాజకుమారుఁడు తానాయువతిని పెండ్లియాడనని చెప్పివై చెనఁట!

సర—అదియేమి?

అమ—ఏమో! నేనెఱుంగను—రాజకుమారుఁ డొకపల్లెటూరి పేద బాలికఁగాంచి మోహించియున్నట్లు చెప్పుకొనుచున్నారు. ఆతఁడామెను పెండ్లిచేసికొనినెంచి యిల్లువిడిచి వెడలిపోయెనఁట!—ఆతఁడు నిన్నుఁజూచియట్లు కాలేదుగద!

సర—పరిహాసమెందులకే! అమలా! తండ్రిచెప్పినపిల్లను పెండ్లిచేసికొనక రాజకుమారుఁడు తనయిచ్చవచ్చురీతి మణిసౌఖ్యకాంతను పరిణయమాడవచ్చునా? అల్లుచేయుటకు మనసంగీకరించునా?

అమ—ఇష్టమువచ్చినవారిని పెండ్లిచేసికొందురు. తండ్రినిశ్చయించినవధువు తనమనమునకు నచ్చనిచో నేమిచేయవలయును?

సర—ఏలనచ్చకుండవలయును?

అమ—నీవేమియు నెఱుంగవు—నీకెంతచెప్పినను తెలియదు. ఇంటికిఁ బోయి నీకువేగముగఁ బెండ్లిచేయవలయునని మీయమ్మతోఁ జెప్పుము. మిమ్మట నీకంతయును దెలియగలదు.

అని చెప్పి సవ్వ్యచు సరళభుజములను బట్టియూఁచెను. ఈవిధముగ సంభాషించుకొనుచు వారిరువురు నదీతీరమును చేరిరి. అటకుఁ బోయినతోడనే వారొకపచిత్రమును గాంచిరి! జీర్ణవసన ధారిణియు, మలినశరీరయు, నగుచొకకాంత యూనదీతీరమున నిలువఁబడియుండెను. ఆమెకంఠమున రుద్రాక్షమాలిక; కరమున దండము; కన్నుల రక్తికాంతి; మైనిండవిభూతి; వీనిఁజూచి వారిరువురు నాశ్చర్యపడిరి. అప్పుడమల "నిచెప్పగ?" అని యడిగెను.

ఉత్తరము—నాపేరు పిచ్చివిశ్వేశ్వరి.

అమల—ఔను! ఔను! పిచ్చివిశ్వేశ్వరిపేరు వినియుంటిని. నీవిదివఱ కొకసారి యీయాయూరు వచ్చితివి కాదా?

విశ్వే—వచ్చితిని.

అమ—నీవు నాముద్రికము చెప్పఁగలవు కాదా?

విశ్వే—చేయి చూచి చెప్పఁగలను.

అమ—మించిది. నాచేయి చూచి చెప్పుము.

ఉన్మాదిని యామెచేయి చూచి కొంతసే పాలోచించి తరువాత 'నీవు మంత్రికి భార్యవయ్యెదవు.' అని చెప్పెను.

అమ—చీచీ! ఆవలకుఁబొమ్మ్ని పిచ్చిదానా! నాకు మగఁడు న్నాఁడు. మంత్రిభార్యనగుదు ననుమాట యెంతయో నాకాగ్రహకారణమగనున్నది. నాకు మంత్రితోఁ బనిలేదు, నావృత్తాంతమును చిగురాకని యగుఁగాక! ఇనిగో! ఇంకొకటి—నాచెలికైప్పుడు పెండ్లియగునో చెప్పుము! పెండ్లినిఁగనిదృష్టికే దీనికి నేత్రములు నిద్రపట్టఁబోలేదు.

విశ్వేశ్వరి సరళచేయిపట్టుకొని చాలసేపు చూచెను. పదుమనదుమ నామెమొగమువంకఁజూచి మరలఁ జేయిచూచుచుండెను. ఇట్లు చాలసేపు చూచినతరువాత "నీభవిష్యదాకాశమున మబ్బు మూసికొని యున్నది. కాలమేఘజాలమును, గాఢాంధకారమును

తక్క మఱి యేడయు నగపడుటలేదు. ఇప్పుడొకదారుణప్రళయ మొదవుటకుఁ గను పెట్టుకొని యున్నది. దాని కవ్వల నేమున్నది యో యగపడుట లేదు. మూఁడుదినములలో గాలివాన పట్టును. కావున నీవు నేఁడే యీయూరు వదలి పారిపొమ్ము! ఇఁక నిట నుండవలదు.'' అని చెప్పెను.

ఆఆమాటలను విని సరళ భయపడియెను. ఆమెయవస్థ గాంచి యమల విశ్వేశ్వరితో ''ఏమిది! నిష్కలంచుమన్నఁ బాటలు పాడనారంభించితివి. ఈబాలికకుఁ బెండ్లియెప్పు డగు నని యడుగగా మేఘుమని, చీఁకటియని, ప్రళయమని, యేమేమో చెప్పవచ్చితివి. చాలుఁజాలు!'' అనిపలుకుచు నాయన్నాదినిపై గోపమున నీరుచిమ్మ నారంభించెను. ఆమె మెల్లమెల్లగ దూరమునకుఁ బోయి సరళవంకఁ జూచుచు ''పారిపొమ్ము! పారిపొమ్ము!'' అని కేకలు వైచెను.

ఇంతలో నితరకాంత లనేకలు నదీతీరమునకు వచ్చిరి. రామి శ్యామి వామి, తిమ్మమ్మకూఁతురు, రామమ్మకోడలు, హనుమమ్మయాఁడుపడుచు—గిరిజ, తులసి, సరోజిని, రుక్మిణి, భామిని, నళిని; కనకాంగి, లలితాంగి, తన్వంగిమొదలఁగు గ్రామ్యసుందరులు సోపాననులనుండి దిగుచు నానావిధముల మాటలపై మాటలనెట్టి హాస్యసంభాషణముల జేసికొనుచుండిరి. ఇచ్ఛామతీతరంగిణి వారిసౌందర్యవిశేషముం గాంచి యానందమున నుప్పొంగుచుఁ, గలకలస్వనంబునఁ బ్రవహించిపోవుచుండెను. ఆగ్రామ్యసుందరులును, కలకలస్వనంబుల కెడములేకుండ మాటలాడుచుండిరి. ఆమాటలయందు లేఁబ్రాయంపుఁ జెలువలు తమతమప్రియుల ప్రస్తావమును, వృద్ధులగుపడుల నిందనమును చేయుచుండిరి. సరళయు నమలయుఁ గలశంబుల నీరు నిండించుకొని మందిరాభిముఖలై బయలుదేరిరి.

అమలగుగనింగూర్చి యించుక మాపాఠకులు మొదటనే తెలిసికొని యున్నారు. నవీనదాసుఁడు కైవర్తజాతివాఁడు—ఆగ్రామము

నందు వ్యవహారక ర్తయెయుండెను. అంతియ కాక యాతనికితరవ్యాసం గముకూడఁగలదు. అతనిస్వభావ మతిశాంతమైనది—అతఁడు సరళ హృదయుఁడు. అతనికిఁ గొంతయూ స్థిరుడు నున్నది. నేఁబదియెకర ములపొలము, ఇరువది మూఁపదిపశువులు, ఐదాఱుకొల్లయెట్లు, ఏడెని మిదిగరిసెల ధాన్యముకూడ నుండెను. ఆతఁడుకొంతద్రవ్యమునుభూగ ర్భమున దాచియుంచుకొనియెనని ప్రజలు చెప్పుకొనుచుందురు. అంతి యకాక యాతని భార్యమేనఁగొన్నిస్వర్ణాలంకారములు కలవు. ప్రథ మసంబంధము వదలిపోయినతరువాత నాతఁడు తన నలుపదియవయేట బంధుజనులోప్పఁ బాలిక యగునమలను మరలఁ బెండ్లియాడెను. అతనికిం కను నడివయసు—అయినను తనమగని నమల ''వృద్ధస్వామి'' ము దిమగఁడు'' అని పిలుచుచుఁ బరిహసించుచుండును. అమల భర్త ప్రణయప్రపూర్ణ యగు విల్లాలు కాని మిగుల రసికురాలై యుండెను వయసు ముదిరితనమగని కుపచారములు సేయుటయుం దించుకైనఁ బ్రాలుపూలియుండక యెప్పుడు భర్తృగతప్రాణయై మహాపతివ్రత యనువిఖ్యాతిఁ గాంచియుండెను. అట్లుండియు సమయముదొరకినప్పుడు భర్తను పరిహసించుచునే యుండెను. అంతటిపావనచరిత్ర యగుసతీ తిలకమును బడసిన వృద్ధస్వామి ప్రేమకును నానందమునకును సుఖమునకును భాగమే లేదు. సరళ చంద్రపురమునకువచ్చినది మొద లుగ నమల యామెను తనసోదరికంటె నధికముగఁ బ్రేమించుచుం డెను—ఆమెను తనప్రాణసఖిగఁ జూచుకొనుచుండెను. ఎంతటిదుఃఖ సమయమునందైనను సరళయొక్క—కోమలహృదయ యగునాలిక యొక్క—ముఖమండలమును జూచినతోడనే యామెవిచారము దూర మగుచ్చుడును. సుఖసమయములందు ప్రేమపూర్ణంబు లగు సరళ తరళనయనములం గాంచినచో నామెసుఖము ద్విగుణీకృత మగు చుండును. ఆయుసంవత్సరము లొక్కచోఁ గూడియుండుటవలన నా

యిరువురిస్నేహమును దృఢపడి వారిపరస్పరానురాగమునకుఁ బారమే లేకుండనుండెను. తరచి కలిగినప్పుడు సరళ యమలయొద్దకుఁ బోవుచుండును, తరచుగా వాఁడు మధ్యాహ్న సమయమునందుఁ జెల్లసీడను గూడుచుండి యేదో యొకపని చేసికొనుచుండును. పరస్పర మెడసి యుండుటకు వారి కిష్టము లేదు వారిసంభాషణములకుఁ గుదిమొదళ్లు లేవు. వారిశరీరములుమాత్రము భిన్నములై యుండినను వారి హృదయములుమాత్రము కలసిలోఁ యుండెను—ఒక్క ప్రాణము—ఒక్క హృదయము—

సరళ యింటికి వచ్చెను. తల్లియు బ్రహ్మచారియు వెలుపలకు వచ్చిరి. అప్పుడు సరళ "అమ్మా! రాత్రి నిమురింపనేలేదేమి? అని యడిగెను.

మహా—లేదుతల్లీ! బ్రహ్మచారితో మాటలాడుచుండగనే తెల్లవారినవి నీవు నదినుండి వచ్చుట యీరాస్యమైనది అప్పుడే సూర్యోదయమైనది.

సరళ—అమ్మా! అలస్యమైనమాట నిజము ఇప్పుడు పిచ్చివి శ్వేశ్వరి యనునామె నదీతీరమునకు వచ్చినది.

అని చెప్పి యాయన్మాదిని చెప్పినసంగతుల నన్నిటిని సవిస్తరముగఁ దల్లికిఁ దెలియఁ జేసెను. ఆమాటలను విని మహాశ్వేత రావియాకువలెఁ గంపించెను. తోడనే సుందరి శ్వేశ్వరికోసము వెదకెనుగాని యామె కనుగపడలేదు.

సూర్యాస్తమయమయ్యెను. మహాశ్వేతయెప్పటివలెనదికిస్నానమునకై పోయెను. కుటీరమునసరళయొక్క తెయేకూరుచుండిగృహకార్యములనిర్వర్తించుకొనుచుండెను. పగలంతయుశ్రమపడియుండుటవలననో కాక, చాలసేపొంటిగనుండుటవలవననో యామె మొగమించుకవాడియుండెను. సంధ్యాంధకారముతోఁగూడ సరళహృదయచ్ఛాయయు

ఘనీభూతమగుచుండెను. ఆమెకు విచారమేదియును లేదు; దుఃఖలేశమైనను లేదు; అయిననామె హృదయాకాశము మేఘావృత మగుచుండెను. భవిష్యమునుగూర్చిన భయమేమియు లేదు; మనసునందెట్టి పరితాపమైనను లేదు; అయినను నామె హృదయము బడువగుచుండెను. ఆమె తిరుగలియొద్ద గూరుచుండి బియ్యమును విసరుచుండెను. ఒంటరిగానుండి పిండివిసరుచుండుటచే నామె యొక్కొకప్పుడు మృదుస్వరమునఁ బాట పాడుచుండెను. ఇట్లుపాడుచు నామె యారంభించిన సుఖకరం బగుపాటయందలి యొకటిరెండు చరణములు ముగించినంతలో వెనుకనుండి "సరళా!" అని యెవ్వరో పిలిచినట్లయ్యెను.

ఆపిలిచినయాతఁడొకయాపవనపురుషుఁడై యుండెను. అతని వయసు పదునైదేపత్సరము లుండవచ్చును. అతనిముఖమండలము కాంతిమంతమై, సౌకుమార్యవ్యంజకమై యుండెను. కాని గంభీరమైయుంచుకకంనువారినట్లుండెను. పినీలకుంతలములు చెదరియుండుటచే నించుకమలినముగా మొగముపైఁబడి ముఖమండలమును మూసివైచెను. ప్రభాతరశ్మితములగు విశాలనయనములుదారిద్ర్యమువలననో, దుఃఖమువలసనో, కాకివిచారమువలననోగానినిలచ్ఛాయావలయితములై యుండెను. లలాటముప్రశస్తమై, మనోజ్ఞమైవక్షోభాగమున్నతమై, విశాలమైబాహులుసుదీర్ఘములై, మాంసలములై, యుక్తాకారమునోహరమై, గంభీరమై యుండెను. ఆతఁడుపీరిపురుషుఁడై యుండునని చూచినమాత్రమునకే బోధ యగుచుండెను. సరళపాడుచున్న శోకావహం బగుపాట మూలమున నాపురుషునిహృదయమునందును శోకోద్రేకముకలిగినట్లు తోఁచుచుండెను. ఆతఁడు కదలకుండ నిలిచి చాలసేసటివఱకు సరళను స్థిరదృష్టితోఁజూచుచు సరళ పాటను ముగించినతరువాత "సరళా!" అని పిలిచెను.

సరళ చూకస్మికముగ వెనుకకుఁ దిరిగి చూచి పులకితయై "ఇందినాథుఁడా!" అనియెను.

ఇంద్ర—సరళా ! నీకీప్రపంచమే యసహ్యముగానున్నది! ఇంతవైరాగ్యమెందులకు ? నుఃఖకరంబగుపాటయే పాడవలయునా ?

సర—కాదు. నాకట్టియాలోచన నేమియు లేదు నాకాపాట యొక్కటియే బాగుగవచ్చును అందువలన నేనెప్పుడు నాపాటనేపాడుచుందును. నాసఖి నాకుఁ జాలపాటలను నేర్పినది. అందు నాకిదియొక్కటియే బాగుగానున్నట్లు తోఁచినది. ఎవ్వరును లేక యొంటరిగానున్నప్పుడు నేనాపాటను పాడుకొనుచుండును. నీవు చాటుననుండి వినుచుంటి వని నాకెట్లు తెలియును ?

అని చెప్పి సరళ తలవంచుకొనియెను కొంతసేపు మౌనమును దాల్చియుండి పిమ్మట నాతనితో 'మాయమ్మ పూజకుఁ బోయినది. పరిచారిక సంతకుఁ బోయినది. ఇంటియం దింకెవ్వరును లేరు. కూరు చుందుము. పరిచారిక యిప్పుడే వచ్చును.' అనియెను.

ఏకాకినియై కూరుచున్నసరళ చిరపరిచితుఁ డగుమిత్రుఁడు చాల దినములకు వచ్చుటవలనఁ బరమానందము నంది యాతనితో మాటలాడ నారంభించెను. సరళ విశేషముగ నేమిమాఁడలాడఁగలదు? సరళాంతఃకరణము గలబాలిక యెట్టిమాట లాడఁగలిగియుండునో మనసరళ యట్టిమాటలాడుచుండెను. తనతల్లిమాటలు—తనగృహకార్యముల మాటలు—తనచిన్నితోఁటలోఁ దానుపెంచుకొనుచున్న పూలమొక్కలమాటలు—ఇట్టిమాటలే ఇంద్రనాథుఁ డాత్రముతోఁ డానామాటలనే వినుచు నామె పెంచుకొనుచున్న పూలమొక్కలను చూచుటకై యామెను వెంటఁబెట్టుకొని తోఁటలోనికిఁ బోయెను. నిబిడతరుషండమధ్యమునుండి యుదయపూర్ణచంద్రుఁడు తొంగితొంగి చూచుచుండెను. కౌముదిచ్ఛాయలాగసమునఁ బ్రసరించుచుండెను. క్రమక్రమముగఁ దరుపత్రములలోనుండి సుమనోహరంబులగు వెన్నెల వెలుంగులు పొడచూపనారంభించెను. కొలఁదిసేపటిలోనే రేరాజుపైకి

వచ్చి స్వర్ణమయంబు లగుతన కాంతులను విస్తరింపఁ జేయుచుండెను. ఆ కాంతులలో సరళ కోమలస్నిగ్ధశరీరము మెఱయుచుండెను, నామె వదనమండలమున గిరోరిభావము నర్థిల్లుచుండెను. మందహాసచంద్రికా విలసితంబు లగుసుధరోష్ఠములు మనోజ్ఞ మధురినూమయములై భాంతి ప్రభాతరళితంబులగు కనుదమ్మలు ప్రేమరసప్రపూర్ణములై యుండెను. ఇంద్రనాథునకు నోటినుండి మాట వెడలుటలేదు. అతఁడు ప్రేమరస పూరితంబు లగుకటాక్షములతో నామెనవవయోవిలాసమును గాంచుచుండెను. ఆసౌంద్రసీలకుంతల రాయణీయకమును, ఆగ్గనుస్నిగ్ధ భ్రూలతా విలాసమును, ఆప్రేమపూర్ణవిశాలనయన లావణ్యమును అమనోజ్ఞవదన కమలవికాసమును గాంచుచుండెను. చాలసేపైనతరు వాత మరల "సరళా!" అని పిలిచెను.

ఇంద్రనాథునిగంభీరస్వరమును విని సరళ యించుక యచ్చెరు వడి యాతనిమొగమువంక జూచెను. అతనిస్నానవదన మప్పుడు మఱింతస్నానమయ్యెను.

ఇంద్ర—సరళా! నిన్నొకజాములు కిదిగో కడసారి యని తోఁచుచున్నది.

సరళవికసిత నయనములనుండి యొకటిరెండశ్రులు రాలెను. ఆమె 'అదియేమి? నీవికముగా రుద్రపురము వెడవా?' అని యడిగెను.

ఇంద్ర—ఔనండను నేను రుద్రపురమునకు వెడలి చాలను, దానికి గారణము నీకుఁ క్రమముగా బోధపడఁగలను.

సర—ఈగ్రామమునకు దుడుకుటవలన నీకు గష్టమేమి? నీవు మాయింటియం దుండఁగూడదా? నేను మాతల్లితోఁ జెప్పిన నీయుపకారమెయు నంగీకరించును. మాకుఁ గలనామాన్యస్థితివలననే సంచారము జరుగఁగలదు. నీకుతనూత్రమునకు కష్టము కలుగదు. సుఖముగా నుండవచ్చును.

ఇంద్ర—సరళా! నీవు మూర్తీభవించినదయాదేవతవని తోచుచున్నది. దయయే నీశరీరమై యున్నది. నీయనురాగమునకుఁ బాత్రము లేదు నాకు భోజనమున కంతకష్టము లేదు. నేను నవీనదాసునింట నతిథినై యున్నవాఁడను. నీచెలికత్తెయగునమల నన్ను బాగుగనాదరించుచున్నట్లు నీవెఱింగియేయుంటివి. ఒక వేళనటనుండుట నాకనుకూలముగ నున్నప్పుడు మఱియొకచోట నుండుటకుఁ గూడ నాకవకాశమున్నది. నేనితరకారణములచే గ్రామమును విడువవలసి వచ్చినది.

సర—కేవల మీగ్రామము నేల విడువవలయును?

ఇంద్ర—సరళా! నేను వెడలిపోయినచో నీమనసునకుఁ గష్టముగా నుండునా?

సర—విచారము లేక యెట్లుండును? నీవు మమ్ము విడిచిపోయినచో మావారని చెప్పఁదగినవా రింక నెవ్వరుందురు?

ఇంద్ర—సరళా! నీవిచారము చూచి నాహృదయము బ్రద్దలగుచున్నది. కాని, యెట్లయినను నేనీగ్రామమున నుండఁజాలను. నాకు సెలవొసఁగుము. నాకార్యము సిద్ధించి, నేను ప్రాణములతో నుండుట తటస్థించునేని నేనప్పుడు మరల నిన్నుఁ జూచెదను. అట్లు తటస్థింపనేని మనకిదియే కడపటిసందర్శనమని తలంచుకొనుము.

ఇంద్రనాథుఁ డింక మాటలాడలేకపోయెను. నీలోత్పలసన్నిభములగు సరళ నయనంబు లశ్రుపూరితము లయ్యెను. సరళ యింద్రనాథుని సోదరునివలెఁ బ్రేమించుచుండెను. అట్టి ప్రీతితక్క మఱి యెట్టిభావము నామెహృదయకోరకమును రేకెత్తింపలేదు. వారికిల్లుడఁబాటు కలుగుననియు, నందుమూలమున మనోవ్యథ కలుగుననియు నామె యెఱుంగదు.

పూర్ణిమాయామినీ విలాసలసిత మగు నాయుద్యానవనమున వారిరువురును నొకరిచేయి నొకరు పట్టుకొని పరస్పరముఖావలోక

నము చేసికొనుచుండిరి—పరస్పరసందర్శ నానందామృతమును నయ నములతో నాస్వాదించుచుండిరి. అనోన్యముఖావలోకనమున వారల హృదయవేదన యించుక శమియించెను.

చాలసేపై నతరువాత నింద్రనాథుఁడు ప్రియపూర్వకముగ సరళ కన్నీరు తుడిచి యూఱడించి "సరళా! నేను ధర్మమును గౌరవించుట కొఱకును, పాపమును శిక్షించుటకొఱకును, పోవుచుంటిని. భగవం తుఁడు నాకనశ్యము మేలుచేయఁగలఁడు. అతనిప్రాపు కలిగినచో మఱి యెవ్వరిభయమును లేదు. తప్పక కృతార్థుఁడనై మరల నీ యొద్దకు వచ్చెదను" అనియెను.

సరళ యించుక తొట్రిపడి "అట్లయినచో నెప్పుడు వచ్చెదవు?" అనియెను.

ఇంద్ర—ఆఱుమాసములలో వచ్చెదను. నేఁడు పూర్ణిమ. నేటినుండి యేఁడవపూర్ణిమాతిథికి సరిగవచ్చి నిన్నుఁ జూచెదను. అట్లు రాకపోయినచో నింద్రనాథుఁ డీలోకమునకే లేఁడని తెలిసి కొనుము.

అని చెప్పుచుండఁగా ద్వారమునొద్దఁ జప్పుడయ్యెను. దాసి వచ్చినదని యెంచి సరళ తలుపు తెరచుటకై పోయెను. ఇంద్ర నాథుఁ డామెను కన్నారఁగాంచుచుఁ దనలో "హా! పరమేశ్వరా! ఈ రమణీరత్నమును బొందుటకు సాహాయ్యముచేసి యనుగ్రహిం పుము. ఈ సతీతిలకమును బడయఁజాలనిచో నాయీ హృదయము శుష్కమై, శూన్యమై, నాయీ జీవితము మనుభూతియ నిరర్థకమై పోఁగలదు" అని యనుకొనియెను.

ఐదవప్రకరణము

And there were sudden partings, such as press
The life from out young hearts, and choking sighs,
That ne'er might be repeated. Who could guess,
Ife, er again should meet those mutual eyes,
Since upon a night so sweet such awful morn could rise.
Byron.

సమరసింహుఁడు వంగదేశమునం దున్నహిందూజమీందారు లకు వారిసంపత్సమయములఁ బరమబంధుఁడై, యాపత్సమయముల నాశ్రయస్వరూపుఁడై యుండెను. ఆతఁడు తన సాహసమువలనను, బాహు బలమువలనను గడించినఖ్యాతివలన స్వధర్మావలంబులగు జమీందారుల గౌరవమున వర్ధిల్లఁజేయుటకుఁ బ్రయత్నించుచుండెను. ముఖ్యముగ నావంగరాజ్యమున నాపత్కాలములం దాతనిసాహా య్యము నందని జమీందారుఁడొక్కఁడును లేఁడు ప్రజారంజకుఁడును, ఇచ్ఛాపురపు జమీందారుఁడు నగుననగేంద్రనాథచౌధురి యనునాతఁ డాసమరసింహునకు విశేషప్రీతిపాత్రుఁడై యుండెను. నగేంద్ర నాథుఁడు సమరసింహునిం దనయన్న పోలికఁ జూచుకొనుచుండెను. ఆతనియాజ్ఞ లేకుండ నింద్రనాథుఁ డెట్టికార్యమును చేసి యెఱుంగఁడు.

సమరసింహుఁడు నురణించినవెనుక నగేంద్రనాథుఁడు సమరసింహుని భార్యను గూర్చియు, బిడ్డనుగూర్చియు, వెదకించెను. వారిరువురును మాఁపువేషముతోఁ జంపుశ్వేష్టితదుర్గ మునుండి తప్పించుకొని పోవుటవలన వారియునికి యెవ్వరికిని దెలియక పోయెను. అంతియకాక సమరసింహుని భార్యాపుత్రికల విషయ మున విశ్వాసము చూపినయెడల సూతనమంత్రియై వచ్చినసతీశచం ద్రుని కోపమునకుఁ బాత్రుఁడను కావలసి వచ్చునేమోయనుభయము

కూడఁ గలుగుటచే నగేంద్రుఁడు వారివిషయమునఁ దనకుఁగల యాంతరంగిక విశ్వాసమును ప్రకటింపఁ జాలకపోయెను. మానవ హృదయమునఁ గలప్రేమరజ్జువునది యతిసూక్ష్మ మైనది, మఱియు క్షణస్థాయి యైనది స్వార్థపరత్వ మతిప్రబల మైనది. దినదినమునకుఁ నెలనెలకును నగేంద్రనాథుఁ డభివృద్ధి నందు చుండెను. మంత్రికిఁ బ్రీతిపాత్రుఁడై, ధనమునఁదును, గౌరవమునఁదును నధికారమునఁదును, నున్నతిఁగాంచుకొనుటకు ప్రయత్నించుచుండెను దినములును, మాసములును, గడచిపోఁ బనకొలఁది హతభాగినియుఁగు మహాశ్వేత యెడలను, మఱపు కలుగ నారంభించెను. క్రమముగ నొకవత్సర మగునప్పటికి వారివిచారమునే మఱచిపోయెను. వారీప్రపంచమున నుండిరనుసంగతియే సంపూర్ణముగ మఱచిపోయెను.

పాఠకోత్తములారా! నగేంద్రనాథుఁ నింగూర్చి కృతఘ్నుఁడని యేల నిందించెదరు? ఈవిశాలప్రపంచము నొకసారి చూడుఁడు! సామాన్యలోకస్వభావమును పరికింపుఁడు! లోకులనడవడులఁగూర్చి యోచింపుఁడు! ఈలోకమున నెంతమంది, యుపకృతులగువారు తాముపొందినయుపకారమునకుఁ బ్రత్యుపకార మాచరింప సంసిద్ధులై నిష్కపట కపటరహితమగు హృదయమునుగనఁటికితముగఁ జేసికొనుచున్నారు? ఎంతమంది పూర్వకృతోపకారమును జ్ఞప్తియం దుంచుకొని స్వార్థసాధనము నుండి విరమించుకొనుచున్నారు? స్నేహమును, దయయు, మమతయు, సహానీయము లగుపదార్థములు వానికి స్వార్థపరత్వమనునది ప్రతిబంధించి యుండినచో స్నేహ మెన్ని దినములు నిలిచియుండఁగలఁగు? విశ్వాసపాత్రంబగువస్తువు కన్నులకగపడనిచోట నున్నప్పు డావస్తువునందువిశ్వాస మెంతకాల ముండఁగలదు? మనము నగేంద్రనాథునిపైఁ గోపించి యాతని నిందించుటకే తొడంగినయెడల మొట్టమొదట నాతఁడు చేసిన యపరాధము మనము చేయకుండ నుండవలయును. అట్లు

చేయకుండుటకుఁ బ్రయత్నింపవలయును. దరిద్రకుటుంబములోనివారనేకులు తమ కేదేనిసాయము చేయవలయునని మనయొద్దకు వచ్చి యాశ్రయించుచుందురు గదా? దిక్కులేని యనాథులగు నబలలు చాలమంది మనవలన నుపకారము నందవలయునని మనయొద్దకు వచ్చుట లేదా? దుఃఖప్రపూర్ణ మగునీప్రపంచమునఁ దెల్లయెడల దుఃఖమునే చూచుచుందుము. అదుఃఖము నంతను నివారించుట మనుష్యునకసాధ్యమే యగును. కాని, యాకలి గొనియున్న దీనుని కొకనిక్కిన నన్నమునుపెట్టఁగలిగితిమేని, అనాథయగుసొక యబలకన్నీరైన నిలుపఁగలిగితిమేని మనమీశ్వరసృష్టిమున—ఈప్రకృతిరంగమున—జనియించుట నిరర్థకముకాఁబోదను.

నగేంద్రనాథునికుమారుఁ డగునరేంద్రునిజన్మముమాత్ర మీప్రపంచమున సార్థకమైనది. అతఁడైశ్వర్యవంతుఁ డగుజమీందారునికుమారుఁడయ్యున్నను నాతని నైశ్వర్యమునఁ దాగలేదు గొప్పవంశమున జనియించినను, కూలిపనులను చేసికొనుచుండు పేదరైతులతో మాటలాడుటకే యాతఁడు ముచ్చటపడుచుండును. ఒక్కొకప్పుడు వారలతోఁ గలిసియుండుటఁ కిచ్చగించుచుండును. నిలఁతనూతఁడు దీనులకుఁ బరమబంధువే యుండును. ఆతఁడు చాలసారులు మారువేసము వేసికొని పోయి రైతులపల్లెటూళ్ళయందుఁ దిరిగితిరిగి వచ్చుచుండును. సాయంకాలమున దరిద్రకృషికగృహంబులకుఁ బోవులన్నియును వచ్చి కొట్టమునఁ గట్టఁబడినతరువాత—దీపములు పెట్టినతరువాత నాతఁడు వారలశకటీనములప్రక్కలనుండి దిరుగాడుచు వారిదరిద్రదశలనుగూర్చి పరితపించుచు, వారిమాధ్యమునఁడలి నిష్కలంకతనుగూర్చియు, దుఃఖసమయములందును, కష్టకాలములందును, సహస్వులకుంబోలెనున్న వారలధైర్యమునుగూర్చియు, సహనభావమునుగూర్చియు యోచించుచు, యుగయుగాంతరములనుండి యొక్కటే

సెలవుదీసికొనిపోవుటకై వేచి యుండెను. అతడు నచ్చినమహాశ్వేతం జూచి "మీరవలంబించినదృఢవ్రతమువలన సతీశచంద్రుని సంహరించినవేకాని. నేను మీకుమారికపాణిగ్రహణమును చేయఁజాలనని తోఁచుచున్నది" అనియెను.

మహా—ఔను చేయఁజాలవు.

ఇంద్ర—ఆశీర్వాదము చేయుము! నేనట్టియుద్దేశముతోడనే యిప్పుడు బయలుదేరుచున్నాను! మీయాశీర్వాదబలంబున నామనోరథము సిద్ధింపఁగలదు.

మహా—అట్లే యాశీర్వదించుచుంటిని. దేవదేవుఁడగు పరమేశ్వరునికృపవలన నీప్రయత్నము సఫలమగుఁగాక! కాని, నీవు చిన్నవాఁడవు బుద్ధికుశలుండును, చతురమతియు నగు మంత్రిని నివెట్లు నిర్జింపఁగలవో, నాకు బోధపడుట లేదు.

ఇంద్ర—ఇప్పుడాసంగతి నాకును బోధపడుట లేదు. ముందేమగునో చూచుకొనవలయును.

మహా—అవశ్యము నీకు విజయము కాఁగలదు. ధర్మమునకే విజయము కానియెడల నిర్దయహృదయసంసారమంతయును నశించిపోవలసినదే యిమ్మట బరమేశ్వరు నారాధించువారెవ్వరు?

ఇంద్ర—(ఇంచుక యోచించి) సర్వదా ధర్మమే జయముఁ గాంచినయెడల మీభర్త యగు సమరసింహుఁడు చంపఁబడకయే యుండును; సతీశచంద్రుఁడు వంగదేశమునకు ప్రభానుఁడు కాకయే యుండును. మానవజాతి యెల్లప్పుడును ధర్మమార్గమును బట్టియే పోవుచుండుట లేదు. ఎక్కడఁజూచినను పాపమునకే గౌరవమతి నియుంచుచున్నది. దుష్కృత్యాపరులును, దురాచారులును, కపటమార్గప్రవర్తకులును ధనగౌరవైశ్వర్యములఁ గాంచుచున్నారు. పరమధార్మికులును, పవిత్రహృదయులును, పరోపకారులును, పదచ్యుతులై

పీడింపఁబడుచుండిరి. ప్రపంచము పాడైపోవక యింక నిలిచియున్న దేమున్నది? ధర్మమునకే నిజముగ నెల్లప్పుడును జయము కలిగినచో పాపకర్ములును, కపటాచారములును ప్రపంచమునఁ బేరు లేకుండఁ బోవలసియుండుచు. కాని, యధర్మమునకు జయ మేల కలుగు చుండెనో చెప్పుట యెవరితరము? జగన్నాటక సూత్రధారుఁ డగు పరమేశ్వరుని విలాసముల నెఱింగినవార లెవ్వరున్నారు?

పిమ్మట మహాశ్వేత పిచ్చివిశ్వేశ్వరి చెప్పినమాటల నింద్ర నాథునకుఁ దెలియఁ జేసెను. ఇంద్రనాథుఁ డాశ్చర్యపడి "ఆయున్మాదిని, మానుషియో, యోగినియో, కాక ప్రేతకన్యకయో, దేవతయో నిశ్చయింపఁజాలము; కాని, యామె చెప్పినమాట లన్నియు శిలాక్షరములే" అనియెను.

మహా—అవి యెన్నఁడు నసత్యములు కాలేదు. నాస్వామి మరణించుటకుఁ బూర్వ మామె నాభవిష్యమునుగూర్చి చెప్పినది. ఆమె చెప్పినసంగతుల నన్నిటిని నేను నాస్వామికిఁ దెలియఁజేసి మనము సపరివారముగ నిటనుండి యెటకేనిఁ బోవుదమని చెప్పితిని. అందఁుల కాసీరపురుషుఁడు చెప్పిన ప్రత్యుత్తర మింకను నాకు జ్ఞప్తి యం దున్నది. ఆయన "ఘోరతరం బగు రణరంగమున, సమర సింహుఁడు వెనుదిరిగి పోవుట హైందవుఁడుగాని, పఠానుఁడుగాని, మొగలాయిగాని యెన్నఁడును చూచియుండలేదు. పామరుఁ డగు నాసతీశచంద్రునకు భయపడి పారిపోవుటయా? చావవలసియున్నచో జచ్చెదను. యోధునకు భయమనఁ నేమి?" అనియెను.

ఇంద్ర—ఆయున్మాదిని యింక నితరవిషయములం గూర్చి రెండుమూఁడు మాటలు చెప్పిననూటలు నిశ్చయము లయ్యెను. మీరి గ్రామమును విడిచిపోవుటకంటె నిప్పుడు మఱియొక యుపాయ మేమియును తోఁచుటలేదు.

మహాశ్వేత తనలో ''ఆ యున్మాదిని, వెనుక నొకటిరెండు సారు లాకస్మికముగ నగపడి చెప్పినమాట లేవియు నసత్యములు కాలేదు. ఈసారి దురాత్ముడగు సతీశచంద్రుడు సమరసింహుని రాణికిఁ గూడ నేదేనొక యపకారమును చేయ నుద్యుక్తుఁడై యున్నట్లు ముందుగా నెట్లో గ్రహించి యీమె మనతోఁ జెప్పుటకు వచ్చియుండును''అని యోచించుకొని పిమ్మట ''నేఁడే యీ గ్రామమును వదలిపోవుట శ్రేయము''అని చెప్పెను.

ఇంద్ర—నీవిచ్చటికిఁ బోయిన భద్ర మగునని యూహించితిరి? మాయింటికి రావలయు ననిమిమ్ము వేఁడుకొనవచ్చునా?

మహా—మహేశ్వర మందిరకర్త యగు చంద్రశేఖరుని యింటికే మరలఁ బోయెదను.

ఇంద్రనాథుఁడింకఁక ఖిన్నహృదయుఁడై యేమియుఁ బ్రత్యుత్తర మీయ లేదు. వెంటనే యీమాయావిని విడిచిపోవుటకుఁ బ్రయత్నము లారంభమయ్యెను.

మహాశ్వేత సరళతోఁ దనవృత్తాంతమంతయును దెలియఁజేసెను. బాలికసముచితం బగు నామెముఖమండలము నెల్లవోయెను. ఆయా సంవత్సరములకాల మట నుండుటవలన నాబాలిక కాదుగ్రపురము నందలిమమత హెచ్చయ్యెను. పరిశుభ్రమగు నాకుటీరము, ఆయుద్యానపనము, అందుఁ బెంచుకొనుచున్న నానావిధ పుష్పలతా కుండికలు,—అవి యన్నియు నామెకుఁ బ్రాణసమానము లయ్యెను. అట్టివాని నన్నిటిని వదలి పోవలసివచ్చెఁగదా. ఎల్లవారినచో రుద్రపురము నందలి పక్షులకలకలస్వనములు చెవులఁబడవు. పగలు రెండుజాములవేళ నిస్తబ్ధముగనున్న యీమామిడితోఁటలో రాకపోకలు క్రిందఁ గూడుచుండి పనులను చేసికొనుట తప్పిపోవును. సాయంకాలమున నమలమధురమందహాసవికసితవదనమును చూచుట లభియింపదు

అమలపేరు జ్ఞప్తికి వచ్చినతోడనే యామెకన్నులనీరు నిండిపోయెను. అప్పుడు సరళ 'అమ్మా! నేనుపోయి యమలయొద్ద సెలవుతీసికొని వచ్చెదను' అనియెను సరళ యమలను చూచుటకుఁ బోయెను.

ఆమె యమలయింటియొద్దకుఁ బోయి 'అమలా!' అని పిలిచెను, ప్రపుల్లవదనయై వెలుపలకు వచ్చినయమల—సరళలు పరిహాసముచేయుటకై నవ్వుచువచ్చినయమల—సరళమ్లానవదన కమలమును గాంచెను. తోడనే యామెనగుమొగమ్ముకూడ మ్లాన మయ్యెను. అమె యధరబింబమునఁ జెలువొందుచున్న చిఱునగవు జారిపోయెను. సరళకన్నుల నీరు నిండి చెక్కులఁ బ్రవహించుచుండెను. అమల సరళను సమీపించి యతిప్రేమమున 'ఇదియేమే యిట్లుంటివి?' అని యడిగెను.

సర—'మాయమ్మయు నేను నీయూరువిడిచి పోవలసివచ్చుటచే నేనుఁ జూచుట కిదియే కడసారిచూపు' అని చెప్పి యామె యమలవక్షోభాగమున మొగముంచుకొని కన్నీరుమున్నీరుగఁ బ్రవహింపఁజేయుచు నేడువ నారంభించెను. రాత్రి రెండుజాములవేళఁ నాకస్మికముగ నాసమాచారమును వినినితోడనే యమలతలపైఁ బిడుగు పడినట్లయ్యెను. ఆమె మొట్టమొదట సరళమాటను నమ్మలేదు. కాని, సరళయవస్థను చూచినతరువాత నట్టిసందేహమునకవకాశము లేక పోయెను. అప్పుడామె యశ్రువేగమును సహింపఁజాలక కన్నీటితో సరళచికురజాలమును దడిపివైచెను.

చాలసేపైనతరువాత నమల యతికష్టములో మనసుకుదురు పఱచుకొని 'అదియేమేసరళా! నన్నుఁ జూచుట కిదియే కడసారి కావలయునా? నీవెచ్చటనున్న నేనచ్చటికి వచ్చి నిన్నుఁ జూచెదను. మీరిప్పు డీయూరు విడిచి పోవుటకుఁ గారణ మేమి?' అనియెను.

సర—(ఇంచుక యాఱడిల్లి) నాకాసంగతి తెలియదు. మాయమ్మ నాతో జెప్పలేదు. మేమిప్పు డిచ్ఛామతీనదీతీరముననున్న మహేశ్వరమందిరమునకుఁ బోయెదము.

అమ—మహేశ్వరమందిరము, నీయూరును సరిహద్దుగ్రామములే. నేను నిత్యమును వచ్చి నిన్నుఁ జూచుచుండెదను. అందుల కింతత్తరమెందులకు?

అనిచెప్పి యించుకసేపాగి పిమ్మట నమల 'సరళా! కొంచెము సేపాగుము! ఇప్పుడేవచ్చెదను.' అని చెప్పి లోనికిఁ బోయి వెంటనే మరల వచ్చి సరళపయ్యెదచెఱఁగున నేదియో యొక పదార్థమును మూటకట్టెను. సరళ యుదియేమని యడిగెను. 'మతియేమియుఁ గాదు—మార్గమధ్యమున నాకలి యయ్యెనేని తినుటకించుకయడుకులను, బెల్లమును కట్టితిని. నాతోడు! దీనిని పారవేయవలదు.' అని చెప్పి యమల పదిరూపాయల నామెచెఱఁగునఁగట్టెను.

సెలవుదీసికొనునప్పు డమల తన చెలికత్తచేయి పట్టుకొని "సరళా! చింతింపవలదు. మహేశ్వరమందిరమునకు వేగముగనేవచ్చి నిన్నుఁ జూచెదను. ఇంతలోనన నీవు నన్ను మఱచిపోకుండ నుండుటకు నీయొద్ద నాదొక యూనవాలుండనిమ్ము" అనిచెప్పి తనకంఠమునందున్న యొకబంగరుసరమును తీసి సరళకంఠమునవైచెను. సరళ సలదని యభ్యంతరపఱచెను. అమల "నీవు దానిని తీసికొననిచో మఱచెదవనియో నిశ్చయించుకొందును." అనిచెప్పెను. సరళయేమియు ననఁజాలక యూరకుండెను. అమల తనహారమును చెలికంఠమునఁ జేర్చి కన్నీరునిండ సరళకు సెలవొసంగి పంపించెను.

ఇంతలో నింద్రనాథుఁడు పడవను సిద్ధపఱచెను. మహేశ్వేతయు, సరళయుఁ, బడవయెక్కి యింద్రనాథునితోఁ గూడ బయనము సాగించిరి. పడవ యిచ్ఛామతీనదియందు మెల్లమెల్లగ బయలుదేరెను. అందందు నది మిగులవిశాలమై యిరువంకలనున్న బయళ్ళయందును, నడవియందును, చెట్లవరుసలయందును, నడవియందును, చెట్లవరుసలయందును, వెన్నెలలో ననుపమానకాంతిని దాల్చియుం

డెను. ఒక్కొక్కచో నది సన్నమై తీరమున వెదిగివంగియున్న వెదు రుపొదలచే నావరింపఁబడియుండెను. అతినాంద్రముగ నలమికొని యున్న వెదురుటాకులసందులనుండి చంద్రకిరణములు ప్రవేశించి నదీ జలముల మెఱయించుచుండెను. తరంగకలకలస్వనమునఁ బ్రవహిం చుచున్న యానదీజలములపైఁదేలి యాచిన్ననౌక జరగిపోవుచుం డెను. సరళ యాప్రకృతి రామణీయకమును గాంచుచు శ్రుతిమధు రంబగు నాశబ్దమును వినుచు నిదిరించెను. ఇంద్రనాథుఁడా మెయొద్ద నూరుచుండి రాత్రియంతయు మేల్కొనియుండి నిర్మలకౌముదీప్రభ లలో మెఱయుచున్న యామెముఖ మండలమును గాంచుచుండెను. తెల్లవారుసరి కాపడవ యిచ్ఛామనదీతీరమున నున్నయొక చిన్న గ్రామమునొద్ద కేవునకుఁ జేరెను. ఆగ్రామము సుప్రసిద్ధం బగుమహే శ్వరమందిరమునకు మైలుదూరమున నుండెను. ఆగ్రామమునకు సలు పంకలను నడవిపెరిగి మూసికొనియుండుటవలన నాయూరికి వనగ్రా మమని పేరుకలిగెను. మహేశ్వరమందిరధర్మకర్త యగుచంద్రశేఖ రుఁడును, మిగిలినయర్చకులును తరచుగ నాగ్రామమునకు వచ్చు చుందురు. మహాశ్వేతయు, సరళయు, నింద్రనాథుఁడు నటఁ బడవ నుండి దిగి కాలి బాటను బట్టి నడచి పోయి చంద్రశేఖరాశ్రమమున ప్రవేశించిరి.

ఆఱవ ప్రకరణము

Now naught was heard beneath the skies,
The sounds of busy life were still,
Save an unhappy lady s sighs,
That issued from the lonely pile.
Mickle.

సంధ్యాకాలము, విశాలమగు పెద్దబయలునందుభీమకాంతచతు ర్వేష్టితదుర్గమును, ప్రాసాదములు, కానవచ్చుచుండెను. యమునానది యాదుర్గమునకుఁ జుట్టుకొని కలనిస్వనంబునఁ బ్రవహించుచుండెను. దుర్గముచుట్టునున్నప్రదేశముతీరమణీయముగ నుండెను కనుచూపుమేర చక్కనిలేఁబచ్చికతో నలంకరింపఁబడినబయలు దర్శనీయమైయుండెను సూర్యదేవుఁడస్తమించినను పశ్చిమదిక్కుమీఁపున మేఘము రక్తవర్ణమును దాల్చియుండెను. పాదచారిణియై, శాంతప్రవాహినియై యాదుర్గమును చుట్టుకొని పోవుచున్న యమునానదీగర్భమునందారక్త మేఘము ప్రతిఫలించుచుండెను, సంధ్యాచ్ఛాయ నిస్తబ్ధమైయున్న యా బయలునకు మెల్లమెల్లగ దిగివచ్చుచుండెను. అట్లు వచ్చి యాసాయం కాలశోభను మతింతరాణీయకముగఁ జేయుచుండెను. ఆబయలు నందుమాత్ర మెట్టిశబ్దమును లేదు. అప్పుడప్పుడు వాయుసంచాలనమున వచ్చి వచ్చి క్రమముగా మందీభూత మగుచున్నజానపదఘోషము వినవచ్చుచుండుటయే కాకపొలములనుండియిండ్లకువచ్చుచున్నకృషికు లయొక్కయు, పసులకాపరులయొక్కయు గీతధ్వనులుకూడ వినబడు చుండెను

ఆదుర్గమునకు వెనుకభాగమునమాత్ర మట్లులేదు. అట నొక పెద్దమామిడితోఁట యున్నది. దుర్గముపైనుండి చూచినచో మామిడి చెట్లుతక్క మఱియేవియుఁ గానఁబడుటలేదు. చీకటి చ్చివనకొలఁది మామిడిచెట్లలో మెఱుఁగుడుపురువులు వరుసలువరుసలుగఁ గానవచ్చు చుండెను. ఆఖద్యోతమాలికాపరంపరలు మీఁదికెగయుచు, గ్రిందికి దిగుచు, దూరముగఁ బోవుచు, సమీపమునకు వచ్చుచు, మెఱయుచుండెను. ఆయుద్యానవనమధ్యముననొకసుందరసరోవరముకలదు ఆసరోవరస్వచ్ఛజలఁబుల సమీపతరుచ్ఛాయ లావరించుకొనియుం డెను. ఆసరోవరముచుట్టును నానాజాతికీటపతంగములు తమతమస్వరం బులతో సాయంకాలకీర్తనము సేయుచుండెను.

వెలుపలనుండి చూచినచో దుర్గప్రాసాదము గాఢాంధకారావృతమై యున్నట్లు కానవచ్చుచుండెను. ఒకగదికిటికీనుండిమాత్రము వెలుతురు ప్రసరించుచుండెను అవాగక్షపార్శ్వమునందొకయెలజవ్వని కూహచుండి కగలిలితకపోలయై యేమేమో చింతించుచుండెను.

ఆమె యాకాశతలంబున నుదయించి పొడసగూపుచున్నయొక్క నక్షత్రమునందుమాత్రమే దృష్టి నిల్పుకొని యుండెను. రమణీమూకార యగునాతలోదరి సీమంతమునందలి యొకవజ్ర మానక్షత్రము వలెనే తళతళ మెఱయుచుండెను.

ఆయువతికిఁ బదునేడేండ్లవయస్సుండవచ్చును. నవ్వనంపుఁజెలువున నాజవరాలియంగకము లన్నియు నసాధారణసౌందర్యవికసితములై యుండెను. కాని, యాసౌందర్యము సాధారణయువతీజనసులభంబగు సౌందర్యమువంటిది కాదు. ఆరూపరాశికెదురుగ నిలిచి చూచినచో హృదయమునం దొకవిధమైనప్రేమ యుదయించును గౌరవభావమును శ్రద్ధయు కలుగును. ఆనెలంత తనులత కోమలమై సంపూర్ణమై దీక్షాయుతమై యుండుటయే కాక రామణీయకనిధానమై యుండెను. లలాటముసుస్నిగ్ధమై, సుందరమై, సుప్రశస్తమెయుండెను అంతటిప్రశస్తలలాట మరుదుగ నొకరిద్దఱుపురుషుల కుండిన నుండవచ్చును; కాని తరుణీమణులకుమాత్ర మట్లుండుట యసంభవము. నయనములందలిసుస్థిరోజ్జ్వలత్వమును, నధరోష్ఠములందలిమనోజ్ఞమృదులత్వమును, సమున్నతవదనమునందలి నిర్మలగభీరత్వమును నామె హృదయమహత్వమును వెల్లడిచేయుచుండెను. సర్వాంగకములయందలిభావభంగులను చూచినచో దీర్ఘజ్యోతిర్మయ శరీరిణియగునాతన్వంగి మానవకాంత కాదనియు, దేవాగపరాయణియై, భూలోకరమణీకులసమున్నతిసాధనార్థమై మర్త్యలోకమున కేతెంచినస్వర్గకాంతయనియు బోధ యగుచుండెను.

నిస్తబ్ధమగు నాసాయంకాలమున గవాక్షపార్శ్వమునం దార మణీమణి కూహచుండి సుందరనిర్మలాకాశమువంక జూచుచుండెను.

ఆకాంతామణి వదనమండల మనూర్వసౌందర్యమున మనోజ్ఞమై నిర్మలమై యుండెను. యామిని యతిగభీర యగుచుండెను. విశాలాకాశము క్రమముగ గాఢాంధకారావృత మగుచుండెను. అరమణీమణిహృదయమునందును చింతాయామిని వర్ధిల్లుచుండెను. ఆమెప్రశస్తలలాటమును, క్రమముగ ఘోరాంధకారావృత మగుట కారంభమయ్యెను. ధనుస్సన్నిభంబులగు భ్రూలతలు కుంచితము లయ్యెను. కనుదమ్ములనుండి సముజ్జ్వలతీక్ష్ణజ్యోతులు వెడల నారంభించెను.

ఆసమయమునం దొకపురుషుఁ డాగదిలోఁ బ్రవేశించి "విమలా!" అని పిలిచెను విమల పరికించిచూచెను. ఆతఁ డామెతండ్రి యగుసతీశచంద్రుఁడై యుండెను.

సతీశచంద్రున కింకను నేఁబదివత్సరములు నిండలేదు కాని చూపునకాతఁ డఱువదియేండ్లి ముసలివాఁడుగ నగపడుచుండును. తల యంతయు నరసెను. లలాటము చింతారేఖాంకిత మయ్యెను. ఒడలి చర్మము ముడుతలువడి యుండెను. సర్వాంగకములును కృశించియుండెను. కాని యాతనినేత్రములు కాంతిమంతములై ముఖమండలమున నిరంతర మాలోచన చిహ్నములు పొడకట్టుచునే యుండును. యోచనాకలితమగు నాచరణము, ఆలోచనగర్భిత మగునడవడి, చాతుర్యమువలన సూక్ష్మంబును తీక్ష్ణంబును నగుబుద్ధి సంచాలనము ఆతనిజీవితమును, నంతఃకరణమునుకూడ నతివిశాలదూరదృష్టిగల నానావిధకల్పనా సమాలోచనములచే నిండింపఁబడియుండును. అతఁడు గృహమునఁ బ్రవేశించి విమలాస్థ చింతామగ్నయై యుండుటం గాంచినివ్వెరపడి "విమలా!" అని పిలిచెను.

విమలయు జనకునిం గాంచి తనగాఢవిచారము నించుక మఱచెను. ఆమెముఖమండలమునఁ గానఁబడుచున్న గభీరభావము క్రమక్రమముగ లుప్తమగుచుఁ బవిత్రపితృప్రేమము ప్రకటిత మగుచుం

డెను. ఆమెతండ్రి వచ్చేనతోడనే కనిపెట్టఁజాలక పరాకుగ నున్నం దుల కించుక లజ్జపడియెను. సతీశచంద్రుఁడు "విమలా! ఇంతప్రొద్దు వేళ నిట్టి మానమును దాల్చి కూరుచుండుటకు నీకెట్టి విచారము కలి గెనది?" అనియెను.

విమ—నీవీదుర్గమును విడిచి రేపటిదినమున బయలుదేరి పో యెదవు. మరల వచ్చుట కెన్నిదినములు పట్టునో? మఱియెప్పుడు నిన్నుఁ జూడఁగలుగుదునో? ప్రబలమగునీదుర్గ మెన్నిదినములవఱకు శూన్యమై యుండవలయునో? ఈయాలోచనముల వలన నామనసు చలించిపోవు చున్నది, ఎంతప్రయత్నించినను స్థిరపడుటయే లేదు.

సతీ—విమలా! లేనిపోని విచారము నేల కొనితెచ్చుకొన వలయును? నేను త్వరగనే తిరిగి వచ్చెదను. నిన్ను వదలి చాల దినములు మఱియొకచో నుండఁగలుగుదునా?

విమ—తండ్రీ! నీపు నన్ను విశేషముగఁ బ్రేమించుచుంటి వని నేను బాగుగ నెఱుంగుదును. తండ్రియగు నాతఁడు తనయ నింతకంటె హెచ్చుగఁ బ్రేమింపఁజాలఁడు.

సతీ—అట్లయినచో విచారమెందులకు? నేను సంవత్సరమున కొకసారి రాజధానికిఁ బోవలయునుగదా. ఈసారి నీకేవిషయమున నింత విచారమేల కలుగవలయును?

విమ—ప్రతివత్సరమును నాకింతటి విచారము కలుగుటలేదు. ఈయేఁడు నాత్రిమేమో యొక్కసారిగ భయము తోఁచుచున్నది అందులకుఁ గారణమేమో నేనెఱుంగను. నీవిచ్చటనే యుండుము. ఎక్కడకును బోవలదు.

విమల యీ తుదివాక్యముల నస్పుటముగను నెమ్మదిగను బలికెను. ఆమాటలను విని సతీశుఁడు హృదయముచెదర భయ పడియెను. అతఁడు కొంతసే పూరకయుండి పిమ్మట "విమలా! ఆ

కారణముగ వృథా భయపడియెదవేల? నేను తప్పక పోవలయును. ప్రయాణసమయమున నుఃఖింపవలదు''అనియెను.

విమ—తండ్రీ! వట్టిభయముకాదు. నిన్నరాత్రి నేనొక కల గంటిని. అందు స్వర్గస్థురాలైన మాతల్లి నాయొద్దకు వచ్చి కన్నుల నీరు నించుచు మృదుస్వరముతో ''అమ్మా! నీవు జాగరూకతతో నుండుము. దారుణతరం బగు విపత్తు కలుగనైయున్నది''అని బోధించి నట్లు కల వచ్చెను. ఆమె దీనవదనముతో గన్నీరు విడుచుచుఁ బలికినపలుకు లిప్పటికిని నాచెవులఁ బ్రతిధ్వనించుచున్నవి. నేనెట్టిపాపము చేసికొంటినో, ఎట్టిపాపవిశేషమునఁ బ్రేమస్వరూపిణియగు నాతల్లిని బోఁగొట్టుకొంటినో, ఎంతటి విపత్తు వచ్చుటకు వేచియున్నదో, పరమేశ్వరుఁడే యెఱుంగును! తండ్రీ! తీమియింపుము. నాకు భయమగుచున్నది. నీవిప్పుడు వెడలిపోయినచో మరల రాఁజాలవని భయము తోఁచుచున్నది.

ఇట్లు చెప్పుచు వినుల తనముఖమండలమును తండ్రివక్షమున నుంచుకొనియెను. అప్పుడామె సుస్థిరహృదయముతోడనే యున్న యెడలఁ దనతండ్రి ముఖముకూడఁ క్రమక్రమముగ వికృతమై వాఁడు వారుచుండుటను కనిపెట్టియేయుండును. స్వప్నసమాచారమును విని సతీశచంద్రుఁడు వడంకెను. ఆకస్మికముగ నాతని హృదయమునం దేదియో భయంకర మగు పూర్వవృత్తాంతము జాగరితమయ్యెను. ఆతఁ డేదియో గూఢతరం బగు పాపకృత్యమునకుఁ బ్రాయశ్చిత్త మారంభమైన ట్లనుభవమువలనఁ దెలిసికొనియెను. వినుల నాతని వక్షమున మొగమునుంచుకొని రోదనము చేయుచుండ నామె మూఁ డించుటకైన నాతనికి శక్తిలేకపోయెను. చాలసేపటికాతఁడు మనసు కుదురుపఱచుకొని ''విమలా! ఇదియంతయును కారణములేని వట్టి భయము! నీవు పగలంతయును పనిలేకుండ నుండి లేనిపోని యూహలో

చనములు పెట్టుకొనుచుండుటవలన రాత్రి యదేవిధముగఁ గలఁగనుచుందువు. కొలఁది దినములనుండి నీవు నిరంతరము నాలోచనానిమగ్నవై యుండుచున్నట్లు తోఁచుచున్నది. అంతటి యాలోచనము నకుఁ గారణ మేమున్నది?" అని యడిగెను.

విమ—తండ్రీ! నీవడిగినప్పుడు నేనవశ్యముగఁ బ్రత్యుత్తర మీయవలసినదే. నీకుఁ దెలుపకుండువిషయ మేదియు లేదు. నావిచారమునకు నీవే కారణము. ఒక నెలదినములనుండి నీవెల్లపుడును దుఃఖించుచుఁ జింతానిమగ్నుఁడవై యుండుటను గమనించుచుంటిని. నీయాలోచారము క్రమక్రమముగఁ బ్రగాఢమగుచున్నది. నీవుభుజించునప్పుడు నీకు భోజనముపై దృష్టిలేదు. నీకు రాత్రులయందు నిద్రపట్టుటలేదు. ఒకవేళ నిద్రపట్టినను దుస్వప్నములతో నిండియుండును. పగటివేళ నిన్నెప్పుడు చూచినను నీవాలోచనములలో మునిఁగిపోయియున్నట్లగపడుచుందువు, రాత్రినీవు నిదురించునపుడు చూచినచో దుస్వప్నములవలన నీలలాటముకుంచితమై మొగము వికృతమైకానవచ్చుచుండును. నీకిట్టియాతనం దెచ్చిపెట్టిన విచారమెయ్యది? సామాన్యులగు జమీందారులును, పేదలగురైతులునుకూడఁ బగలంతయును శ్రమపడి రాత్రులయందు సుఖముగ నిదురింతురు. వంగదేశరాజాధిరాజమంత్రి కట్టికొలఁదివిశ్రామమున్నకైన నధికారము లేదా?

ఇట్లు చెప్పుచుఁ గొంతసేపాగి తండ్రి తనమాటలను బాగుగ వినుచున్నట్లు గ్రహించి విమల మఱియును జెప్పనారంభించెను.

నెలదినములనుండి నీయొద్దకుఁ దఱచుగఁ జాలమందిగూఢచారులు వచ్చుచుండు టెందులకు? వచ్చినవారంతయేకాంతముగ వచ్చి యేకాంతముగఁ బోవుటెందులకు? రేయుంబవలు నీవు రహస్యాలోచనము చేయుటెందులకు? వంగదేశమంత్రి కార్యభారము గురుతరమైనదిసేయగును. కాని, దేశసంరక్షణము, ప్రజాపాలన

మునే యుద్దేశముగా గలకార్యములను రాత్రిరెండవజాము వేళ దలు పులుమూసికొనిగూఢచారులతో రహస్యముగ నాలోచించినడపు టంత యావశ్యకమా? ఏమియు నెఱుంగనిబాలికనగునే నట్టిరాజ కార్యములనుగూర్చి మాటలాడుటంతయుచితముకాదు. నాయపరాధ మునుక్షమింపుము. నీవు వివేకవంతుండవు మతియు దూరదృష్టికలవా డవు. బాగుగ నాలోచించిచూడుము. క్రూరస్వభావము గలసర్పము గతి వక్రమైనది. ఉదారహృదయుడగుమహాపురుషునిగతి సరళమై నది. సరళ చరిత్రమును, సదుద్దేశమునుగలవారిగతికూడ వక్రమై యుండు టెందులకు? ఈపలుకులను మనసుంచి వినుము, కపటవర్త నులదురాలోచనములలోఁ బడవలదు. సరళమగుధర్మమార్గము నవ లంబించిచూ నెవ్వరికిని భయపడవలసినపనిలేదు. మతియెట్టి విచారమును లేదు. ఎల్లప్పుడును పాపమార్గమునందేభయము. ధర్మ మార్గము నిరపాయమై నిష్కంటకమై యుండును.

ఇట్లు మాటలాడుచుండఁగా విమలయుదార లలాటమును, వదనమండలమును ప్రదీప్తములగుచుండెను. ఆమెసముజ్జ్వలనయన ములు మెఱుసిపోవుచుండెను. విమలవాత్సల్యగుతనయ. అయిన నామెహృదయమున నైసర్గికగౌరవమును, ధర్మబలమును పూర్ణీభ వించియుండెను. అంతటిగౌరవము వెలువడి ప్రకటమగుచున్నప్పుడు దానియెదుట—నట్టిగౌరవభావప్రపూర్ణయగుపదునేడేండ్లి బాలికయె దుట—జనాకీర్ణంబగు మహారాజసభలోఁ జతురవాగ్వైఖరినిఁ దన సభాపాండిత్యమును జూపి ప్రశంసాపాత్రుండైయున్న సతీశచంద్రుండు నిశ్చేష్టుండై నిస్తబ్ధుండై నిలువఁబడిపోయెను.

'ఎల్లప్పుడును పాపకార్యమునందే భయము! ధర్మమార్గము నిరపాయమై నిష్కంటకమై యుండును' అనునాబాలిక వాక్యములఁ బునరుక్తిగ నన్పుటస్వరముతోఁ బలుకుకొనుచు సతీశుఁ డామందిర మునుండి వెడలిపోయెను,

పీడవ ప్రకరణము

Try what repentance can; What can it not?
Yet what can it when one cannot repent?
O wretched state! O bosom black as death!
O limed soul that struggling to be free,
Art more engaged. Help angels, make assay!
Bow stubborn knees! and hearts with strings of steel,
Be soft as sinews of the new born babe,
All may be well.

Shakespeare.

సతీశచంద్రుఁడు వెలుపలకు వచ్చి తనగదిలోనికిఁ బోయెను. అప్పుడొక సేవకుఁడు ప్రభువును సేవింపవలయు నని యచ్చటకువచ్చెను. సతీశుఁడాతని నొకగ్రుద్దుగ్రుద్ది "శకునినిఁ దీసికొనిరమ్ము" అని యాజ్ఞాపించెను. అప్పు డాసేవకుఁ డటునుండి వెడలిపోయెను.

వెలుపలనున్న యాతని మందిర మతిప్రశస్తమై యతిసుందరముగ నలంకరింపఁబడి యుండెను. క్రింద మనోహరంబు లగుచిత్రములచే విరాజమానంబు లగుచిత్రకంబళములు పఱుపఁబడియుండెను. ద్వారములయందును, గవాక్షములందును, మనోజ్ఞపరిమళవిలసితంబు లగు పుష్పమాలికలు వ్రేలాడ వేయఁబడి యుండెను. అందందు స్తూపాకారములుగఁ బుష్పరాసులు పోయఁబడి యుండెను. దీపములకు నలువంకలను నలఱుజొంపములు వ్రేలవేయ బడియుండెను. సతీశచంద్రుఁ డాసీనుఁడై యున్నచోటు మిగులవెలగల పట్టుదిండ్లచే నలంకరింపఁబడియుండెను. అంతటిసుందరమైన మందిరమునందు—అంతటిమహోపవేశ ప్రదేశమునందుఁ—గూరుచుండి, మహాబలపరాక్రమశాలియై, మహాధన సంపన్నుఁడై, మహారాజాధిరాజునకు మం

త్రీయైయున్న యాసతీశ చంద్రుఁడుకూడ మ్లానవదనుఁడై యుండుట కేమికారణము?

పాఠకమహాశయులు మూవఁటిదరిద్రులైయున్న యెడల—వారెప్పుడైన నీర్ష్యాపరవశులై యున్నతోడ్యోగిజనులం గాంచియున్న యెడల—వారెప్పుడైన వీధివెంబడినే పోవుచుఁ ద్రోవలో నిలువఁబడి పెద్ద మనుష్యులయాస్థానమందిరమున వ్రేలాడుచుండుగాజుబుడ్లలోని దీపముల నాశానయనములతోఁ దొంగితొంగి చూచినయెడల—దనా వాసస్థానమే సుఖావాసస్థానమని నారు నమ్మియున్నయెడల—మా తోఁగూడ వచ్చి లక్షాధికారి యగుశ్రీసతీశ చంద్రునిం గాంచి తమ హృదయములను శాంతింపఁ జేసికొందురుగాక! లోభముసూత్రము దూరముగాఁ జేసికొనవలయును.

సతీశచంద్రునిహృదయము పాపముచేఁ గలుషితమై, పాపాంధ కారముచే నావృతమైయుండెను. అపాపరాశిమధ్యమున నొక్క పుణ్య రేఖమాత్రము కానఁబడుచుండెను—విమలయం దాతనికిఁ గలయప త్యస్నేహము నీలకుంతలములలో నరసినశిరోజమువలె నపాపాంధకా రమధ్యమున రేఖాకృతిని గానవచ్చుచుండెను. ఆతఁడు తనతనయ నతి తరముగఁ బ్రేమించుచుండెను, మిగులమమతతో నతిగారవమునఁబెం చుకొనుచుండెను. ఆతఁడు తనభార్య మరణించినదిమొదలు తనయను స్నేహితురాలిగాఁ జూచికొనుచు నేకార్యమును చేయవలసివచ్చినను ఆమెతో నాలోచించి చేయుచుండెను. అకారణముచే నాబిడ్డయప్ప డప్పుడు స్నేహితురాలివలెఁ దండ్రికాలోచనములను చెప్పుచుండెను. విమల తనతండ్రియం దంతవిశ్వాసముకలదై యుండుటయేకాక, పవి త్రచరిత్రయు, ధర్మపరాయణియు, మానినీమణియు నైయుండెను. ఆమె తనతండ్రిచేయు కపటకార్యములను మూచినప్పటినుండియు నతి వికలహృదయయై యుండెను. ప్రకాశమునెదుట నంధకారము మూ

యమైపోవును. సత్యమునెదుటను, సరళస్వభావమునెదుటను, పాప కాపట్యములు స్వభావముగ భయపడుచుండును. విమలయెదుట సతీశచంద్రుడు నిరుత్తరుడై యుండెను సతీశచంద్రుని చరిత్ర మెంత వఱకు పాపకళంకితమై యుండెనో యీసంగతి విమలయెఱుంగదు. భక్తిపాత్రుడగు తండ్రిచరిత్రము విశేషపాప పూరితమైయుండె నేమో యనుభావము నిర్మలాంతఃకరణముగయీమె కొక్కసారియైన దోచుటలేదు. అయినను తండ్రిచేయు నూతనాచరణములను, సూత నవ్యవహారములను గాంచుటచే నామెహృదయమున సందేహ ముదయించుచుండెను.

ఒకానొక సమయమున, నొకానొక సంఘటనముగాని, యొ క్కమాటగాని యొకరిసహవాసముగానిమనహృదయద్వారమునొక్క సారిగాదరచివైచుటచే నాయవకాశమునుండి చిరతరంగము సము ద్రతరంగమువలె నుప్పొంగి మనహృదయమును ముంచివేయుచుండు ను. మఱచిపోయిన చాలకాలము నాటి మాటజ్ఞప్తికి వచ్చును. స్నేహమయి యగుతనయస్నేహ పూర్వకతిరస్కార వచనము లిప్పు డాతని కావిధముగనే యుండెను. హృదయకుహరమున వ్యథయుద యించెను. దానితో వేయివిచారములు వచ్చి ప్రవేశించెను. పూర్వ వృత్తాంతములన్నియుమ స్మృతికి వచ్చెను. చిన్నతనమునందాడిన యాటలునుచేసినయధ్యయనమును, స్మరణకువచ్చెను. ఏవిద్యాలాభ మాతనివిషయమున విషమయఫలంబుల ధరియించియుండెనో, అట్టి విద్యాలాభమున కారంభదిన మాతనిహృదయమున జాగరితముకా జొచ్చెను. సమవయస్కులగు సహపాఠులతోగూడ నధ్యయనశాల కుఁబోయి యాపాఠశాలలో బూర్వమాతఁడు తనసహాధ్యాయులతో నిష్కలంకమై, నిశ్చింతమైయున్న హృదయముతోహాస్య పరిహాస్య సంభాషణముచేసికొనుచుఁ గాలక్షేపము చేసియుండెను. వానినిస్మరిం

చుకొనుచున్న యాతడిప్పుడు వంగదేశమునఁ బ్రభానపురుఁషుఁడై యుండెను. లక్షాధికారియై యుండెను. ఆద్రవ్యమంతయు వెచ్చపెట్టి నను నొకముహూర్త కాలమైన నాతని కాపూర్వపునిష్కల్మష హృదయముమరల లభియింపఁగలదా? బాల్యముగడచి యీవనకాలము తటస్థించినది. ఆకాలము జ్ఞప్తికిఁదెచ్చుకొనఁగా నదిగభీరపాపరేఖాచిహ్నితమైయున్నట్లు కానవచ్చెను. విద్యాగర్వము, దానిపై ధనగర్వము, దానిపై దుర్ధర్షంబగు ప్రబలోచ్ఛాభిలాషము! ఆతనివిషయమున నాయుచ్ఛాభిలాషమే భయంకరంబగు విషదయుగములోనుయుమునకుఁ గారణమయ్యెను.

పిమ్మటఁ బ్రజారంజకుఁడై మహానుభావుఁడై పీరుపురుషుఁడైయున్న సంసరసింహునినిచారము సతీశచంద్రునిహృదయమున నుదయించెను. వంగదేశమునకు గౌరవవిజయస్తంభస్వరూపుఁడై ప్రజలకు ప్రియజనకస్వరూపుఁడై జమీనుదారులకు జ్యేష్ఠభ్రాతృస్వరూపుఁడై కాయస్థకులంబునకుఁ దిలకస్వరూపుఁడై, సుప్రసిద్ధుఁడైయున్నమహోత్సాహుఁడగు సమరసింహునిప్రాణములను సతీశచంద్రుఁడు హరించివైచెను. తెగపడి రక్తసిక్తమైయున్న యాసమరసింహనియ స్తమాంగమప్పుడాతనికి దలఁపునకువచ్చెను. సతీశచంద్రుఁడు గడగడవడఁక నారంభించెను. రక్తమయంబగు నాభిన్నమస్తకము వికారస్వరూపముం దాల్చి తీవ్రదృష్టులతో సతీశచంద్రునివంక జూచుచు 'సాపమునకుఁ దగినప్రాయశ్చిత్తమగుట కాలస్యము లేదు' అని పలుకుచున్నట్లుతోఁచెను. సతీశుఁడు కన్నులను దెరచిచూడఁ గాలకపోయెను ఆతఁడప్పుడు వెలుఁగుచున్నదీపము నార్పివైచెను. ఓరి మూర్ఖుఁడా? ఈదీపమార్చినఁనేమిలాభము ? నీస్మృతిదీపము నెట్లార్పఁగలవు ?

సతీశచంద్రుఁడు ఘోరాంధకారమునఁ గూరుచుండి యేమి యాలోచించుచున్నాఁడు ? ఆవిచారము ననుభవించుట యెవ్వరికి

సాధ్యమగును ? ఆయాతన వేయితేళ్ళు కుట్టినంతకంటెను విశేషక్లేశదాయకమై యున్నది సతీశచంద్రుఁ డట్టియాతనచే నస్థిరహృదయుఁడై తనలోఁ దానే "ఆపాపమునకుఁ బ్రాయశ్చిత్తము లేదా? అట్టి ప్రాయశ్చిత్తమే యున్నయెడల నాహృదయరక్తముతో నైన నభిషేకము చేసి ప్రాయశ్చిత్తము చేసికొందును. ఓపరమేశ్వరా నీవుతోడగుము ఇప్పుడు—ఇఁకముందుఁగూడ నాబిడ్డఁచెప్పినరీతి నాచరించెదను. ధర్మమార్గమునఁ బ్రవర్తించుటకుఁ బ్రయత్నించెదను సత్యముఁగొప్పుకొందును. క్షమించుటకుఁ బ్రార్థింతును. క్షమించుటకంగీకరింపనిచో నిరర్థకంబగు నాహృదయరక్తముతో సమరసింపఁబునిరక్తప్రవాహమును వర్థిల్లఁజేసెదను" అని యనుకొనుచుండెను.

ఆయుత్తరక్షణమునసే శకుని యామందిరమునఁ బ్రవేశించెను. ఆతఁడు లోపల ప్రవేశించి "ఇదియేమియంధకారము ! ఈచీఁకటిలో నాకళ్ళు నెట్లు కూరుచుంటిరి ?" అనియెను.

సతీశుఁ డతిగంభీరముతో "వెలుతురును సహింపఁజాలను. హృదయముగాఢాంధకారబంధురమైయున్నది. నాజీవనాలోక మనంతాంధకారముతోఁ సతీక్షణముఁగ గలసిపోనున్నది. నామానవలీల సంపూర్ణముకావచ్చినది." అనియెను.

శకుని యందులకు మారువలుకఁజాలక యొకసేవకునిం బిలిచి దీపమువెలిఁగింపుమని చెప్పెను సేవకుఁడు దీపమును వెలిఁగించి వెడలిపోయెను.

సతీ—శకునీ ! నీమాటలను విని నేనింతవఱకును, పనిచేసితిని తుదకెట్టిఫలము కలిగినదో చూచితివా? నాకుఁ బరలోకములేనేలేదు. సరిగదా యిహలోకమునసైన సుఖము లేకుండఁ బోయినది. ఈపాపసముద్రమున— ఈవిపత్సముద్రమున— ననున్ముంచివైచినవాఁడవు నీవు—ఇంతకంటెను నీవు నాకుఁ జేయవలసిన దింకేమున్నది ? ఇఁక

నన్ను విడిచిపోయి మతియెన్నటికైన నున్నతశీలురగుమహానుభావులను పాడుచేయుటకుఁ బ్రయత్నింపుము. నేనుచేసినఘోరపాతకమునకుఁ బ్రాయశ్చిత్తమేదియైన నున్నయెడల నిప్పుడు దానినాచరించుటకు నేను ప్రయత్నించెదను.

ప్రభునిగంభీరస్వరము నాలకించి శకుని యదరిపడి ప్రభుహృదయమున నుదయించినసంక్షోభమును, క్రోధమును సామాన్యమైనవికావని గ్రహించి కపటశోకమునభినయించి నాలుగైదుకన్నీటిబిందువులనువిడిచి ''నేను ప్రభువులయున్నతగౌరవకాలమునందు వారికిఁ బ్రీతిపాత్రుఁడనై యుండవలయు ననునభిలాషకలవాఁడనేకాని యితరదురుద్దేశములు కలవాఁడను గాను. ఇప్పుడు నిజముగ సర్వనాశనమే దేని సంభవించునెడలఁ బ్రభువులకుసంభవించుదానిలో నేనుభాగహారినికావలయునాయే కోరుకొనుచుంటినిగాని, నాకితరస్వార్థమేదియును లేదు'' అనియెను.

సతీ—శకునీ ! నీమాటలు మిగుల సంపుగా నున్నవి పరమేశ్వరుఁడు విషపాత్రమును పాలతో నిండులకు మూసియుంచెనో బోధపడకున్నది.

శకు—నేను పాపాత్ముఁడనే యగుదును. అట్లు కానిచో బ్రభుభక్తి కిట్టిఫలమెందులకు ఫలియించును ?

ఇట్లు పలుకుచు శకుని కన్నీరువిడుపనారంభించెను. సతీశచంద్రుఁడుచూచి ముగ్ధహృదయుఁడై ''నీవు నాకు మేలు చేయవలయుననియే ప్రయత్నించియుంటివని యెఱుంగుదును. కాని పాపపుణ్యములనందు సర్వదా విపత్తుకలదు. శకునీ ! అదిగాక యున్నపిం గానుమట్టకింకొక మార్గములేదా?'' అనియెను.

శకుని తన కన్నీరు నిరర్థకము కాలేదని తెలిసికొని ''ప్రభుభక్తియే పాపమైనయెడల నేను బాపాత్ముఁడనే యగుదును—అంతకంటె వేఱుగ నేనేపాపము నెఱుంగను''అనియెను.

సతీ—ఎఱుఁగకపోలేదు—వంగచూడామణి యగు సమర సింహుని వినాశనముంగూర్చి నాకాలోచన చెప్పినవా రెవ్వరు?

శకు—రాజాజ్ఞమూలమున నాతనికి దండనమైనది.

సతీ—మంచిది. ఆతనిజవిూ యిప్పు డెవ్వరివశ మైనది?

శకు—రాజప్రతినిధి ప్రేమతో నేదియెవ్వరికొసంగినను వారి కది శిరోధార్యమైనదియే.

సతీ—శకునీ! చాలు! చాలు! నన్నిట్టిమాటలతోఁ బులిమి పుచ్చి మూఢునిగఁ జేయవలదు. ఇప్పుడు నాజ్ఞాననేత్రములు తెరవఁ బడియున్నవి. అందువలన నాహృదయమునందలి ఘోరాంధకార మును, పాపరాశిని చూచి తెలిసికొనఁగలను. అట్లు తెలిసికొనుట వలననే సహింపఁజాలకున్నాఁడను, ఇప్పుడు నాతనయుచేనుపదేశింపఁ బడి నిజ్ఞానమును పొందితిని.

అనిచెప్పి విమలకును దనకును జరిగిన సంభాషణ మంతయును వివరముగా నాతనికిఁ దెలియఁజేసెను.

శకు—వంగదేశపు రాజాధిరాజునకు మంత్రియగు నాతఁ డొకో బాలిక మాటకు భయపడుట యుక్తియుక్తముగా నున్నదా?

సతీ—బాలిక సత్యమును వచించినయెడల నది బాలికా వాక్యమను నెపంబునఁ బరిహరింపఁదగినదికాదు. పాపమార్గమున భయమున్నది''అను సంగతి నింతకాలమైన తరువాతఁ దెలిసికొనఁ గలిగితిని.

శకు—ఆజ్ఞయైనచో మనవి చేసికొందును—మీకిప్పుడు సంభవించిన కష్టమేదియో తెలియఁజాలకున్నాఁడను!

సతీ—ఇప్పటి కాఱుసంవత్సరములకు మునుపు మహారాజు తోడరుమల్లు ప్రథమపర్యాయము వంగబిహారు దేశములను జయించి ఢిల్లీకి వెడలిపోయిన కొలఁదికాలమున కేగదా పుణ్యాత్ముఁడగు నమర

సింహుఁడు నాచేఁ జంపఁబడియెను! ఆ పాపకృత్యమును నాచేఁ జేయించుటకుఁ గారణము నీవేకదా?

శకు—డిల్లీశ్వరున కధీనమైయున్న వంగబిహారు దేశములకు సేనానాయకుఁ డను మనాయిమఖానుని యూనతిచే సమరసింహుఁడు దండింపఁబడియెను.

సతీ—నిజమే. కాని, యది మన పాపకృత్య మైన కపట తంత్రమువలననే జరగినది. అది జరగినరెండేండ్లకు మహారాజు తోడరుమల్లుఁడు రెండవసారి వంగదేశమును జయించినప్పుడు సమర సింహుని మరణవిషయమై యసత్యసమాచారమును చెప్పి మనము తప్పించుకొన్న సంగతి మఱచిపోయితివా?

శకు—అందువలన నేమగును?

సతీ—మరల నిప్పుడు తోడరుమల్లుఁడు సేనానాయకుఁడై, రాజప్రతినిధియై మాంగీరునకు వచ్చియున్నాఁడు. మనకిప్పుడు తరణోపాయము లేదు.

శకు—ఏకౌశలమువలన నావిద్యమానము లన్నియు నింత వఱకును రహస్యముగా నున్నవో యాకౌశలమే యిప్పుడును సిద్ధముగా నున్నది.

సతీ—దూరదృష్టిగల తోడరుమల్లుఁడు మనపై పుణ్యముచేఁ రాజీతుఁడు కాఁజాలఁడు. నీవు మహారాజుతోడరుమల్లు నెఱుంగవా?

శకు—గాని, అతోడరుమల్లుడే మనకౌశలముచేఁ బరాజితుఁడు కాలేదా?

సతీ—నిజము. కాని యప్పుడాతఁ డొకటిరెండు నెలలుమాత్ర ముండి వెడలిపోయినాఁడు. ఈసారి ప్రతినిధియై వచ్చియున్నాఁడు ఇక్కడనేనివసించియుండును. శకునీ! నీవాలస్యము చేయవలదు. నేను పోయి యాతని దర్శించి జరిగినసమాచార మంతయుం దెలిపి తిమిం

పవలయు నని వేడికొనియెడను. ఆతఁడొకసారిక్షమించి యున్నాఁడు, మరల క్షమింపఁగలఁడు! అటుతరువాత నేనీపాపసంసారమును త్యజించివై చెడను. యోగిస్త్రీ నాపాపమునకుఁ బ్రాయశ్చిత్తము చేసికొనుటకుఁ బ్రయత్నించెదను.

శకు—మీరు మనఃపూర్వకముగా నీసంసారమును బరిత్యజింపఁజాలరు. తోడరుమల్లుఁడు తనప్రియస్నేహితుఁడగు సమరసింహుఁడన్యాయముగఁ జంపఁబడియె ననువార్త సరిగాఁ దెలిసికొన్నమీఁదట నెంతటిదారుణమైనయాజ్ఞ చేయునో మీకు దెలిసినదా?

శకుని వ్యంగోక్తి సతీశునకు మర్మాంతికవేదనను కలిగించెను. కాని యాతఁడేమియు మాటాడక శకుఁడు చెప్పినదే సత్యమనియు, కపటసమాచారము రహస్యముగ నుంచుటయే యావశ్యకమనియు, నదిబయలఁబడినచో దనప్రాణమే నిలువదనియు, మూఢహింసకొని సిమ్మటమతిలోనంతసే పాలోచించి 'శకునీ! నీవు నాకంటెను మిగులఁ బాపాత్ముఁడవు. నీవుపాపమూర్తివే యైయున్నను నీయాలోచనముకంటె నాకువేఱుగతిలేదు. నీమాటకుఁ బ్రత్యుత్తరములేదు.' అనియెను.

శకు—మీయొద్దఁ దర్కించుటకు నాకు శక్తి చాలదు. కాని వంగదేశమునకు మంత్రియైయున్నవానిపై ప్రతినిధియొద్దఁ గొండెము చెప్పుట కెవ్వరు సాహసింపఁదలఁతు? ప్రభూ! నామాట నాలకింపవలయును. ఆతొండ్లనుండి గోప్యముగానున్న సమాచారము ముందు మాత్రము బయల బడునా? నేనారహస్యమును గూఢముగా నుంపఁజాలక పోయినయెడలఁ దమసమ్మోహమునందే ప్రాణత్యాగము చేసికొందును.

ఆగ్రహప్రభావ మతిచమత్కారమైనది. మనుష్యున కనేకసుఖములను, సమాధానములను గొసంగఁగలయాశయనేకదుఃఖము

లకుఁ గూడఁ గారణ మగుచుండును. మానవహృదయముగూడ నతి విచిత్రమైనది! అది యూహాకుహకోక్తులకు లోఁబడి విహరించుచుం డును. విపత్సమయమునందును, రోగసమయమునందును, దుఃఖకా లమునందును, హృదయమునందు ధర్మబుద్ధి ప్రబలమైయుండును. ఆవి పత్తుతీరిపోయినప్పుడు, రోగముకుదిరి యారోగ్యము కలిగినప్పుడు, దుఃఖము వదలి సుఖము లభియించినప్పుడు—ఆధర్మబుద్ధి క్రమముగా దూరమగుచుండును. ఇంతకు ముందు సతీశుడు విపత్తు నాశంకించు చుండెను. దానితోఁగూడఁ బాపద్వేషమును ధర్మబుద్ధియు నాతని మనంబున జాగరితములై యుండెను. అప్పుడాశ యాతనిచెవియందు 'భయమెందులకు? విపత్తుక్కడనున్నది? నట్టిభయమెందులకు? అని ప్రబోధింప నారంభించెను. సతీశుఁ డాకుహకోక్తులకుఁ జెవియొగ్గి ముగ్ధుఁడై తనమనంబున 'విపత్తొకటుండుటకుఁగూడనవకాశమున్నది. అని యూహించుకొనుచుండఁగా విపద్భయ మంతర్హితమై ధర్మబుద్ధి నశించి పోయెను. మానవహృదయమునందు విపద్భయ మున్నంత ధర్మబుద్ధికూడఁ బ్రబలమైయుండినచో నీప్రపంచమున నింతటిదుఃఖ మెట్లుండఁగలదు?

సతీశుడు చాలసేపు యోచించి పిమ్మట 'శకునీ! నీమీఁద భారము వైచి యున్నాఁడను ప్రస్తుతము మనకు వెంటనే యేదైనా విపత్తుసంభవించుట కవకాశమున్నదా?'' అని యడిగెను.

శకు—ఇప్పుడుగానిఁ బతియొకప్పుడుగాని మనరహస్యసమా చారముబయలబడుట కెట్టియవకాశమును లేదు. ఒకవేళనట్టిదేదైన సంభవించినను మీవంటివీరపురుషులు కష్టకాలమున నధైర్యమును వహించుటతగునా? ఈవంగదేశమున మీకీర్తిని గొనియాడనివా రెవ్వరున్నారు? బ్రాహ్మణకులమునందు మీయన్వయమువంటిపవిత్ర మైనది మఱియెవ్వరికున్నది? మీకుఁగలయుచ్చతళుక్కి యితరులకెవ్వ

రికున్నది? మీవంటియధికార మింకెవ్వరి కున్నది? మీకంటె గౌర వముకలవా రొరులెవ్వరున్నారు? ఒక్క బాలికమాటవినిసాహసో త్సా హాదిగుణంబులను విడుచుట రాజాధిరాజమంత్రిశేఖరు లగుమీవంటి వారికిం దగునా? మీకు నేనాలోచనము చెప్పంగలుగుదునా? మీరే యాలోచించి చూడవలయును.

సతీశచంద్రుం డందుల కెట్టి పత్యుత్తరము సీయకుండ తనమన సునందు "ఇదియేమి? నేను పిచ్చివాండనై పోయితినేమి? బాలిక మాటవిని భయపడిపోయితినేమి?" అని యనుకొనియెను. శకుని యాతని మొగమువంకఁజూచి యాతనిహృదయభావములనుగ్రహించి ప్రకాశముగా "రుద్రపురమునకుం బంపినగూఢచారులు కొని తెచ్చినసమాచారమును వింటిరా?" అనియడిగెను.

సతీ—లేదు. ఆవిషయముంగూర్చి మీరాలోచింపవలసియే యున్నది. సమరసింహునిభార్య సాధారణస్త్రీలాలు కాదని వినియుంటిని. తోడరుమల్లుఁడు దేశమునకు వచ్చినతోడనే యొక యుపాంతరమును కల్పింపఁదలఁచియున్నది

శకు—ఆభయ మేమియును లేదు. తోడరుమల్లుఁడు వచ్చుటకు ముందుగనే సమరసింహునివంశము వారినోళ్ళ మూయఁబడిపో వును.

సతీ—అట్లయినచో నేను రుద్రపురమునకుం బంపినగూఢ చారులు సమరసింహునిభార్యను పట్టితీసికొని వచ్చినారా?

శకు—లేదు. అది యింకను సాధ్యము కాలేదు. అయినను ఆకార్యము శీఘ్రముగనే నెఱవేర్పఁబడును?.

సతీ— ఎందులకు సాధ్యపడలేదు?.

శకు— వారు రెండుదినములకుముందే యీవృత్తాంతమును వినియుండి ఆయున్నాదినియేవారికాసమాచారమును తెల్పియుండును

సతీ —ఆపిశాచి మనపనులకన్నింటికి నభ్యంతరము కలిగించుచున్నది. ఆమెను పట్టుకొనఁజాలవా?

శకు —ప్రయత్నములకు లోపము లేదు. కాని యీమె యెక్కడనుండునో తెలియుట లేదు. నిజముగా నామెకు పిశాచబల మున్నదని తోఁచుచున్నది, అట్లుకానిచో మనయేకాంత ప్రవర్తన మంతయు నామెకెట్లు తెలియును? వేయిమందిపురుషులైననునామె వాసస్థలమును కనిపెట్టజాలకున్నాను.

సతీ— అట్లయినచో నుపాయమేమి?

శకు—విచారింపవలసినపని లేదు. నెమ్మదిగా నందఱినోళ్లను మూతలుపడిపోవును, శకునికపటతంత్రమునుండి యవ్వనమును తప్పించుకొని పోఁజాలదు. మీకు విశ్రాంతి నింకవచ్చును.

అని చెప్పి శకుని తన యింటికి వెడలిపోయను. పోవునప్పుడొకటిరెండుసారులు సతీశునివంక దిరిగితిరిగిచూచుచుఁదనలో దానే "నీకును దరఁగోపాయములేదు. నీవును నాచేతిలోనుండి తప్పించుకొనఁజాలవు" అని యనుకొనియెను.

ఎనిమిదవ ప్రకరణము

Curse on perjutred ars! dissembling smooth?
Are honor, pity conscience, all exiled?
Is there no pity, no relenting truth?
Burns.

మరునాటిప్రాతఃకాలమునకే మంత్రిసతీశుఁడు మాంగిరునకుఁ బ్రయాణమయ్యెను. అతఁడు తన కొడుకుతనుపీడుకొని పోవుసమయమున వినుల "తండ్రీ! నీవు వెడలిపోవుచుంటివి. నీవంగీకరించినచో నేను

నుప్రసిద్ధ వసుమతీశ్వరమందిరమునకుఁ బోయి నీశుభముకొఱకు దేవతారాధనము చేయుచుండెదను. నేను కొన్నిదినము లచ్చటనుండ వలయునని తలంచితిని.'' అని చెప్పెను. తండ్రి యందులకు సమ్మతించి ప్రియపూరితవచనములతో నామెనుపీడుకొని బయలుదేరిపోయెను. తనయకన్నులనుండి యశ్రుధారలు ప్రవహించి యామెపయ్యెదచెఱంగును దడిపివై చెను. తండ్రివెడలిపోయినతరువాత నామార్గమువంకఁ జూచుచున్నవిమల తనలోఁదానే ''హా! తండ్రీ! ఈనిపులప్రపంచమునసీమందభాగ్యురాలికి దిక్కెవ్వరున్నారు ? నీవుతీనిచో నీయిహసంసారమంతయు నాకంధకారమయమేగదా ! భగవంతుఁడు నిన్నునిర్వీపున్ననిగాఁజేయుఁగాక! నీహృదయము ధర్మమార్గము నను సరించి పోవునుగాక ! నీసత్యమైనస్వకీయచరిత్ర ముదారమైనదియే యగును. కాపట్యహీనమైనదియే యగును దుష్టనిమిషమున శకునిసహవాసము నీకు దొరకినది', అని యనుకొనియెను.

సతీశచంద్రుఁడు శకునితోఁ బెప్పిపోవుట కాతనియొద్దకుఁ బోయెను. అప్పుడు శకుని ''మీకు దయచేయవచ్చును. నేనుసమరసింహునిభార్యను సరియైనచోట నుంచి మిగిలినకార్యముల నన్నిటిని నెఱవేర్చుకొని తరువాత మీదర్శనమునకు వచ్చెదను'' అని చెప్పెను అప్పుడు సతీశచంద్రుఁడు ''ఎట్లుచేయవలయునో యట్లు చేయుము నీతీక్ష్ణబుద్ధిపై భారమువైచి పోవుచున్నాను'' అని చెప్పి వెడలిపోయెను తరువాత శకుని తనలో ''నాబుద్ధి తీక్ష్ణమైనదియో కాదో వెంటనే తెలిసికొనఁగలవు. విశేషకాలమక్కఱలేదు'' అని యనుకొనియెను.

సతీశచంద్రునకు శకునిమైత్రియలవడి యెనిమిదేండ్లయ్యెను మొట్టమొదటఁబరిచయమైనప్పటికి శకుని కిరువదియేండ్లవయసు కలదు అప్పటికిసతీశచంద్రున కిరువదినాలుగేండ్లుండెను. శకుని చూడ్కులకుఁ జాలసందమైనవాఁడు. చిన్నతనమునుండే దిక్కులేనిబ్రాహ్మణ

కుమారుఁడని చెప్పుకొని సతీశచంద్రునాశ్రయించెను. సతీశచంద్రుఁడు నిరాధారుఁడగునాకుమారున కాశ్రయము నొసఁగెను—అదిమొదలుగ సతీశునకు వక్షస్థలమునఁ గాలసర్పమును వైచికొనినట్లయ్యెను.

తీక్ష్ణబుద్ధి యగుశకుని శీఘ్రకాలములోనే సతీశచంద్రునిహృదయమును బాగుగ గ్రహియించెను. అతఁడు సతీశచంద్రునిదురాశను, ఉన్నతపదాభిలాషమును మనసునఁదుఁచుకొని యందులకుఁ దగినట్లుగా నాభీషణానలమున నాజ్యాహుతినిచేయనారంభించెను. ఆయాజ్యాహుతిమూలమున నాయనలజ్వాల దినదినమును గగనమునంటవలయుననునుద్దేశముతో నెగసిపోవుచుండెను. అతిదారుణమదోన్మత్తుఁడగు సతీశచంద్రుని దిగ్భ్రాంతునిఁజేసి యాతనిజ్ఞానమును నాశము చేసి వైచుచుండెను—అందువలన నాతనికి ధర్మాధర్మజ్ఞానము నశించిపోయినది—ఒక్కసారిగా నాతఁడంధప్రాయుఁడైపోయెను.

శకుని సమయము దొరికినది. అందుని కుటిలమార్గమునంబడ ద్రోయుటంతకష్టకార్యము కాదు.—మంచిమంచి యాలోచనములను చెప్పుచుఁ గ్రమముగా నాతని దురాలోచనములకాతని దింప నారంభించెను. ఆతఁడు తనప్రభువును సన్మార్గమునుండి దుర్మార్గమునం బడఁద్రోయుటకారంభించి తుట్టతుదకు ఘోరాంధకూపమునఁ బడఁద్రోసి ముంచినైచెను. నానినుండి తప్పించుకొని వచ్చుటకు మనుష్యునకు సాధ్యముకాదుఁ తదుపరాత సతీశచంద్రుఁడు కన్ను తెరచి చూచికొనియెను. క్రమముగా నాతనికి తనయవివేకము బోధపడియెను. అప్పుడాతనికిఁ బశ్చాత్తాపముకంకు నుపాయాంతర మేదియుదోఁచుట లేదు. శకునియభీష్టము నెఱవేఱినది. ప్రభువు నాతఁడు సంపూర్ణముగాఁ దనచేతిలోని కీలుబొమ్మగాఁ జేసికొనియెను.

శకుని కార్యము నిచ్చినతదుపరాత సతీశచంద్రుఁడు స్వల్పకాలములోని యాతని తీక్ష్ణబుద్ధికి మెచ్చుకొని యాతనివినయమునుమొద

లగుగుణములనాదరించి సంతుష్టాంతరంగుడై యాతనియాలోచనముల నాలకించి యాతనిఁ బ్రేమింపనారంభించెను. దినదినమునకు నాతని యందలి ప్రేమ మతిశయించుచుండెను. తానపుత్రకుండగుటచే శకుని నిజ పుత్రభావముతోఁ జూచికొనుచుఁ బ్రేమించుచుండెను. ఒకానొక సమయమునఁ నాతనిం దనకుఁ బుత్రునిగాఁ జేసికొనివలయునని తలంచుకొనుచుండెను. ఒక్కొక్కసమయమున నాతనికిఁ దనతనయ నిచ్చి పెండ్లిచేయవలయునని సంకల్పించుకొనుచుండెను. కానియీవెంటనే నిరాశ్రయుఁడగునొకానొక వేద బ్రాహ్మణకుమారునకుఁ దనయ నిచ్చి పెండ్లిచేసినచో గౌరవముగానుండదనుభయముతో శకుని నిల్లటపుటల్లునిగాఁ జేసికొనఁజాలకపోయెను. క్రమముగాఁ దనయకు వయసువచ్చుచుండెను. కాని కులీనులయింటియాఁడుబిడ్డ పెద్దదయి నంతమాత్రమున నష్టమేమి? అతియకాక సతీశచంద్రునకు భార్యా వియోగము తటస్థించినతరువాత బుద్ధిపూర్వకప్రేమము ద్విగుణీకృతమై యుండెను. కుమార్తెకుఁ బెండ్లిచేసియత్తవారింటికిఁ బంపినచోఁ దన మందిరము శూన్యమయి యుండును, అందువలననే యామెవివాహమునకు విలంబమగుచుండెను. అందువలననే శకుని. నిల్లటపుటల్లునిగాఁ జేసికొనవలయు ననుసంకల్పము కలిగెను.

పిమ్మటఁ బాపపంకమునంగుఁబడి సతీశుఁడు కన్ను తెరచిన తరువాత నాసంకల్పము దూరమైపోయెను. పాపమనునది మిగుల నసహ్యమై దుష్కృతార్థమగుటచే బాపాత్ముఁడగువాఁడు మఱి యొక పాపాత్మునిఁ బ్రేమింపఁజాలఁడు. సతీశచంద్రుఁడు శకునినిప్రేమించుటయాఁగిపోయెను. సమున్నతచరిత్రమై, ధర్మపరాయణమైయున్న తనయను కుటిలస్వభావము గలకపటాచారియగుశకునిచేతుల కొప్పగింపనలయునను నుద్దేశము సతీశచంద్రున కసహ్యముగా నుండెను, అతఁడు తనలో 'నేనుపాపాత్ముఁడనే యగుదును. కాని పాపమునకుఁ

గూడఁ బరిమితమున్నది. ధర్మపరాయణుఁ డగుసమరసింహుని చంపిన వాఁడనయ్యెను నాప్రేమమునకుఁ బ్రతిబింబస్వరూపిణియగు నాతన యను నరకకూపమునఁ బడఁద్రోయఁ జాలను. నానుదుట నేమి వ్రాసియున్నదో యట్లగుఁగాక! విమలధర్మచూర్ణమునందే యుండును గాక!' అని యీవిధముగా యోచించుకొనియెను. ఆసంగతియేదియు నాతఁడు శకునికిఁ దెలిపియుండలేదు. శకుని రాజప్రతినిధియొద్దఁ దనవి షయమ్మై యేయొక్కమాటకొంతయుఁ జెప్పినను తనకుఁ దప్పక శిరచ్ఛే దము కాఁగలదని సతీశుఁడు భాగుగ నెఱింగియే యుండెను.ఆకారణ ముచఁ దనప్రాణము లాతనిచేతులలో నుండుటచే సతీశుఁ డాతనికి దాసుఁడై పోయెను.

శకుని చాలఁబాపాత్ముఁడని చెప్పవలసిన యావశ్యకములేదు. సతీశచంద్రుఁడుకూడఁ బాపాత్ముఁడే యగును. కాని యాతనిపాపము నకుఁ బరిమితి యున్నది. ఆతని చరిత్రమునఁ దొకటిరెండు సద్గుణ ములుకూడ నున్నవి. ఆతని హృదయమునఁ దొకటిరెండు మహోను భావములు కూడఁ గానవచ్చుచున్నవి. పాపప్రాయశ్చిత్తమునకై యాత డప్పుడప్పుడు హృదయగ్లాని ననుభవించుచుండెను. శకుని కదిగేదియును లేదు. ఘోరతరమైన స్వార్థపరత్వమును, దుర్భేద్య మగు కౌటిల్యమును మాత్రమే యాతని కున్నది.

శకుని మనోవ్యాపారములఁ దేదియు, సతీశుని మనోవృత్తి యంతటి దుర్గ్రహనీయంబును. వేగనంతమునై యుండలేదు. ఆతని హృదయప్రవృత్తు లన్నియును లోలోననే యిమిడియుండును. అవి యన్నియును ఘోరతరమైన స్వార్థపరత్వము ననుసరించి యుండును. పాలెవురుగు చెట్లయాకులకు వెదకి తిరిగిచూచి యెట్లు మెల్లమెల్లగాఁ దన వలనుపన్ని యాక్రమించుకొనునో యట్లే శకునియు నన్యజనుల మనోవృత్తి వేగములను గ్రహించి మెల్లమెల్లగఁ దన సూక్ష్మజాల

మును పన్ని యాక్రమించుకొనుచుండును, ఆతఁడు చెప్పుచుండు నాలోచనము లతి సూక్ష్ముములై యతి దుర్భేద్యములై యుండును. వానిని బాగుగ భేదించి తెలిసికొనుట యెవ్వరికిని సాధ్యముకాదు. ప్రపంచమునంతను బంధించి మానవజాతినంతను నేకీభవింపఁ జేయు స్నేహము, ప్రేమము, దయ, కృతజ్ఞత మొదలగు సుకుమార మనోవృత్తులు లాతని హృదయమునకు దూరములై యుండెను. అనేకులను చంచలింపఁజేసి స్వాధీనము చేసికొను యశస్సునం దభిరుచి, ఉన్నతాభిలాషము మొదలగు దుర్దమనోవృత్తులు కూడ నాతని హృదయమున స్థానమును పొందియుండలేదు. అందువలన నాతఁడు తన తీక్ష్ణబుద్ధివలనను, గూఢాలోచనముల వలనను నెప్పటికైనఁ దన యభీష్టమును తప్పక సాధించుకొనుచుండెను.

సమరసింహుని భార్య గూఢచారులకు లభింపలేదని యాతఁడు సతీశునితోఁ జెప్పినమాట యసత్యము. తీక్ష్ణబుద్ధి యగు శకునికి మహాశ్వేతను కనిపెట్టిపట్టుకొనుట యంతటి కష్టకార్యము కాదు, సతీశునితోఁ దానుగూడ మాంగీరునకుఁ బోకుండుటకై యాతఁడట్లు చెప్పియుండెను. శకుని మంత్రజాలములను భేదించుట మనతరము కాదు, పాశకులారా! మాతోఁ గూడరండు! శకుని కూరుచున్న చోటికిఁ బోయి యాతఁ డేమాలోచించు చుండెనో చూతము. ఏమైనను తెలియవచ్చినచోఁ దెలిసికొందము

చతుర్వేష్టిత దుర్గమునఁ బ్రశస్తంబగు నొక మందిరమున శకుని యొంటిగాఁ దిరుగాడుచుండెను. ఆతఁడు నలుమంకలనున్న క్షేత్రములను చూచుచుండెను. దుర్గతలమునఁ బ్రవహించుచున్న తరంగ కల్లోలిని యగు యమునానదీ కలకలారావము నాలకించు చుండెను. నడుమనడుమఁ బరిశుద్ధమైయున్న దుర్గమునందలి ప్రశస్తాంతఃపురమువంకకుఁ జూచుచుండెను. ఆతని ముఖమునం దానందలక్షణము—

స్వార్థపరులగు వారికి స్వార్థసాధనమైనప్పుడు తోచుచుండు నానందో
ల్లాసమువంటి యానందలక్షణము కానవచ్చుచుండెను. ఆతని హృద
యమున నిక్రింది విధముగ నాలోచనము లుదయించెను—

అతి విస్తరం బగు నీజమీయును, ప్రశస్తతమం బగు నీదుర్గ
మును, అంతఃపురనివాసిని యగు నా పసునేడేండ్ల సుందరీమణియును,
శీఘ్రముగ నూత్నాధికారం బడసి సమరసింహుని ప్రజలును, సతీశ
చంద్రుని ప్రజలును కొలదికాలములోనే శకునినామమును కీర్తింప
గలరు. తరంగకల్లోలినియగు యమునాతరంగిణికూడ నిరకముందుశకుని
గౌరవగీతములను గానము చేయగలదు. విమలా! నీవు నన్నుజూచి
యసహ్యపడియెదనని. నే నెఱుంగుదును. కానియట్లసహ్యించుకొనుకాల
మిప్పుడు తిరిగిపోయినది. నీకిష్టమన్నను, లేకపోయినను నన్ను నీస్వా
మిగా నుద్దేశించి కౌగిలించుకొనక తప్పదు. ఒకవేళ నీవు నన్నుఁ
ద్రోచివేసిన చోనిన్ను ముక్కలుముక్కలుగఁ గోసి
భూగర్భము చేసివై చెదను—నిన్ను నేను ప్రేమకొఱకు పెండ్లిచేసికొ
నుటలేదు. ప్రేమయనునది బాలికా బాలకులస్వప్నమువంటిది, నీరూపలా
వణ్యములం గాంచి నిన్ను భార్యాగ్రహణము చేసికొనఁ దలంచుటలేదు.
నాకు రూపలావణ్యముల యందంతటియాదరము లేదు. అదర
ముండినను లక్ష్మాధికారి యగువానికి రూపలావణ్యములకేమికొదువ?—
నిన్నిప్పుడే భూగతము చేయకుండు టెందులకు? ఓసతీశచంద్రా!
భద్రము! సావధానుఁడవై యుండుము! ఇప్పుడే నిన్ను యమమంది
రమునకుఁ బంపుచున్నాఁడను. అందులకుఁ దగినగూఢచారులనునియ
మించి యున్నాఁడను! రహస్యసమాచారమంతయును ప్రకటితమ
గును, మఱియు శకునిదోషములన్నియు నీపై నారోపితములగును.
తరువాత నేమగునో తెలిసినదా?—పుత్రసంతానములేకుండ మరణిం
చినసతీశున కాతనియల్లుఁ డగుశకునియే యుత్తరాధికారియగును!
తీక్ష్ణబుద్ధియే చిరవిజయమును బొందును!

శకుని యీవిధముగా యోచించుకొనుచు నొకసారియంతఃపుర గవాక్షమువంకఁ జూచెను. విమల యాగవాక్షపార్శ్వమునఁ జేరి నిలిచియుండెను. ఆమె తండ్రి వెడలిపోయెను. అయిన నామె తన తండ్రిపోయిన మార్గమువంకనే రెప్ప వేయక చూచుచుండెను. దుఃఖమువలన నామెసమున్నతప్రశస్త లలాటము నందలి నరము లన్నియు నుబ్బియుండెను. నవయనము లశ్రుజలాపూర్ణములై యుండెను. ఓష్ఠములుసంచలించుచుండెను. ఉన్నతవక్షస్థలముప్పొంగియుండెను. అశ్రుజలధారలచేఁ బయ్యెదచెఱఁగంతయును దడిసిపోయెను. ఆమె బిగ్గరగ నేడ్చుట లేదు. ఆమెహృదయమునందలి గంభీరవ్యసన భావము బాలికలరోదనమువలెఁ బ్రకాశితమై యుండుటలేదు నిశ్శబ్దముగ నితరులకగపడకుండ నెడతెగకుండఁ బ్రవహించుచున్న యశ్రుజలంబులచేతనే యీదుఃఖభావము ప్రకటితమగుచుండెను. అది యొక్కొక్కసారి శాంతించుచుండెను.

శకుని యామెం గాంచి తానునుకన్నులనీరు వెట్టుకొని యామె నిలిచియున్న గవాక్షమునొద్దకు వచ్చి నిలువఁబడియెను విమల తలయెత్తితిరిగి చూచెను. ఎదుట శకుని నిలిచి యుండెను. క్రోధావ్యభావములచే బొమలు ముడివడఁ జిడిముడిపడుచుదానిమవిమల యటనుండి వెడలిపోయెను. విమలహృదయమునుత్రిప్పుకొనుటకు శకు నిచేసిన దదియే ప్రథమోద్యమము. అది నిష్ఫలమైపోయెను.

తొమ్మిదవ ప్రకరణము

Enamoured, yet not daring for deep awe
To speak her love:—and watched his nightly sleep,
Sleepless herself, to gaze upon his lips
Parted in slumber, whence the regular breath
Of innocent dreams arose: them when red morn
Made paler the pale moon, to her cold home
Wildered and wanand panting, she returned.
Shelly,

చతుర్వేష్టితమర్గమున కైదాఱుక్రోశములపూరము సంది చ్చామతీనదీతీరమునఁ బ్రసిద్ధమైన మహేశ్వరమంగిరము కలదు. సంధ్యాసమయమునఁ బల్లకి నధిరోహించి విమలయచ్చటకు బయనమయ్యెను ఆమెతోఁగూడ నలుగురైదుగురు వృద్ధస్త్రీలును, చాలమందిపరిచారికలునుగూడనుండిరి. వంగదేశమంత్రి శేఖరునకేకపుత్రికయై, యేకప్రియకారిణియైయున్న యువతీమణి యెట్టివై భవముతో వెడలుట యుచితముగ నుండునో యట్టిసమారోహముతోడనే విమల మహేశ్వరమందిరముంగూర్చి ప్రయాణమయ్యెను.

అనేకదూరదేశములనుండియనేకులగుజనులునిత్యమును పుణ్యక్షేత్రమగునామందిరమునకు వచ్చుచుందురు. వృద్ధస్త్రీలు తమబిడ్డలు క్షేమముగా నుండవలయుననిపూజలు చేయుటకు వచ్చుచుందురు. యువతీమణులుమగబిడ్డలు పుట్టవలయుననునాశతో దేవునారాధింప నేతెంచుచుందురు. రోగులు రోగశాంతికావలయు ననియు యోధులు విజయకాంక్షనెఱవేఱవలయు ననియు కృపణులు ధనములభియింపవలయు ననియు, యువకులు విద్యాభివృద్ధికావలయుననియు నింకననేకు లనేకవిధములగుకోరికలతో వచ్చి యామందిరమునఁ జేరుచుందురు. ఆమందిరమునందు చిరకాలమునుండి సంపాదింపఁబడినద్ర

వ్యయరాశిరాసులుగాఁబడియుండెను. ఆమందిరమునందలి కట్టడములు దినదినమునకును వృద్ధియగుచుండెను. అకట్టడములనడుమ నెత్తం నమందిరము! దానికినలువంకలను సముజ్జ్వలంబులును సమున్నతంబులు నగుసౌధములు వరుసలుతీరి యుండెను. యాత్రార్థులెవచ్చినయీగం తుకులెల్లరు నాసౌధములలో నివసించుచుందురు.

ఆమందిరమునకు నలువంకలను నతివిశాలంబులగుమండపములు కట్టఁబడి యుండెను. ఆనడుమ ప్రదేశమతివిశాలముగా నుండెను. అందువలన నామందిరమున నేవంకనుండి చూచినను కేవలసౌధమాలికాపరంపరయే కానవచ్చుచుండును.

ఆసౌధపంక్తులలోనుండి మందిరాభిముఖముగఁబోవుటకు నలు దెసలను నాలుగుసింహద్వారములు కలవు. బాల్లగాని, పల్లకులుగాని యాసింహద్వారమువఱకుమాత్రమే వచ్చుచుండునుగానియాలోపలఁ బ్రవేశించుట కధికారములేదు. సింహద్వారములోపల, ప్రవేశించిన తరువాత నొప్పువారు కొద్దివారు ననుభేద మెంతమాత్రమును లేదు. రాజకుమారికయైనను పేదరాలివలె నాసింహద్వారమునుండి మందిరమువఱకును నడచి పోవలసినదే. భస్మాలంకృతుండగుసన్యాసియు నమూల్యమణిభూషణాలంకృతుండగుమహారాజునుగూడ నొక్కటేపాని బట్టియామందిరమునకుఁ బోవలసినదే. ధర్మమునెదుటనధికుఁడెన్వఁడు? అల్పుఁడు? ధనవంతుఁడెవ్వఁడు? దరిద్రుఁడెన్వఁడు? అందఱు నొక్కటియే'

చుట్టుకొనియున్న సౌధమాలికల నడుమనున్న భూభాగమతి ప్రశస్తమై, యతివిస్తీర్ణమై. యుండినను, యాత్రార్థులగుజనులసమాగమంబున నిండి యతిసమృద్ధముగానుండును. అచ్చటికి యాత్రార్థులెవచ్చువారొక్కయుపాసకులుమాత్రమే కారు. అనేకజాతుల జనులనేకవిధములగుసామగ్రులను విక్రయించుటకుఁ గూడ ననేకదేశముల

నుండి వచ్చుచుందురు, చిన్నిబిడ్డలకుపయోగించు నాటపామగ్రులను, యువతులకుపయోగించుననేకవిధములగునలంకారములను, ఎల్లరకును పయోగించువస్త్రములు మొదలగువానిని భోజనపదార్థములను ఇతర విధంబులగునుపయోగపదార్థములను తెచ్చి రేయుంబవలు విక్రయించుచుందురు. కొనువా రెడ తెరపిలేకుండా నిండిపోవుచుందురు.

విమల పరివారముతోగూడ మహేశ్వరమందిరమునకు వచ్చునప్పటికి రాత్రియయ్యెను. వచ్చి యించుకసేపువిశ్రమించి భోజనము చేయునప్పటికి రాత్రిరెండుజాములయ్యెను అప్పుడు విమలచెలికత్తలామెను దేవస్థానమునకంత రాత్రివేళ బోవలదని నిషేధించిరి. కాని విమలహృదయము చింతాపరిపూర్ణమైయుండెను. ఆమె యప్పుడు "నన్ను మన్నింపుడు! నేను దేవతాదర్శనము చేయకుండ శయనింపజాలను—శయనించినను రాని చెప్పి చెంకకత్తెయే మెల్లమెల్లగ మంగిరాభిముఖురాలై బయలుదేరెను.

చంద్రోదయమైనది. ఎట్టయెదుట నెత్తయినమహేశ్వరమందిరము చంద్రాలోకమున నధికతరోజ్వలమై గభీరసీలాకాశపటంబునఁ జిత్రింపబడియున్నట్లు కానవచ్చుచుండెను. నలుగడలను సుధాధవళితంబు లగుసౌధమూలికలు చంద్రకిరణములలో వెండిపీఠానబడినవిధంబున రమణీయకాంతులతో విలసిల్లుచుండెను. ఆసౌధాంతర్భాగములనుండి యసంఖ్యములగుదీపమూలికల కాంతులు వెలువడుచుండెను, నడుమనున్నభూఖండమంతయు ప్రాయికముగజనశూన్యమైయుండెను. పగలెల్ల నెంతయోసందడిగనున్న యాప్రదేశమంతయు నిప్పుడు నిశ్శబ్దమిగా నుండెను. అందందుఁ జెట్లమాకులనడుమ గుంపులైయున్న మెఱుగుదుపురువులు మాలికాకృతులం దాల్చి సంచరించుచు నయనానందకరంబులై యుండెను. సుగంధవిలసితం బగు చల్లనిగాలినిలిచి నిలిచి వీతెంచుచుండెను. సమీపమున నెత్తుగనున్నవృక్షములనుండి

యతిగంభీర నిస్వనము వినవచ్చుచుండెను. ఆశబ్దముకంటె మఱొక శబ్దమును లేదు. ఒక్కొక్కగుడ్లగూబకూయుచున్నశబ్దము మాత్ర మప్పుడప్పుడువినవచ్చుచుండెను. దూరమునందున్న గోష్ఠంబునుండి యొకటిరెండుపశువులయంబారావముకూడా వినవచ్చుచుండెను. దూర గ్రామనివాసు లగుకృషికులు పాడుచున్నగీతము లొక్కొక్కసారి యాయావాయువూర్గమున వచ్చి వీనులవిందు సేయుచుండెను. అట్టిస్థల మున నంతటిసమయమున నాగీత మతిమనోహరమైవినబడుచుండెను.

నిశ్శబ్దమై, ప్రశాంతమై యున్న యానూర్గమునుండి పోవుచున్నప్పు డావిమలహృదయ మించుక శాంతమయ్యెను. విచారము కూడ గొంతవఱకు దూరమయ్యెను. ప్రకృతినిశ్శబ్దభావముం గాంచి విమలహృదయమున శాంతభావముదయింప నారంభించెను. దేవాగా రమునకుఁ బ్రాతఃకాలమునందేయొకరిద్దఱు వచ్చియుండిరి. మధ్యాహ్న కాలమునఁ గోలాహలమునకు మితియే యుండదు, సాయంతనమగు నప్పటికాకోలాహలమంతయుఁగ్రమగ్రముగాజల్లబడును. రాత్రియం తటనుకూడను నిర్జనమై నిశ్శబ్దమై శాంతమయమైయుండును. అది యంతయును చూచి విమల హృదయమున నొకభావ ముదయించెను అమె యీవిధముగా వితర్కింప నారంభించెను. ''మనజీవితముకూడ నీవిధముగానేయుండును. శైశవమునఁడలిమనఃప్రవృత్తులన్నియు మెల్ల మెల్లగ నుదయించి పోవుచుండెను. యౌవనమునం దాప్రవృత్తులే దుర్దాంత ప్రతాపముతో నీజగత్సంసార మంతటను నిండిపోవున ట్లుండును. వృద్ధత్వమున నవి క్రమముగా నిస్తేజములై శీఘ్రముగనే శాంతంబును, నిస్తబ్ధంబును, ననంతంబును నగు మహాసాగరమున విలీనములై పోవుచుండును. జలబిందువులవలె నాయనంతసాగరమునఁ గలసిపోవుచుండును. అట్లుండఁగా నింత యడచిపడుచెందులకు? ఇంత దర్పమెందులకు? ఇంత గర్వమెందులకు? ఇంత కౌశలమెందులకు?

ఇంత యాలోచన కెందులకు? ఇంత క్రోధము, ఇంతలోభము, ఇంత ధనలాలసత్వను, ఇంతపేరాస, ఇవియన్నియు నెందులకు? ఎవ్వరు చెప్పఁగలరు? విధివిధానమును తెలియఁగలిగినవా రెవ్వరున్నారు? ఒక ముహూర్తములో మండి భస్మమైపోననున్న పతంగము తన తొక్కలను విప్పి యాకాశమున కెగురఁబ్రయత్నించు నెందులకు? ముహూర్త కాలమున మనుజుని పాదభ్రమణమునకో, ప్రాతఃకాల రవికిరణ ప్రసారమునకో నశించిపోవనున్న శిశిరబిందువు వజ్రకాంతులను ప్రసరింపఁజేయు నెందులకు?

విమలహృదయ మీవిధముగాఁ జింతాప్రవాహమునఁ దేలి పోవుచుండఁగా రాత్రి రెండవజాముగంట వినవచ్చెను. ఆఘంటా రావము నలుదెసలనున్న సౌధమాలికలపైఁ బడి ప్రతిహతమై దశ గుణము లతిశయించి యావాయుమార్గమునుండి బయలుదేరి నిస్తబ్ధమైయున్న యాసిద్ధాగ్రహారమున వ్యాపించి సంచరింప నారంభించెను. ఆఘంటాఘోషము నిలిచిపోవులోపల దేవునకు రెండవజాముపూజకు నారంభమయ్యెను. మహాదేవుని యనంతస్తోత్రపఠనమున కారంభమయ్యెను. మేఘగంభీర గర్జాసన్నిభం బగు నావేద ఘోష మొక్కొక్కసారి మందీభూతమై యొక్కొక్కసారి యుత్తేజితమై యుచ్చరింపఁ బడుచుండెను. ఆ దేవోపాసకుల హృదయము ద్రవీభూతమై కరఁగ నారంభించెను. విమలయు నా గానముతోఁ దన కంఠస్వరమును గూడఁ జేర్చెను. ఆమె హృదయము పవిత్రప్రేమము నందును మునిఁగితేలుట కారంభమయ్యెను. విమల యామందిరము లోనికిఁ బోవునప్పటికి లోపల నుపాసకులంతగాలేరు. అందఱును వెడలిపోయిరి. అప్పుడు విమల పూజసేయుట కారంభించెను.

ఆమె కొంచెమెచ్చుతగ్గుగా నొకజాము సేపటివఱకును మూసిన కన్నులు తెరవకుండ నొడలు కదపకుండ నిలువఁబడి పూజాధ్యానము

లను చేయుచుండెను. ఆమె హృదయమున నెట్టి పవిత్రాభీష్ట ముదయించి యుండెనో యామె పదనమండలమునఁ గూడఁ బదనురూపం బగు భావము చిహ్నితమైయుండెను. వినులకుఁ దల్లిలేదు. అన్న దమ్ములెవ్వరును లేరు. అక్కచెల్లెండ్రును లేరు. మగఁడు లేఁడు. బంధువులుకూడ నెవ్వరును లేరు. తండ్రియొక్కఁడుమాత్రమే యామె ప్రేమమున కాధారుఁడై యుండెను. జనకుఁడే యామెకు స్నేహ పాత్రుఁడై యుండెను. జనకుఁడే యామెకుఁ బరమబంధుఁడు. జనకుఁడే యామెకుఁ బూజనీయుఁడగు దేవుఁడు. విమల యపారస్నేహప్రవాహమును, సీమావిరహితమైన భక్తిప్రవాహమునుగూడ వానికేక మాత్రాధారుఁడగు నాతనికభిముఖముగనే ప్రవహించిపోవుచుండెను. ఆమెకుఁ దండ్రిదుఃఖమునందే దుఃఖము; తండ్రి యానందమునందే యానందము; తండ్రి విపత్తునందే విచారము; తండ్రి సంపత్తునందే ధైర్యము—విమల తనతండ్రి జీవనమునందే జీవనములను నిలుపు కొనియుండెను. అట్టి తండ్రి శుభముకొఱకే ప్రార్థనము చేయు చున్న యామె హృదయకవాటము వికృతమయ్యెను. హృదయాంతరమున నతి నిగూఢముగ నున్న కందరము భక్తిరస ముతో నిండిపోయెను. అరజాముసేపటివఱకును విమల దేవతారాధ నము నాచరించెను. అట్లుపూజించి నమస్కరించి లేచి నిలువఁబడి ధ్యానించునప్పటి కామెహృదయము సంపూర్ణముగఁ జింతాశూన్య మై శాంతమయమయ్యెను.

పిమ్మట నామె వెంటనే యామందిరమునుండి వెలుపలకుఁ బోవక ముందు సముత్సాహవిలసితంబులగునయనములతో నామంది రము నలువంకలను గలయజూచుచుండెను! ఆమె యామందిరమునకు వచ్చి చాలదినము లయ్యెను. అప్పుడామె కామందిరమున నగపడిన వస్తువును క్రొత్తగనే యుండెను. ప్రశస్తమై నిర్మలమైయున్నయా

నూతనభవనము నామె చూడలేదు. సువర్ణపుష్పాలంకృతంబులగు స్తంభములంగాంచి యామె చాల నాశ్చర్యపడియెను. గోడలపైఁ జెక్కఁబడిన శిలావిగ్రహములు మొదలగుశిల్పములంగాంచి వెరఁగుపడియెను. అటునిటు మెల్లమెల్లగఁ దిరుగాడుచు దేవదాసీజనంబులంగాంచి యామందిరవృత్తాంతములనుగూర్చి తెలిసికొనుచుండెను. త్రిథకులెవ్వరు నచ్చట లేకపోవుటవలన నామె యూహోత్సుక్యమున కెట్టియంతరాయమును కలుగలేదు.

ఒకపార్శ్వమునం దొకపురుషుఁడొంటిగాఁ బరుండి నిద్రించుచుండెను. విమలదృష్టి యాకస్మికముగ నావంకకుఁ బోయెను. అతిలోకతేజోమయం బగునాతనిసౌందర్యమును నతికోమలంబగుశరీరమును గాంచి విస్మితురాలయ్యెను—మరలఁ దనదృష్టి నటనుండి త్రిప్పుకొనజాలకపోయెను. ఆయువకునిలలాటము ప్రశస్తమై యుదారహృదయవ్యంజకమైయుండినను, నిద్రించుచున్నప్పుడుగూడ నేదియోయొకవిచారముచేఁ గవచితమై యున్నట్లు తోఁచుచుండెను. కన్నులు మూయఁబడియుండెను. వదనమండలము సముజ్జ్వలమై వీరదర్పకప్రకాశమైయుండెను. విమల యానిద్రించుచున్నపురుషు నాపాదమస్తకమునుగాంచి యాతఁడెవ్వఁడో వీరపురుషుఁడనియు, నేదియోవీరవ్రతమునవలంబించి దూరదేశమునకుఁబోపుచుండెననియు, పోవుచు నార్ద్ధమధ్యమునందున్న యామందిరమునుగాంచి యీదేవతాసందర్శనము నకువచ్చియుండవచ్చుననియు, అలసిపోయియో, విశ్రమించుటకు వేఱొకతావు దొరకకపోవుటచేతనో, దేవునిసందర్శించినతరువాత నిచ్చటనే పరుండియుండెననియు గ్రహించెను. విమలయ బలాహృదయమున వీరభావమున కభావము లేదు కావున నాపురుషుని యలౌకికవీరాకారముంగాంచి యామె యొక్కసారిగా స్తంభితయైపోయెను. తెప్పవాల్పకుండ నాపురుషునివంకనే చూచుచుండెను.

ఆపురుషునకప్పుడు నిద్రాభంగమయ్యెను. అందుచేనాతఁడట నుండి లేచి నిలువబడి యెదుటఁ తనదరళనయనయుగునొకతన్వి నిలిచియుండుటను గాంచెను. నాలుగుకన్నులు నప్పుడేకమయ్యెను. తోడనేవిమలకుఁ దెలివికలిగి తానొకయపరిచితపురుషుని జూచినట్లుబోధయయ్యెను. అంతలో నామెకు సిగ్గుదోఁచుటచేఁ దలవంచుకొని మెల్లమెల్లగ నామందిరమునుండి వెలుపలకు వెడలిపోయెను.

రాత్రి తెల్లవారినది. ప్రభాతకాలప్రథమకాంతులు విమలకన్నులలోఁబడియెను. అక్కడక్కడ నొకరిద్దఱుమనుష్యులు వెలుపలకువచ్చుచుండిరి. విమలకు జనులయెదుట వీధులవెంబడిం దిరుగునభ్యాసములేకపోవుటచే సిగ్గుపడి వేవేగముగ విడిదిమందిరమునకుఁ బోవబయలుదేరెను. ఆమెయింటికిపోయినతోడనే వృద్ధస్త్రీలు "ఇంతసేపటివఱకు నేమిచేయుచుంటివమ్మా!" యని యడిగినచో నామె యేమని ప్రత్యుత్తరము చెప్పఁగలదు?—దేవతారాధనము చేయుచుంటినని చెప్పునా?

విమ్మనకు మఱియొకవిచారి ముదయించెను. ఆవీరపురుషుడెవ్వఁడు? ఏవ్రతదీక్షచే రాత్రియంతయును దేవతోపాసనము చేసియుండును? అంతటిభాగశాలియగువీరపురుషునకుఁ బ్రాభార్థనీయంగుకోరిక యేదైయుండును? అని యీవిధముగ నాలోచించుకొనుచు నామె తనశయనమందిరమునకుఁ బోయెను.

పదియవ ప్రకరణము

Amid the Jagged shadows
Of mossy leafless boughs'
Kneeling im the moonlight
To make her gentle vows;

Her slender palms together prest'
And heaving sometimes on her breast;
Her face resigned to bliss or bale,—
Her face, O ! call it fair not bale,—
And both her eyes more bright than clear'
Aad each about to have a tear,
Coleridge.

రాత్రియంతయును జాగరము చేయుటవలన నించుకనేపు విశ్రమించుటకై విమల తనశయనమందిరమునకుఁ బోయెను. పగటిపూట యగుటచే విశేషించి నిదురపట్టలేదు. ఆకొలందినిద్దురకూడ స్వప్నములతోడనే నిండిపోయెను. ఆదేవమందిరప్రాంగణము, ఆచంద్రాలోక మందలి మహానేవస్తోత్రపఠనము, ఆదేవమందిరమునందలి మహేశ్వర విగ్రహము, ఆమహాదేవపార్శ్వమునందలి యుపాసకులు, ఈమొదల గునవియే యాస్వప్నమున నిండియుండెను.

ఆమె నిద్రనుండి లేచి చూచెను. గదిలోపల నెండవేడిమి వ్యాపించి యుండెను. ప్రాంగణమున జనులు తిరుగాడుచుండిరి పక్షుల కాక లీస్వనంబుల వినవచ్చుచుండెను. రాత్రిజాగరణము చేయుటవలన విమలకన్నులు మసకలు గ్రమ్మియుండెను. ఆమె స్వాభావికముగ గౌరాంగ విమలగౌరవంబగు నామెవదనమండలముప్పుడు రక్తవిహీనం బగుటచే మత్రగౌరమై కానవచ్చుచుండెను. కపోలమునందును, గండస్థలంబులను, నత్యోష్ణమునను గూడఁ గొంచెము కొంచెముచెమ్మ టపట్టియుండెను. విడి చెదరియున్నకుంతలముల నించుక సవరించి ముడివైచుకొని యామె శయ్యనుండి లేచెను.

ఆమె యాపగలంతయు నన్యమనస్కయై యుండెను. నిన్నటి రాత్రిసంగతులన్నియు నామెకు స్మృతికి వచ్చుచుండెను. అనేకవిధ ముల నాలోచించుకొనుచు నందులకుఁ గారణమును గ్రహింపఁజాల కుండెను.

మరల నానాడు జామురాత్రివేళ విమల దేవతారాధనము నకై దేవమందిరమునకుఁ బోయెను. పగలంతయు నగ్నమనస్కయై యున్నను నాపూజాసమయమున నా మెహృదయము సుస్థిరమై యుండెను. నమస్కారముచేసి యామెపూజను యథావిధిగ ముగించి వై చెను.

ఆమె యటనుండి లేచినతోడనే మరల నాయపరిచితపురుషుని జూచెను. అతఁడును, తనపూజను ముగించుకొని లేచియుండెను. విమల తనచిత్తమును బాగుగ వశపరచుకొనువిషయమునఁ జాలసమర్థురాలు. ఆమె తనచిత్తమును స్వాధీనపఱచుకొని క్షణమాత్రమాయపరిచితునివంకఁ జూచి యవనతముఖియై యామందిరమునుండి వెడలి పోవుటకుఁ బ్రయత్నించెను.

ఆయువకుఁడింకుకసేపు విస్మితుఁడయ్యెను. రెండుదినములు వరుసగా నాపరమసుందరిని వీక్షించి యుండెను. రెండుదినములు నారమణీమణికూడ నొక్కటేదృష్టితో క్షణమాత్రము సూతిఁ జూచియుండెను. అప్పుడాతఁడు తనహృదయమునఁ గారమణి యేదియో యొక విశేషముంగూర్చి మాటలాడ దలఁచి యుండవనియు, నపరిచితుఁడగుతనతో మాటలాడుట కించుకసిగ్గుచే సందేహించుచున్నదనియు, సిద్ధాంతముచేసికొనియెను. తానె యామెయొద్దకుఁ బోయి యడుగవలయునని యూహించుకొనియెను. కాని, యపరిచితురాలును, తరుణీమణియునగు నొకగొప్పయింటియాఁడుబిడ్డతో మాటలాడుట యెట్లు? రెండుదినములవృత్తాంతము నొకక్షణకాల మాలోచించుకొని తుదకాతఁడు "నేనేపోయి సమాచారమును తెలిసికొనక పోయినచో నిందలివిశేషమేదియో బయలుపడకుండ బోవును. ఆమె యేయుద్దేశముతో నీమందిరమునకు వచ్చియుండెనో యాయుద్దేశము నిష్ఫలమై పోవును." అని యోచించుకొని మెల్లమెల్లగ విమలయొద్దకుఁ బోయి

భద్రా! నే నపరచితుఁడనయ్యును, వచ్చి నీతో మాటాడుచున్నందులకు క్షమియింపవలయును. నీవేదియోవిషయముంగూర్చి నాతో మాటలాడఁదలఁచి యున్నట్లు తోఁచుచున్నది. అట్లయినచో జెప్పవచ్చును!' అనియెను.

విమలకర్ణరంధ్రముల సమ్మోహపీచన మైనట్లయ్యెను. ఆమె సకలావయవములును పులకించి కంపింపఁజొచ్చెను. ఆమె తలవంచికొని నిశ్చేష్టయై నిలువఁబడి యుండెను.

అపురుషుఁడెట్లు చూచుచుండును, ప్రత్యుత్తరము లేదు. అయిన నారమణీమణి నిలిచినచోటినుండి కదలుటలేదు. ఆతఁడు మరల 'భద్రా! చెప్పఁదగిన దేదియైన నున్నచో జెప్పవచ్చును. వినియెదను. ఇచ్చట గొడుఁలెవ్వరును లేరు.' అనియెను.

విమలకు నిహ్వలత్వమును, కళవళమును చాలసేపుస్థాయియై యుండవు. అప్పుడామె మెల్లగ 'మీపేరేమి' అని యడిగెను.

ఇంద్ర—నేఁడు ప్రస్తుతము గూఢముగా నున్నది. ఇప్పుడు నన్నింద్రనాథుఁడని తెలిసికొనుము.

విమ—మీరు మహేశ్వరమందిరమునకు విచ్చేసిపూజచేయుటకుఁ గారణమేమో దానినిగూర్చి నాతోఁ జెప్పవచ్చునా?

ఇంద్ర—సంక్షేపముగఁ జెప్పెదను—అనాథయై నిరాశ్రయయైయున్న యొక యబలకు సాహాయ్యము చేయవలయు ననిసంకల్పించుకొనియుంటిని.

విమ—ఆ సాహాయ్యము ధనమువలన నగునదియా?

ఇంద్ర—కాదు—కాని నీవనరిచితులగువారికిఁ గూడ నుపకారము చేయవలయునను మోహముతో నుండుటను గాంచి యానందించుచున్నాఁడను. పరమేశ్వరుఁడు నీకు సుఖము గొనఁగూఁగాక!

విమ—అట్లయినచో నేవిధముగ సాహాయ్యము చేయఁదలంతిరి?

ఇంద్ర—విచారణమువలన—నేనిప్పుడు మాంగీరునకుఁ బోయి తెలిసికొనవలయునని తలంచుచున్నాఁడను. కాని నీకేసం కులన్నియు నెంగులకు?

మాంగీరుపేరు విన్నతోడనే విమలకుఁ దనతండ్రి జ్ఞాపికి వచ్చెను. ఆతని కేదియో యపాయము కలుగునను సందేహముకూడ ననుగుంచెను. అప్పు డామె లజ్జయంతయు దూరమైపోయెను. ఆమె సజలనయనయై యింద్రనాథునిఁ జూచి "అయ్యా! మీరు వీరపురుషులవలె నగపడుచున్నారు. మీకు విశేషాధికార ముండియుండును. ఈదాసి ప్రార్థనము నించుక దయతో నాలకించి నెఱవేర్తునని యభయమొసంగవలయునని వేఁడుకొనుచున్నది" అనియెను.

ఇంద్ర—రమణీమణీ! నాకధికారము లేదు. అయినను నీ ప్రార్థనము నెఱవేర్చుటకుఁ దగురీతిఁ బ్రయత్నించి చూచెదను. నీ యభీష్టమేమి?

విమ—మాంగీరునందు మీరు వంగదేశ మంత్రియగు సతీశ చంద్రునిం జూడఁగలరు. ఆతఁడిప్పు డపాయమునఁ బడియున్నాఁడు. ఆతనిని రక్షించున ట్లభయము నొసంగవలయును.

ఇంద్రనాథుని వదనమండలము గంభీరభావమును దాల్చెను. లలాటమ్మీఁదు ముడివడియెను. విమల మరలఁ జెప్పఁదొడంగెను. "ఆ విషయమై మీరు కాలోచింపనక్కఱ లేదు. విపన్నుల నపాయములనుండి యుద్ధరించుట వీరపురుషుల కవశ్యకర్తవ్యము. మఱియు సతీశుడు దుర్జ్ఞానుఁడని జనులమూలమున మీరెప్పుడైన వినియుండినచో నది యంతయు నసత్యమని తెలిసికొనుఁడు. అది యంతయును శకుని వంచనము."

ఇంద్ర—నీమాటలేవియు నాకర్థమగుటలేదు. స్పష్టముగ దెలుపవలయును. శకుని యెవ్వరు?

నిమ—శకుని సతీశచంద్రునకు శని. ఆ దుర్మార్గుడే యెల్ల పాపకార్యములంకును దోపిడియెయుండెను. సతీశచంద్రుని యుదార చరిత్రము దోషదూషితమైనది కాదు. ఓ వీరపురుషా! నీవిప్పుడు సతీశచంద్రునకు సాహాయ్యము చేయుదునని యీ దేవాలయము నందుఁ బ్రతిజ్ఞ చేసి యభయ మొసంగవలయును.

ఇంద్రనాథుఁడు విమలమాటల నాలకించి విభ్రాంతుఁడై పోయెను. తరువాతఁ గొంతసేపటికి "సతీశచంద్రుఁడు నిజముగా నిర్దోషియే యగునేని నా శరీరమునందలి రక్తము నొలికించియైన నేనాతని రక్షించుటకుఁ బ్రయత్నించెదను. కాని నీపేరేమి? నీ వెవ్వరు? నా యుపాసనగూర్చి నీవెట్లు తెలిసికొంటివి?" అని యడిగెను.

విమ—(మెల్లమెల్లగ) మీరాయుద్దేశము నేనెంతమాత్రము నెఱుంగను. కాని మీరొక మహావీరపురుషులనియు, నేదోయొక మహాకార్యమును సాధించుటకై మాంగీరునకు బోవుచుంటిరనియు, నాహృదయము నాకు బోధించినది. అందుచే నేను మీ పరిచయము కలిగించుకొనవలయుననితలంచితిని.

ఇంద్ర—నాపరిచయ మింతవఱకుమాత్రమే తెలిసికొనియుండుము. నేనొక కార్యార్థిమాత్రుఁడనని తెలియుఁడను. యుద్ధవ్యవసాయమును నేర్చికొనుటకై మాంగీరునకుఁబోవుచున్నాఁడను.

బ్రహ్మరాక్షసుఁడు నిష్క్రమించి యామందిరమునుండి వెడలిపోయెను.

పదుగొకండవ ప్రకరణము

How he heard the ancient helmsman
Chant a song so wild and clear

That the sailing sea-bird slowly
Poised upon the mast to hear,
Till his soul was full of longing,
And he cried with imhulse strong—
"Helmsman ! for the love of heaven,
Teach me, too that wondrous song ! "

Longfellow,

గంగానదీతీరమునం దున్న మూంగీరునగరమునందలి భీమాకాంతదుర్గము కానబడుచుండెను. భాగీరథీతరంగములు కలకలారావములతో జరగిపోవుచుండెను. ఒక్కొకసారి దుర్గప్రాకారమునకు బలముగ దాకి నురుగులు క్రమ్మునటి వేగముగ ప్రవహించి పోవుచుండెను. అందందు నదీకూలములు విరిగిపడుచున్నశబ్దములు వినపచ్చుచుండెను. అప్పుడానిర్మలజల మించుక కలంగి మరల స్థిరముసేయటిలో దనగభీరాకారమును దాల్చి ప్రవహించుచుండెను. అందందానదీతీరమున, దరుమండములు కానబడుచుండెను. ఆవృక్షములపై నసేక విధంబులగుపక్షులు సంచరించుచుండెను. ఒక్కొక్కచోట బడవపై ప్రయాణముచేయువా రొడ్డునకు వచ్చి సాయంకాలపువంట జేసికొనుచుండిరి ఆపడవలలో నక్షత్రములవలె మినుకుమినుకు మనునసంఖ్యదీపమూలికలకాంతులు వెలుపలకు ప్రసరించుచు గంగాజలమును మెఱయించుచుండెను. ఆకసమున నొకటిరెండునక్షత్రములు తొలనూపుచుండెను. గంగాతీరమున నొకరిద్దఱు బిగ్గరగా పాటపాడుచుండిరి. నగరమునందలి జనసమ్మర్దము శాంతించుచుండెను.

అప్పుడు గంగానదీతీరమున నొకయూవనపురుషుడొంటిగా దిరుగాడుచుండెను. ఆతఁడు మనకుం బూర్వపరిచితుఁడగు నింద్రనాథుఁడే. ఇంద్రనాథుఁడప్పుడు మూంగీరునకు వచ్చియుండెను. ఆతఁడాలోచనానిమగ్నహృదయుఁడై యటునిటుం దిరుగుచుండెను.

ఇంద్రనాథుడు మాంగీరున కెందుకొఱకు వచ్చియున్నాడు? ఆతడు సమరసింహునిమరణమునకుఁ బ్రతిహింసాసాధనమునకై వచ్చి యుండెను. నిజము. కాని యీప్రతిహింసాసాధన మెట్లు నిర్వహింప వలయును? అశ్రయవిహీనుఁడై యసహాయుఁడై, ధనవిహీనుఁడై యపరిచితుఁడై యున్నయీతనికి ప్రతిహింస ధనమునకు మార్గమేమున్నది? మహారాజుతోడరుమల్లుడు మాంగీరునం చున్నాఁడు. ఆతనియొద్దకుఁ బోయి విచారింపవలయునని ప్రార్థించినచో నేమైననుపయోగముం డునా? ఇప్పుడు తోడరుమల్లుఁడు యుద్ధసంబంధములైన ప్రయత్నము లందు మగ్నుఁడై యున్నాఁడు. ఇట్లున్నయీతఁ డింకొకవిషయముం గూర్చి కలుగఁజేసికొనునా? వంగదేశము పూర్ణముగ జయింపఁబడ కుండ వంగదేశస్థుల న్యాయాన్యాయములనుగూర్చి విచారించుటెట్లు?

ఒకవేళ విచారణ చేయఁగలిగియుండినను నపరిచితుఁడగు నాతనివాక్యముల నమ్ముట కవకాశమెట్లుండును? గౌరవార్హుఁడగు మంత్రికిపిదప్పుగనపరిచితుఁడగుసైకడమీఁదాయనితనయుడు చెప్పిన మాటలు నమ్ముట కర్హముగ నుండునా? ఒకవేళ దోడరుమల్లుఁడు విచారించుట కంగీకరించినను సింద్రనాథుఁడు సతీశచంద్రునిపై దోషా రోపణముచేయకుండుట్లు చేసినప్రమాణము నెట్లుత్రోసివేయఁగలఁడు?

మతీయు, ఒక్కసారిగా దోషారోపణము చేయుట యుచిత ముగ్ నుండునా? అపరిచితురాలగు సైకరమణీమణి సుహేశ్వరమం దిరమునఁ జెప్పినమాటల నింద్రనాథుఁడు మఱచిపోలేదు. ఆమెయస త్యము చెప్పుయున్న దేమో యనుసంశయమాతనికిఁ గలుగుటలేదు. ఆమె చెప్పినసంగతియే నిజమైనయడల సతీశచంద్రుఁడు నిరప రాధి యగును. నిజము తెలిసికొనకుండ సతీశచంద్రునిపై దోషారో పణముచేయుట న్యాయమా?

మతీయు, సుందరి యగుసారమణీమణి చెప్పినయాశకుని యను నాతఁడెవ్వరు? ఇంద్రనాథుఁ డాలోచించినకొలఁది యాతని కేమిచేయ

వలయునో నిశ్చయించుటకుఁ దగినజ్ఞానము నశించిపోవనారంభించెను. చాలసేపటివఱకును గంగానదీతీరమున నొంటిగాఁ గుమిలి నాలోచించుకొనుచుండెను. అతఁడేమియును స్థిరపఱచుకొనఁజాలకపోయెను. "ఇప్పటికేదియు నుపాయము తోఁచుటలేదు. కొన్నిదినములవఱకును మాంగీరునందుండెదనుగాక! సమయము సూచికొని కార్యసాధనమునకుఁ బ్రయత్నింపవచ్చును" అని నిశ్చయించుకొనియెను.

ఇట్లుండఁగా నాకస్మికముగ నపూర్వదివ్యసంగీతముచే నింద్రనాథుని యాలోచనమునకు భంగము కలిగెను. అతఁడు తలయెత్తి పరీక్షించి చూచెను. వెన్నెలకాంతులచే మిలమిలమెఱయుచున్న గంగానిర్మలజలంబులపై నొకచిన్నదోనె తేలిపోవుచుండెను. అదోనెపైఁగూర్చున్నయాతఁడే యీసంగీతమును పాడుచుండెను. ఆగాన మతిమనోహరముగ నేయున్నదో, లేదో మేమెఱుంగము. అది యింద్రనాథుని శ్రవణములకు స్వర్గసంబంధమైనదివ్యగీతమువలెఁ దోఁచెను.

అగానమొకటిరెండుసారులు, మూఁడుసారులు వినఁబడియెను అదియనంతమగుగంగా గీతముతోఁజేరి వాయుమార్గమున కెగసి సంచరింప నారంభించెను. అనొక క్రమముగాఁ దేలి కదలుచు నింద్రనాథుడు కూరుచున్నస్థలమున కాతనిసమీపమునకే వచ్చియాగెను. అనొకయందొక గౌరవార్హుఁడగుపురుషుఁడొంటిగాఁగూర్చుండి తనమనసువచ్చినపాటలను నిస్సందేహముగఁ బాడుకొనుచుండెను.

అతనిం జూచి యాతనిగానము నాలకించియున్న యింద్రనాథుఁడు కాతనితోఁగూడ మాటాడవలయు ననునభీష్టము కలిగెను. అప్పుడింద్రనాథుఁ డాతనింగూర్చి మొట్టమొదట మాంగీరునగర సమాచారము లవిషయమై యొకటిరెండుప్రశ్నలను ప్రశ్నించెను. అందులకాతఁడు తాత్సామ్యముతోఁ బ్రత్యుత్తర మిచ్చెను. కొలఁదిసేపటిలోనే వారిరువురకును బరస్పర ప్రేమ ముదయించెను.

ఇంద్ర—మహాశయా! మీరంగీకరించినచో నేనుఁగూడవచ్చి మీపడవలోఁ గూరుచుండి యీవెన్నెలలోఁ దిరుగుచు మీయపూర్వగానమును చెవులారనాలకించి నాహృదయమును బరితృప్తపఱచుకొనియెదను.

పురు—మీవంటివారిదర్శనము లభియించుట నాభాగ్యమని తలంచుచున్నాడను. దయతోఁ దాము నానౌకలోనికి రావచ్చును ఈమందభాగ్యునిగానమునందు మీకభిరుచి యున్నయెడల నిస్సందేహముగ నాలకింపవచ్చును.

ఆనౌక మరల బయలుదేరెను. మరల సతిసుందరంబును కరుణారస ప్రపూర్ణంబగుగానమువలన నిశ్శబ్దనమంతయు నిండిపోయెను.

చాలసేపైనతరువాత నౌకాధికారి "మహాశయా మీరీమాంగీరునగరమున కెప్పుడు వచ్చితిరి?" అని యడిగెను.

ఇంద్ర—నేనిప్పుడే పచ్చితిని.

పురు—మీపేరేమి? మీనివాసమెచ్చట?

ఇంద్ర—నాపేరింద్రనాథుఁడని తెలిసికొనవలయును. నానివాసమచ్చటికిఁ జాలదూరమందున్నది—నదిమూ మండలమునందు—

పురు—నదియామండలమునం దేగ్రామము?

ఇంద్ర—ఇచ్ఛాపురము.

పురు—ఇచ్ఛాపురమా? బాడబసిజసఖులనామ ధేయములను చెప్పవచ్చునా?

ఇంద్ర—మీరెప్పుడైన నిచ్ఛాపురమునకుఁ బోయుటేరా?

పురుషుఁడించుకసేపు మౌనమును వహించియుండి పిమ్మట కార్యార్థినై చాలచోట్లకుఁ బోవుచుందును. మీపెద్దల నామములేమి. ఒకవేళ వారిని నేనుచూచినను చూచియుండవచ్చును" అనియెను?

ఇంద్రనాథుడు తననిజమైననామము నెవ్వరికినిఁ దెలుపకుండ గూఢభావముతో దేశసంచారము చేయుచుండెను కాని యాపురుషునియొద్దఁ దనతండ్రిపేరున దెలుపకుండ దాచియుంచుటకుఁ గారణమేమియు నగపడుట లేదు. ఆతఁడు తనలో ''నేను నాతండ్రిని నింటిని విడిచి వచ్చి చాలదినములైనది. ఈపురుషుఁ డీదినమునసే మాగ్రామమునకుఁ బోయివచ్చినవాఁడయినట్లుతోఁచుచున్నది. ఈతఁడు మాతండ్రి క్షేమసమాచారమును చెప్పఁగలిగియుండును'' అని యోచించుకొని ''ఇచ్ఛాపురపుజమీందారుఁ డగునగేంద్రనాథచౌదరి మాజనకుఁడు'' అని చెప్పెను. ఆయపరిచితపురుషుఁ డామాటవిని యదరిపడి చేతులతోఁ గన్నులను మూసికొని ''హా! నగేంద్రనాథా! పుణ్యాత్ముఁడవగునగేంద్రనాథా!'' అని పలుకుచుఁ జెదరిపోయినహృదయమును స్థిరపఱచుకొని ''మీపేరింద్రనాథుఁడేనా?'' అనియడిగెను.

ఇంద్ర—ఆపేరునాకెల్లకాలము నుండునది కాదు. అజ్ఞానవాసముచేయుచు దేశములవెంబడిఁ దిరుగుచుండువాఁడ నగుటచే నచ్చటచ్చట నాపేరింద్రనాథుఁ డని చెప్పుకొనుచున్నాఁడను. నానిజమైనపేరు సురేంద్రనాథుఁడు.

''సురేంద్రనాథుఁడు'' అని చెప్పినతోడనే యాయపరిచితుని కన్నులశ్రుజలప్రపూర్ణములయ్యెను. ఆతఁడింకమాటాడలేకపోయెను.

కొంతసేపైన తరువాత నాతఁడు 'నాచిన్నతనమునందు నేనాపుణ్యాత్ముఁ డగునగేంద్రనాథునిగృహంబునఁ గొంతకాలము నివసించియుంటిని. అందువలన మిమ్ములను మాచిన్నతనమునందుఁజూచియుంటిని. నాపూర్వస్నేహితునిసమాచారముం గూర్చి యడుగుచున్నాఁడను. నగేంద్రనాథులు బాగుగనున్నారా?' అనియెను.

ఇంద్ర—బాగుగనేయున్నారు.

పురు—ఆయనపెద్దకుమారుఁడిప్పు డెచ్చట నున్నాఁడు?

ఇంద్ర—మాయన్నగారు మరణించి చాలకాలమైనది

పురు—ఆతనిపేరు పేంద్రనాథుఁడుకాదా?

ఇంద్ర—అవును.

పురు—ఆతఁడెట్లు మరణించినాఁడు?

ఇంద్ర—ఇచ్చా పురమునఁ బులులభయము విశేషముగ నున్నది. ఉపేంద్రనాథుఁడు పులినోటఁ బడి చాలకాలమైనది. నేనాత నిని బాగుగనెఱుంగనేయెఱుంగను. నేనప్పటికిఁ జిన్నవాఁడను.ఇప్పటి కాతఁడు మరణించి చాలమైనది.

పురు—మీతల్లిగారెట్లున్నారు?

ఇంద్ర—పెద్దకుమారునిమరణవార్తానాలకించి యతివిహ్వలయై పుత్రశోకమును సహింపజాలక లోకాంతరగతురాలై పోయినది

ఒకగంటసేపటివఱకును నిరువురిలో నెవ్వరును మాటలాడలేదు. ఒకగంటసేపటివఱకును. దోనె తనంతటఁదానే యాప్రవాహమున దేలి పోవుచుండెను. తరువాత నింద్రనాథుఁడు కన్నెత్తిచూచెను. సంతత ధారగఁ బ్రవహించుచున్న యాయపరిచితుని ముఖమండలమును, ఆతని వస్త్రమునుగూడఁ దడిసిపోయెను. ఇంద్రనాథుడాశ్చర్యపడియెను.

పడవయొక్కక్రోశముదూరమువఱకును వెడలిపోయెను. గంగాజలమున వెన్నెలనిగ్గులు మిలమిల మెఱసిపోవుచుండెను.ఆకాశమునఁ దెల్లనిమేఘశకలములు వేగముగఁ బారిపోవుచుండెను. తోడనే గాలికిఁ జెదరి పోవుచుండెను. అప్పుడుమరలఁ జంద్రకిరణము లావిశాలగంగా నదీజలంబులపై బడిమెఱయుచుండును. ఆకాశము గభీర నీలిమానుయమై యుండెను. బొకటిరెండునక్షత్రములు సిగ్గుపడుచున్న క్రొత్తపెండ్లికూఁతుండ్రవలెఁ దొంగిచూచుచు మొగము చూపుచుండెను. ప్రపంచమంతయు నిస్తబ్ధమై యుండెను. ఒక్కొక్క

సారి యొక్కొక్క సంగీతస్వరము దూరమునుండి వాయుమార్గమున వచ్చి యతివి స్తరంబగు గంగాజలంబునను, పార్శ్వమునందలితరుషండములందును మాఱుమ్రోయుచుండెను. అప్పుడాగంగానదియందికినేదో నెయ్యును సడుచుటలేదు. సురేంద్రనాథుఁడు కూరుచున్నచిన్న దోనెమాత్రము చరచరధ్వనిసేయుచుఁ బోవుచుండెను.

చాలదూరము పోయినతరువాత నొడ్డుననొక దీపపుగాంతి కన్నులఁ బడియెను. దోనెను నడపుచున్న యాయపరిచితపురుషుఁడు దీపపువెలుతుఁగును చూపించి 'అదియే నాగృహము. దానికిఁగొలఁది దూరములో నున్ననికుంజమునందు నామనసు నెలకొనియుండును' అనియెను.

సురేంద్రుఁడాపురుషునిగంభీరభావమును జూచి నెరగుపడి యాతనిపంకనే చూచుచుండెను. అతనికన్నులనిండ నీరునిండి మ్రోలఁకుచుండుటఁ గాంచి దుఃఖపడి ప్రేమపూర్ణంబు లగువచనములతో "అయ్యా! మీనామము నేనెఱుంగను. మీరేమిపనిచేయుచుంటిరో కూడ నెఱుంగను. అయిననను మిమ్ములను జూచినతోడనే మీరు నాకు స్నేహితులనియు సోదరులనియు, నాహృదయమునందు చెప్పశక్యముకానియెంకానొకవిధమైన భావముదయించుచున్నది. మీకేదియైన విచారమున్నయెడల మీస్నేహితునకు—ఈసోదరునకు నిస్సందేహముగ వివరించి తెలియఁజేసినయెడల నేను సాధ్యమైనంతవఱకుఁ బ్రయత్నించి మీదుఃఖనివారణోపాయము నాలోచించి చేయుటకు సిద్ధముగా నున్నాఁడను" అనియెను.

పురు—మీరు నాయందంతటి యనుగ్రహము కలవారైతిరేని దయయుంచి నాకుటీరమునకువచ్చినయెడల నచ్చట నెల్లసంగతులను మనవిచేసికొందును.

సురేంద్రనాథుఁడందులకు సమ్మతించెను. ఆదోనెతీరమునకుఁ జేరెను. ఇరువురును మౌనభావముతో దోనెనుండి దిగి యాకుటీరమువకుఁ బోయిరి.

———

పండ్రెండవ ప్రకరణము

How sweet the days that I have shent,
In yon sequestered bower;
Those citron trees, still sweet of scent,
Had then some magic bower,
Or some fair spirit did reside,
In that sweet purling brook,
Which runs by yon green mountain side,
Now haunted by the rook.
No charm was in the spicy grove,
No shirit in the stream,
O'twas the smile of her I love,
Now vanished like a drea am !

L, C. Dutt

సురేంద్రనాథుఁడు నూతనపరిచితుఁడగుపురుషునిగృహమునఁ బ్రవేశించెను. ఆకుటీరము చిన్నదే యైనను మిగుల రమణీయముగ నుండెను. కుటీరమునకు వెలుపల గొకచిన్నతోఁట కలదు. అందుఁగొన్నిపూలకుంట్లకుఁడ నున్నవి. ఆకుటీరమునకెదుట ననంతమగుగంగా నది ప్రవహించుచుండెను. పైనకనతిమనోహరంబగునికుంజవనంబును సస్యక్షేత్రములును కలవు. ఆగృహాధికారి మాగీరునగరమున సామాన్యవ్యాపారమేదియో చేయుచుండును అయిననుస్వాభావికముగవిచారమువలనను, దుఃఖమువలనను తల్లడిల్లుచున్న వాఁడగుటచే నాతఁడు నగరమునకు దూరముగ నున్న యొకపల్లెకు సమీపముగ నీ కుటీరమును నిర్మించుకొని యిందు నివసించియుండెను. సాయంసమయమున నాతఁడు తన దోనెను తానే నడపుకొనుచు నదియందుఁ దిరుగుచుండును. ఇష్టమువచ్చినట్లు పాడుకొనుచుండును. ఇప్పుడు వారిరువురును పోయి యాకుటీరమునఁ గూరుచుండిరి. అప్పుడా కుటీరాధికారి

యగు నా యపరిచితపురుషుఁడు సురేంద్రునితో నిట్లు చెప్ప నారంభించెను.

"అయ్యా! హృదయమునందుఁ గోపముగాని, దురుకుతనముగాని యున్నచో వాని నడంచుటకుఁ బ్రయత్నింపవలయును. దురుకుతనముచే నేను చాలవఱకుఁ జెడిపోయితిని. చిన్నతనమునందు నే నెంతయో దురుకుదనముగా సంచరించుచుండెడివాఁడను. అప్పుడు నేనన్న మాటప్రకారము నాకోరిక తీరకపోయినచో నొకటిరెండు దినము లన్నమునుకూడఁ దినకుండఁ జాల పట్టుదలతో నుండెడివాఁడను. అట్టి తొందరవలన నా సర్వమును బోఁగొట్టుకొంటిని.

చిన్నతనమునం దిట్లుంటిని. కాని స్వాభావికముగఁ జదువు కొనుటయం దాశకలవాఁడనుగనే యుంటిని. ఒక్కొక్కప్పు డుపాధ్యాయుఁడు నన్నన్యాయముగఁ దిరస్కరించుచుండెడివాఁడు. అప్పుడు నాకు స్వభావసిద్ధముగ నున్న కోపము రేఁగుటచేఁ బుస్తకములను విసరి పారవైచుచుండెడివాఁడను. ఎంతఁ గొట్టినను మాటాడుటలేదు. ఏడ్చుటయును లేదు. ఉపాధ్యాయునకు నాయందుఁ జాల విశ్వాసమున్నది. కాని యొక్కొక్క సమయమున నా దురుకుఁదనముఁ జూచి కోపపడుచుండెడివాఁడు. ఒకసారి యుపాధ్యాయుఁడు నన్ను జాలవఱకు హింసించెను, నే నేడువలేదు. కాని కొలఁది సేపటిలోఁ యాబాధకుఁ దాళఁజాలక యచేతనుఁడనై క్రిందఁ బడిపోయితిని అప్పుడు మాగురుమహాశయునకు బుద్ధివచ్చెను. అప్పుడాతఁడు నన్ను దన బిడ్డంబోలెఁ దొడ్డపై నుంచుకొని శైత్యోపచారములను చేయటచే నాకు దెలివి వచ్చినది. ఆ దెబ్బతోడనే నాచదువు సాంగమై పోయినది. గురువుగారిఁక నాకుఁ బాఠము చెప్పలేదు. నేను మూర్ఖుడనైపోయితిని.

నాతల్లి నన్నెన్నఁడును తిట్టుటగాని కొట్టుటగానిలేదు. ఆమెదే నామనసునచ్చినతల్లి. నామనసు నొవ్వకుండ ననాఁమె మిగ

గౌరవముతోఁ బెంచుచుండెడిది. ఆమెమాటలవలన నాకెన్నఁడును కోపము కలుగలేదు. నేను నాతండ్రియెడలమాత్ర మవిధేయుఁడనై యుంటిని. ఉపాధ్యాయుని విషయమునఁగూడ నట్లేయుంటిని. కాని నేనెన్నఁడును తల్లిమాట కెదురు చెప్పలేదు. ఇంటిలోనివా రెవ్వరెట్లుచెప్పినను, ఎంతభయపెట్టినను, కొట్టినను, తల్లిచెప్పిన యట్టి యకార్యమునైనను తప్పక చేయుచుండెడివాఁడను. అయ్యో! అంతటి దయామూర్తియు, ప్రేమస్వరూపిణియునగు తల్లిని మరల నెట్లు చూడఁగలుగుదును?''

ఇట్లు చెప్పుచుండఁగా నాతనికంఠము రుద్ధమైపోయెను. తల వంచుకొని యాతఁడు కన్నులనుండి సంతతధారలుగా నశ్రువులను ప్రవహింపఁజేయు చుండెను.

సురేంద్రనాథుఁడు మిగుల దుఃఖితుఁడై ''అట్లయినచో మీ తల్లి మరణించినదా?''అని యడిగెను.

పురు—ఆమె మరణించినదని వినియుంటిని.

అట్లు కొంతసేపు దుఃఖించినతరువాత తన దుఃఖము కొంత యుపశమిల్లుటయు నాయపరిచితపురుషుఁడు మరల నిట్లు చెప్పనారంభించెను.

''మాతండ్రి దేశమునం దెల్లఁ బ్రసిద్ధిగాంచిన కాయస్థజమీందారుఁడై యుండెను. అతనికి విశేషాధికారమును, విశేషప్రాముఖ్యమును గలదు. అతఁడు నన్ను విశేషించి ప్రేమించుచుండెను. నేను చాల బుద్ధిమంతుఁడ నని పని మిగుల నుబ్బుచుండెడివాఁడు. నన్నెవ్వరైన దూషించినచో దీనవదనుఁడగుచుండెడివాఁడు. కాని యాతఁడు తనకు స్వభావసిద్ధమైనకోపమునుమాత్ర మడగింపజాలకుండెను. ఒకానొక దినమున నాతఁడు నాయందెట్టియపరాధమును లేకుండగనే నన్నుఁ గొట్టెను. అంతియకాక 'ఇకనీమొగముచూడను; ఈయింటినుండి

వెడలిపొమ్మ్ము. అని తీవ్రముగా బలికెను. 'ఇదిగో వెడలిపోవుచున్నాడను.' అని చెప్పి నేనాయిల్లువిడిచిబయలుదేరితిని.

ప్రహారములవలనను, తిరస్కారవచనములవలనను కొందఱు పిల్లలు శాంతిహృదయులై మంచిమార్గమునకు వత్తురు. నేనో క్రోధాంధుడనై పోయితిని. నాహృదయమున నగ్నిహోత్రము ప్రజ్వరిల్ల నారంభించినది. ఆయనలమువలనఁ బితృభక్తియును, మాతృప్రేమమునుగూడ నశించిపోయినని. ఆయనలజ్వాలలలో సంసారసుఖమును తల్లిదండ్రులసూశేయును గూడ భస్మీభూతములై పోలునవి. తండ్రి నన్ను వెడలిపొమ్మనియెను. నేనాతనివిడిచి వచ్చితిని. అదిమొదలుగఁ బితృగృహము నాకుఁ గఱవై పోయినది. అప్పటికి నావయసు పండ్రెండేండ్లమాత్రమే.

తరువాతఁ గొంతకాలమువఱకు నెట్లు కాలక్షేపము చేసితినో యానంగతింపూర్చి తెలుపవలసినయావశ్యకము లేదు. నాజీవితము నందలియాపదవత్సరములును, మరుభూమియందలి ప్రచండవాయుసంక్షోభమువలెనే గడచిపోయినవి. ప్రచండతయేమో యున్నది, కాని ఫలములేను ప్రయోజనములేదు. అందువలన నెన్నఁడికినుపయోగములేను. ప్రాణిశూన్యమై, నిర్జనమైయున్న పర్వతప్రాంతమునందుమోయుచున్నసముద్రఘోషమువలె నాహృదయమునందనేకప్రవృత్తులుదయించి గర్జించిపోవుచుండెను. కాని యాగర్జనములనాలకించినవారెవ్వరున్నారు? ఆగర్జనములనువిని యానందించువారెవ్వరున్నారు భయంకరకల్లోలములతోఁ బాతాళమునఁ బ్రవహించుచున్నభోగవతీతరంగమాలికలవలె నాహృదయకందరమున ననేక భావతరంగములు ప్రవహించిపోవుచుండెను. కాని యాప్రవాహము భోగవతీప్రవాహమువలెనే యెవ్వరికిని గపడకుండ నంధకారమున బ్రవహించిపోవుచుండెను.

ఆపదినవ్వములు నైనతరువాత నాయంధకారరాశియందొక్క పారిగా దళుక్కున నొకవిద్యుద్రేఖ యుదయించి మెఱయనారంభించెను'

ఇట్లుచెప్పి యాపురుషుడొక్కించుకసేపూరకుండి విచారింపనారంభించెను. సురేంద్రనాథుడు తప్పవాల్పకుండ బిచ్చివానివలె నున్నయాపురుషునిమాటలను వినుచు నాతనినంకజూచుచుండెను. కొంతసేపైనతరువాత మరల నాతడు చెప్పనొడంగెను.

''ఆపదిసంవత్సరములును నాహృదయమును వేదించుచున్న ప్రవృత్తులలోనొక ప్రేమయొకటియగ్రస్థానమును నహించియుండెను. (సురేంద్రనాథుడు మిగులనాత్రముతో వినుచుండెను.) సామాన్యస్త్రీ ప్రేమమును నేనపేక్షించువాడనుగాను. ఏప్రేమ మూకస్మికముగ మనుష్యహృదయమునం బరిపూర్ణముగనిండి నిబిడీకృతమగుచుండునో ఏప్రేమము జీవితమునకొకభాగమై యుండునో, ఏప్రేమముశరీరమున కాత్మస్వరూపమైయుండునో, ఏప్రేమముముగిసిపోయినచో జీవితమే మునిగిపోయినట్లగునో యట్టిప్రేమమును నేనపేక్షించుచుంటిని. ఎన్ని యోసారు లంధకారమునం గూరుచుండి యట్టిప్రేమమును మనస్సున సంకల్పించుకొనుచుంటిని. చింతాబలమున ననేకసమయములందు లోకాతీతమైనదియు, స్నేహమయమైనదియునగునట్టిప్రేమప్రతిమనిర్మ లాకాశము జాగరితమై యున్నట్లు కల్పించుకొని దానితోంగూడం గాలక్షేపము చేసికొనుచుంటిని. ఆకస్మికముగ నామూర్తి నీటిలోని ప్రతిబింబమువలె నంతలో నదృశ్యమై పోవుచుండును. అంతటితోనా కల్పనాశక్తియుం బ్రాశాంతమైపోవుచుండును. అప్పుడు నేనొక్కసారిగ ర్చితుండనై క్రింద బడిపోవుచుండును.

ఈవిధముగా నామనస్సంకల్పము దినదినమునకును వర్ధిల్లుచుండెను. పగటివేళ సగముకాలమంతయు నేనీప్రపంచమునం దుండుటలేదు. కాల్పనిక ప్రపంచమునందే విహరించుచుంటిని ఆకాల్పనికప్రపం

చమున నాకాశ ముజ్వలమైనది. క్షేత్రము లుజ్వలములైనవి. వృక్ష ములు జ్వలములైనవి. సౌధము సముజ్వలమైనది. గృహపదార్థము లన్నియు నుజ్వలములైనవి. వాసకుసు నుజ్వలమైన యాప్రేమ ప్రతిమయుపసంహరించియుండును. నీలమ్మై నిండియున్న రమణీయ కేశ పాశ మాభోగ్యోర్మిచ్ఛటలు ప్రేమప్రభసువదనమండలము నావరించు కొని యుండును. ప్రవాళమణికాంతుల నీసంచి యుదగ్ర మౌక్తికలతి పెదవులు ప్రవాళమణికాం తుల నీసంచి యుదగ్ర మౌక్తికలతి పెదవులు భ్రమరసన్ని భంబులగు నా మెత్తటి శ్మశ్రుములు శోభిల్లుచుండును. ప్రేమాశ్రుపరిపూర్ణ మైన యుండును. నిండు నిండలసుగతుకుచు ను. ప్రేమరసపరిప్లుతనై యుండును. ఆ మోహనాంగి నాకల్పనాపథంబు వంతువు పెగినవీణగానము వలె నాగిపోవుచుండును. అప్పుడు నేను మూర్ఛితుడనై పడిపోవ చుండును.

ఒకానొకదినమున నీనిధముగా రాత్రికడపటిజామునందు గల్పనాప్రవాహమూగిపోవ మూర్ఛితుడనై యీగంగాతీరనికుం వనమునఁ బడిపోయితిని. ఎంతసేపుగడిచెనో యిక్కట్లు మూర్ఛల్లిపడియుంటిని చెప్పఁజాలను. ఎవ్వనో మొగముపైఁ జన్నీరు చిలికి వీవనతో విస చున్నట్లు బోధయైనది. అప్పుడు నేను మెల్లమెల్లగఁ గన్నుల వి చూచితిని చెప్పినచో మీరు నమ్మఁజాలరని తోఁచుచున్నది—ఁ యేప్రేమప్రతిమ! ఆస్వప్నమునం గాంచినబాలికయే మూర్తిమతి నచ్చి నాయొద్దగూరుచుండి నామొగమునఁ జల్లనినీరు చిలికి వీ చుండెను''

ఇరువురును గొంతసేపటిపయికిను మౌనమునువహించి యు ప్రభవరంబు లగునావచనముల నాలకించి నారేంద్రనాథుడు శ్ర ష్టిపోయెను. తదుపాతి వాపురుషుఁడు మరలఁజెప్పదొడంగె

అదిగో! ఆయగపడుచున్ననికుంజసమీపమున నేను నివసించు మను. ఆకాశమునందు శరత్పూర్ణిమాతపత్రచ్ఛాయ యావరించుక

ట్లు నా హృదయాకాశమునసంతకంటెను బవిత్రతమమైన యొక వెలుఁగు వెలుఁగుచున్నది. సంధ్యాకాలమునందోచుపలుచని చీకటియంత శాంతమై, నిస్తబ్ధమెయుండునో నాహృదయమునందలి ప్రేమమంత కంటెను విశేషించి శాంతమై, నిస్తబ్ధమెయున్నది. నేనారమణీమణిని కుంజవాసిని యని పిలుచుచుంగాను. ఏమనిన—ఆనికుంజవసము నందు—''

ఆపురుషునకిఁక ముందుమాట వెడల లేదు. ఆతఁడున్మత్తునివలె నానికుంజవనమువంకనే చూచుచుండెను—ఆతనిహృదయమునఁ బ్రేమభావ మును గోచరించుట లేదు. సంజ్ఞాలక్షణమేమియు గనపడుట లేదు. సురేంద్రనాథుఁడాతనికి స్వతంత్ర్యపుహారములను వేసి వ్యతిక్రమమును కలిగించెను. తదనంతరము వారిరువురుఁ గొంతసేపటికి నిశ్శబ్దముగానే యుండి పిమ్మట సురేంద్రనాథుఁడే మాటలాడుకొనుచుండిరిగాని మాటలనాత్రియమెచ్చలేదు. సంధ్యా సమయము సన్నని దమ్మలవలె నొక్క విధముగనే చిమ్ముచు చీకటి లోకమును వ్యాపించెను.

పదమూడవ ప్రకరణము

A combination and a form indeed
Where every god did seem to set his seal
To give the world assurance of man.
Shakespeare.

మాంగీరునగర దుర్గమధ్యమునందొక ప్రశస్తమైన మందిర మునందు వీరపురుషుఁడొక్కఁడు కూర్చుచుండి యుండెను. అతఁడు క్షత్రియ కులచూడామణి యగు మహారాజు తోడరుమల్లుఁడు.

అప్పుడాతనియొద్దఁ జాలమంది జనులు లేరు. అప్పుడు నలుగు శ్రేష్ఠులగు రాష్ట్రులగు యోధులుమాత్ర ముండిరి. వారందఱు నేకాంత

ముగ నాలోచించు కొనుచుండిరి. ఆ సమయమునందు సైనికుఁ డొకఁడు వచ్చి ప్రణామము చేసి "మహాస్వామి! గుట్టపురా లొకఁడు వచ్చి దర్శనముకోఁకు దేవరయాజ్ఞనిమిత్త మెదురుచూచుచు ద్వార ముకొద్దఁ గాచికొనియున్నాఁడు" అని చెప్పెను.

తోడరు—అతఁడు దొంగులకు వచ్చియున్నాఁడో తెలిసికొని రమ్ము.

సైని—తెలిసికొనియున్నాఁడను. దేవరవారి సన్నిధానమునఁ దక్క నుటి యెవ్వరితోడను చెలుపనని చెప్పుచున్నాఁడు.

తోడ—ఆతఁడు ముసలాఁడనుఁడా? వాఁడువా?

సైని—ఆతఁడు ముసలి కాయస్థజమిందారని కుమారుఁడు!

తోడ—వంగదేశమునందుఁ బరాక్రమశాలురగు కాయస్థ జమీనుదారు లనేకులున్నారు. వారిలోద్దఁ గాలుబల మెనిమిదిలక్షల కంటెను హెచ్చుగా నున్నదని వినియుంటిని. సార్వభౌముని కార్యము లందు వారి సాహాయ్య మవశ్యకమై యుండును. ఆ వచ్చినవానిని దీసికొనిరమ్ము.

అప్పుడా సైనికుఁడు పోయి యాశ్వికుని లోపలఁ బ్రవేశపెట్టి వెడలిపోయెను.

ఈ నడుమ మాపాఠకులకు తోడరుమల్లుని సంగతింగూర్చి యించుక తెలియఁజేయవలసియున్నది.

క్షత్రియ కులావతంసుఁ డగు తోడరుమల్లునివంటి సర్వగుణ విభూషితుఁ డగు వీరపురుషు డీభారతవర్షమున జనియించియుండు నని చెప్పుట కష్టముగా దోఁచుమ. గర్భప్రసవిని యగు భారతభూమి యందుఁ బుణ్యాత్ములై, ధర్మపరాయణులై యున్న మహాపురుషు లనేకులు జనియించి యుండుటయే కాక వీరపురుషులకు జన్మదేశ మగు క్షత్రియకులమున ననేకవీరపురుషు లవతరించి యున్నారు

మఱియుఁ బ్రాచీన భారతవర్షమునందుఁ దీక్ష్ణబుద్ధిసంపన్నులగు రాజనీతిజ్ఞులనేకులు పుట్టి ప్రఖ్యాతి నందియున్నారు. తోడరమల్లుఁడో పైనిజెప్పిన మూఁడుగుణముల చేతను నలంకృతుఁడై యుండెను.

హిందూధర్మమునం దాతనిభక్తి నిశ్చలమై యుండెనని తెలుపుటకుఁ జరిత్రమునం దనేకోదాహరణములు గూడవచ్చును. ఒకానొక సమయమున నక్బరుపాహాతోఁ గూడ నాతఁడు పంజాబున కానశ్యకమునఁ బ్రయాణముచేసి పోవుచున్నప్పుడు నియమితంబగు నాతని దేవతారాధనకార్యమున కంతరాయముకలిగెను. తోడరమల్లుఁడు ప్రాతఃకాలమున దేవతార్చనము చేయకుండ నేపనియును చేయఁడు. జలగ్రహణమునైనఁ జేయఁడు. అందువలన నాతని దేవతారాధనమున ప్పుడు విఘ్నము కలుగుటచే నాతఁడాదినమంతయు నిరాహారియై గడపివైచెను. అక్బరుపాహా యెంతచెప్పినను నాతఁ డప్పు డేకార్యమును చేయలేదు. అక్బరుగొడ్డనున్న ముసల్మానుమంత్రులందఱు నాతని శుద్ధవైదికుఁ డని నిందించుచుండిరి. మహానుభావుఁడగునక్బరుపాహా స్వధర్మావలంబులగువీరపురుషులను సన్మానించుచుండెడివాఁడు. తోడరమల్లుఁడు వృద్ధుఁడై భారతభూమియందంతట నాతనియశశ్చంద్రికలు నిండియాతనిపదగౌరవములత్యున్నతస్థానందియున్నప్పుడుగూడ నాతఁడు వానితోసంతసింపక గంగాతీరమున జేహాత్యాగము చేయవలయు ననునుద్దేశముతో ఢిల్లీశ్వరునియనుమతిని పొంది రాజ్యాధికారమును వదలివైచి హరిద్వారమునకు వెడలిపోయి యట నివసించుచుండెను.

మహారాజుతోడరమల్లుఁడు వంగదేశమును క్రమముగా మూఁడుసారులు జయించి యాతనినాహసమునకును, యుద్ధకౌశలమునకును యధోచితప్రమాణములను జూపియుండెను. మొట్టమొదటిసారి మనాయిమఖానునితోడను, రెండవసారి హసన్ కులీఖానునితోడను వచ్చి వారియధీనమునం దుండి పనిచేసినను, నాతనిసాహసముచేతనే రెండు

పర్యాయములును ఢిల్లీశ్వరునకు విజయలాభము చేకూరెను. మూడవసారి యూతఁడే సేనానాయకుఁడై వచ్చియుండెను. వంగదేశమునందు మాత్రమే కాదు—ఆతఁడు పోయినస్థలములందున్నిచోట్లను నాతఁడు తనయసాధారణవీరత్వమును చూపియుండెను. గుజరాతునందున్నముష్కులతోఁ జేసినయుద్ధమునందుఁ దోడరుమల్లుఁడు తనసింహపరాక్రమసామర్థ్యమును ప్రకటించి యుండెను. మాళకరునందు జరిగినయొప్పయుద్ధమునందు సేనానాయకుఁడగువజీరుఖానుఁడు పలాయనతత్పరుఁడయ్యెను. కాని తోడరుమల్లుఁడు ధైర్యమునిలిపి స్వయముగ యుద్ధము చేసి తనయపూర్వపరిభవమును జూపినతరువాతనే విజయలక్ష్మి యాతనియంకశాయినియయ్యెను. అక్బరుసామ్రాజ్యసైన్యమునందు సేనానాయకులు లనేకులున్నారు. కాని వారిలోనెవ్వరును తోడరుమల్లునితో సమానులుకారు.

అక్బరుసామ్రాజ్యాధికారమునందలి సమస్తభారతవర్షమునందును రాఁదగినపన్నులను రాబట్టునుద్యోగభారమునంతను తోడరుమల్లుఁడే వహించియుండెఁ. అంతటిమహాకార్యమును నిర్వహించుటయందు తోడరుమల్లుని యపారమైనబుద్ధియు ననంతమైనరాజనీతిజ్ఞానమును విరాజమానములైయుండెను.

తోడరుమల్లుఁడు లాహోరునగరమునందు జనించుచెనఁ జైశవావస్థయందేపూతనికిఁ దండ్రిమృతుఁడయ్యెను. ఆతనితల్లిదారిద్ర్యముచే నెన్నియో కష్టముల ననుభవించుచున్నను కుమారునతిప్రయత్నముతోఁ బెంచుకొనుచుండెను. ఆకుమారుఁడు చిన్నతనముసందే తీక్ష్ణబుద్ధికలవాఁడై యొకానొకయుద్యోగమునఁ బ్రవేశించి పనిచేయుచుండెను. క్రమముగా నాతఁ డాతనియసాధారణబుద్ధిబలంబున నంతటియల్పోద్యోగమునుండి రత్నపరిపూర్ణమైయున్న యక్బరుపాహసభారంగమునం దొకయమాత్యరత్నమై ప్రకాశింపఁగలిగెను.

సైనికపురుషుఁడాయపరిచితి పురుషుని తోడఁదమల్లునొద్దకుఁ గొనిపోవచ్చెను. అయూశిక్షకుఁడు మాపాఠకులకపరిచితుఁడు కాఁడుతోడ దమల్లుఁడాతనిఁ జూచి ''కుశలంబా! నీపేరేమి?'' అనిఅడిగెను. యువకుఁడు తనపేరింద్రనాథుఁడనియుఁ జెప్పెను.

తోడ—నీనివాసమెచ్చట?

ఇంద్ర—నదీమాతృకమండలము [illegible] యిచ్చాపురమను గ్రామము.

తోడ—మీకెంతసైన్యమున్నది?

ఇంద్ర—సార్వభౌముకార్యనిర్వహణంబునకును, దేశసంరక్షణంబునకును శాంతిస్థాపనంబునకును నంగరాజ్యమునందు రెండుమూఁడు వేలకాల్బలము మాతండ్రియధీనమునఁ గలదున్నది. ప్రకృతమున నేనొక్కఁడనే సార్వభౌమకార్యసాధనముకొఱకు బీసరుపోడి వచ్చితిని.

తోడదమల్లుఁడించుకకోపముతో నిస్థుఁడై తీవ్రదృష్టి నాయువకునిఁ గాంచుచుండెను. ఆయువకునియాకారమునందు దుర్దారభావముకంటె వేఱొకమియు నగపడుట లేదు. కొంతసేపైనతరువాత నాయువకునింగూర్చి మరల 'మీతండ్రి సార్వభౌమునికార్యసాధనమునకై కొంతసైన్యము నేల పంపలేదు?' అని యడిగెను.

ఇంద్ర—ప్రభుప్రభూతులైనచో నట్లే పంపఁగలఁడు. ఆజ్ఞయైనచో నేనిప్పుడు ప్రభుకార్యసాధనవిషయంబునఁ బనిచేయుటకుఁ గుతూహలపడుచుంటిని.

అని చెప్పుచు నింద్రనాథుఁడు తనకరవాలము నొరనుండివెలుపలకుఁ దీసి పట్టుకొని పరులదాని నొరయుఁగాఁ జేసెను.

అటనున్న సాధ్వీశానుఁడును నాకార్యాసాధకుఁడాతనిఁ గాంచి 'అయ్యా! వీరు నిక్కలిగొలనుండి తీసి పట్టుకొనుటంబట్టి చూడఁగా యుద్ధమునఁదుఁ నీచేతికత్తి కవచము లున్నవని తోఁచుచున్నదే! అనియెను.

తారసఖానుఁ డనుమతియొకసేనాయకుఁడు తోడరుమల్లుని వంకఁ జూచి మృదుస్వరముతో 'మహారాజా! ఈయువకుఁడు శత్రువులగూఢచారుఁడుగా నగపడుచున్నాఁడు. ఈతని నప్పుడే యురితీయు వారివశము చేయుట మంచిది' అనియెను.

తోడరుమల్లుఁడు వారెవ్వరికిని ప్రత్యుత్తరము చెప్పకుండ మతీంతదృష్టితో నాయువకునివంకఁ జూడ నారంభించెను—ఆయువకుని యాకారముసంచుఁగాని, ముఖభావముసంచుగాని వైలక్షణ్యమ గపడుటలేదు—మరల విశేషముగఁ బరీక్షింపవలయునను నుద్దేశముతో నాతనింగూర్చి 'నీవేకాకివై మాకార్యసాధనము కొఱకు వచ్చితి సంటివిగదా! ప్రయోజనమేమి?' అని యడిగెను.

ఇంద్ర—నాదొక్కకోరికయున్నది. నాసేవమూలమున నాప్రభుభక్తినిజూపించి యందువలన మిమ్ములను సంతోషపఱుపఁ గలిగితినేని నేనప్పుడు మీసన్నిధానమున నాకోరికను వేఁడుకొందును. ఇప్పుడు కోరికొన్నచో లాభమేమున్నది?

తోడరు—అనేకసమయములందు శత్రువులు మాసైన్యమునందు విద్రోహము చేయుటకై తమగూఢచారులను పంపుచుందురు. నీవట్టివాఁడవు కావని మేము నమ్ముట కాధార మేమున్నది?

ఇంద్ర—మహారాజా! నేనెన్నటికిని కపటాచరణము ! చేయువాఁడను గాను. అట్టిదోషము మావంశమునందేలేదు—

ఇట్లు చెప్పుచుండఁగా నింద్రనాథునికంఠస్వరము క్రోధరుద్ధమయ్యెను.

తోడ—నీమాట యుదారహృదయుఁడగు వీరపురుషుని మాటవలెనేయున్నది. కాని యనేకసమయములయందు బలప్రయోగము గూఢచర్యము నవలంబించుచుండుట కలదు.

ఆమాటవిన్నతోడనే యింద్రనాథునిమొగము క్రోధరక్తిమం బాల్చెను. కాని యాతఁడతిశాంతస్వరముతో 'మీవిషయమున

నేనధమాధముఁడనై కపటాచారము చేయుదునని మీరనుమానించినయెడల నెలవైనచో వెడలిపోయెదను' అనియెను.

తోడరుమల్లుఁ డాయువకునినూటలం జూచి సంతుష్టాంతరంగుఁడై సన్మానపురస్సరముగ నాతని కొక యశ్వికయోధపదవి నొసంగెను.

పదునాలుగవ ప్రకరణము

Alas! they had been friends in youth.
Coleridge.

కొన్ని నెలలు గడచినవి. ఇంద్రనాథుఁడు ప్రేమముగా యుద్ధకార్యములయందుఁ దన నైపుణ్యము జూపి విఖ్యాతి నందియుండెను. రాజద్రోహులెల్లరును భాగల్పురమునఁ జేరియుండుటవలన భాగల్పురమునందును, మాంగీరుమధ్య ప్రదేశమునందును సర్వదా యుద్ధములు జరగుచునే యుండెను.

ఒకానొక దినమున విద్రోహులు సూర్యోదయము నుండి సూర్యాస్తమయమునటకును తోడరుమల్లుని చుట్టుముట్టి బ్రవేశింపటకు తంత్రమును కల్పింపఁ బ్రయత్నించుచుండిరి. తోడరుమల్లుఁ డా వారి యుద్దేశములఁ నెఱిఁగియే యుండెను. అనాయాసముగ వారిని బ్రతిరోధించి వారి యుద్దేశములను నిరర్థకములుగఁ జేసివైచెను—ఆతఁ డుదయము మొదలు సాయంతనమువఱకును దుర్గమునం దొకచోటినుండి మఱియొకచోటికి వచ్చుచుఁ బోవుచుండెను. ఆతని యుత్సాహముచేతను, బుద్ధికౌశలముచేతను, రణకౌశలము చేతను, సైనికులు ప్రోత్సాహితులై, శత్రువుల నాయాసముగ నెల్లకడలకు

సంహరించివైచుచుండిరి. తోడరుమల్లుఁ డింతకుముందే యింద్ర నాథుని సాహసమును, యుద్ధము నందలి యాతని యుత్సాహమును, చూచి సంతుష్టుఁడై యుండెను. ఇప్పు డాతఁడు పగలంతయును రణముఖమున నుత్సాహముతో నిలిచి శత్రువులను చేతికిఁ జిక్కకుండ నరికినరకి తరుమగొట్టినపుణ్యముం గాంచి సేనానాయకుఁడగుతోడరుమల్లుఁడు మిగుల సానందితుఁడయ్యెను. సూర్యాస్తమయసమయమునకు శత్రులు రణరంగమును నదలి భాగల్పురమార్గముగఁ బలాయితులై పోయిరి.

సూర్యాస్తమయమైనతరువాత నింద్రనాథుఁడు తోడరుమల్లుని దర్శనమునకు వచ్చెను—అప్పుడు తోడరుమల్లుఁ డొక్కఁడే తెరసిగా కుంచ్చుంకి యుండుటచే నింద్రనాథునకు దర్శనముచేయుట కాష్ట యయ్యెను

అనాఁటి యింద్రనాథుని సాహసకార్యములం గాంచుటచేఁ తోడరుమల్లుని హృదయము ప్రఫుల్లమై యుండెను. అతఁడు యువక సైనికునితో నాదరసంభాషణమాచరించి తనసమీపమునఁ గూర్చుండఁ జేసికొనియెను. అప్పుడు మఱియెవ్వరు నచ్చట లేరు.

తోడ—ఇంద్రనాథా! నేటియుద్ధమునందు నీవు జూపినపరాక్రమనామర్థ్యముంజూచి సంతసించితిని. నేటిమహారణమున నీజీవితము సంశయాపన్నమైపోనుండెను. అట్టిసమయంలో నీవు బ్రదికియుండుట చాల నాశ్చర్యకరమగు విషయమే యసిసాధ్యమున్నది.

ఇంద్ర—మహారాజా! నేనెప్పుడు సైనికుఁడనైనానో యప్పుడే నాజీవితమును రాజకార్యమున కర్పించివైచితిని. యుద్ధమైనతరువాత జీవించియున్నచో నదివిూయాశీర్వాదబలమును, మాతండ్రిపూర్వపుణ్యఫలమునని తలంచెదను.

తోడ—నీతండ్రి గ్రామమునం దున్నాఁడా?

ఇంద్ర—ఉన్నాఁడు.

తోడ—నీ కన్నదమ్ములుగాని, యక్క సెల్లెండ్రుగాని యున్నారా?

ఇంద్ర—నాకొక్క యన్న యున్నాఁడు. ఆతఁడు కాలగతి నందిపోయెను.

ఇప్పుడు నాతఁడికి నేనొక్కఁడనే కుమారుఁడను.

తోడరుసంబంధనిబంధము గంభీరభావమును దాల్చెను. అప్పు డాతఁడు నేటియుద్ధమునందు నీవు మరణించినచోఁ దండ్రి యెంతగా దుఃఖించునోగదా! పుత్రశోకముచే నాతఁడంతగా గ్రుంగిపోవునోగదా! నాకుఁ గూడనొక్కఁడేకుమారుఁడున్నాఁడు. అనుకొనుకే నాకింతవిచారము ఆతనికిని సిసయనే యుండును. ఆతఁడును నీవలెనే సాహసము కలవాఁడు. ఆతఁడును నీవలెనే కష్టమసిన వెరపులేనివా డు. మరణమునకు భయపడనివాఁడు—అట్టివాఁడు మహారణంబున మడిసినచోఁ దండ్రితల్లి బిడుగుపడినట్లుండదగు—అనుచును రాజ కార్యమునందు మరణముకంటె వాంఛనీయంబగుపదార్థము వేఱొం డేమన్నది? అక్బరుసార్వభౌముని కార్యమునందు దండ్రిబిడ్డలమగు మేమిరువురమును నియమింపఁబడితిమి. ఆకార్యమునందు మాజీవి తముల నర్పించుటకు మాకెట్టిసంశయమును లేదు.

ఇంద్ర—మహారాజా! ఈ యాటినగాట దూరముగ నుంచుఁడు. ఈసడుమఁ బ్రభువ్రతులగుమీరు వృద్ధులయ్యును శీఘ్రశ్వాసాయ కకార్య ములను నిర్వహించియుంటిరి. ఆధికగౌరవమున, విశ్వాసంబు సంపా దించియుంటిరి. మీవంటిగౌరవము గలవారు, విశ్వాసులగువారు, ఈభారతవన్నమున హిందువులలోఁ మఱియెవ్వరును లేరు. మీవలెనే సుప్రసిద్ధ కార్యనిర్వాహకులగువారింకొకరు లేరు.

తోడ—నాకంటెవిశేషగౌరవకార్యనిర్వాహకుఁడగునాప్రాణ స్నేహితుఁడొకకార్యమునందుఁ బ్రాణములఁ బర్వించియున్నాఁడు.

ఈమాట చెప్పుచు దోడరుమల్లుడు నిట్టూర్పువిడిచెను.

ఇంద్రనాథుడు నిస్తబ్ధుడయ్యెను. తోడరుమల్లుడు మెల్ల మెల్లగ ముందుచెప్పనారంభించెను. "ఈదినము నాకానందదినము. శత్రువులు పరాజితులైనసంగతి దెలిసికొని డిల్లీశ్వరుడు విశేషముగ సంతోషింపగలడు. కాని, యీయానందదినమున దుఃఖకరంబగునొక వార్త స్మృతికి వచ్చుచున్నది. నాబాల్యస్నేహితుడొక్కడీదినమునే ప్రాణములను విడిచియుండెను. ఇప్పటికి సరిగా బండ్రెండువత్సరము లయ్యెను.

ఇంద్ర—ఆమహోత్సాహుడు యోధుడైయుండి డిల్లీశ్వరుని కార్యమునందు నవసదానమును చేసియుండు ననితోచుచున్నది.

తోడ—అతనికి జిన్నతనమునుండియు యుద్ధముకంటె నితర వ్యాపార మేదియును లేదు. కాని యాతడు డిల్లీశ్వరునికొఱకు ప్రాణములను విడిచియుండలేదు. డిల్లీశ్వరునకు విరుద్ధముగ నే యుద్ధమునందు ప్రాణములను సమర్పించియున్నాడు.

తోడరుమల్లునినోటినుండి వెడలినయామాట నాలకించి యింద్రనాథుడదరిపడియెను. తోడరుమల్లుడు చిరునవ్వు నవ్వుచునిట్లు చెప్పదొడంగెను !—

"డిల్లీశ్వరునిసేవకుడనగు నేను డిల్లీశ్వరునకు శత్రుడైయున్న వానినిగూర్చి ప్రశంసించుచుండుటను విని నీవదరిపడితివని తోచుచున్నది. కాని నీవెప్పుడైన డిల్లీకి బోయియుందువేని స్వయముగ నక్బరుషాహానోటినుండియే యాతనిపరమశత్రువగుప్రతాపసింహునిప్రశంసను నీవాలకించి మఱింతయద్భుతపడియుందువు. ఇంద్రనాథా ! అక్బరుషాహా సేవనమునందే నాజీవితము గడచిపోవుచున్నది. అక్బరునకు శత్రుడగువాడు నాకును శత్రుడే కాని సాహసమును, పరాక్రమమును, స్వదేశాభిమానమును చూపినప్పుడు శత్రుడైననేమి ?

మిత్రుఁడైననేమి ? యీతనినెల్లరును గీర్తింపక మానరు. ప్రతాపసింహుఁడు స్వదేశము స్వతంత్రముచేసుకొనుటకై తనప్రాణము లొడ్డుగాఁజేసి పర్వతకందరములందును, మరుభూములందును నివాసము చేయుచుఁ బ్రతిసంవత్సరమును నక్బరుపాఠాన్యసైన్యముతో రణద్యోతమునాడుచున్నాఁడు. ఆతనిదృఢహృదయముంగాంచి యక్బరుషాహా మిగుల నబ్బురపడుచుండును. ఇప్పటికి నాలుగుసంవత్సరములక్రిందట నాప్రతాపసింహుఁడు హల్దీఘట్టసమరసన్నివేశమునఁ గాలసైన్యమును బోఁగొట్టుకొనియెను. పిమ్మట ద్రవ్యము, రాజ్యము, సంపత్తు, సమస్తమును నష్టపఱచుకొనియెను. కాని యీతఁడు ధైర్యమును, సాహసమును, దృఢప్రయత్నమునుమాత్రమువదలలేదు. పర్వతకందరముల నివసించుచున్న యీప్రతాపసింహుఁ డిప్పటివఱకును స్వదేశమునకై పోరాడుచున్నవాఁడు—ప్రాణములున్నంతవఱకు నిట్లే పోరాడఁగలఁడు శత్రువైననేమి ? మిత్రుఁడైననేమి ఈభాగతవర్షమునందలిహిందువు గాని, ముసల్మానుగాని యీప్రతాపునిఁ గీర్తింపనివాఁ డొక్కఁడును లేఁడు. భారతవర్ష మిప్పుడు ప్రతాపసింహుని యశశ్చంద్రికలచేఁ బరిపూర్ణముగనిండి వెలుగొందుచున్నది''

అమాటల వాలకించి యింద్రనాథుఁడు తొట్రాపుహారితహృదయముతోనివ్వెఱపడి యుండెను. తోడరుమల్లుఁడింకను చెప్పనారంభించెను.

''కాని నేనెప్పుడు ప్రతాపసింహునివిషయమై యోచించుట లేదు. ఇప్పటికిఁబ్రాఁడెండుసంవత్సరములక్రిందట మీవారుదేశమునకు రాజధానియైనచిత్తూరునగరసురక్షణమున్నఁ తనప్రాణముల సర్వించినమఱియొక యోధునికొఱకు విచారించుచుంటిని. ఇంద్రనాథా ! నేటిసీయుద్ధకార్యములం గాంచి సంతుష్టుఁడనైతిని. నేను తక్కినవారి కెవ్వరికిని దెలుపనియొకవిషయముంగూర్చి నమ్మకముతో నీకుఁ జెప్పుచున్నాను. ఒకకథను వినుము. చెప్పెదను—

'నేను నాయూహనప్రాదుర్భావసమయమున దేశపర్యటనము సేయుచుఁ గ్రమముగా మీవాకుదేశమునకుఁ బోయియుంటిని. ఒక పులివేటలో నాప్రాణములను విడువవలసినదే. అప్పుడు రాక్షసబల ముగల యొక మహాయోధునియమోఘు భల్లాఘాతముచే నాపరా హాము మరణించెను. అందువలన నేను జీవింపఁగలిగితిని. అవెరపీర్య డగునాయోధుఁడు సకార్యమహాలుగ్గమునందలి తిలకసింహుఁడు.

క్రమముగాఁ దిలకసింహునకును నాకును విశేషమైత్రి యుల వడియెను. నేనప్పు డాతనియసాధారణగుణగణంబులను గ్రహించి యానందించుచుంటిని. అతఁడును నాయందు విశేషానురాగము కలిగి యుండెను. క్రమముగా మాస్నేహభావము సత్యమైనబంధుభావ ముగాఁ బరిణమించినది.

ప్రాణబంధుత్వమొక్కఁ డారిదే లభియించును. కానిరెండుసా ధులు లభియింపదు. ఇంద్రనాథా! నీవు నారీమణులప్రేమము విషయం బునఁ జాలవఱకుఁ జదివియుందువు. వినియుందువు. నాని యూహనమున సరళస్వభావముగలయా స్నేహపరిపూర్ణహృదయులగునికువురు పురు షులనడుమ నుదయించుప్రణయమువంటిప్రణయము ప్రపంచమున మఱిదియొకచో నుండునని నేను తలంపఁజాలను.

నేను డిల్లీశ్వరునికార్యముండుని యుప్పుడప్పు డిమ్మట దిలక సింహునిఁగూడ నీకార్యమునకుఁ బుచ్చికొల్పవలయునని నేనెంతయో ప్రయత్నించితిని. అతనియుత్తరిమహారణపండితుఁడును, పరాక్రమ నిధియు, నగుమహాయోధుఁ డీకార్యమున కంగీకరించినచో నాతని గురువుగా గౌరవింపనివాఁడు డిల్లీశ్వరుని సేనానాయకులలో నొక్కఁ డును నుండకపోవును. తిలకసింహుఁ డంగుల కంగీకరించిన యెడల నీసరి కాతఁడు నంగ దేశమునకును, దక్షిణదేశమునకును గూడ శాసనకర్తయెయుండును.

కాని తిలకసింహుఁ డందుల కంగీకరింపలేదు. అతఁడు నాప్రస్తావమున కుత్తరముగాఁ జెప్పినమాట లిప్పటికిని నాహృదయమున కంకితములై యున్నవి. అతఁడు 'నాజనకుడును, పితామహుఁడును, ప్రపితామహుఁడును గూడ మీవాని ప్రభునిరాజ్యమునందు రాజసేవావ్రతము నవలంబించి పనిచేసియున్నారు. నేనుఁగూడ నాకార్యమునే చేయుదును. డిల్లీశ్వరుఁడు చిరకాలమునుండి మీవాఁడు దేశమునకు శత్రుఁడైయున్నాఁడు ఆతనితోఁ మాకుఁ బూర్వపరిచయమును సంపర్కము లేదు. అంతియకాక డిల్లీశ్వరుఁడు చిత్తూరునుర్గము నపహరింపఁదలచి ప్రయత్నించుచున్నట్లు వినియుంటిని. అతఁడాయుద్యమము ననుసరించి చిత్తూరులకు వచ్చినప్పు డాతఁడొక్కఁ డైనఁ గాని యీతిలకసింహుని జూడఁ గలఁడు' అని చెప్పియుండెను.

ఆవీరపురుషుఁడు చెప్పినట్లే చేసి తనగారవమును గాపాడుకొని యుండెను. డిల్లీశ్వరుఁడు చిత్తూరుదుర్గము నాక్రమించినప్పుడు తిలకసింహుఁడు తనసింహపరాక్రమముఁజూపి దుర్గసంరక్షణమున్నకై తన ప్రాణములనర్పించివైచెను. డిల్లీశ్వరుఁడదియంతయును స్వయముగఁ జూచినాతోఁ జెప్పియున్నాఁడు.

ఇట్లు చెప్పి తోడరుపల్లుఁడు చూలసేపటివఱకును మాటాడ లేదు—మెల్లమెల్లగనాతనిగభీరాకారము మలినమయ్యెను. మహాయోధుఁడగునాతని గండస్థలములనుండి యొకటిరెండు డజ్రునీరుబిందువులు జారిపడియెను. ఆయశ్రువుల నడఁచుకొని తోడరుమల్లుఁడు మరల జెప్ప నారంభించెను.

ఇంద్రనాథా! ప్రలోపసింహుఁడు మనకిప్పుడు ప్రబలశత్రుఁడైయున్నాఁడు. తిలకసింహుని తనయుఁడగు తేజసింహుఁడు ప్రతాపసింహుని యధీనమునందుండి యుద్ధము చేయునని తెలియవచ్చినది. డిల్లీశ్వరుఁడు నన్ను మీవానికుఁ బంపినవో నామిత్రుని ప్రియతన

యునితో యుద్ధముచేయుటకు నేను సంశయించుచున్నాఁడను. కాని శత్రువునందు గుణమున్నచో దానిని శ్లాఘించుట తప్పుగాదు. ప్రాణ బంధుఁడగు నాతఁడు విధివిధానమున శత్రుపక్షమువాఁ డైనప్పు డాతని మరణమును గూర్చి యొక్క కన్నీటిబిందువును విడుచుట యకార్యకరణము కానేరను."

పదునేనవ ప్రకరణము

Prisoner! pardon youthful fancies;
Wedded? If you can say no!
Blessed is and be your consort;
Hopes I cherished, let them go!
Wordsworth.

ఇంద్రనాథుఁడు తోడరుమల్లు నిబిడారమునుండి విచారము తోడను, నాశ్చర్యముతోడను, దుఃఖముతోడను నిండిన హృదయ ముతోఁ దన బిడారమునకు వచ్చెను. అట నొక్కఁడు నేకాంతముగఁ గూరుచుండి మీవాఁడను గూర్చియు, ప్రతాపసింహుని గూర్చియు, తిలకసింహుని గూర్చియు యోచించుకొన నారంభించెను.

ఇంద్రనాథుఁ డట్లు యోచించుకొనుచుండ సమయముసం ద్రోక సేవకుఁడువచ్చి యొక యుత్తరము నాతని కిచ్చెను. ఇంద్ర నాథుఁడు దానిఁగొనుకొని యొకసారి, రెండుసారులు, మూఁడుసారులు చగిచెను. కాని యందలి మర్మము నాతఁడు గ్రహింపఁజాలకపోయెను. ఆయుత్తరమునం దీవిధముగా వ్రాయఁబడి యుండెను.

"నీబుద్ధికౌశలముం గూర్చి చాల వింతపడితిని. ఎవ్వనిఁ దను కౌశలమునూలమునఁ బరాజితునిఁ జేయుటకు భారతవర్షవాసులం

దెవ్వరికిని సాధ్యముకాదో యట్టివాని కన్నులలో నీవు మన్నుఁ గొట్టితివి. మేముగూడ నామార్గమునే యవలంబించెదము. ఏమనిన పతనోన్ముఖం బగు మందిరమును వదలిపోవువాఁడే బుద్ధిమంతుఁడు. నేటిరాత్రి జాముసేపైనతరువాత నీవు స్మశానవాటికయందు దర్శన మీయవలయును.''

ఆ యుత్తరము నందలి వాక్యముల కర్థమును గ్రహించుట యసాధ్యముగ నుండెను. ''భారతవర్షవాసులం దెవ్వరికిని కొశల ముచేఁ బరాజితునిం జేయుట కసాధ్యుడగు నాతఁడు'' అంతటివాఁ డెవ్వరు? మహారాజు తోడరుమల్లుఁడై యుండునని తోఁచుచున్నది. కాని యాతని కన్నులలో మన్నుఁ గొట్టినవాఁ డెవ్వరు ? పతనోన్ముఖ మైన గృహమనఁగా నేమి? ఈయుత్తరము నెవ్వఁడో రాజవిద్రోహి యగు నాతఁడు ప్రవాసియుండునని యింద్రనాథుఁ డూహించుకొనియెను. శ్మశానభూమికిఁ బోవుట కర్తవ్యమా? ఇంద్రనాథుఁడు కొంతసే పాలోచించి యచ్చట కవశ్యముగఁ బోవలయునని నిశ్చయించు కొనియెను. ''పోయినచో భయమేమి ? ఏదేనొక కపటతంత్రము బయలుపడగలదు.'' అని యాతఁ డూహించుకొని యింద్రనాథుఁడు రాత్రివేళ నియమితసమయమున కాసంకేతస్థలం బగు శ్మశానవాటి కకుఁ బోయెను. ఆతనితోఁగూడ మఱియెవ్వరును లేరు. కరవాల మొక్కటిమాత్రమే యాతనికి సాహాయ్యమై యుండెను.

రాత్రిగాఢాంధకారబంధురమై యుండెను.ఆకాశముసాంద్రనీల మేఘచ్ఛన్నమై యుండెను. ఒక్కొక్క కారుమబ్బు బయలుదేరి క్రమముగఁ బోయి పశ్చిమాకాశమునఁ గ్రమ్మికొనుచుండెను. అవంక ఇణఇణమునకును మెఱపులు మెఱయుచుండెను. ఆ మెఱపుల వెలు తురున నాభయంకరశ్మశానస్థలంబున నొక్కొక్క పదార్థము కన్నులఁ బడుచుండెను. ఒకవంక శవదహన మగుచుండెను, ఒకవంక భస్మ

రాశియం దవశిష్టానలము రగులుకొనుచుండెను. ఒకవంక నగ్నిజ్వాల తెగసి దట్టమైయున్న యాయంధకారమును వెలిగించుచుండెను. ఆ వెలుతురునం దాయంధకారమున ననేకవిధంబులగు ఛాయలు గోచరములగుచుండెను. సమీపమునందున్న తరుపంక్తులలో వాయువేగమువలన వివిధంబులగు నద్భుతశబ్దములు శ్రవణగోచరము లగుచుండెను. ఆఛాయలను చూచుటవలనను, ఆశబ్దములను వినుటవలనను నింద్రనాథుని స్వభావసాహసహృదయముకూడ నొక్కొక్కసారి స్తంభితమైపోవుచుండెను. ఆతని కొక్కొక్కసారి భయంకరాకారము లగపడుచున్నట్లుండెను. ఆవంకకుఁ బోయి చూడఁగా భూమరాశి పైకిలేచి మెల్లమెల్లగఁ జెట్లనీడలక్రింద నంధకారమునఁ గలసిపోవుచున్నట్లు స్పష్టపడుచుండెను. గగనమండలము క్రమముగా నంధకారచ్ఛన్న మగుచుండెను. గాలియు క్రమముగ నతిశయించి భయంకరధ్వనములను చేయుచుండెను. గంగాతరంగములు క్రమముగ నత్యున్నతములై భయంకరము లగుచుండెను. ఆసమయమున నాకసమున నొక్కనక్షత్రమైన నగపడుటలేదు. దూరమునందు జంబుకములు వికటారావములు సేయుచుండెను. ఆ భయంకరారావములు ప్రేతపిశాచాట్టహాసధ్వనులవలె శ్రవణదారుణములై యుండెను.

దట్టమైయున్న యడవివైపున నాచీఁకటిలో భయంకరంబులగు రెండాకృతులు కానవచ్చుచున్నట్లుండెను. ఇంద్రనాథుఁడు మొట్టమొదట వానిని లక్ష్యముచేసి చూచియుండలేదు. అవి యెంతసేపు చూచిన నంతసేపుఁ గూడ గానఁబడుచునే యుండెను. ఇంద్రనాథు డావంకకుఁ బోయెను. అప్పుడావ్యక్తు లదృశ్యము లైపోయినట్లు తోఁచెను. ఇంద్రనాథు డటనుండి వెనుదిరిగెను. తోడనే యాయడవిలోనుండి యట్టహాసధ్వని వినవచ్చెను. ఇంద్రనాథుఁడు మరల వెనుదిరిగి చూచెను. అదివఱకు నదృశ్యములైపోయిన వ్యక్తులు రెండు నప్పుడాతని కన్నులయెదుట నిలిచియుండెను.

"భగవంతుడే సాహాయ్యము" అని యనుకొనుచు నింద్ర నాథుఁడు తనకరవాలమును సవరించిపట్టుకొని మరల నావంకకుఁ బోయి మిగులజాగరూకతతో నాయూకృతులను గనుపెట్టిచూచుచు మెల్లమెల్లగ ముందునకు జరగెను.—దట్టమైయున్న యాచెట్లగుంపు లోని కాతఁడు పోయినతోడనే యాయువ్యక్తులు మరల నగపడకుండఁ బోయెను. మరల దూరమునుండి పైశాచికాట్టహాసము వినఁబడి యెను. "దైవమే సాహాయ్యము" అని యనుకొనుచు నింద్రనాథుఁ డాసాంద్రారణ్యమునఁ బ్రవేశించెను. అచ్చటనంధకారము ప్రగాఢ మైయుండుటచేఁ గన్నుమన్నుగనఁబడుటలేదు. ఇంద్రనాథునియొడలం తయును పులకితమయ్యెను. లలాటము ముడివడియెను. ఆతఁడాయట్ట హాసశబ్దమును లక్ష్యముగా నుంచుకొని యావంకకు బయలుదేరి పోయెను. ఆకస్మికముగ నాతని శరీరమున నొక మనుష్యునిహస్త స్పర్శయైనట్లు తెలియవచ్చెను.

ఇంద్రనాథుఁడు కన్నెత్తి చూచెను. అది ప్రేతముకాదు, వారిరువురును కపటవేషముందాల్చిన మనుష్యులైయుండిరి. వారు సంజ్ఞచేసి యింద్రనాథుని దమవెంట రమ్మని పిలిచిరి. ఇంద్రనాథుఁడు వారితోఁగూడఁ బోయెను.

కొంతసేపటివఱకు నింద్రనాథుడు వారిరువురితోడనుమాటాడ లేకపోయెను. నలువంకలను నిబిడారణ్యము; నిబిడాంధకారము. ఆ మువ్వురు నంధకారమయం బగునాయడవిలోనికిఁ బోవుచుఁ దుదకు గంగాతీరమునకు వచ్చి యట నొక రహస్యస్థలమునఁ గూరుచుండిరి అప్పుడా యపరిచితపురుషు లిరువురును తమముఖావకుంఠములను దీసివైచిరి. ఇంద్రనాథుడు వారిని బాగుగ గుర్తించెను. వారుతోడ రుమల్లున కధీనులై యుండినసేనానాయకులే. అందొకనిపేరు హుమయూన్. మఱియొకనిపేరు తర్ఖాన్

ఇంద్రనాథుడు విస్మితుడై "ఇంతరాత్రివేళ నిట్టి భయంకర వేషములతో నీస్థలమున మీరిరువురు నేమి చేయుచుంటిరి?" అని యడిగెను.

హుమ—(నవ్వుచు) సేనాని యగు నింద్రనాథుని సాహసమును పరీక్షించుచుంటిమి.

ఇంద్ర—నేను మీయొద్ద బరీక్ష నిచ్చుట కసమ్మతుడ నైన యెడల?

హుమ—అట్టి యసమ్మతినే చూపించిన యెడల మేమేయసమసాహసకార్యమునందు నియుక్తులమైయుంటిమో యాకార్యమునుండి తప్పించుటకు సేనానియగు నింద్రనాథుడసమర్థుడై పోవు నని గ్రహింపగలడు.

ఇంద్ర—కార్యసమయమునం దింద్రనాథుడసమర్థుడో సమర్థుడో యనుసంగతి నితరులు తెలిసికొందురుగాక! శ్మశానభూమియందుం బిశాచములతో యుద్ధము చేసినంతమాత్రమున సాహసము ప్రకటము కానేరదు.

హుమ—సేనానియగు నింద్రనాథున కసాధారణ సాహసము కలదనుసంగతి మనశిబిరమునం దెవ్వరికిని దెలియనివిషయముకాదు ఆతనికిం బైశాచికసాహస మున్నదో, లేదో పరీక్షింపవలయునని యనుకొనుచున్నాము. పైశాచికకార్యమునందు నియుక్తుడైనవానికిం బైశాచిక సాహస మవశ్యముగ నుండదగినది.

ఇంద్ర—నేనెట్టిపైశాచికకార్యమునందు నియుక్తుడనైతిని?

హుమ—నీకాసంగతి తెలియదా? అట్లు నవ్వేద వెందులకు? నీవేకార్యమున కుద్యోగించి యుంటివో, గూఢమైనమంత్రాలోచన మువలనను, చమత్కృతంబగుకౌశలమువలనను నెట్టికార్యమును సాధింపవలయు నని ప్రయత్నపడుచుంటివో, ఆకార్యము నీకుం దెలియదా? నీనైపుణ్యమును,నీబుద్ధియునుచూచి నేనుచాలవింతపడుచు

న్నాఁడను. మహారాజు తోడరుమల్లు నెవ్వరును వంచింపఁజాలరు. అట్టి వాని ననాయాసముగ నీవు వంచించుంటివి. నీవుదీర్ఘాయుష్మంతుఁడవై యుండుము. ఒకానొకప్పుడు నీవు వంగదేశమునందతిగౌరవమును సంపాదించి యున్నతినందఁగలవు.

ఇంద్రనాథుఁ డామాటల నాలకించి విస్మితుఁ డయ్యెను. తర్కానుఁడు ముందుఁ జెప్పనారంభించెను.

"యథార్థముగ నేనును హుమయూనును చాలసారులు వెలుపల నిలువఁబడి నీసాహసకౌశలములను గాంచి మిగులఁ గొనియాడుచుందుము. ఈశిబిరమునందుఁ జాలమంది మనవంటివిద్రోహులగు సేనానాయకులున్నవారు. మూఁడువేలమందియాశ్వికులకు నాయకుడఁగుమసుమీఫరంముదియును, విద్రోహతత్పరుఁడై యున్నాఁడుకాని తోడరుమల్లుఁడు మనమీఁదనేకన్యుంచి చాలనప్రమత్తుఁడై యుండుటవలన నాతనివిషయమై యేమిచేయుటకునవకాశము దొరకకున్నది. నీ వెట్టి కపటతంత్రముచే—ఎట్టినైన్యముచేఁ దోడరుమల్లు నంధప్రాయునిగాఁ జేయఁగలిగితివో, మేము తెలియఁజాలకున్నారము నీబుద్ధిబలము వర్ణనీయమైనది."

తర్కానుఁడింకను చెప్పుచునేయుండెను. కాని, యింద్రనాథుఁడు క్రోధోద్రిక్తుఁడై "నేను రాజద్రోహుఁడను కాను; మీరుననున్ను గూఢచారుఁడవనియు, కపటతంత్రకుశలుఁడవనియు మరుద్దేశముతోఁ దోడరుమల్లు నాశ్రయించి పనిచేయుచుఁటినఁయు ననుమానించి కేవలవిభ్రాంతులై పోవుచున్నారు, మఱియు మీరువిద్రోహులే యైనచో నిప్పుడే నాకుఁ జెలవిండు. మీకును నాకు నెట్టిసంబంధమును లేదు నేనిప్పుడే పోయి తోడరుమల్లున కీసంగతి నంతను తెలియఁజేసెదను. దుర్మహూర్తసమయమునఁ మీయుత్తరము నాచేతిలోఁబడినది" అనియెను.

అప్పుడు హుమయూనును, తర్ఖానునుగూడ గంభీరవదనులై తమలోఁదామే ''మేమింతవఱకు నెంతటిభ్రాంతిలో మునిగిపోయితిమి? మనునీఫరఁముదియునీహిందువు నీహృదయమును తెలిసికొనలేక పోయెనుగదా!'' అనియనుకొనుచుఁ దమతమకరవాలముల నొరల నుండి తీయుట కుద్యమించిరి. ఇంద్రనాథుఁడాయుధపరిశ్రమమునం దప్రగల్భుఁడు కాఁడు. ఆతఁడుకూడ నొరనుండి కృపాణమును బైకి దీసెను. అప్పుడు హుమయూను నవ్వుచు ''నీవింకను మమ్ములను నమ్మఁటలేదని తోఁచుచున్నది. అందువలననే నీవు మాతోఁగూడ విద్రోహవిషయముంగూర్చి యాలోచింపకున్నాఁడవు. కాని నీవిప్పట్టున నీవిద్రోహచర్యాద్వేషములను రహస్యముగా నుంచుకొనుట కావశ్యకములేదు. నీవీయుద్యోగమున నియమింపఁబడుటకుఁ బూర్వము నుండియు మేము విద్రోహోన్ముఖులమై యున్నారము. ఈయుత్తరములను పరీక్షించుకొనుము. నీనిమిత్తమే విద్రోహులు వ్రాసి పంపియున్నాఁడు'' అనియెను.

ఇంద్రనాథుఁడు క్రోధముచేతను, నాశ్చర్యముచేతను, నంధుఁడైపోయెను. అప్పుడాతఁడు ''దురాత్ములగు రాజద్రోహులారా! మీపాపమునకుఁ దగినదండనము చేయుచున్నాఁడను.''

ఇంద్రనాథునకును హుమయూనునకును ఖడ్గాఖడ్గిని యుద్ధమారంభమయ్యెను. ఇంద్రనాథుఁడు హుమయూనునికంటె విశేషబలవంతుఁడు కాకపోయినను, నాయుధవ్యాపారమున నెనచిరకాలమునందేవిశేషనైపుణ్యముగలవాఁడై యుండెను. అందుచే నిమిషములో హుమయూనుని శరీరమంతయును క్షతవిక్షతమైపోయెను. ఒకముహూర్తములో నాతఁడు భూతలమునఁ బడిపోయెను.

ఇంద్రనాథునకును, హుమయూనునకును యుద్ధమారంభమగునప్పటికి తర్ఖామకొంచెముదూరముగఁ బోయి నిలువఁబడియుండెను. అరంభసమయమునసే యాయుద్ధమతిభయంకరముగ నుండుటచే

తర్ఖానుఁ డేమిచేయుటకుం దోచఁక విమూఢుఁడై పోయెను. కాని యట్లొకముహూర్తమునూత్రమే నిలిచియుండెను. హుమయూను క్రిందఁబడిపోవుట నాతఁడు చూచి యూయుత్తరక్షణములనే పరుగెత్తిపోయి యింద్రనాథు నాక్రమించెను. ఇంద్రనాథు డప్పుడాతనిం వంకఁ దిరిగి యుద్ధమున కారంభించెను. అంతలోఁ గ్రిందఁబడిపోయిన హుమయూనున కించుక తెలివి కలిగెను. అప్పుడాతఁడు పడినచోటి నుండి లేచి మరల ఖడ్గహస్తుఁడై యాతని సమీపించెను. అందువలన నింద్రనాథునకుఁ దనపైఁ బడిన యిరుపురాయుధ సాములతో యుద్ధము చేయనలసివచ్చెను.

ఇంద్రనాథునకు విషమసంకటము ప్రాప్తించెను. అసియుద్ధమున నొక్కఁ డిరువురి నెదిరించి పోరాడుట చాలకష్టము. అదియు సాధ్యము, విశేషించి తర్ఖానును, హుమయూనునుకూడ నాయుధ పరిశ్రమమున సామాన్యులుగారు. హుమయూనుని భయమువలనను రాత్రిగాఢాంధకారమువలనను కొంతసేపటివఱకు నింద్రనాథునకుఁ బ్రాణరక్షణమున కాధారము దొరకెను.

హుమయూను క్రమముగా నతికోపమున లంఘించి వచ్చి తన కరవాలమునెత్తి యింద్రనాథునిపై విసరెను. తర్ఖానుకూడ నతివేగముగవచ్చి యాతనిపై బడియెను. ఆయిరువురు నింద్రనాథుని బలవంతముగ నాక్రమించుకొనిరి. ఏకకాలమునఁ బైపడిన యాయిర్వురును నివారించుటకొఱ కప్పుడింద్రనాథుడు తటాలున నొకటిరెండడుగులు వెనుకకుఁ జరుగవలయు నని తలంచుకొనియెను. అప్పటికాతఁడు గంగాతీరాంచలమున నిలువబడి యుండెను. ఆసందడిలో నాతఁడు చటుక్కున వెనుకకుఁ దప్పించుకొనుటకు జరగి పాపము గంగానదిలోఁ బడిపోయెను. 'హాతల్లీ! భూదేవీ! ఇంతటివిపత్సమయమున నిలుచుటకు నీవుగూడ నించుక చోటీయఁజాలకపోయితివా?' అని యోచించు

కొనుచు నింద్రనాథుఁడు గంగాజలంబులఁ బడి మునిఁగిపోయెను. ఇంద్రనాథుఁడు మరణించెనని యనుకొని హనుమయూనును, తక్కినను తమతమ కార్యములను నిర్వహించుకొనుటకై వెడలిపోయిరి.

వారిహృదయము ననుకొన్నది యంతయసత్యముకాదు. ఇంద్రనాథుడు పడినపాటునే నాతనికి లేచుటకు శక్తియే లేకపోయెను. అట్టిచో నిఁక నీఁదుటయెట్లు? కొండయంతయెత్తుగానున్న గట్టుపైనుండి యొక్కసారిగా నచేతనుఁడై పడిపోయెను సమీపమున నొకయొకటి కట్టివేయఁబడియుండెను. అందున్నయొకవ్యక్తియూ జ్ఞ ననుసరించి పడవ బాఁడు నీళ్ళలో మునిఁగి మృతిప్రాయుఁడై యున్నఇంద్రనాథునిఁ బైకెత్తితెచ్చి పడవలోఁ జేర్చిరి.

ఇంద్రనాథునిఁ సంగక్షించుటకై సేవకులఁ బంపిన వ్యక్తి యొకరమణీమణియై యుండెను. ఆమె యతిప్రయత్నమున నింద్రనాథుని శరీరమంతయును గుడిచి యందందుఁగానవచ్చుచున్న గాయములకుఁ గట్లను కట్టెను—ఆగాయములు లెక్కకు మిక్కిలిగానున్నను నవియంతటియపాయకరములై యుండలేదు. ఈరాత్రిబాగుగ నిద్రపట్టినచోఁ దెల్లవారునరికి గాయములబాధ యంతగా నుండదని యూహించుకొనియెను.

ఇంద్రనాథుఁ డారాత్రియంతయును బాగుగనిదురించెను. ప్రాతఃకాలమునందుఁ గన్నులువిప్పి చూచెను. ఆతనిపార్శ్వమునఁ బరమ సుందరియగు నొకరమణీమణి కూరుచుండి యుండెను. ఇంద్రనాథున కామె నెప్పుడో చూచినట్లు స్మృతి కలిగెను. కాని యామె నాతఁ డెచ్చటఁ జూచెనో మాత్రము జ్ఞప్తికి రాలేదు.

ఇంద్ర—భద్రా! నీవు నాకుఁ బ్రాణదానమును చేసియుంటివి నీవు నన్ను జలంబులనుండి యుద్ధరించితి వని తోఁచుచున్నది. నీవె వ్వరఁ? నేనేమి చేసి యీఋణమునుండి విముక్తుఁడను కాఁగలుగుదును?

నీవు నాప్రాణమును రక్షించితివని విన్నయెడలఁ దోడరుమల్లుడు నీ వేమికోరిన దానివొసంగుటకు వెనుదీయఁడు

ఆరమణి చాలసేపటివఱకును బ్రత్యుత్తరము నీయలేదు. ఇంద్రనాథుఁడు మరలమరల ననేకప్రశ్నముల నడిగినమీఁదట గూడ కామె "ఓయోధశిఖామణీ! నన్నింతలోననే మఱచిపోయితిరా? అనియెను.

ఇంద్రనాథుఁడు కోకిలకంఠమును నిందించుకంఠస్వరము సప్పటికిని మఱచిపోకుండ నుండుటవలన నుద్విగ్నుఁడై "రమణీశిరోమణీ! నేను జీవించియున్నంతవఱకు నిన్ను మఱచువాఁడగాను. కాని నీవిచ్చటికెట్లువచ్చితివి? మహేశ్వరమందిరమును విడిచి యెన్నిదినములైనది?" అని యడిగెను.

ఆనౌకావాసిని విమల! ఇంద్రనాథుఁడామెను మహేశ్వరమందిరమునఁ జూచి యుండెను. ఇట్టియవస్థయుం దామె సచ్చట మరలఁ జూచి యాశ్చర్యపడియెను. ఇంద్రనాథునివెఱఁగుపాటుఁజూచి విమలమందహాసవదనయై తన ముఖావరణమును మఱింతముఖము మీఁదికిఁదీసికొని యాహతుఁడగునాతనికి సపర్యలను సేయ నారంభించెను.

ఇంద్రనాథునిశరీరమునందు జాలచోటుల గాయములై యుండెను. కాని యవిగాయము లంతటి యపాయకరములు కావు విమల మిగుల నేర్పుతో వాని కన్నిటికిని మరలఁ గట్లను కట్టును. తదుపరి నింద్రనాథు డటనుండి పోవుట కుద్యుక్తుఁడయ్యెను.

వీడుకొనుసమయమునం దాతఁడనేకవిధముల నామె సభినందించెను. తరువాత నామెతోఁ నుచితవాక్యములనాడి తనజ్ఞాపకచిహ్నముగా నుండుటకై యొక దేశోక బహుమూల్యమును తీసికొన వలయు నని పట్టుపట్టెను.

విమల చాలసేపు నిస్తబ్ధయై యుండి పిమ్మట సదానయనయై "ఓయోధశిరోమణీ! మహేశ్వరమందిరమున మిమ్ములను నేనొక

భిక్షము వేడికొనియుంటిని. సతీశచంద్రుని కాపాడవలయునని—నా కోరిక నే యొసంగవలయును'' అనియెను.

ఇంద్ర—కావి యది కోరిక కాదు. సతీశచంద్రుఁడు నిర్దోషియై యున్నచో నాతని రక్షించి కాపాడుట మనుష్యమాత్రున కవశ్య కర్తవ్యమై యుండును. నిక్కొఅకింక నేమిచేయవలయునో దానిని చేయుటకు సిద్ధముగా నున్నాఁడను.

విమల చాలసేపు యోచించుచు నట్లే యుండి పిమ్మట 'మతియొక కోరికయున్నది. మిమ్ములను నేను చుసేశ్వరమందిర మునఁ జూచి యుంటిని.'' ఇప్పుడు మరల సీమాంగీరునందు జూచితిని. ఈ రెండు దర్శనములను మఱవవలదు'' అనియెను.

ఇంద్ర—నాకు జీవనదానముం జేసిననిన్ను నేనెన్నటికిని మఱవను. అట్టిచో నీవిట్లు కోరుట యెందులకు?

విమల మెల్లమెల్లగా ''నేను బ్రాహ్మణకుమారికను. అందు వలన నేను సిస్మరణయందుండుటకుఁ దగినదానను గాను. అంతియ కాక సరళ నిన్నెదుటఁజూచుచున్నది. కావున నితరరమణి సిస్మరణ యం దుండుటకు యోగ్యురాలు కాదు.

పదునారవ ప్రకరణము

కమల

As in the bosom o' the stream,
The moon-beam dwells at dewy e'en
So trembling, pure was her tender love,
Within the breast o' bonnie Jean

And now she work her mammie' s work
And aye she sighs with care and pain,
Ye wist na what her ail might be,
Or what wad make her weel again.
Burns.

విమల మాంగీవన కెందులకు వచ్చినదని తెలిసికొనుటకు బొతకు లుత్సకుల్లై యుందురు. కాని యావిషయముంగూర్చి చెప్పఁబో యుచో నంసులకుఁ బూర్వవృత్తాంతమును మొదటనుండియుఁ జెప్ప వలసియుండును. అందువలన నింద్రనాథుఁడు సరళ నేమందిరమున నుంచి వచ్చునో యామందిరవృత్తాంతముంగూర్చి యారంభింతుము.

ఇచ్చామతీనదీతీరమునఁ దున్న మనేశ్వరమందిరమునకుఁ గొలఁదిదూరమున వనగ్రామమును నొకపల్లెటూరు కలదని యుదివఱకే చెప్పియుంటిమి. మనేశ్వరమందిరమున కధీశ్వరుఁడగు చంద్రశేఖరుఁడు సామాన్యముగ దేవాలయమునందే నివసించుచుండు కాని యప్పుడప్పు డాపల్లెటూర నివసించుట కాతఁడిష్టపడుచుండును.

సామాన్యముగ దేవాలయాధికారులు స్వార్థపరులై విషయలుబ్ధులై యుందురు. చంద్రశేఖరుఁడుమాత్ర మట్టివాఁడు కాఁడు. అతఁడతిసర్మలం బగు చరిత్రము కలవాఁడయుండెను. అనేక బ్రాహ్మణులను బ్రాహ్మణస్త్రీలను నాగ్రామమునఁ గంచి సోదర సోదరీమణులుగఁ జూచుకొనుచుండెను. దేవాలయ కార్యములకొఱ కితరులను గొందఱ నేర్పాటుచేసి చంద్రశేఖరుఁడు తాను కార్శికుఁడై యున్న కొందఱు గృహస్థులతోఁ గూడ నాగ్రామమునఁ గు దేవకార్యములను నిర్వహించుచుండెను. అతఁడు కమల యను బాల యాధకన్యకను దనయింటియందు బరిచారికగా నుంచుకొనియెను. కాని యామెను తనకన్నబిడ్డవలె నభిప్రియమునఁ గాంచుచుండెను. చంద్రశేఖరుఁడు పవిత్రచరిత్రుఁడై నట్టి ధర్మపరాయణుఁడుకుండ నైయుం

డైను. ఆతఁడు పూర్వకాలమునందలి మహర్షులవలెఁ గానవచ్చు చుండును. అందువలన నాతని శిష్యులు ప్రస్తావవశమున నాతని గణ్వమునియని చెప్పుచుందురు. ఆతనిచేఁ బెంపఁబడుచున్న యాకన్య కను శకుంతల యని పిలుచుచుందురు.

సాయంకాల మైనది. ఆ సాయంకాలమున నదీతీరమునం దిరువురు కూఁతుమండియుండిరి. అందొకతె మనకుఁ బూర్వపరిచితు రాలగు సరళ—మఱియొకతె కమల.

కమల చాలదినములనుండి యీ యాశ్రమమునందే నివసించి యుండెను. ఆమె కింకను బంగారమ్మి దేండ్ల వయసుకంటె నించలేదు. ఆమె యెవ్వరితనయయో, యెవ్వరిభార్యయో, ఆమెభర్త యెప్పుడు కాలధర్మమునందెనో యీసంగతి యెవ్వరికిని తెలియదు—దానిని గుఱించి యడిగినచో నామె యేడువనారంభించును. అందువలన నామె నెవ్వరు నావిషయముంగూర్చి యడుగుట లేదు.

కమల స్వభావమును, ఆచరణమును, చూచి గ్రామవాస్తవ్యు లెల్లరును విస్మితులగుచుందురు—కమల యనుదినము ననవరత శాంతిమూర్తియై, చింతాయుక్తయై, యన్యమనస్కయై, యుండును. ఆమె సుధ్యాహ్నము గృహకృత్యములు నన్నిటిని నిర్వహించి సుఖించుకొని యాశ్రమసమీపమున దట్టముగఁ బెరిగియున్న వృక్ష మూలనడుమ నంధకారమయమై నిశ్శబ్దముగ నున్నచోటున నేకాంత ముగ గూరుచుండి యోచించుకొనుట కిష్టముకలదై యుండెను. మధ్యాహ్నమునందుఁ బక్షులమృదుశబ్దముల సాలకించుట కిష్టపడు చుండును. సాయంకాలమున నిచ్ఛామతీనదీతీరమునం దున్న రసాల తరుస్కంధముల నారసికొనుచుఁ గలకలస్వనంబునఁ బ్రవహించి పోవుచున్న నదీతరంగముల నొంటిగాఁ గూరుచుండి చూచుచు నాలోచించుకొనుట కామె యభిలాషపడుచుండును. అనంతమగు నా

నదీకలస్వనము నాలకించుట యామెకుఁ జాలఁ బ్రియము. ఆమె యాయనంత కలకలస్వనము నాలకించుచు ననంతాలోచనా నిమగ్న యగుచుండును. ఆ యాలోచనము దేనినిగూర్చి? దేనిని గూర్చియో యెవ్వరు చెప్పఁగలరు? చంద్రశేఖరుఁడు కమలను తన గృహమునం దుంచుకొని పోషించుచుండెను. తన కన్నబిడ్డవలె నామెను జూచు కొనుచుండెను. గ్రామస్థులందఱు నామెను ప్రేమించుచుండిరి. ఆమె నగుమోములవలను నెల్లరును నానందపడుచుండిరి. ఆమె పలుకు లతిమధురములై, భావసుస్థితములై యుండును. వినువారి వీనులం దన్నుత మును వర్షించుచుండును.

కమల నిరుపమానసుందరీమణి యైయుండెను. ఆమెకన్నులు రెండును శాంతజ్యోతిర్మయములై, చింతాప్రకాశకములై యుండెను, వదనమండలము శాంతమై, ప్రగాఢచింతాచిహ్నితమైయుండెను. శరీర మతి సుకుమారమైయుండెను. విధవావసుచితంబగు మలినవస్త్రముచే నావరింపబడినయామె మనోజ్ఞవిగ్రహము నైవలావృతంబగు కమల మువలెఁ గన్పట్టుచుండును. కాని యది ప్రస్ఫుటితసరోజముకాదు. పాయంకాలమున జలకల్లోలము లచేఁ దూగియూఁదుచుముకుళీకృతం బగు పద్మమువ లెనుండును. ఉగ్రోమిలతిస్వాంగి తపస్వినియు, రుంతతచింతా నిమగ్నయు నైయుండుటయేకాక యొక్కొక్కప్పుడు లోకాలయము నందు ముదితప్రాయస్థ యొక్కొక్కసారి నిరీక్షణమునేమఱచిపోవుచు నుండును. 'కమల' చంద్రశేఖరుని తండ్రియని పిలుచుచుండును. చం ద్రశేఖరునిగృహకార్యము లన్నియు నామెయొక్కతెయే నిర్వహించు చుండును. పనిలేనప్పు డామెనూఁతారణ్యమునకడకుఁ బోవుచుండును. శిఖండీంగాహనుఁ డామెను పరిహసించుచు వనదేవత యని పిలుచుచుండును. ఆతనివలెనే యాశ్రమవాసు లెల్లరు నామె నట్లే పిలుచుచుందురు. వాస్తవముగా నామె యేకాంతముగ వనముల

వెంబడిని తిరుగుట కిష్టముకలిగియుండుటను చూడఁగా నామెను శాంతమై పవిత్రచ్ఛాయాసమంచితమై యున్న యాశ్రమమున కధీశ్వరి యని తలంచుట విచిత్రము కాదు.

నేటిసంధ్యాసమయమునఁ గమల సరళను వెంటఁబెట్టుకొని పోయి వనమున సంచరించుచుండెను. అప్పుడు వారిరువురును నదీతీరమునకు వచ్చి యచ్చటఁ గూర్చుండిరి. కమల సరళను ప్రేమించుచుండెను. సరళహృదయము గలయాబాలిక నెవ్వరు ప్రేమింపకుండుదురు? సరళకుండఁ గమలదుఃఖమునకు దుఃఖించుచుండెను. తనదుఃఖమును మఱచి విధవయగు నామెకొఱకు విచారించుచుండెను. అందువలన వారిద్వారకును బరస్పరప్రీతివిశ్వాసములు వర్ధిల్ల నారంభించెను.

పాఠకమహాశయులు సరళ కేమిదుఃఖమనియు, బాలికహృదయమునకుఁ జింతయెట్లుండు ననియు చర్చించి యడుగుదురు. మేమందులకు ప్రత్యుత్తర మిచ్చుచున్నారము. సరళ బాలిక కాను, ఆమెహృదయకోరకమునఁ బ్రణయకీటము ప్రవేశించి యున్నది.

ఇంద్రనాథుఁడు సరళను వీడ్కొని పోయిన దినము మొదలుగ సరళ ప్రణయమనిన నేమో తెలిసికొనియుండుటయేగాక దేనిని విచారమని చెప్పుకొనుచో యాని యర్థమునుగూడఁ దెలిసికొనఁగలిగెను. ఆమె మొదటివలెనే ప్రేమమయురాలయ్యె బాలికయై యుండెను. కాని తల్లికుపచారములు సేయుచున్నప్పు డామెహృదయమున మతియొకని విషయమైన విచారము జాగరూకతఁ గలుగుచుండెను. మతియొకనివదన మండలముజ్జ్వలికి వచ్చి యామె కన్నులయెదుట నున్నట్లు తోచుచుండెను. అయినను సరళ యతికష్టముఁ బనిచేయుచునే యుండెను. కాని యామె పనిచేయుచున్నప్పుడు నడుమనడుమ నిట్టూర్పు విడుచుచుండును, కప్పుడప్పుడు కన్నుల నీరు నిండుచుండెను. సిగ్గుతోనామె

కన్నీరు తుడిచికొని మరలఁ బనిచేయ నారంభించెను. మరలమెల్ల మెల్లగఁ గన్నీరు నిండుచుండును. నిండిపైకిఁ బొంగి పొరలి మొగము దడిపివైచుచుండును.

ఆవిచారమెంతకొలఁది కని యడిగినచో సరళ యందులకుఁ బ్రత్యుత్తరమీయఁజాలదు—కాని మనమీపిమయముంగూర్చి గ్రహింపఁగలము. రుద్రపురమునఁ గన్నులుమిరుమిట్లుగొలిపియున్న యామోహనమూర్తిని మరలఁ జూడఁగలుగునుగా? ఆటలాడునప్పుడెవ్వని కంఠమునఁ బుష్పహారికనువై చితినో యామనోజ్ఞమూర్తి నింకొకసారి చూడఁగలుగునా? యుద్ధరంగమునుండి యింద్రనాథుఁడు మరలి వచ్చునా?' అనియీవిధముగ నాలోచించుకొనుచు సరళ తానుచేయుచున్న పనులను మఱచిపోవుచుండును. అప్పుడామెకు నలుదెసలను శూన్యములై కానవచ్చుచుండును. ఆమెతనమనోనయనములతోరుద్రపురకుటీరమును గాంచుచుండును. ఆకుటీరముచుట్టునుగల యాయుద్యానవనము, ఆయుద్యానవనమునందలిపూలమొక్కలు, ఆనీలాకాశమునఁ బూర్ణచంద్రుఁడు, ఆపూలమొక్కలనడుమ నాపూర్ణచంద్రుని చల్లనినెలుంగునందుఁ దనహృదయమును మెఱయించుచున్నయాయింద్రనాథుఁడు—ఇవియన్నియు నామె మనోనయనములకు గోచరించుచుండును. ఒక్కసారగఁ గన్నీటిచే సరళ నునుజెక్కులు తడిసిపోవుచుండును.

ఆమందిరమున నివసించుచున్న యొక్కసమాత్ర మామె మనోభావములను తెలిసికొనియుండెను—కమల సరళతోఁ గొక్కసారి తనతోఁగూడ నిస్తబ్ధంబగునదీకూలమునకో, సుస్నిగ్ధమగుచాయావృతతలంబునకో తీసికొనిపోవుచుండును. అక్కడ తనవిచారము నామెకుండలిపి యామెనందులకు భాగహారిణిగాఁ జేసికొనుచుండును. సరళ యామెకన్నీటిని తుడుచుచుండును. తనసోదరీమణివలె నామెనుప్రేమిం

చుచుండు. సరళ కమలవిచారమును విని తనదుఃఖమును మఱచియూ మె మొగమువంక నే చూచుచుండును. నిర్జనస్థలంబునకుఁ బోవుటకు భయ పడుచుండు సరళ చింతాశీలయగుకమలతోఁగూడ నట్టిప్రదేశములకుఁ బోవుచుండును. గభీరభావమయంబగువిచార మూఁబాలికహృదయము నసెప్పుడు ప్రవేశించుటలేదు. అంతటిగభీరవిచారమునుగూర్చి యును భవించుచున్న యాకమల చెప్పినమాటల నన్నిటిని ననమసుంచి యూల కించుచుండెను. ముఖ్యముగా వారిద్వయును చేరికొనియున్నప్పుడు కమల తనయాంతరంగికంబులగునానేకభావములంగూర్చియు, ననేకవిష యములం గూర్చియు దాపకుండ నిస్సందేహముగ సరళకుఁ దెలియు జేయుచుండును. సరళ చిన్న బాలికవలె భావపూరితంబులగునావాక్య ముల నాత్రముతో నాలకించుచుఁ దనదుఃఖమును మఱచిపోవు చుండును.

పదునేడవ ప్రకరణము

Manfred—Oblivion' self-oblivion.

Byron

కమల "సరళా!" అని పిలిచెను.

సరళ ప్రత్యుత్తరము చెప్పకుండఁ గమల మొగమువంకఁ జూచు చుండెను.

కమ—నేఁడు నీమొగమింతగా వాఁడియున్నదేమి?

సరళ తలవంచికొనియెను.

అప్పుడు కమల సరళకు దుఃఖవేగమతిశయించి యుండెనని గ్రహించెను. ఆమె యతిప్రేమముతో సరళసమీపమునకుఁ బోయి

కూర్చుండెను. కమల సరళహస్తమును తనహస్తముతోఁ బట్టుకొని "సోదరీ! ఈప్రపంచమున నాకంటెను భాగ్యహీనులగు వారెవ్వరున్నారు? నీకో, ప్రేమమయుఁడగుజనకుఁడు యున్నది. జగత్సంసారమునందుండుటకు స్థలమున్నది. నాహృదయేశ్వరుఁడు జీవించియున్నాఁడు. నీకాశాధైర్యము లున్నవి. కాని నావలెఁ బ్రబంచమున నేమియు లేకుండ, భవిష్యమునందు నాశలేకుండ. వర్తమానమునందు స్మృతిలేకుండ కేవలచింతాజలధుల మునిగి తేలుచుండు దుర్భాగ్యురాలెవ్వరు లోకమున నింకెవ్వరున్నారు?

సరళ యించుకసిగ్గుతో "అక్కా! నీమాటలను వినుటవలన నామనఃక్షోభము లన్నియు మటుమాయమై పోవుచున్నవి" అనియెను.

కమ—ఎంతకష్టమునైన సహించుకొని యుండుటకే పరమేశ్వరుఁడు మనకీనారీజన్మమును కల్పించియున్నాఁడు. పురుషుఁడు సహించునంతకంటె మనము పదిరెట్లు హెచ్చుగాఁ గష్టమునకు సహింపఁగలము.

సర—సహింపఁజాలకపోయినచో?

కమి—అట్లు సహింపఁజాలకపోయినచో నాఁడుదియైపుట్టుటెందులకు? ఇదిగో చూడుము! పురుషునకు మానసంభ్రమములున్నవి, ధన సంపద లున్నవి; కులమర్యాదలున్నవి; నామగౌరవములున్నవి; ఈజీవితమునందుఁ దరతమంబులగు సహస్రావలంబనము లున్నవి. సహస్ర విధంబులగు సుఖకారణము లున్నవి; ఒకటిలేకున్న మఱియొకదానిని వెదకికొనుట కవకాశములున్నవి. అదిగాకున్న మఱియొకదాని నవలంబింపవచ్చును. అట్లన్వేషించుచు ననుసంధానము చేసికొనుటతోడనే పురుషుల జీవితము స్వప్నమువలెఁ జల్లగ జరగిపోవుచుండును. వారి ప్రయత్నము సఫలమైనను. కాకున్నను ప్రయత్నమును జరగుచున్నంతవఱకు, ఆశయున్నంతవఱకు వారికిజీవితము

దుస్సహమై యున్నట్లు తోఁచదు. ఆశలేని మనుష్యుఁ డెవ్వఁడున్నాడు? దుర్భావనలకున్న తపదాభిలాష—మానము, సంభ్రమము, ఖ్యాతి, ప్రతిష్ఠ మొదలగువాని యందలి కాంక్ష; వృద్ధులకు ధనాశ, పుత్రకాంక్ష—వంశవృద్ధి ప్రయత్నము, ఇట్టివే వేలకోలఁది యాశలు ఈయాశలతోడనే వారిజీవితము గడగుచుండును. ఇఁక స్త్రీలకుఁ, నిరాభాగ్యురాండ్రగుయువతులకు మతికియేమున్నది?

ఇట్లు చెప్పుచుఁ గమల కొంతసేపు మాటాడకూరకుండిసరళ మొగమువంకఁ జూచెను, సరళ యేకాగ్రచిత్తముతో నామెవాక్యములు నాలకించుచుండెను. కమల మరలఁ జెప్పఁదొడంగెను.

"నిరాభాగ్యురాండ్రగు యువతులకు మతికియేమున్నది? సంసార స్వరూపమగు నపారపారావారమునఁ జిక్కుదోనెవలె వారికున్న యల్ప సాధన మొక్కటియే వలపనునది యదియే. ఆ వలపుమీఁదనే యాధారపడి వారా యపారసంసారసముద్రమునఁ బ్రాకుచుందురు. వారి యావలపను దోనెయందు మునిఁగిపోయినచో నిఁక నాకాంతల కితరావలంబములేదు. వారి సుఖమున కిఁక నితరకారణము లేదు.

సర—అక్కా! నీవు చాల దుఃఖముతో నుంటివని తోఁచుచున్నది. నీ దుఃఖసమాచారమును వినవలయునని తత్తరపడుచున్నాను.

కమల యిట్లు చెప్ప నారంభించెను. అయినను నేడు దుఃఖినిని కాను. దుఃఖమే నాజీవనస్వరూపమై పోయినది. ఆచెట్లక్రిందఁ బడియున్న యాకులమర్మరధ్వనులను వినుచుంటివిగదా! మధ్యాహ్నసమయమున నేనా చెట్లనీడను గూర్చుండి యా మర్మరధ్వనుల నాలకించుచుందును. అప్పుడు నాహృదయము శాంతరసపూరితమై యుండును. ఆకాశమునందు శుభ్రమేఘశకలములలో నుండి పోవుచున్న చంద్రుఁ డొక క్షణకాలముమాత్ర మగపడకుండ నుండి మరల

నిర్మలమైయున్న నీలాకాశమునందుఁ బ్రణయము చేయుచుఁ దన చంద్రికలచే దిగంతములను వెలిగించుచుండుటను చూచితివికదా! నేనా చంద్రుని చంద్రికలను పరిస్ఫుటాకాశమును జూచుచు నిరుపమ శాంతభావమును పొందుచుందును. వాని నన్నిటిని జూచుటవలన నా హృదయమునం దనంతభావ ముదయించి నాకు సుఖపారవశ్యముం గూర్చుచుండును. సరళా! నేను దుఃఖవతినిగాను.

ఆమాటల నాలకించి సరళ యించుక సేపు మౌనమును వహించి యనంతరమున "అక్కా! నీపూర్వవృత్తాంతమును దెలిసికొనవలయు ననే నేను గుతూహలపడుచున్నాను" అనియడిగెను.

కమ—సరళా! నీవును దానినిగూర్చియే ప్రశ్నించుచుంటివా? ఆశ్రమవాసుల కెప్పుడును నేనావిషయముం గూర్చి తెలిపియుండ లేదు. కాని, సోదరీ! నీయొద్ద దాపడగినది నాకేదియును లేదు. నేను నిజముచెప్పుదును. నాజీవిత మపరూపమైన మోహజాలముచే జడీకృతమై యున్నది. దానిని భేదించుటకు నాకు సాధ్యముకాలేదు. నాపూర్వ వృత్తాంతముం గూర్చి నాకించుకయైనను జ్ఞాపకముగ లేదు.

సరళ యాశ్చర్యముతో కొంచెమైనను జ్ఞప్తి లేదా? అక్కా! నీవాసస్థాన మెచ్చట?

కమ—పశ్చిమదేశమునందు—ఊరుపేరు జ్ఞాపకముగ లేదు.

సరళ—నీతండ్రిపే రేమి?

కమ—నేను చిన్నతనము నందే దిక్కుమాలిన దాన నైపోయితిని.

సర—నీనాథునిపే రేమి?

కమ—పేరు జ్ఞాపకముగ లేదు. కేవల మా దేవమూర్తి మాత్రము నాహృదయమునందు జాగరితమైయున్నది.

సర—నీ వకాలమునందు వితంతువగుట యెట్లు తటస్థించినది?

కమ—మహావిపత్తునందు నేను నానాఘమునుఁ బోఁగొట్టుకొంటిని. తరువాత నాకు భయంకరమైన రోగము వచ్చినది. అదిమొదలుగ నేనీ మహేశ్వరమందిరమున నాశ్రయమును బొందితిని.

అనిచెప్పి కమల యింకఁగనేపాఁగి మరలఁ జెప్పదొడంగెను—"నాకింతవఱకుమాత్రము జ్ఞప్తియందున్నది—రోగపీడితనై యున్న కొలఁదిదినములుమాత్రము జ్ఞానశూన్యనై యుంటిని. నామనంబున నేనేయవ్యక్తమైనదారుణవేదనననుభవించుచుంటిని. ఆయాతనచేతనే యస్థికృహృదయనైపోయుటిని. అవ్యాధిలో నాకు స్వప్నములు వచ్చుచుండెడివి. అస్వప్నములలో నాస్వామిదేవమూర్తినే కాంచుచుంటిని అపారమగునీలాకాశమునందుఁ జంద్రకిరణోజ్వలంబులగు మేఘఖండములపై నాదేవమూర్తి యుపనసించి యున్నట్లు పొడకట్టుచుండెడిది.

నేను జబ్బులోనున్నప్పుడు మఱి జీవించుట కష్టమని యంద ఱును చెప్పుచుండిరి. జనకుఁడగు చంద్రశేఖరుఁడప్పుడు తీర్థయాత్ర లను చేయుచు నేనున్నచోటికి వచ్చెను. వచ్చి యాతఁడు దయతో నాకుపచారములను చేసెను. నిరాశ్రయురాలనై, యనాథనైయున్న నాకాతఁడాశ్రయము గొనఁగ తనదోనెయందు జేర్చుకొనియెను. అప్పటికిని నాజబ్బుప్రబలమైనదిగనే యుండెను. గ్రామస్థులందఱును నేనాదోనెలోనే మరణింతు ననినిశ్చయించుకొనిరి. అనేకదినములు మేము జలమార్గముననే ప్రయాణము చేసితిమి. శరీరమునకు సరిపడిన యానదీజలవాయుసేవనమువలనను, పితృసమానుఁడగు చంద్రశేఖరుని యుపచారములవలనను నేను మరల నారోగ్యవతి నైతిని. తరువాత గొన్నిదినములకు మాదోనె యీమందిరఘట్టమునకుఁ జేరినది—అది మొదలుగ నేనిచ్చటను ంటిని.

ఇట్లుచెప్పచుండఁగా సరళకన్నులు జలప్రపూర్ణము లయ్యెను ఆమె కమలదగ్గరకు జరగివచ్చి యామెచేతులను బట్టుకొని "అక్కా—

ఇంక నేను నాకొఱకు విచారింపను. నీదుఃఖసమాచారమును వినుటచే నేను నాదుఃఖమును మఱచిపోయితిని'' అనియెను.

ఈవిధముగా వారు సంభాషించుకొనుచుండిరి—ఈనడుమ వెను కనుండి యెవ్వరెయో వచ్చి చేతులతో సరళకన్నులను భద్ర ముగ మూసి పట్టుకొని ''నేనెవ్వరం ? చెప్పముచూతము ?'' అని యెను,

సరళకు కంఠస్వరము బోధపడియెను కాని, యాకస్మికముగ బేరుమాత్రము జ్ఞప్తికి రాలేదు. వనగ్రామవాసినుల నామముల నొక్కొక్కటిగా జెప్ప నారంభించెను.

''సిస్తారిణి'' కన్నులనూసిన చేతులు విడలేదు.

''మనోమోహిని'' చేతులువదలలేదు,

''యోగీంద్రమోహిని'' అదియును సరియైనపేరు కాలేదు.

''శ్రీహర''

''నీమొగము! ఇంతలోనే నన్ను మఱచిపోయితివా ? ఇంకను పెండ్లికాలేదు. భాగ్యోదకమింకను జల్లగ మేనికి సోక నేలేదు అట్టి భాగ్యముకూడ గలిగినప్పు డింక నెట్లుందునో?'' అని పలుకుచు బాష్పజలప్రపూర్ణలోచనయై సరళప్రియసఖియగు నమల యామె యెదుటకు వచ్చి నిలువబడియెను.

సరళయాశ్చర్యమునకు మితిలేదు. ''అమలా ! నీవిచ్చటి కెప్పుడు వచ్చితివి?'' అని పలుకుచు నానందబాష్పములను వర్షించుచు సరళ యమలను కౌగిలించుకొని యామెవక్షమునం దనయుత్తమాంగ మును జేర్చెను. అమలయుం దనప్రియసఖిం జూచి చాలకాలమయి యుండుచేం దనప్రేమమూర్తికిం దనహృదయమునం దాపాసంగెను. వారిరువురినయనములనుండియు నానందబాష్పములునర్షించుచుండెను.

అమల కొంతసేపటివఱకు నానందవిస్మృతయైయుండి తరువాత ''ఈరెండుజాములరాత్రివేళ నీచీకటిలో నిచ్చటం గూరుచుంటివా ? నిన్నెంతగా వెదకితిననికొంటివి ? అనియెను.

సర—కమలతో నిచ్చటకు వచ్చితిని. మాటలాడుచుండగా రాత్రియైపోయినది. నీవు నేటిదినమునసే నచ్చితివా?

అమ—నేనిప్పుడే వచ్చితిని. నిన్నుజూడవలయునని యెన్నిదిన ములనుండి యో ప్రయత్నించుచుంటిని. వృద్ధస్వామి నన్ను విడుచు టెక్కడ? ఈదినమున నేమేమియో చెప్పి సెలవుదీసికొని వచ్చితిని.

ఆరాత్రి రెండుజాముల వేళ నాముగ్గురును మరల నాశ్రమాభి ముఖులై వచ్చిరి.

పదునెనిమిదవ ప్రకరణము

ఇచ్ఛాపురాధీశ్వరుడు.

But I have Woes of other kind,
Troubles and sorrows more severe,
Give me to ease my tortured mind,
Lend to my woes a patient ear.

Crabbe.

చంద్రశేఖరుడును, శిఖండివాహనుడునుదక్క నాగ్రామ మున నితరు లెవ్వరును మహాశ్వేతవృత్తాంతము నెఱుంగరు. వారు గూడ నామె పరిచయము నితరుల కెవ్వరికిని గలిగింపమని యభయ మొసంగ యుండిరి.

ఆమందిరమునందు శాంతమూర్తులై విద్వేషశూన్యులైయున్న రమణీమణులతోఁగూడ నేకత్ర నివసించి యుండుటవలన మహాశ్వేత యంతఃకరణము తగినంతవఱకు శాంత మగుచుండెను. కాని యామె కావయసునందు స్వభావపరివర్తనముమాత్ర మెప్పటికిని కలుగుట లేదు—మహాశ్వేతకు విజాతీయంబగు స్వాభిమానంబును, శత్రుప్రతీ

కారాపేక్షయును హృదయసునందెప్పటివలెనే యుండెను. ఆమె సుప్రసిద్ధ ప్రతిజ్ఞయై, మొదటివలెనే ప్రతిరాత్రియందును వైరినిర్యాతనార్థమై పరమేశ్వరారాధనము చేయుచునేయుండెను.

చంద్రశేఖరునియింటికొకపెద్దసనుష్యుడతిథియైవచ్చెను. వంటయైనతరువాతనతనికిలుభోజనమునకుపిల్చిరి. భోజనానంతరమునందఱుకొక్కచోటగూర్చుండి యుండిరి. గృహమధ్యమునఁజంద్రశేఖరుడుపవసించి యుండెను. అతనివయసు నేబదివర్షములకు మించి యుండును కాని యాతఁడు ప్రతిదినమును శౌంతోదాయకం బగుదేవకార్యమును నిర్వహించుచుండుటవలననో, కాక మనోనిశ్చలంబగు శాంతగుణంబువలననో కానియాతని ప్రశస్తలలాటమునందు వార్ధక చిహ్నమొక్కటియైన నగపడుటలేదు. నయనములుజ్యోతిర్మయములై యుండెను, శరీరమంతయును తేజఃపరిపూర్ణమై యుండెను. అతనిశరీరమున శుభ్రయజ్ఞోపవీతము విలంబితమై విరాజిల్లుచుండెను. అతనిదక్షిణభాగమున నాదినమున నతిథియై వచ్చినపెద్దమనుష్యుడు కూర్చుండి యుండెను, అతనికిని చంద్రశేఖరునియీడుండును! కాని సంసార చింతవలనను, ప్రపంచికదుఃఖములవలనను నాతనిశరీరము విశీర్ణమై యుండెను. ఆతనియు త్తమాంగమున శిరోజములు చాలవఱకు నరసియుండును. కన్నులయందుఁ గాంతి యంతగా లేదు. కనుబొమలుకూడఁ గొంచెమునరసియేయుండెను. ఆతనిస్థూలశరీరము దుర్బలమై యుండెను. వారిరువురును చూచినచో సంసారులకును, సంసారచింతావిహీనులకును గలతారతమ్యము స్పష్టముగా బోధపడగలదు. ఆపెద్దమనుష్యుడు పాఠకులకుఁ గేవలముపరిచితుఁడు కాఁడు. అతడిచ్ఛాపురాధీశ్వరుఁడగు నగేంద్రనాథుఁడు!

అయిదుపురిపార్శ్వములందును మందిరనివాసులగు నానాకులు కూరుచుండి యుండిరి. చంద్రశేఖరునకు వెనుక నించుక చీఁకటిగా

నున్న తావున మహాశ్వేత యవకుంఠనవతియై కూర్చుండి యుండెను. ఆమెకుఁ గొలదిదూరమున శిఖండివాహనుఁడుకూర్చుండి మెల్ల మెల్లగ నామెతో మాటాడుచు నొక్కొక్కసారి నగేంద్రనాథుని వంకఁ జూచుచుండెను. చంద్రశేఖరునియెడమవైపున గమల విసయముతోఁ జంద్రికలితవదనయై కూర్చుండి యుండెను. కుటీరమునందొకవైపున నమలయు సరళయుఁ గూర్చుండిరి. ఇప్పుడు వారియానందమునకుఁ బారమే లేదు. వారసంభాషణమునకు పూర్ణచంద్రచిగురాకులవంటి వారికెమ్మోవులపై మందహాసమునకు విశ్రాంతియే లేదు. అమందిరమున నింకొకచోట విస్తారిణి, మనోమోహిని, యోగీంద్రమోహిని, తారాసుందరి మొనలగు బ్రాహ్మణకన్యకలు కూర్చుండి రహస్యామోదములను జేసికొనుచు నప్పుడప్పుడు నివ్వెరతోఁ జంద్రశేఖరనగేంద్రుల సంభాషణము నాలకించుచుండిరి.

నగేంద్రనాథుఁడు నిట్టూర్పు విడిచి చంద్రశేఖరునిం గూర్చి 'మహాత్మా! నేను పవిత్రమైనమీమహేశ్వర మందిరముం గాంచి మిగుల నానందించితిని. మోహమయంబగు నీసంసారమును విడిచి మీవలె నీధర్మమార్గము నవలంబించి యున్నచో ముసలితనమున నేనీయకూలం బగుదుఃఖసాగరమున మునిఁగిపోక యుండునుగదా!' అనియెను.

అందులకుఁ బ్రత్యుత్తరముగఁ జంద్రశేఖరుఁడు 'మహాశయా! కేవలము మహేశ్వరమందిరమునం దున్నంతమాత్రమునఁ బుణ్యము వచ్చునా? సంసారమునం దుండిమాత్రము పుణ్యకర్మములను చేయఁ గూడదా? సత్యమువలనను, పరోపకారమువలనను లభియించుపుణ్యము యజ్ఞయాగాదులవలనఁగూడ లభియింపదని శాస్త్రములు ఘోషించుచున్నవి. ఏజమీందారుడు పరోపకారముకొఱకును, ప్రజావాత్సల్యముకొఱకును, సర్వసమాదరణీయుఁడై యుండునో యట్టి

వాఁడు మహేశ్వరమందిరమున సర్వమును బరిత్యజించి నివసింపఁ గోరుట యుచితమా?' అనియెను.

నగేం—మహాత్మా! మీరు నన్ను విశేషముగ గౌరవించుచున్నారు. నేనట్టిగౌరవమునకు యోగ్యుఁడనుకాను. అట్టివాడనేయై యున్నచో నేనిప్పుడు నాపాపోపశమనమునకే మహాత్ములగు మీ సందర్శనమునకు రావలసిన యావశ్యకమే లేకపోవును.

చంద్ర—ఈ విశాలప్రపంచమునందు సహస్రగుణములున్నను పాపము చేయనివాఁ డెవ్వఁడున్నాఁడు? అట్లయ్యిన్ను నేను పాపాత్ముఁడనని యెవ్వఁడు చెప్పుకొనును? నేను నిష్కళంకుఁడ ననియు, నిరపరాధిననియు జెప్పి యొప్పింపఁగలవాఁ డెవ్వఁడున్నాఁడు?

వారిరువురును, చాలసేపటివఱకు నిర్విఘ్నముగనే మాటలాడుచుండిరి. తరువాత నగేంద్రుఁడు తానచ్చటకు వచ్చినసంగతిని గూర్చి చెప్పనారంభించెను.

పందొమ్మిదవ ప్రకరణము

ఉమాందారుని పూర్వవృత్తాంతము

And let me if I may not find
A friend to help, find one to hear.
Crabbe.

నగేంద్రుఁ డిట్లు చెప్పఁదొడంగెను. "మహాత్మా! నావంటి దుఃఖాత్ములు మఱియొక్కరులేరు. నాదుఃఖవృత్తాంతమును సావధానముగ నాలకింపవలయును.

నా సహధర్మిణి తాను పుట్టినదినమున ప్రహాసముదాయమంతయు నపరూపముగఁ గలసియుండె ననియు, బ్రాహ్మణపండితు

లగు దైవజ్ఞులు జాతకమును గుణించి యీయాయాడుశిశువు దారుణో న్మాదిని యగునని సిద్ధాంతపఅచిరనియు, నాతోఁ జెప్పుచుండెడిది. అది కేవల మసత్య మయ్యెను. ఏమనిన నా సహధర్మిణి యున్మాదిని కాలేను, కాని యామె మనోవృత్తులుమాత్రము కొన్ని యతివేగ వంతముగా యుండెడివి. అంసుమూలమున నేనామెను పిచ్చిదానవని పరిహసించు చుండెడివాఁడను. ప్రేమమయి యగు నా ప్రేయసి మరణించి యిప్పటికిఁ బండ్రెండువత్సరము లయ్యెను.

అపిచ్చిదాని గర్భమున నిరువురు మగపిల్లలు పుట్టిరి. తల్లివలె వారిరువురును పిచ్చివాండ్రయిరి. అందొకఁడాలోచనోన్మత్తుఁడయ్యెను. మఱియొకఁడు కార్యోన్మత్తుఁడయ్యెను. ఆ యిరువురు కొమరులును నాకనుపాపలవలె నుండిరి. అయ్యో! వారిప్పు డెచ్చట నున్నారు? ఓహో! దారుణవిధీ! వార్ధక్యమున నానుదుట నిప్లు కావలయునని వ్రాసి తివా? ఆ నారెండుకన్నులును పోయినవి. నేను గ్రుడ్డివాఁడనై పోయి తిని. నారెండురత్నములను పోగొట్టుకొని నేనిప్పుడు నిర్భాగ్యుఁడనై యుంటిని!"

ఆదుఃఖనచనమున నాలకించుచున్న యచ్చటివారి హృదయము లన్నియును ద్రవీభూతము లైపోయెను. కొంతసేపు మాటాడ జాలక నరేంద్రుఁడు మరలఁ జెప్పఁ దొడంగెను. "నా పెద్దకుమారుని జిన్నతనమునందే పులియెత్తుకొనిపోయినది. ఆపుత్రశోకమువలన నా తనితల్లికూడఁ గాలధర్మము నందెను. చిన్న కుమారుఁడగు సురేంద్రుని మొగము చూచికొనుచు నేనుమాత్రమాశోకమును సహించి జీవించియుంటిని. ఆహా! అంతటివీరపుత్రకుని నెవ్వరు నెప్పుడును బడసియుండరు. దయాధర్మములయందును, విద్యాలోచనములయందును సురేంద్రునివంటివా రెవ్వరున్నారు? ఆబాలకుఁడు నవయౌవన మునందే సింహవిక్రముఁడయ్యెను. మల్లయుద్ధమునందెందఱినో మ

ల్లురను జయించి యుండెను. బాహుబలంబున నెల్లరకును మెరుగు పాటుగూర్చెను. అశ్వారోహణ కౌశలమున నాతనితో సమానులగు వారి నీదేశమున నెచ్చటను జూచియుండలేదు. అతనిఁజూచిన వారు దయయందు దాతయగుకర్ణుడనియు, బలవిక్రమములయందు భీమావతారుఁడనియు నభినందించుచుండిరి. ఆబాలకుఁడు చిన్నతన ముసండే మహారాజు సమరసింహునొద్ద నూరకుండి యుద్ధసమాచారముల నాలకించుటకుఁ గుతూహలపడుచుండెడివాఁడు. వినుచుండగనే యాబాలకుని మొగము గంభీరభావమును దాల్చుచుండెడిగి కన్నులు సముజ్జ్వలము లగుచుండెడివి. ఆబాలకుఁడొకసారి సమరసింహుని ఖడ్గమును దీసికొని వక్షమున కానుకొని "ఇదిగో! యుద్ధమునకుఁ బోవుచున్నాను," అనియెను. అప్పుడు సమరసింహుఁడశ్రుపూరితనయనుఁడై యాబాలకుని ముద్దుపెట్టుకొనియెను. సమరసింహుఁడప్పుడప్పు డాబాలకుని దనతోఁగూడ రణక్షేత్రమునకుఁ దీసికొని పోవుచుండెడివాఁడు. సమరసింహుఁడు "పఠానులు వంగదేశస్థులను రణభీరులని వెక్కిరించుచుందురు; కాని యీబంగాళాదేశమునందుఁగూడ వీరపురుషులు జన్మించుచున్నారు" అని చెప్పెను. మఱియు నాబాలకునిఁ గూర్చి "సురేంద్రనాథా! నేను మరణించినచో నాఖడ్గమును నీవు తీసికొనుము. నీచేతియందాఖడ్గ మవమాన మును పొందఁజాలదు" అని చెప్పుచుండును. అయ్యో! ఇప్పుడాసురేంద్రుఁడెచ్చట నున్నాడు? హావిధాతా! ఇప్పు డింకెవ్వరున్నారు? నేనట్టివాని మొగమును జూచి సురేంద్ర విశ్లేషమును సహింపఁజాలకున్నాఁడను"

ఆవృద్ధుఁ డొకటిరెండు కన్నీటిబిందువుల నొలికించెను. చంద్రశేఖరుఁడు శోకార్తుఁడై "సురేంద్రనాథున కేదేనపాయము కలిగినట్లు మీరు వినియుంటిరా?" అని ప్రశ్నించెను.

నగేం—అట్టిసమాచారముకూడ వినవచ్చినయెడల నేనింత వఱకు జీవించియుండకయే పోవుదును.

చంద్ర—అట్లయినచో నింతవిచార మెందులకు? సురేంద్ర నాథుడు కొంత కాలమునఱకును విదేశములకు బోయియుండవచ్చును. దేవరదయవలన సురక్షితముగ వెనుదిరిగి రాగలడు.

నగే—మీరట్లుగా నాశీర్వదింపవలయును. కాని నేను నిన్నటి రాత్రి యొకస్వప్నము గాంచితిని. అందువలననే యింతగావ్యాకుల పడుచుంటిని. అనుకోకుండ నే మీరందర్శనమునకు వచ్చియుంటిని. ఆస్వప్నమునందు నాతనయుడు శోకయగాధజలపరంపరయందుఁబడిపోయిన ట్లును, దానియందాతడు మునిగిపోయినట్లును గాంచితిని. ప్రభూ! ఆ స్వప్నమున కర్థమును చెప్పవలయును. అందువలన నాతని కమంగళ మేదేనిగలిగినచో నేనిచ్చటనే ప్రాణములను విడిచెదను.

చంద్ర—ఊఱడిల్లుము సుమా! పరమేశ్వరుడు మీపీరపు త్రుని రక్షింపగలడు. పుణ్యాత్ముఁడు, ప్రజావత్సలుడును, నగుమీ వంటిజమీందారులను పృథ్వీపయసునందు దప్పకతొలగనుగాఁజేయఁబోడు.

నగేంద్రనాథుఁడు సజలనయనుఁడై 'ప్రభూ! నన్నుఁబుణ్యాత్ముఁడని చెప్పవలదు. నేను విశేషముగఁ బాపకళంకితుఁడనైయున్నాడను. మీకిష్టమున్నయెడల, నాయందనుగ్రహమున్నయెడల నాపాపవృత్తాంతము నాలకింపవలయును. పిమ్మట నిందుల కుపాయమును బోధింపవలయును.

సురేంద్రనాథుఁడు పంజరుండేండ్లవాఁడైయున్నప్పుడు నేనాతని వెంటఁబెట్టుకొని సమరసింహుని సందర్శింపఁబోయితిని. సమరసింహుఁడు వంగదేశమునందలి కాయస్థజమీందారులలో నగ్రగణ్యుఁడైయుండెనని మీరెఱింగియే యుందురు. నేను సమరసింహునితో మాటాడుచుంటిని. మాపార్శ్వమునందు సురేంద్రనాథుఁడును సమర

సింహునకేకమాత్రసంతానమగు నాతని కుమార్తెయు నాడుకొనుచుండిరి. ఆయాటలలో నాకన్యక యక్కడనున్న పూలమాలికకొక దానినిచెచ్చి సురేంద్రునికంఠమునవై చెను. మహారాజగు సమరసింహుఁడు కుమార్తెను ప్రాణములకంటెహెచ్చుగఁ బ్రేమించుచుండెను. ఆతఁడు తనముద్దు బిడ్డయొనరించిన యాకార్యమునుగన్నారఁజూచుచు బులకితశరీరుఁడై ఆనందబాష్పములుగురియించుచుండెను. ఆతఁడునన్నుఁ జూచి 'నగేంద్రనాథా! అనేక నాజపుత్రసీరులు నాభిక్షనిమ్మనియడిగిరి. కాని యామెయెవ్వరిని వరించెనో వానికిచ్చి పెండ్లిచేసెదనని చెప్పెను. ఆతని మాటలనువిన్నప్పుడు నాకుఁ గలిగినయానందము నకుఁ బరిమితిలేకుండెను. వంగచూడామణియు. మహారాజునగు సమరసింహుఁడు తనయేకపుత్రికను సామాన్యపుజమీనుదారుఁడనై యున్న నాకుమారునకిచ్చెదనని చెప్పుటనాభాగ్యమనియెంచుకొంటిని. నేనప్పుడే యందులకొప్పుకొంటిని—నేనాయెప్పికోలునఁ దప్పిపోయితిని.

మహాశ్వేత తన యవనకాంతరమును డి తీవ్రకటాక్షములను ప్రసరింపఁజేయుచుండెను. ఆమెశోకాగ్నికంటకితమయ్యెను. ఆమె నగేంద్ర నాపనినోటినుండి యీమాటను వినుట కక్కడఁగూర్చుండియుండెను.

నగేంద్రనాథుఁడు మరలఁజెప్పఁదొడఁగెను—నేనాయంగీకారయునకుఁ దప్పిపోయితిని—సమరసింహుని మరణానంతరము నిరాశ్రయయై యున్న యాతనికుమార్తెను నాపుత్రునకుఁ జేసికొనుటకు సమ్మతింపలేదు. మరియొకసంబంధమును నిశ్చయించుకొంటిని. వంగదేశమునందు భాగ్యవంతులగు జమీనుదారులనేకులుండిరి. ఇచ్చాపురపుజమీనుదారునితో సంబంధముచేసికొనుటకిష్టపడనివారొక్కరును లేరు—వెంటనే యోగ్యురాలగు శోకకన్యకదారకైను. సమరసింహునితోఁ జేసికొనిన నాయేర్పాటునకు నేనుభంగకరుఁడనైతిని

గాని, ధర్మపరాయణుఁడగునాబిడ్డ యందులకొప్పుకొనలేదు—అత డొకనాఁడు నాయొద్దకువచ్చి 'తండ్రీ! ఎప్పుడును నేవిషయమునందును మీయాజ్ఞకువిరోధముగ నేనాచరించినవాఁడనుగాను. కాని యొకవిషయము నందునుమాత్రము ననున్నుఁమి చితీరవలయును. మీరు సమరసింహునితోఁ జేసికొనినయేర్పాటును భంగపఱచుటకు నేనంగీకరింపను' అని చెప్పెను. ఆతనియథార్థవాక్యమునువిని నేనుకోపముగొని క్రొత్తగనేర్పాటుగావించిన కన్యకనాతనికిచ్చి పెండ్లిచేయవలయునని నిశ్చయించుకొని బలవంతముగ నాసంబంధమును జేసితీరవలయునని యుపక్రమించితిని కాని నాయుమ్మారునిమాటయే నిలిచినట్లయ్యెను. ఆతఁడేకాంతముగా గృహమునునిడిచి యెక్కడకోవెడలిపోయెను. అప్పటినుండియు నేనాతనిఁజూడలేదు.

నగేంద్రుఁడు మూలఁ బెప్పనొడంగెను—నేను నావాగ్దానమునకుఁ దప్పిపోయితిని. అందుకొఱకే యీమునిమూలమున నేనిట్టియాతన ననుభవించుచుంటిని. ఈమునిముప్పున నశ్వపతిదేవతలనలె నున్న యిరువురుపుత్రులును నాజమీనుదారుభారమును వహించుటకెక్కడనున్నారు ? ఈవయసునగాకు శుశ్రూషచేయుటకిరుప్రకు కోడండ్రిక్కడనుందురు ? నాకు పిల్లలులేరు. కోడండ్రులేరు. స్నేహమయియగు సహధర్మిణిలేదు. అగాధసముద్రమున మునిగియుంటిని—ప్రభూ ! నావంటిహతభాగ్యుఁడీమల్లోకంబులను లేఁడు.

అంతవృత్తాంతమును సాంతముగాఁ జెప్పివైచి యావృద్ధుఁడు రెండుచేతులతోడను ముఖమునుమూసికొని యుచ్చస్వరముతోఁ రోదనము చేయఁదొడంగెను — ఆరోదనమును వినుచున్న యెల్లరుహృదయములును గరఁగినీరయ్యెను — చంద్రశేఖరుఁడనేకవిధముల ననునయవచనములంజెప్పినపిమ్మట వృద్ధుఁడు శాంతుఁడయ్యెను.

పిమ్మట శిఖండివాహనుఁడు నగేంద్రనాథునింజూచి "మీప్రతిజ్ఞాభంగమన్యాయకార్యమని తెలిసికొన్నచో, మీరాపత్తిజ్ఞను నెఱవేర్చుకొనుటకుఁ బ్రయత్నింపవలసియుండెను" అనిచెప్పెను.

నేనేం—శిఖండివాహనా! నే నాప్రతిజ్ఞను నెఱవేర్చెదను. సమరసింహుని యనాథకన్యకను దీసికొనివచ్చి చూపుము—ఆమెను సురేంద్రునకిచ్చి పెండ్లిచేసెదను—నాకిప్పుడా మొదటి గర్వము లేదు మరల నాప్రతిజ్ఞనుభంగముచేసికొన్నచో నిక నాకుమారుని మొగమును జూడకుందునుగాక!—అంతకంటెను బలవత్థిరమైనశాపమేమి కావలయును?

శిఖండివాహనుండంసలకు బ్రత్యుత్థరమీయకయే మరల మహాశ్వేతతోనూటూడనాడగను. వారు నూటూడుచున్న దేవిషయమునుగూర్చి యోపాఠకమహాశయులు తెలిసికొనగలరు.

శిఖండివాహనుండు చెప్పుచున్న దేమనగా—"తల్లీ! ఆలస్యమెందులకు? మీపరిచయమునుగూర్చి చెప్పరాదా?

మహా—భగవానుడు సన్నాహపూర్వస్థితికి దీసికొనివచ్చినతక్కఁ-వేజన్మమునందు నాపరిచయమును మరెవ్వరికి జెప్పఁబోను ఈజన్మమునందు నాకిష్టుకు వివాహమేవలను.

శిఖం—అదేమి!

మహా—పనులచే సమగ్రహింపఁబడుట నాస్వామి ధర్మము కాదు. ఆయనపనులనుగ్రహించుచుండెడివాఁడు. ఇతరులయనుగ్రహమును గ్రహించినయాతఁడు కాఁడు.

శిఖం—అట్లయినచో, ప్రతిజ్ఞను నెఱవేర్చు విషయమును గూర్చి నరేందునెందులకుఁ బ్రశ్నింపరాదు?

మహా—ఇట్టి మాస్థితియందాతఁడు తనప్రతిజ్ఞను నెరవేర్చుట కిష్టపడునో లేదో తెలిసికొనుట నాకిష్టములేదు.

ఇరువదియవ ప్రకరణము

వనగ్రామమును విడుచుట.

All prevailing foe!
I curse thee! let a sufferer's curse
Clasp thee, his torturer, like remorse.
Shelly.

కుఠారముసకు పచ్చియున్నహారు క్రమముగా నొక్కరొక్కరుగ సక్కడనుండి వెడలిపోయిరి. బ్రాహ్మణపత్నులును, బ్రాహ్మణకన్యకలును, తమతమ యిండ్లకు వెడలిపోయిరి. మహాశ్వేత యక్కడనే కూర్చుండియుండెను. అమల తన ప్రియసఖి యస్థానాంగమును నిజహృదయమునఁ జేర్చుకొని కూర్చుండియుండెను. అమల యంతసేపటి వరకు సక్కడ నెందులకుఁ గూర్చున్నదను సంగతిని దెలిసికొనుటకుఁ బాఠకమహాశయు లిష్టపడుచుండుటలేదా ? అమల తన మనసున ననేక విధములుగాఁ దలపోసికొనుచుండెను.

"ఎమోందారునిబిడ్డ తండ్రి నిశ్చయించినపిల్లను బెండ్లియాడుట కిష్టపడక జనకగృహమును విడిచిపోయెను—హరిహరీ! ఇ ద్రనాథుఁ డాజమోందారుని కుమారుఁడై యుండనోపు. అట్లేకానిచో, నేను కాయస్థజాతిస్త్రీనిగాను! హృదయమా! ధైర్యమును వహింపుము! తండ్రి యెవ్వతెను బెండ్లిచేసికొమ్మని చెప్పెనో, కుమారుఁ డట్టి యామెను బెండ్లిచేసికొనుట కిష్టపడక, సమరసింహుని తనయను బరిణయము చేసికొందుగని చెప్పియున్నాఁడు. సమరసింహుని భార్య యిప్పుడు మారువేషముతో నజ్ఞాతవాసము చేయుచున్నది. ఆమె తన కుమారునకుఁ బెండ్లిచేయవలయునని వ్యస్తచిత్త యగుచున్నది—హరిహరీ! నాసఖి సమరసింహుని కుమార్తెయగా ? మహాశ్వేతను

జూచినను రాజరాజ్ఞి యసియు బోధయగుచున్నది. సామాన్యకాయస్థ స్త్రీవలె నగపడుటలేదు. ఆమె యెవ్వరితోడను విశేషముగ మాటాడుటలేదు—ప్రత్యహమును శివపూజను జేయుచున్నది—ఆమె యీ వృద్ధవయస్సునందుఁ గూడ, మొగమున సర్వోన్నతమహిమ కానఁబడుచున్నది—సరళయో! బాలికా హృదయమును నిద్రాభి భూతయై యున్నట్లగపడుచున్నది. తాను రాజపుత్రుఁడనుగాఁ గూడ మెలఁగుచుండెను. నేను రాజకుమారితో మైత్రి నెరపుటకు ప్రయత్నించుచున్నాను. రాజకుమారి పాదధూళిచే పవిత్రమగుటకు, పుణ్యమును, పవిత్రములు కాలేదా! భగవానుఁడా! నివేయములుగానున్న! నా కేమియును దెలియుటలేదు—'' అమల యీమాటలలోఁ బుష్పములలోఁ నిద్రను మఱచి పోయెను.

జమీందారు నగేంద్రనాథుఁడు పరుండుటకు శయనగృహమునకుఁ బోయెను. స్నేహమయియగు కమల శోకార్తుఁడగు నాభృద్ధ జమీందారున కనేకోపచారములను చేసెను నేఁడు కమలయు, సరళయు నిరువురును జేరి స్వయముగ వంటచేసి స్వజాతివాఁడై యతిథిగావచ్చియున్న యీజమీందారున కువిందు చేసిరి. ఆతనికి శయ్య నమర్చిరి. జమీందారున కనేక విధముల సేవఁజేసిరి—ఆ జమీందారుఁడు శాంతస్వభావులగు నా యువతులసేవచే సంతుష్టుఁడై. సజలనయనుఁడై, ''తల్లీ! కమలా! నీవును, ఆబాలిక సరళయు మనసుంచి, మనసు నొచ్చియున్న యీవృద్ధుని కొరకు హృదయపూర్వకముగఁ జేసిన సేవాశుశ్రూషలను నేనీవఱకెచ్చటను జూచియుండలేదు—నేను నిర్భాగ్యుఁడనుగాకుండ నున్నచో, మీవలె నున్న యిరువురుకోడండ్రు, మీవలెనిప్పుడు నాసేవ చేయుచుందురు. శాంతలై సుందరులైయున్న మీవంటి యిరువురుకోడండ్రు నాగృహమునలంకరించియుందురు! ఏమి, విధాత నానుపులు నంతటి సుఖ

మును ప్రాసియుండలేదు—కార్తికేయులవలె నిద్దరుపుత్రులను, లక్ష్మీలవలె సిరిపురం కోడండ్రును, వచ్చి నాగృహమును పరిపూర్ణానందమందిరముగా జేయుదురా? తల్లులారా! నేను చాలశ్రమపడియుంటిని. ఈగ్రామమువలె శ్రోత్రియపూర్ణమయున్న స్థలమును నేనెక్కడను చూచియుండలేదు. నేననేక కాయస్థకుటుంబములను జూచియుంటిని కాని, మీవలే స్నేహమయులై సర్వగుణసంపన్నులైయున్న కన్యకలను చూచియుండలేదు.'' అని చెప్పెను

కమలపుష్పమువంటి వెడలిపోయెను. వెలుపటిగదియందుమహాశ్వేతగాళింగాన్ని మంచంపైనుండి లేపెను. వెంటనే శేయసిగృహమునకుం గోపలయు లంతమ్మిడిరి. అసమయమున దాసీవేషముతో నొకస్త్రీవచ్చి మహాశ్వేతచెవిలో ''తల్లీ! రాజ్ఞిమణీ! ఒకసారియిటు రావలయును'' అనియను.

మహాశ్వేత బయల్దేరి వాలయ్యెను. ఆగ్రామమునందామెను రాజ్ఞియని గుర్తించినవారెవ్వరు? దాసి మరల ''తల్లీ! నన్నెఱుంగవా? నేను మీపురాతనదాసిని.'' అనియెను.

మహాశ్వేత యీమెమనుగుర్తించెను. అమెచతుర్వేష్టితదుర్గమునందొకపురాతనదాసిస్థలయుండెను. మహాశ్వేత యాశ్చర్యపడి ''ఇదేమే! ఇన్నాళ్లున పిమ్మట నీవెక్కడనుండివచ్చితివి? మేమిగ్రామముసందుంటిమని నీకెట్లు తెలిసినది? ఎట్లువచ్చితివి?'' అని యడిగెను.

దాసి—మీరు చతుర్వేష్టితదుర్గమునుండి బయలుదేరివచ్చిన పిమ్మట మీయత్తవారిబందుగులు మిమ్ములను వెదకికొనుచు వచ్చిరి పసిబాలికయగు సరళకొఱకును, మీకొఱకును, చాలవెదకిరి.ఆసమాచారమంతయు దరువాత చెప్పెదను నేనుగూడ దిరిగితిరిగి యిక్కడకు వచ్చితిని ఇక్కడకు వచ్చినపిమ్మట మీరిక్కడ నుంటిరని తెలియవచ్చినది. సరళమేనత్త, మేనగోడలిని జూచుటకై దేశదేశమును

తిరిగినది—ఆసంగతి నెంతనిచెప్పుదును! తుదకు రుద్రపురమునకుఁబో యినది. అక్కడనుండి పడవనుచేసికొని యిక్కడకు వచ్చియున్నది—ఇక్కడకు వచ్చుట కామెకు భయము. దేవి యొకసారి యామెను జూచుటకు దోనెయొద్దకువచ్చినచో నెంతయో సంతోషింపగలదు.

వెనుకటివృత్తాంతము జ్ఞాపకివచ్చుటచే, భాస్కరసదృశమైయున్న మహాశ్వేతహృదయము కరగిపోయెను. ఆమె కన్నులనెంట నశ్రువులు ప్రవహింపసారంభించెను. చీరకొంగుతోనొత్తుకొనుచు కొనిపోయి సరళనువెంట బెట్టుకొని యాదాసినొద్ద నదీఘట్టమునకు భయపడిపోయెను.

ఆఘట్ట మక్కడకు సమీపమునఁ దోయుచుండెను. ఘట్టమునకు వచ్చినతోడనే దాసి యొకదోనెను జూచి దీనిలోనున్న దిగానుండెను. పదిపండ్రెండుగురు దాదోనెను నడిపుచున్నారు. దోనెనడపుటకై సిద్ధముగనున్నది. పడవలోనుండి యొకస్త్రీ మహాశ్వేతను రమ్మనిపిలిచెను. మహాశ్వేతవెంటనే సరయూ దోనెలోఁ బ్రవేశించెను. ఆముసలివారును దోనెయక్కడనుండి బయలుదేరెను. దాసియూదోనెపై కెక్కగదోనె మరియొకదిక్కునకు బోయి యదృశ్యయయ్యెను. దోనియందున్నస్త్రీ సరళమేనస్త్రీ కాదు. శకుని గుర్తించాఁడు! మహాశ్వేతయు సరయూమూర్తియు నిప్పుడు సతీశచంద్రుని బందీలైరి.

ఇరువదియొకటవ ప్రకరణము

కారాగృహవాసము.

The pale stars of the morn
Shine on a misery, dire to the borne.
Dost thou faint?

Shelly.

ప్రాతఃకాలమునందలి సువర్ణవర్ణసూర్యకిరణములు చతుర్దిక్షు తదుర్గసౌందర్యమును వృద్ధిచేయుచుండెను. కుడ్యములు, గవాక్షములు స్తంభములు మొదలగునవన్నియుఁ దళతళ మెఱిసిపోవుచుండెను. దుర్గపాదప్రదేశమున శాంతముగఁ బ్రవహించుచున్నయమునపైఁ గిరణములు ప్రసరించి ! చంచలములగుచుండెను. మనోహరకాంతులచే నొప్పుచున్న యాదుర్గచ్ఛాయ నదీగర్భమునఁ బ్రతిఫలించుచుండెను. నదీవక్షమున నొకటిరెండు జలనరములు తేలి యాడుచుండెను. ఆసీతువున ప్రాతఃకాలమున నదిని మంచుతుంపురులు నదీపార్శ్వములయందున్న తృణాగ్రములఁ జుంబించుచుండి, సానబట్టినమణులవలెఁ బ్రకాశించుచు, గాలిపాటున జారి నొక్కొక్క నదీగర్భముసంబడి చిఱుకెరటములఁ బుట్టించుచుండెను. నెమ్మదిగాను బ్రతమత్తమపశుపులను బయళులపైఁ గోలుచు నిలిచినిలిచి యాయాచందమున గానముసేయుచుండిరి. పక్షిగణములు తొడుగారుగానములు ప్రకృతిమత్తులై యాగానములోఁ దమకంఠస్వరములను జేర్చుచుండెను. జగమంతయు నాలోకమయముగను, నానందమయముగ నుండెను.

ఆవిశాలదుర్గమున నిమ్నస్థలమున నొకనిభృతాగారమునందు హీనకాంతిగల యొక దీపపుటెలుతురులోమసకశ్వేతయు, సరళయుఁ బరుండియుండిరి. శకునిమోసమువలన వారచటకుఁ దీసికొనిరాఁబడి యీదుర్గమున బందీలై యుండిరి.

సరళ నిద్రిపోవుచుండెను. తల్లితొడపై బిడ్డవలె మహాశ్వేత యొడిలో నామెపరుండియుండెను. రాత్రియంతయును మేలుకొనియుండి యిప్పుడు నిద్రిపోవుచుండెను—సరళ శరీరముచిక్కియుండెను. కన్నులులోతుగఁబోయి యుండెను. ఆమెముఖమునందు మొదటిపుష్పుల్లత గాని, యాబాలికభావముగాని లేదు. సరళయిప్పుడాబాలిక కాదు—ఆకస్మికముగ నపారశోకసాగరమునఁబడి బాలికాసులభసుఖస్వప్నమునుండి మేలుకొనియున్నది.

సరళపార్శ్వమున మహాశ్వేత మేలుకొనియే పరుండియుండెను—ఆమె ముఖభావము వర్ణనాతీతమైయుండెను. అది భయభావము కాదు—దుఃఖభావముగాదు— కేవలచింతాభావమునుగాదు—కన్నులుజ్వలించుచుండెను. సగాఢ్నమైయున్న యామెమధురాధరముపై రదములుకూరుచుండి దానినదముచుఁగరువవచ్చుచున్నట్లుండెను. ఆమె యాముఖమండలమున నున్మత్తచిహ్నములగపడుచుండెను. మొగము నందలిసరములుబ్బి పురిదెయొక్కచున్నట్లు డెను. హృదయము పూర్వస్మృతివలననను, చింతాతరంగములవలననను, నురిగూడుచున్నట్లుండెను

కొంచెముసేపటికి సరళ మేలుకొనియెను. మేలుకొనినయమె తల్లిముఖమునుజూచి "అమ్మా! నీకొఱకు నిన్నరాత్రి తెచ్చిపెట్టిన యన్నము పెట్టినట్లేయున్నది. ముట్టుకొనలేదేమి ?" అనియెను.

మహా—భోజనముపైనాకిష్టము లేదు.

సర—ఆహారములేనిచో శరీరమెట్లాసిలువఁగలదు ?

మహా—బిడ్డా! ఇఁక శరీరముండి చేయవలసిన దేమున్నది? భగవంతుడు దయయుంచి యింతకుఁబూర్వమే చావుదయచేసియున్నచో నన్నీయవస్థలోఁ జూచియుండును.

సర—అమ్మా! నీవులేకున్నచో నేనెవ్వరినిజూచికొని జీవింతును? నీవు నన్నువిడిచిపోయినచో నాకీప్రపంచమునం దింకెవ్వరున్నారు?

మహా—(సజలనయనయైయె) లేదు. తల్లీ! ఈనిర్భాగ్యురాలు పోవుటకిరికను గాలమురాలేదు—

ఈవిధముగా వారు మాటాడుకొనుచుండఁగా నాగదితలుపులు తెఱవఁబడియెను. మహాశ్వేత ద్వారమువైపునకుఁ దిరిగిచూచెను. నిరుపమాననసుందరియొకతె యాద్వారము నొద్దనిలిచియుండెను—నిలిచియున్న యాసుందరి విమలయని చెప్పవలసినయావశ్యకములేదు.

విమల యక్కడిస్థితిని జూచుటచే నాయెహృదయ మొక్క సారిగదుఃఖముచేఁ గ్రుంకిపోయెను. పూర్వరాత్రి తెచ్చిపెట్టినయన్న మును ముట్టుకొనలేదు—వృద్ధమహాశ్వేత యున్నత్తవలెనుండెను—ఆమెపార్శ్వమున సరళకూర్చుండి వివిధవిధముల రోదనముసేయుచుండెను.

విమల తనకన్నీటినిదుడిచికొని మహాశ్వేతనుంజూచి 'తల్లీ! మీకష్టమునుజూచుచున్న నాహృదయము విదీర్ణమైపోవు చున్నది. మీరీవలకు రావలయును, అనియెను.

రమణీకంఠముసుండి కరుణాసూచకముగా వెడలిన యీవాక్యములనాలించి మహాశ్వేత 'నీవెవ్వరు?' అని యడిగెను. విమల 'యందులకుఁ బ్రత్యుత్తరముగా' నేనీదుర్గాధిపతియైన సతీశచంద్రుని కుమార్తెను, నాపేరువిమల' అని చెప్పెను.

కోపముచే మహాశ్వేత శరీరముకంపించిపోవుచుండెను—ఆమె కొంచెముసేపు పూరకుండి 'విన్నారా తండ్రీ! మీరు జెప్పుము. తల్లీ! మేము హెచ్చుదినము లుండి పోలము, చున్నంతవఱకు మేము నిర్జనప్రదేశమునందే యుండునట్లుచేయుము. మీరెవ్వరును వచ్చి మమ్మును విసిగింపకుడు, అనియెను.

మరియొకసమయమున నైనచో నభిమానిని యగువిమలయట్టి ప్రత్యుత్తరమును విని కోపపడియుండును కాని, యాదీనురాండ్రయ వస్థంజూచుచున్న యామెహృదయమునఁ గ్రోధము లేశమాత్రము నుదయింపలేదు. ఆమె మెల్లగ మాతండ్రిపై నసత్యదోషారోపణము చేయుచున్నట్లున్నది. ఆతఁడీవిషయమున నించుకంతయు నెఱుంగఁడు మిమ్మువిసిగించుటకు నేను వచ్చియుండలేదు. అసహ్యమగు నీగదినుండి మిమ్మును మఱియొకచోటికిఁ దీసికొనిపోవుటకై వచ్చియుంటిని' అనియెను.

మహా—(మరల) బందీలగువారిట్టిస్థలమునం దుండుటయే మంచిది. ఎవ్వరికాళ్ళకుసంకెలలుండునో, అట్టివారిసంకెలలు బంగా

రపువిగాక యినుపవిగానుండుటయే. మంచిది. బిడ్డ! పొమ్ము. నిర్భాగ్యుల కష్టమునుజూచుచు నపహాస్యముచేయుటకు నిచ్చటకు వచ్చితివి గదా? నిన్ను నిట్లు నపహాస్యముచేయుటకు నచ్చినదానవుగానని భగవంతుడెఱుంగును.

విమల యింకను జెప్పుచుండెను. కాని, సుహాస్వేత తీవ్రస్వరముతో 'భగవంతుని పేరెత్తబోకుము—మిగిలినవ్రతి యెప్పుడును భగవంతునిపేరెత్తినవాడుకాడు. ఆనందమువాని నపహాస్యమునెత్తి యపవిత్రులు కాకుండనుండనిమ్ము' అనియెను.

విమ—(గంభీరస్వరముతో) చెల్లి! మమ్మును మీరన్యాయముగా దిరస్కరించుచున్నట్లున్నది. మీ చెల్లినిర్భాగ్యులలో నేను నట్లే నిర్భాగ్యను. నిర్భాగ్యులకు జగదీశ్వరుని పేరుగాక మఱేమున్నది? మరణకాలపర్యంతమును, నామోహమునే స్మరించుచుండెదను—దుఃఖపరిపూర్ణమైన యీ యుహాసంసారమునం దీనిర్భాగ్యులకి కానామమొక్కటియే యవలంబనము అనామమొక్కటియే సుఖకరమైనది.

పవిత్రములైన యీమాటలనువినుటచే మహాశ్వేతకోపము చల్లారిపోయెను. విమలయీశ్వరభక్తినిజూచి మహాశ్వేతయీమెను దదేకదృష్టితో వీక్షింపసాగెను. ఉన్నతప్రకృతిగల యీరమణీరత్నము దేవకన్యకవలె నగపడుచుండెను. ఆమెకన్నులయందు నీరునిండియుండెను. ముఖమున స్వర్గీయప్రేమయు, నిశ్వరభక్తియుం దక్క మఱేమియు నగపడుటలేదు.

మహా—(మెల్లమెల్లగ) విమలా! క్షమింపుము! తెలియక తిరస్కరించితిని. దుఃఖమున వివేచనశక్తి లోపమైపోవును—

విమల మహాశ్వేతను ముందుమాటాడనీయకయీమెయొద్దకు వచ్చి యీమెచేతినిబట్టుకొని "తల్లీ! క్షమాప్రార్థనకుగారణమేమియును లేదు. మీరుదుఃఖినులు. నేనుగూడ నల్పదుఃఖినిని గాను.

నాయవస్థనెఱిగించుచో మీరును నాయంబు దయచూపఁగలరు.'' అనియెను.

మహాశ్వేత విమలచేతినిబట్టుకొని యుండెను. వారిరువురునేడువఁదొడఁగిరి. హతభాగిని యగు సరళకూడ రోదనము చేయదొడగెను—చాలసేపైన పిమ్మట మహాశ్వేత ''విమలా! నీదుఃఖమును నేమి తెలిసికొంటిని. తండ్రిపాపకార్యమునుజూచి ధర్మపరాయణమగు బిడ్డహృదయము విదీర్ణముకాకుండునుండునా?'' అనియెను.

విమ—తల్లీ! మాకింకను భ్రాంతిపోలేదు—మారెట్లు నిర్భాగ్యులో, మాతండ్రియు నట్లు నిర్భాగ్యుఁడు. అతనిజీవితమరణములింకను స్థిరపడియుండలేదు. మీకును నాకును గష్టమును దెచ్చిపెట్టిన పామరుఁడో తండ్రిగారి నిగందరగోళమునఁ బెట్టియున్నాడు. తండ్రి మరణమునుగూడ సంకల్పించియుండెనని సంశయించుచున్నదానను.

మహాశ్వేత చూశ్చర్యమునొంది ''సతీశచంద్రుఁడుగాక దీని యంబు మరెవ్వరున్నారు?'' అని భావించుకొనియెను.

విమ—దయయుంచి పైకిరావలయును. వృత్తాంతమంతయు మీకు విన్నవించెదను.

మూఁపురు నసహ్యమైన యాగదినుండి యీవలికివచ్చిరి—విమల సరళను దనసోదరిగా భావించుకొనియెను. అందరికిని భోజనమునైన పిమ్మట పిమల, శకుని సంబంధమైన వృత్తాంతమంతయు మహాశ్వేత కెఱిగించెను.

ఇరువదిరెండవ ప్రకరణము

ఇది స్వప్నము కాదు—ప్రత్యక్షమే.

Wall of my sires, if ye could but speak,
If ye could have a tongue,
Save by the owlets' awful shriek,
Or raven's uncouth song,
Fain would I ask of days gone by,
And o'er each tale would have a sigh.

R. C. Dutt.

ప్రపంచమునం దొక నిర్ధనుని జన్మించుట. వారిముఖమును జూచినతోడనే నిర్దయులగు వారి హృదయములందు దయపుట్టును. ప్రేమరహితులగు వారి హృదయమునందును ప్రేమోదయ మగును. అందఱి హృదయములందును స్నేహోదయమగును. అట్టి ముఖ భావము కేవల సౌందర్యముకాదు. ఎందువల్లనఁగా—సౌందర్య మెల్లరహృదయమును సమానముగ నాకర్షింపఁ జాలదు—కొంత సౌందర్యము, కొంత బాలురలజ్జ, కొంత యెఱుఁగనితనము, కొంత యమాయికత, కొంత నిష్కాపట్యము, కొంత బాలుర నిర్దోషత. ఒక్కొక్క ముఖమునందలి సరళతయును నమ్రతయును జూచినచో, నట్టివారిని ప్రేమింపవలయునని యిచ్ఛము కలుగుచుండును. వారి సంతోషముకొఱకు జగత్సంసారమునఁ బ్రవేశించి వారి సుఖసాధన మునకై ప్రాణములర్పింపవలయునని యనిపించును. సరళ యంతగా బరమసుందరి కాదు. కాని, యీమె ముఖమునం దొక యనిర్వచ నీయభావ మున్నది. హృదయమును, ముఖమును, బరస్పరమున వికలప్రకృతికలవై యున్నవి. ఆంధ్రనవలలఁ గొలందిసేపటిలోనే వివరి యీమెను దన వెల్లెలని ప్రేమించుట యేమియు నాశ్చర్యముకాదు.

మనియొక విధమైన యాకృతులు గలవు. అట్టివారిని నిరుప మానసౌందర్యముచే నలంకరించుటకొఱకుఁ బ్రకృతి తన భాండారము నంతను ఖర్చుచేసికొనియెను. జ్యోతిఃపూర్ణమగు నాముఖమండల మును. జ్యోత్స్నాపూర్ణమైన యాకన్నులును. సూక్ష్మమైన యా యధరోష్ఠమును. చంద్రబింబ లలామమును. తూలికచే దిద్దఁబడిన మున్న యాభ్రూలతలును, మనోహరశరీరమును, సుఘటితదీర్ఘనయ నములును, ఎవరిసృష్టి ఇట్టి బాలచిత్రమో, హృదయమునఁ బ్రేమో ద్రేకమనుభావము దుర్ధరమయి యుదయించెను—ఆ యుజ్వలనేత్రముల నుండియు, చంద్రబింబలలామమునుండియు, హృదయోన్మత్త భావము లగిపడుచుండుటచేఁ బ్రేయోకాంక్ష హృదయమునందలి దృఢ ప్రతిజ్ఞయు నగిపడుచుండెను. వీనుల సౌందర్యమ్మల్లుండెను. ఆమె హృదయము మూర్తిమత్ప్రత్యక్షమయి యుండెను. అట్టిదేవి యవయవ ములను గాంచినచో యోగిని దన యక్కగా భక్తిచే భావించు కొనుటలో నాశ్చర్యము లేదు.

సరళ హృదయము సుఖమును దూరముచేయుటకొఱకు విమల యామెను సూర్యుఁ డాలుచున్నవేళ పూలను జూపించుటకుఁ దీసికొనిపోయెను. ముందుగాదుర్గమునకు దెనుకనున్న యుద్యానమునకుదీసికొనిపోయెను. అక్కడ మామిడిచెట్లు దట్టముగ బెరిగియుండుటచే వాని నీడవలన బగలు రెండుగంటలవేళనే సంధ్యాకాలమువలె నగపడు చుండును. వారిరువురు నక్కడ కొంతసేపు కూర్చుండియుండిరి. అక్కడ కోమల వాయువులచే మెల్లమెల్లగ నా కులమర్మరశబ్దము వినఁబడుచుండెను. మధ్యమధ్య కోశరపక్షియొక్క యపరిస్ఫుటమృదుశబ్దము వినఁ బడుచుండెను. అందువలన హృదయము మోహితమై శాంతిచేఁబరి పూర్ణమగును.

వారిరువు రాయుద్యానమునుండి సరోవరమునొద్దకుఁబోయిరి. అందలిజలరాశి విస్తీర్ణమై తనసుస్థిరవక్షోభాగమున నాభ్రమవృక్షచ్ఛా

యుల దారణముచేసికొనియుండెను. వారిరువు చాలసేపటివఱకు నాస
రోవరతీరమున గూర్చుండియుండిరి. ఆప్రకృతిస్వభావని స్తబ్ధతచే వారి
హృదయములు నిస్తబ్ధములయ్యెను. విమల మధ్యమధ్య నొకటిరెండు
మాటలాడుచుండెను. సరళనోటినుండి మాటలేదు. నిస్తబ్ధయై యామె
విమల మాటలను వినుచుండెను.

సూర్యాస్తమయమగుటకుఁ జాలఁబొద్దుపోవునేఘునచ్ఛాయా నిష్ప
త్తియున్న యాప్రపుతరువేష్టితసరోవరము [illegible]
కొనుచుండెను. విమల చనసిచ్చెటి యంత్రకారణమునఁగాను సుఖ
తిమిరమఘనీభూతమైయుండెనని తెలిసికొనియెను.

విమల యుధికస్నేహానుభావముతో సరళ మోముఁ
కూర్చుండి యామెచేతిని తనచేతిలోఁ బట్టుకొని "సరళా! నీమనసులో
డేదో యొకదుఃఖము మదుంచుచున్నట్లున్నది. [illegible]
దాచుకొనుటకు ?" అనియెను.

సర—నీయొద్దదాచిపెట్టుట యేమిలేదు ? నిజమే నామనసు
నందేమోయగుచున్నట్లున్నది. విషయమేమి అప్పుడున్నాను వినుము
ఎవ్వరివలన నాదుఃఖమో మాసంగతి యాకుఁ దెలియుటలేదు.

విమ—అట్టయినచో డేనినొఅక్కొనఁ జింతించుచుంటివా?

సర—తెలియుటలేదు. దేనినిచారమునులేదు. ఒక్కొక్క
సారి మనస్సునందేమేమో యగుచున్నది.

సరళ నిజమునే చెప్పుచున్నది. ఆమె మనసెందుకొఅకుఁ జం
చలమగుచున్నదో యాసంగతి యామెకుఁ దెలియదు.

సాయంకాలమయ్యెను. విమలయు, సరళయునుద్యానమునుండి
దుర్గములోనికివచ్చిరి అక్కడకువచ్చి విమల సరళను ఒకగదినుండి మరి
యొకగదిలోనికిఁ దీసికొనిపోయి యమూల్యములగు నానేకాపరూపపదా
ర్థముల నామెకుఁ జూపింపఁదొడగెను—తానుపర్యంకశయ్యాగార

మునకామెను దీసికొవచ్చెను. అక్కడ నొకశారిక పంజరమునం దుండెను. అదిమాటాడ గలదు.

విమల సరళను దానికిఁజూపి చెప్పచూతము! ఈమెయెవ్వరు?'' అనియెను.

అపటీయు ''ఈమెయెవ్వరు?'' అనియెను.

విమ—నీవు చెప్పకున్నచో నేనెందులకుఁ జెప్పవలయును ?

పటీ—నేనెందులకుఁ జెప్పవలయును ?

విమ—అట్లయినచో నీవీమె నెఱుఁగవా ?

పటీ—నీవీమె నెఱుఁగవా ?

విమ—చెప్పనగాఁబడు ! సరళ యురుగువారిబాలికయా ? ఇంటివారిబాలికయా ?

పటీ—ఇంటివారిబాలిక యయి.

విమ—నివు చెప్పకుండుము. శిఖండీ !

పటీ—ఊరకుండు మనుఁ శిఖండీ !

పటీ మాటలనువిని, గళితప్రేమయైన మనస్సునందు—''నేనీయింటిబాలికనేనా ?'' అనుసంశయముఁబొందుచుండెను.

పటీవిద్యయెఱుఁగకపోవుటనది మాటలతోఁ జెలిసియుండెను—పటీయెవ్వనిచేఁ జెప్పినమాటలలోఁ బదిశాతముమాటలనుమాత్రము పునరుక్తిగానుచ్చరింపఁ గలదిగానుండెను.

పిమ్మట విమల సరళను మరియొకగదిలోనికిఁ దీసికొనిపోయెను. ఆగదిని చూచినతోడనే సరళ దుఃఖ మిమ్మడియయ్యెను. అక్కడ నామె యాకస్మికముగా నన్యమనస్కయై యోచింపసారంభించెను. విమల స్నేహభరితయై 'ఆ! విచారించు టెందులకు? అనియెను.

సర—నామనస్సునందు మరల నెట్లోయున్నది. ఏమోస్వప్నమును గాంచుచున్నట్లున్నది—మాయమ్మ యెక్కడనున్నది?

విమల సరళముఖమును దృష్టించిచూచెను. సరళనేత్రము లశ్రుపూర్ణములై యుండెను. విమల మరిచూచూడకయే సరళనామె తల్లియొద్దకుఁ దీసికొనిపోయెను. సరళ వెగమురగఁబోయి యశ్రుపూర్ణ నయనములతోఁ దల్లివక్షమునదలసుకొజేర్చి కనులుమూసికొనియె ను.

మహాశ్వేత యూహాత్మక్యముతోడను స్నేహానురాగములతోడను దనయనుజూచుచు 'బిడ్డ! ఏమైనది?' అని యడిగెను.

సర—అమ్మా! నాకేమియో తోచకున్నది. భయంకరమేదో చెప్పఁజాలను. నేనుగలలు గాంచుకొనియు డియే కలగనుచున్నట్లున్నది. ఇక్కడనున్నదన్నట్లుండి ఎక్కడనో చిక్కులోయిన్నని ఒకగదిలోనికి పోయితిని. అక్కడ మీరు నాకు చూపుచూచి చూచినట్లయినది. అమ్మా! నేనుభ్రాంతిను, అకస్మాత్తుగా మీరు నాసితండ్రియని భావించుకొంటినిని! నేనుమతిచిపో ... స్వప్నమును గనుచుంటినా?

మహాశ్వేత యింతకంటె నోర్చుకొనుటకు దేమియును లేమ. ఆమె యుచ్ఛ్వాసము ... ప్రారంభించెను. జ్ఞానమెఱుంగని యాబాలిక ... హృదయము విదీర్ణమగుచుండెను.

ఆశోకప్రథమవేగ ... మహాశ్వేత సరళఁ దనయనాలింగనముచేసికొని చెప్పుచొచ్చె—సరళా! అదిస్వప్నము కాదు. పూర్వస్మృతి నీహృదయమునుం ... ఇది వఱకును నీవుమఱచియుంటివని యనుకొంటిని కాని నీకుఁ జెప్పక దాచియుంచుకొనిన విషయము నీమనస్సునందంతట స్వయముగనే తలనూపి జాగరితమగుచున్నది. ముందు నేను దానిని దాఁచఁబోను.

ఇట్లుచెప్పి మహాశ్వేత విచారమునంతను నాద్యోపాంతముగా సరళకుఁదెలియఁజేసెను. సరళ జన్మవిషయమును, మహారాజు సమీ

సింహుని సన్మానగౌరవ విషయములును, ఆతఁడన్యాయముగా మరణించినసంగతియును, పిమ్మటఁ దానుపలాయనమై ఛద్మవేషమున నజ్ఞాతవాసముచేయుచున్న విషయమును, ఈమొదలగువిశేషములన్నిటిని కొమార్తెకుఁ దెలియఁజేసెను. ఆసంగతులనన్నిటిని వినుచున్నప్పుడుముందుగ సరళ కనిస్వప్నములుగాఁదోచెను. కాని, క్రమముగా నామెమోహజాలమంతయుఁ దొలఁగిపోయి యుక్తాయుక్తవిచారణలుజ్ఞప్తికివచ్చెను ఇల్లు, వాకిలి, స్తంభము, గది, మొదలగువాని జూచిచూచి యూహించుకొనుటచే నామెకు భూర్వవృత్తాంతములు జ్ఞప్తికిరాఁదొడగెను.

ఇట్లుమువలెనున్న మహాశ్వేతకుఁదనహృదయముకూడ కరఁగిపోయెను. తల్లిబిడ్డలిరువురును బాష్పపరిపూర్ణాలింగనముచేసికొని నీరవులై రోదనముచేయనారంభించిరి.

విమల పార్శ్వమునందుఁ గూర్చుండి గంభీరచింతాసాగరమున మునిఁగిపోయెను. ఆమె భ్రూభంగముగ్రహము కుంచితమైయుండెను. పెదవులపైఁ దదనములు చింతలుప్రకటించుచున్నట్లుండెను ఆరక్తములై యున్నయామె నేత్రములయందు నిశ్చలతారకలు రాలిపడుచుండెను. ఆమెయూహనోభావమునుఁ బాఠకులుతమతమబుద్ధుల నయూహముగాఁదెలిసికొనఁగలరు-- శిశుని యెంగిటఁ బాపాత్మ్యురాలనయియు, తండ్రి నాతఁడెంతవఱకుఁ బాపకార్యములలోఁ బ్రవేశింపఁ జేసియుంచినదియు, ఎందుకొఱకు మహాశ్వేతను బందీగాఁ జేసియుంచినదియు, మొదలగు విచారములు గాలివానవలె నామె హృదయమున వీచికొట్టుచు వ్యథ పెట్టుచుండెను.

విమల యాకస్మికముగ నా చింతాస్వప్నమునుండి మేలుకొని గంభీరస్వరముతోఁ "తల్లీ! పాపుఁడగు నాశత్రుని పాపాచరణమును నేనిప్పుడు తెలిసికొంటిని. ఈ జగత్సంసారమునం దంతటి పాతకియుండఁబోఁడు. నరకమునందుఁ గూడ నాతనివంటి కీటకముండబోదు.

కాని పైని భగవంతుడు దున్నాడు. ఆ భయంకరపాపమునకు, భీషణ ప్రాయశ్చిత్తమున్నది''అనియెను.

మహా—(గంభీరములగు నిట్టూర్పులను విని) వత్సా! విమలా! భగవంతునియందు నాకచలమైన భక్తియున్నది. కాని, యీతని యభిప్రాయమును, ఆతని లీలలను, మనము తెలిసికొనగ జాలము. అట్లే కానిమ్ో నీప్రపంచమునగొప్పమునకు జయమగుగాక! దేవదులకు!

విమ—(మొదటి స్వరముతోడనే) నాకిన్నపము నాలింప వలయును. పాపమునకు జయమగునపుడు క్షణమాయుర్మాత్రము పాపమునకు దగిన భీషణప్రాయశ్చిత్తమునకు మిగిలియుండదు. ఆ పాపమరుని మృత్యువుకు కుపాయము తెలుసుకొనుట కొరకే యీదివ్యనయున్నది. నీ స్వామిమరణమునకు దగిన ప్రతీక్రియ చేయుటకు మిగులబములేదు.

ఇరువదిమూడవ ప్రకరణము

పాటలు

Has sorrow thy young days shaded
As clouds o'er the morning fleet?
Too fast have those young days faded
That even in sorrow were sweet?
Does time with his cold wings wither
Each feeling that once was dear?
Come, child of misfortune! come hither
I'll weep thee tear for tear!

Moore.

సాయంకాల మైనపిమ్మట మహాశ్వేత దేవపూజకై యమునా తీరమునకు బోయెను. అంసులకు శుకుని రెక్కలుయు నాశ్లేషింపలేదు,

ఏమర్మమునం దామె మహావేదనపడ్డది. ఆమె సుఖదినములును జరగిపోయినవో, ఆమె యెక్కడ రాజకులమునకుఁ జూడామణి స్వరూపుఁడైన సమరసింహులుతో రాజసుఖాపేక్షయై కాలమును గడపియుండెనో, ఇప్పుడామె దుర్గపార్శ్వమునందుగల నిరాశ్రేయయగు వితంతువై బందీకృతయై యుపవసించుచుండెను. ముప్పిడుదుర్గపార్శ్వమునందుఁ గలకలశబ్దమును జేయుచుఁ బ్రవహించు వాయుమాతరంగిణి యిప్పుడును కల్లోలయై మొగమునుబై కెత్తుకొని ప్రవహించుచుండెను. దానియందెట్టిపరివర్తనమును లేదు. దూరమునఁ గనుపట్టుచున్న పల్లెలనుండి కనఁబడుచున్న చెట్లగుంపు పార్శ్వమునఁ దగపడుచున్న పూరిమిడితోఁటలు; దుర్గాగ్రభాగమున నలరారుచున్న మనోహరకేదారములు; మిట్టలు, మైదానములొదలగు వానియం దట్టిహరిత్ప్రపంచము మగపడుటలేదు. కాని, మహాశ్వేతజీవితమునఁ గతట్టి పచ్చదనమ్ము జరగిపోయినది! ఇప్పుడాపూర్వగౌరవమెక్కడికుఁబోయినది? ఆ మల్లాంబపతి యెక్కడనున్నాఁడు? ఆవీరశ్రేష్ఠుఁడెక్కడనున్నాఁడు? గ్రీష్మకాలభీష్మప్రభంజనమచే నెగురఁగొట్టబడిన యెండుటాకులవలె మహాసముద్రతరంగములలో విలీనమై పోవుజలబిందువులవలె జరిగిపోయిన కాలరూపానంత సాగరమునందా పూర్వగౌరవాదికములన్నియు విలీనములై పోయినవి.

విమల సరళను దనగదిలోనికిఁ దీసికొనిపోయెను. వారిరువురును సోదరులవలె నొక ప్రక్కఁ బైఁబరుండిరి. విమల సరళను జూచి సది మొదలుకొని ప్రేమించుచుండెను కాని, తనవలెనో శకునిదురాలోచనములచే సరళ యనాథప్రాయయుండెనని తెలిసికొనినపిమ్మటనామె ప్రీతివిశ్వాసములు మరీరెట్టింపుపడ్డవి. తండ్రియొనరించిన ఘోరపాపమును బరిహరించుటయందు వారిరువురి లెనిప్రగాఢ ప్రీతివిశ్వాసములచే మహాశ్వేతాదేవి [illegible] నుపచరించి యూరడించి, యందులకుఁ బ్రతికారమును జేయుఁ గొండంతగను. వారిరువురు నొకశయ్యపైఁ

బరుండి చాలసేపటినుండి మాటాడుచుండిరి. ఇరువురు నల్పవయస్కులు అవివాహితలు. వారిరువురకుఁ గొలదిసేపటిలోనే పవిత్రమగు ప్రగాఢ ప్రణయముదయించెను.

విమల మాటిమాటికిని తల్లిదిండ్రులయజ్ఞాతవాసమునందు వాఁడు పొందినకష్టములనుగూర్చి యడుగఁదొడఁగెను. సారెసారెకుఁ బల్లెలో నసించుటనుగూర్చియడుగును. సరళనోటినుండి ప్రయాణవృత్తాంతము లను వినుచున్న విమల కన్నులనుండి యశ్రుధారలు ప్రవహించుచుండెను. తన జనకునిపాపకార్యముచే నామెహృదయమున మర్మాంతికావేదన ముదయించెను. శకుని యొనరించుచున్న మోసములను గూర్చి యాలోచించుకొన్నకొలఁది కోపముచే నామెశరీరము కంటకితమగుచుండెను. స్నేహపురస్సరముగా రెండుబాహువుల తోడను సరళ నాలింగనము చేసికొని, ఆమెనోటినుండి యాగ్రామవాసవిషయములును, వారనుభవించినదారిద్ర్య కష్టనివరమును, వీని కన్నీటిచేఁ గన్నులను, ముఖమును, గుంతలములను దడిపివైచెను.

విమ—నీవు రుద్రపురమునందున్నప్పుడు నీకు నెచ్చెలులెవ్వరుండిరి? నీవెవ్వరితోడఁగాలక్షేపము సేయుచుంటివి?

సర—అమ్మయెవ్వరితోడను విశేషించి మాటాడునదికాదు. పగలంతయును విచారమున మునిఁగియుండెడిది. సాయంకాలమునందు దేవతారాధనము చేయుచుండెడిది. నాతో నాగ్రామమునందలి యొకరిద్దరుస్త్రీలు మాటాడుచుండిరి. అమలయను నొకవర్తకుని భార్యతోఁ జాలసేపు మాటాడుచుండెడిదాననను.

విమ—ఆమె యేజాతిది?

సర—ఆమెక్షత్రియవర్తజాతీయురాలు.

విమ—ఆమె నిన్నుఁ బ్రేమించుచున్నదా? నిన్నాదరించుచుండెడిదా?

సర—నాతల్లితప్ప మరెవ్వరు నామెవలె నన్నుఁ బ్రేమింపు వారు లేరని తోఁచుచున్నది. ఆమెపేరు జ్ఞప్తికివచ్చినచోఁ గన్నుల నీరు నిండిపోవుచుండును—

విమ—సరళా! మీవిషయమున జరగించిన అన్యాయమును గూర్చి యంతచెప్పవలతీరును. నాకుసాధ్యమైనచో నేనైన బికారినై మిమ్ములను మీపూర్వావస్థయందుఁ జేర్చెదను.

సర—నేను నిజమును జెప్పుచున్నాను. పల్లెటూరినివాసమునం దాయవ్యయములతో సుఖముగా మకతమును గష్టమగపడలేదు. కాని, తల్లినూ ప్రేమ రేయుఁబవలు చింత చునుఁజెడిది-అందుకొఱకు నేను దుఃఖించు చుంటిని—తల్లిని సుఖపెట్టవలయునను భిక్షయొక్కటియే నేను వేఁడు చున్నదానను.

విమ—సరళా! నాకు నదేయిష్టము. మీతల్లిసుఖపెట్టుటకుఁ బ్రాణములర్పింపవలసివచ్చినను నందులకైన సిద్ధముగనుంటిని.

సర—అదేమి? నీకసాధ్యమైనదేమున్నది? నీకింతటిధైశ్వర్య గౌరవములున్నవిగదా!

విమ—సరళా! నీవు నావిచారము నెఱుంగవు. నావిచార మునంతను నెఱింగియున్నచో నేను మీకంటె వేయిరెట్లు నిర్భాగ్య నని తెలిసికొనియుందువు—ఈధనగౌరవములన్నియు నావికావు—

సర—ఏమి?

విమ—పామరుఁడగు నాశత్రునిమాతండ్రిని సంహరించి యీ దుర్గమును, జమీందారీయును, నపహరించు ప్రయత్నములను జేయు చున్నాఁడు. అది పైకిఁ జెప్పినచోఁ జెడుపుకలుగును. తండ్రినిగూర్చిన చింతచే నాకు రేయుంబవలు నిద్రపట్టుటలేదు. కాని, దుఃఖమదొక్క టియేకాదు—

సర—మరియేమున్నది?

విమ—సరళా! నీయొద్ద దాఁపవలసినదేదియును లేదు. ఆ పామరునకు నన్నుఁ బెండ్లియాడవలయునని యాశ అట్లుచేసికొన్నచో దండ్రి మరణానంతరము తాననాయాసముగ నాతనికు త్తరాధికారిని గావచ్చునని యాతఁడు యోచించుచున్నాఁడు చెప్పుటకు నాకు సిగ్గగుచున్నది. ఇప్పటికిఁ గొన్నిదినములనుండి నాతో నిత్యము నాతఁడు పెండ్లిమాటలాడుచున్నాఁడు నేనందులకొప్పుకున్నచో బలవంతముగానైన నాపాణిని గ్రహింతునని చెప్పుచున్నాఁడు లేపటియుదయమున నరఘాతుకుఁడగు నాయముఁడు నన్నుఁ జూచుటకువచ్చును—సరళా! నాకంటె హతభాగిను లెవ్వరున్నారు?

సరళ యాశ్చర్యముతోఁ గొంతసేపూరకుండి యిట్లనియె "నానినుండి తప్పించుకొని బ్రదుకుటయెట్లు?" అనియెను.

విమ—(అతిగంభీరస్వరముతో) లేపటిదినమున జగదీశ్వరుడు నన్నుఁ గాపాడును. అతనియనుగ్రహముచే నేనుద్దండపరాక్రమశాలినను నాశగలదానినై యున్నదానను—పిమ్మట రాత్రివేళఁ బంచపాండవులద్దకు బారిపోయెదను. అందులకుఁ దగినయేర్పాటు లన్నియుఁ జేసికొనియుంటిని. తరువాత నాపామరుని పాపమునకుఁ దగినప్రాయశ్చిత్తమగును అందులకుపాయమును యోచించుకొనియుంటిని. భగవానుఁడా! ఈ దురూహాకార్యమునం దబలనగు నాకు సాహాయ్యమును జేయుము!

సరళ నిస్తబ్ధయై యుండెను—విమల మరల జెప్పందొడఁగెను

మొదట మాంగీరునకుఁబోయి తండ్రిని బ్రదికించుకొనియెదను ఈపాపాత్మునకుఁ దగినదండనము చేయుటకుఁ బ్రయత్నించెదను. పిమ్మట నీదుర్గమును మహాశ్వేతకొప్పగించుటకుఁ దండ్రిని ప్రార్థించెదను. నేను నాతండ్రి యంతఃకరణము నెఱుఁగుదును—ఆతఁడుశకుని దురాలోచనమునుండి విడివడినచో న్యాయమైనకార్యమును జేయుటకొప్పుకొనకుండ నుండఁడు—మాంగీరునం దొకవీరపురుషుఁడున్నాఁడు.

ఆతఁడు నాకు సాహాయ్యమును చేయును. ఇంద్రనాథా! సత్యమును పరిపాలింపుము.

ఇంద్రనాథుఁ డనుపేరును విని సరళ చకితయయ్యెను. ఆకస్మికముగ నామెశరీరము కంపితమయ్యెను. విమల యదంతయును జూచి విస్మితయై పోయెను.

విమ—సరళా! నీవట్లువడఁకి గళవళపడుచున్నావేమి? నీకేదియో వేదనయున్నట్లున్నది—

సరళ యంములకుఁ బ్రత్యుత్తరము నిచ్చుటకిష్టపడక ముఖము మూసికొనియెను కాని, విమల మరలమరల నడుగుచుండుటచే సరళ "ఇంద్రనాథుఁడనుపేరుగల యువకుఁడు మాకుఁబరిచితుడు. ఆతఁడును బశ్చిమదేశమునకుఁ బోయియున్నాఁడు." అనియెను.

తీక్ష్ణబుద్ధిగల [illegible] విమలయొద్ద నట్టిమాటయును దాఁచుటకు వలనుగాదు. సరళనలు [illegible] సర్వమును దెలిసికొనియెను. ఇంద్రనాథుఁడు సరళ హృదయేశ్వరుఁ డనియు, నాతఁడామెకుఁ బ్రణయియనియు, ఆ యింద్రనాథుఁడు తెల్లిబిడ్డలయుద్ధారమునకై పశ్చిమదేశమునకుఁబోయి యూఁడునూసములయ్యెననియు నామె తెలిసికొనియెను—అట్లయినచో మహేశ్వరసుందిరమున విమలచూచిన యాతఁడాయింద్రనాథుఁడేనా? విమల హృదయము జల్లుమనియెను. ఆమె మెల్లమెల్లగ మరియొకప్రశ్నమును వైచెను—"సరళా! ఆవీరశ్రేష్ఠుని శరీరమునం దెచ్చటనైన నేవియైనగుర్తులను జూచియుంటివా?" అనియెను.

సర—ఆతని యెడమముంజేతిపై నచ్చుమగునొకనల్లమచ్చయున్నది.

విమల శరీరముకంపించెను. ఇంద్రనాథునిచేతిపై నామెయును నామచ్చను జూచియున్నది.

విమల యిఁక మాటాడఁజాలక ప్రక్కపైబరుండెను. ఆమె నిద్రపోవుచున్న దనియనుకొని సరళయుఁ బరుండెను—

ఇరువదినాలుగవ ప్రకరణము

వరుఁడును గన్యయును

O ! do not tempt, she said,
O ! do not add to my distress,
I have tasted much of bitterness'
But ah, fair maid thou plead' st in vain
His heart is proof to prayers,
Albeit like darksome floods of rain
Thou shedst thy scalding tears.

S. L. Dutt

తెల్లవాఁజెను. నేఁడు విమలకు భయంకరమగు దినము కాని, విమల విపత్తునుండి తప్పించుకొనుటకు కళావతియును గల్పించుకొనియున్నది. ప్రాతఃకాలమునందు విమల యాశ్రమపదమునకు వెడలి వేఱొకవదిలోనికిఁ బోయియున్నదని ప్రకటనముగావింపఁబడఁగెను. చాల సేపటివఱకును నుపాసనమునుజేయుచుఁ గూర్చుండియుండెను. అని శాంతాశ్రమజల మామెకపోలములను బరపుచుఁ బ్రవహించుచుండెను.

ఉపాసనమును ముగించుకొని విమల వెలుపలికి వచ్చిచూచుసరికి కన్నడ శకునివచ్చి కనిపెట్టుకొనియుండెను—— అతనిఁజూచి యామె గడగడవడంకెను. ఆమెశరీరమునందలి రక్తమంతయును శుష్కమై పోయెను.

శకుని స్థిరభావముతో నిలుచుండి విమలను జూచెను. చాల సేపు చూచెను,

విమలయు నిస్పందభావముతో నిలుచుండి తలనువంచుకొని భూదేవినిజూచుచుండెను. ఆమెహృదయము భయముచేతను, క్రోధముచేతను, జర్జరీభూతమైయుండెను——తుదకామె మృదుస్వరముతో

"శకునీ! నేనునిరాభ్యర్థనాలను. నావంటిహతభాగినులు మఱెవ్వరును లేరు. నన్నుమరలదుఃఖపెట్టఁబోకుము. క్షమింపుము." అనియెను.

ఆమాటకు రాయియైనఁగరఁగిపోవును. కాని, శకునిహృదయము కరఁగలేదు. ఆతఁడించుకనవ్వి 'ఇందుకొఱకేనా యవకాశము కావలయునని వేఁడుకొనుట?' అనియెను.

విమ—నీవు నాకవకాశము నిచ్చినందులకు నీకు ధన్యవాదములుసేయుచున్నాను. కాని, నన్నుక్షమింపుము. నాహృదయమునందలి యాతనను నీవెఱుఁగవు. నాహృదయము విదీర్ణమైపోవుచున్నది. శకునీ! నన్నుక్షమింపుము!

శకు—పెండ్లిగూఁటకాడుపిల్లలిట్లేచెప్పుదురు. అత్తవారింటికిఁ బోవుసమయమునఁ దెల్లరును నేడ్తురు కాని, యొకసారిపోయినచో మరలఁ బుట్టింటికి వచ్చుటకొప్పుకొనరు.

విమ—శకునీ! నన్నుఁబరిహాసముచేయవలదు. నాకు మర్మాంతికమగువేదన కలుగుచున్నది. నీహాస్యములతో నాకుఁ బ్రయోజనము లేదు.

శకు—నేను పరిహాసముచేయుటకు వచ్చినవాఁడనుగాను, నీవు చేసినప్రతిజ్ఞను నెఱవేర్చుకొందునో లేదోచెప్పుము.

విమ—నే నెట్టిప్రతిజ్ఞయును జేయలేదు.

శకు—ప్రతిజ్ఞ చేయకున్నఁబోనిమ్ము. నన్నుఁ బెండ్లిచేసికొందువా లేదా?

విమ—ప్రాణమున్నంతవఱకు నేను దానికిసమ్మతింపను.

శకు—నావలన నీకేదప్పలేదు. బలప్రకాశమునఁ జేయుటతక్క మఱియొక యుపాయము లేదు.

విమ—నాతండ్రియున్నచో నీవీమాటలను జెప్పియుండవు. తండ్రియూరలేనప్పుడు—నారక్షకులులేని సమయమున — నిరాశ్ర

యయై యున్నయబలపై నత్యాచారముచేయుట బ్రాహ్మణునకు ధర్మముకాదు.

శకు—నేనొకపిల్లయొద్ద బ్రాహ్మణధర్మములను నేర్చుకొనుటకు వచ్చియుండలేదు.

విమ—అయిననను నామాటలను మోచించిచూడుము. నాతండ్రిని నెన్నిన్నివిధముల ననుగ్రహింపలేదు? నీసున్నమునకుమార్గములేకుండ దరిద్రుడవైయున్నప్పుడు నిన్నిటియందుంచుకొని కొమారుని వలెఁ బెంచిపెద్దవానినిఁ జేసెను. ఇప్పుడును నిన్నుఁదన బిడ్డవలెనే జూచుకొనుచున్నాఁడు. అట్టివానితనయపై నత్యాచారమును జేయుట నీకుఁదగదు.

శకుని తనపూర్వదారిద్ర్యావస్థను గూర్చినమాటలను విని క్రుద్ధుఁడై 'నీతండ్రిసహస్రాపరాధములనుచేసినను, ఆతఁడింతవఱకును బ్రాణములతోనుండులనాయనుగ్రహముచేతనేయని తెలిసికొనుము" అనియెను.

తండ్రిపై మోపిననిందలను విని విమలకోపమునాపుకొనఁజాలకయారక్తలోచనయై 'నీవేనాతండ్రికిసర్వనాశనమునుదెచ్చిపెట్టినవాడవు మరల నీవేయాతనిని దిరస్కరించుచుంటివా? నీవు భృత్యవేషముతో దుర్గమునకు వచ్చిచేరినవాఁడవు. ఇప్పుడు ప్రభువగుటకుఁ బ్రయత్నించుచుంటివా? భృత్యునిపెండ్లాడుటకు విమల యెన్నఁడు నొప్పుకొనదని తెలిసికొనుము" అనియెను.

శక—నీవెవ్వరియెదుట నిలుచుండిమాటాడుచుంటివో తెలిసికొనుచున్నావా? నీజీవితమరణములును, నీతండ్రిజీవితమరణములును, నాచేతియందున్నవని యెఱుంగవా?

విమ—ఎఱుఁగుదును—సతీశచంద్రునితనయ సతీశచంద్రుని భృత్యునితో మాటాడుచున్నది నాఁడే బ్రాహ్మణపుత్రుఁడన్నముకొఱ

కు నాతండ్రియాశ్రయమును పొందెనో యామనుష్యునితో నేను మాటాడుచున్నదానను—ఎట్లుండుదును—

విమల స్వభావముచేతమానిని. తండ్రిని నిందించుట వినుటచే నామెక్రోధానలము ప్రజ్వలముగలిగెను. ఆమెకన్నులు ప్రజ్వలితములయ్యెను. ముడివేయబడిన యామె పెన్నెఱులు, ఆమెకపోలములమీదను, ఉన్నతవక్షస్థలముమీదను పడియుండెను. చూడఁగా నామె యున్మత్తవలె నగపడుచుండెను. అయ్యపరూపాకృతిని జూచి శకునియు నించుక భయావహుడయ్యెను. చలించుకసేపు నిస్తబ్ధుడై యుండెను. ముహూర్తముతరువాత విమల తనకోపమును సంవరణముచేసికొని శాంతియై మెల్లమెల్లగ నిట్లనియెను.

''నాదిమిథ్యాక్రోపము. శకుని! నేను నీయధీనమునందుంటినని యెఱుంగుదును. క్రోధాంధనై నిన్ను దిరస్కరించితిని. తండ్రిపై నిందారోపణముచేయుటకు నేను సభాపఁజాలను నాయెదుట నాతండ్రిని నిందింపవలదు.''

శకు—నేను నితండ్రిని నిందించుటకు వచ్చినవాఁడనుగాను. నీతండ్రి నాయెడనగపఱచిన దయను నేను మఱచియుండలేదు—నే నిప్పు డేపనికై వచ్చితినో దానికేమిప్రత్యుత్తరమిచ్చెదవు?

విమ—నేను ప్రాణములతోనున్నంతవఱకునిన్ను బెండ్లియాడను

శకు—నీవతిశయబుద్ధిమతివి. విమలా! నీవునాహృదయమునందు, దయ, కోపము, దుఃఖము, మొదలగు నానావిధప్రవృత్తులను త్రోజితములుగఁజేసి నాయుద్ధారముచేఁజిక్కకుండఁ బ్రయత్నించుచున్నట్లున్నది. విమలా! వినుము నేనేకార్యమునందు దృఢప్రతుఁడనై యుంటినో నన్నాకార్యమునుండి మరలించుటకు ప్రపంచమునందెవ్వరికిని శక్తిచాలదు. నీవు చిన్న దానవైయుండియిన్నాళ్లవఱకును బెండ్లియాడకుండ నున్నందులకు నీబుద్ధి నానేకవిధ

ములఁ బ్రశంసింపవలసి యున్నది. కాని, ముందిక విశేషకాలముండ జాలను. నేఁడే నిన్ను నేను పెండ్లిచేసికొందును—అందులకన్నియును సిద్ధముగానున్నవి—నీనందులకడ్డు పెట్టినచో—బలవంతముగనైనఁ జేసికొందును. ఇకవ్యర్థనుగా నెందులకడ్డుపెట్టెదవు? రమ్ము. ఇరు వురమును లోపలికిఁ బోవుదము.

ఆమాటలను విని విమల ప్రతిన్యవిహీనయయ్యెను—ఆమె దృఢప్రతిజ్ఞ ముహూర్తకాలమువఱకు నాశను విడిచి పోయినట్లు తోఁచెను—ఆమె జ్ఞానవిహీనురాలువలె నిశ్చేష్టమై "తండ్రీ! ఈవిప త్సమయమున నీవు సాహాయ్యముచేయకుండ నెక్కడకుఁబోయితివి?" అనియనుకొనినియెను.

శకు—నీతండ్రి మాంగీరుషం దున్నాఁడు. నీవు వ్యర్థముగా మొఱవెట్టుచుంటివి.

విమ—అట్లయినచో జగత్పితయగు జగదీశ్వరుఁడు నాకు సాహాయ్యమును జేయును.

ఇట్లు చెప్పి విమల చేతులుజోడించుకొని యున్మత్తవలె నా కాశమును జూడఁదొడఁగెను. కేశదామముచే నామె వదనమండ లమునుమూసికొనిపోయెను. మొలనూలు సడలి విశృంఖలమైయుండెను. కన్ను లశ్రుప్రపూర్ణములై యపార్థివజ్యోతిచే జ్వలించుచుండెను—ఆమె యున్మత్తవలె నూర్ధ్వదృష్టి గలదై "ఓజగత్పితా! జగదీశ్వరా! నీవు నాకు సాహాయ్యమును జేయుము!"అని ప్రార్థించెను.

ఆమె యీ యాకృతిని జూచి మరల నిస్తబ్ధుఁడై నిలిచియున్న శకుని యాయువతి యపరూపసౌందర్యరాశిని తెప్పవేయక చూచు చుండెను—విమల మెల్లమెల్లగ మరలఁ జెప్పఁదొడఁగెను.

"శకునీ! నీవు జగదీశ్వరునకు భయపడుము. ఈపృథ్వియందు నీవెన్నియో పాపకృత్యములను జేసి మహాపాపాత్ముఁడవై యుంటివి.

అందుకొఱకు జగదీశ్వరునకు నీవు భయపడవలయును. నేనాతని పవిత్ర నామమును జెప్పెదను. నీవు నాకు సోదరుఁడవై యుంటివి. నేను నీకుఁ జెలియలవలెనుంటిని—నీవు నాకు బిడ్డవలెనుంటివి—నేను నీకు మాతృస్వరూపవై యుంటిని—నన్నుఁ బరిణయ మాడుటకుఁ బ్రయత్నింపవలను.''

జగదీశ్వరుని పవిత్రనామమే పాపహృదయమును గంపింపఁ జేయకుండునా? శకుని యింక నడయఁజాలక ''అభాగినీ! నీవిప్పుడు సూచించిన్ ఎవ్వరుపచ్చి నిన్ సాహాయ్యమును జేయుదురో చూచెదఁ గాక! నిక్కొ గంటసేపుకాలమిచ్చితిని. ఒకగంటసేపైన పిమ్మట నా కార్యము జరుగఁబోవును'' అనియెను.

విమల యొక గంటసేపటినకు నొక్కతెయే కూర్చుండి చింతించుచు నుండెను. ఆమె కన్నులనుండి నీరు ప్రవహించిపోవుచుండెను. కాని, యిది శోకనివృత్తికి సమయముకాదు. ఆమె యీవఱకే యొక యుపాయము నాలోచించుకొనియుండెను. ఇప్పుడు దానినే యుపయోగించుకొనుటకు నిశ్చయించుకొనియెను.

ఒక గంటసేపైనపిమ్మట శకుని మరల వచ్చి నిలుచుండెను. విమల తన కోపము నెంతమాత్రమును జూపింపకయే సమాధాన వచనములతో ''శకునీ! నానుదుట వ్రాసినది జరిగితీరవలయును. నీ గృహిణిని గావలయునని భగవంతుఁడు నానుదుటను వ్రాసి సృజియించియే యున్నచో నట్లే జరగితీరవలయును''అనియెను.

శకునికిఁ బట్టరాని సంతోషము వచ్చెను. నవ్వుతో నాతని ముఖము వికసించెను. ఆతఁడాత్రముతో వచ్చి యామె చేతిని బట్టుకొనియెను. విమల యంసుల కాక్షేపింపక ''శకునీ! నాదొక ప్రార్థన మున్నది. నేను తండ్రిగారి రక్షణముకొఱ కొక వ్రతమును జేయుచుంటిని. ఆవ్రతమును ముగించుటకు మూఁడుదినములు పట్టును ఆ

మూఁడుదినములవఱకును నాకవకాశ మిమ్మయవలయును. ఈయనని చెప్పవలదు. శకునీ! ఆ వ్రతోద్యాపనము చేయనిదే నేను పెండ్లి యాడను. అట్టి యవకాశమిమ్మనిచో నాత్మహత్య చేసికొందును. నీవు నన్నుఁ బొందఁజాలవు.''అని చెప్పెను.

శకుని యించుక యోచించి చేయునది లేక మూఁడుదినముల వఱకు నవకాశము నిచ్చెను.

తీక్ష్ణబుద్ధిమతియగు నావినుల దుర్గమునుండి పలాయనమై పోవుటకు ముందుగనే సమస్తమును సిద్ధపరచుకొనియుండెను. విశ్వాస పాత్రులగు పరిచారికలమూలమున దుర్గమునకుఁ బ్రాసాదమూరమున నొకచో నేను మాటాడి యుంచుకొనియుండెను. అర్ధరాత్రసమయమున లేచి, మహాశ్వేతకును, పరళకును, ననేకవిధముల సమాగ్దానాభరణాలను జెప్పి పరిచారికలు మొదలగు కొందఱనుచూపులతో కొంత క్రోశము దూరము నడచిపోయి దోనె నెక్కెను. వెంటనే దోనె యొడ్డును విడిచి బయలుదేరెను.

ఇరువదియైదవ ప్రకరణము

నిర్వసన

And shall my life in one sad tenor run,
And end in sorrow as it first begun.

Pope.

దోనె వెంటనే బయలుదేరెను. తలపై నానిశాసమయమగుటకాశము నీలమై, నిస్తబ్ధమై కానఁబడుచుండెను. నాలుగుదిక్కులయందలి కేదారములును, గ్రామములును, నిద్రితములై, నిస్తబ్ధములైయుండెను. వానిమధ్య వర్షజలముచేఁ బ్రిపూర్ణమై వేగముగఁ బ్రవహించు

చున్న యావిశాలనదీగర్భమున తిప్పిగామియగు నాచిన్నదోనె లేలి పోవుచుండెను ! ఆదోనెయందు దీపమొక్కటియును లేదు ఎట్టిశబ్దమును లేదు. నిశాకాశమువిధమున, నందలిజగత్తువలె నంధకారమయమై, శబ్దశూన్యమై యుండెను.

ఆకాశమంధకారమయము, దృష్టిపోయినంతదూరమును, ముందును వెనుకనుగూడ నదీనీరము లావరించుకొనిపోవుచుండెను. గుంపులుగుంపులుగనున్న మేఘములు నల్లగనున్న యానీటిలో బ్రతిఫలించుచుండెను. స్వల్పానిలప్రచారమున నదీనీరము లుచ్ఛ్వసితములగుచుండెను. తరంగమాలికాసుధ్వనుల నానౌక కలకలశబ్దముతోఁ బోవుచుండెను. ఆనది కిరుపై పులనున్న తీరములయం దామ్రవృక్షపంక్తులు నిశాగరశ్రేణివలె నాకాశాంధకారమున నిలుచుండి గాలిచే గంభీర శబ్దమును జేయుచుండెను. ఆకాశమున దొకటిరెండునక్షత్రములు మినుకుమినుకుమనుచుండెను. మేఘములు కృష్ణముగ జరగిపోవుచుండెను. నిలమేఘము నీలమేఘముపైఁగూర్చుండి పశ్చిమదిశనావరించుకొనుచుండెను. నౌక కలకలశబ్దముతోఁ బోవుచుండెను.

విమల దోనె వెనుకపైపునఁగూర్చుండి చతుర్వేష్టితమర్మమును జూచుచుండెను. ఆమె హృదయమునందున్న యూహాచింతాపరంపరను గూర్చి చెప్పఁగలవారెవ్వరున్నారు ? ఆరువత్సరములనుండి యామె యాదుర్గమున వాసముచేయుచున్నది. స్నేహమయియగు నామె జననియాదుర్గమునకే కాలాధీనయైనది. ఆమె బాల్యమునఁ బ్రవేశించి యాదుర్గమునందే యౌవనకాలమును బొందినది. ఇప్పుడాదుర్గమును విడిచి యనంతసంసారసాగరమున దుమికినది — ఆయనంతసంసార సాగరమునకుఁ బారమున్నదా ? విమలతీరముదొరకునా ? ఆశ్రయవిహీనురాలగు నారమణికి జనకుఁడు మరలదొరకునా ? ఆమె మహాశ్వేతను, సరళను నుద్ధరింపఁగలదా? పాపకర్ముఁడగు నాశత్రునికి దగినదండనమును జేయఁగలదా ?

ఎవ్వఁడు చాలకాలములనుకు దేశత్యాగియైబయలుదేరిజలయా నమగునొక నెక్కి జన్మభూమివైపునకు సతృష్ణనయనుఁడై చూచు చుండునోపర్యంతమునందలి సుఖదాయకములగు ప్రియపదార్థము లనుప్రియజనులను విడిచి సజలనయనుఁడై యెవ్వఁడుపోవునో, అల్ప వయసునందే సాహాయ్యవిహీనుఁడై, బంధువిహీనుఁడై, ప్రవాసియై, యెవ్వఁడనంతసంసారసాగరమున మునికియుండునో, అట్టివాఁడు ఆరాత్రి, విమల ఘోరదుఃఖమును, ఘోరచింతాక్లేశమును ననుభవ మునకుఁ దెచ్చికొనఁగలఁడు విమల యేకాంగియై దోనెవెనుకపైపునఁ గూర్చుండి. గంభీరాంధకారమయమగు నారాత్రి చతుర్దిక్షితిదుర్గ మువైపునకుఁజూచుచుండెను. ఆమె యానీటియందలికలకలశబ్దమునుపిను టలేదు. ఆమనోహరతరంగములను జూచుటలేదు ఆఘోరమేఘువై భవాడంబరమును జూచుటలేదు. కేవలమును చతుర్దిక్షితిదుర్గమునే చూచుచుండెను. అశ్లేషయనంతభావములభావుకత్వంబొనుచుండెను. ఆభావ ములకంతములేదు. ఆకాశమెట్లనంతమో, నదీప్రవాహమెట్లవారితమై యడ్డములేకుండఁ బోవుచున్నదో, ఆమెచింతయు నట్లే యనంతమై, యవారితమై యడ్డులేకుండఁ బోవుచుండెను. విమల కాకస్మికముగ నలుదెసలును శూన్యమ్మలై యగపడియెను. స్వభావమునుసరించి యామెవీరాంతఃకరణములు ద్రవీభూతములయ్యెను. చూచుచుండగనే దుర్గమామెదృష్టి పథమునుండి దాటిపోయెను. పిమ్మట నామెకుఁ గేవలదుర్భేద్యమగు తిమిరరాశియగపడఁ జొచ్చెను. అప్పు డామె చేతులతో ముఖమును మూసికొని సంతతధారగా నశ్రువు లను వర్షింపనారంభించెను. ఆకస్మికామెక్లేశములమధ్యనుండి పెడలి బాహువులను వక్షస్థలమును దడిపివైచెను—ఆమెశ్రాంతయై నిద్ర కులోనయ్యెను.

విమల క్షేమముగ మాంగీరునకుఁ బోయినదనుసంగతి పాఠక మహాశయులెఱుంగుదురు.

ఇరువది యాఱవ ప్రకరణము

అపహ్నుత వ్యాజోక్తి

Yet though thick the shafts as snow,
Though charging knights like whirlwinds go,
Though billmen ply their ghastly blow,
Unbroken was the ring
The stubborn spearsmen still made good
Their impenetrable wood,
Each stehpon where his comrade stood,
The moment that he fell.

Scott.

శత్రువులు సేనాసమూహముతో వచ్చి నగరమునకు సమీపమునందు శిబిరములను వైచుకొనియు, వీరు పోడిమిమల్లుని యసాధారణయుద్ధకౌశలముచే దుర్గము శత్రువుల కభేద్యముగనుండునట్టియేర్పాటులు కావింపఁబడియెను—ఇట్లనగా నీ ప్రతిదినమును విశేషవిఖ్యాతి నందుచుండెను. సమయము దొరికినప్పుడెల్ల తనయేనూర్గురాశ్వికులను దీసికొనిపోయి శత్రువులపై బడి వారిసర్వస్వమును దోచుకొనుచుండెను. అల్పసంఖ్యాకులగు శత్రువులున్న దిక్కును విన్నవెంటనే మహారాజాజ్ఞనుబొందిపోయివారలపై బడిధ్వంసముచేసివైచుచుండెను ఒక్కవైపునుండి శత్రుసైన్యాధిక సేనానమునిర్మితులైవచ్చుచుండుటను జూచి వారు వచ్చుటకు ముందుగనేపోయి దుర్గములోఁ బ్రవేశించుచుండును. శత్రువు లీవిధముగానాకస్మికపుతాఁకుడులచే హానిచెంది వ్యతివ్యస్తులగుచుండిరి దుర్గవాసులు క్రొత్తసేనాపతియుపాయములను, రణకౌశలమునుజూచి యాతనినానేకవిధములబొగడుచుండిరి. ఈవిధముగా నింద్రనాథుని శౌర్యపరాక్రమసాహసములు సర్వత్ర వ్యాపించెను—

శత్రువులు భాగలపురము నుండి ముందునకు జరగినచ్చి మూం గీరునకు సమీపమున శిబిరములను స్థాపించుకొనిరి, ఒకనాఁటి సాయం సమయమున మహారాజగు తోడరుమల్లు శత్రువుల శిబిరములను జూచుటకొఱకు కోటగోడపై నెక్కి పుర్గమునుండి యొకమైలుదూర మువఱకును ముందులకుఁబోయెను. అక్కడకు శత్రుశిబిరములుదూర ముగా నుండుటచే భయపడుటకుఁగారణము లేదు. అదియునుగాక యామహారాజు తనవేషమునుమార్చుకొని వెళ్ళియుండెను.ఆతనితో నేబదిమంది యనుచరులుండిరి. వారాతని కల్లంతిదూరములో సంచ రించుచుండిరి. తోడరుమల్లికార్గర్వస్థులతో శత్రువులను జూచుచుం డెను. ఆకస్మికముగ దూరమునం దొక కేకలువిన్పించెను. అందఱును విస్మితులై చూచిరి. దూరమునందు ధూళిలేచి పైకెగయుచుండెను. ఒకయాశ్వికుఁడు మహారాజున్న వైపుగను వాయువేగముతో వచ్చు చుండెను. చూడఁగా వాయశ్వము భూమినిస్పృశియించుచున్న ట్లగ పడుటలేదు. ఒకనిమిషములో వాతనియొద్దికువచ్చెను. ఆతఁడు మహా రాజుసైనికుఁడే యైయుండెను. రాజుసమీపమునకువచ్చి గుఱ్ఱమునుండి దిగినిలుచుండెను. ఆయశ్వమంత వేగముతోవచ్చియుండుటచే నాగో హకుఁడు దిగినవెంటనే నేలపైఁబడి నాలుగ్గుదుసారులఱచి కాళ్ళను నేలపైఁబెట్టి కొట్టుకొనుచుఁ బ్రాణములను విడిచెను.

ఆయశ్వమువైపునకుఁ జూచుటకెవ్వరికిని సావకాశము లేక పోయెను. ఆసైనికుఁడు మహారాజునకు నమస్కరించి భీతచిత్తుఁడై యిట్లు విన్నవించెను—మహారాజా! మనశిబిరమునందు పిద్రోహోన్మ ఖులగు సైనికులవలన, దేవర నేఁటిసాయంకాలమునదుర్గప్రాచీరము మీఁదికి వచ్చెదరని శత్రువులు తెలిసికొనిరి. అఱక్రోసుదూరమునందు రెండువేల యాశ్వికసైనికులు కాచుకొనియుండిరి, ఇప్పుడీవైపునకు వచ్చుచున్నారు'

ఆ సైనికుడు మాటలనువిని భయభ్రాంతులై జ్ఞాన శూన్యులై పోయిరి. సుషేణరాజు తోడకుమల్లుడు 'మీరును నాశ్వికులే యైయుండిరి. దుర్గమునైపున కశ్వములదు వేగముగ మరలించు కొనిపొండు. శత్రువులవచ్చుటకుముందే దుర్గములోనికిపోగలరు.' అని చెప్పెను—ఆజ్ఞప్రకారము వారును దమతమగుఱ్ఱములను దుర్గాభిముఖముగా బరుగెత్తింప నారంభించిరి.

ప్రత్యూషోన్మేషమునందు నిద్రాకాంక్షుడు దూరమునుండి వచ్చుచున్న ఘోషలు విని తనరక్షణార్థమని భ్రమించెను. అతనియేనూరాశ్వికులును నాప్రాకారసమీపమున దొకవైపున నేకారణమునను నుంచబడి యుండిరి. ఘోషశ్రవణమునినంతనే యీయశ్వికులువచ్చి చేరికొనిరి. అప్పుడు ప్రధానపురుషు డహారాజా! ఆజ్ఞయైనచో నాయేనూరాశ్వికులను దీసికొనిపోయి శత్రువులను నడుమందాకి నిలిపివైచెదను. అంతలో మీరు స్వేచ్ఛగ దుర్గములోనికి దయచేయవచ్చును' అనియెను.

రాజు—(ఉగ్రస్వరముతో) బిడ్డా! యుద్ధమునకు సమయమువచ్చినప్పుడు తోడుపడమన్నప్పుడును పలాయనతత్పరుడు కాడు. వ్యర్థముగా ప్రాణములనుపణ్ణపెట్టుట యుద్ధముకాదు. నరహత్యామాత్రమగును.

అందఱును దుర్గముగొడ్డుకువచ్చిరి. దుర్గమునకుజుట్టును గందకముండెను. కందకముపైనున్న సేతువు విరిగిపోయియుండుటను జూచి యందఱును విస్మితులై భీభావహులైరి. శత్రువులకు గోప్యముగా సుద్దిని చేరవైచిన సంధిమండలి యీ సేతువును బ్రద్దలుగొట్టెను. అందువలన సుష్ణప్రకోపులు దుర్గములోనికిం బోవుట కుపాయము లేకపోయెను.

ఆశ్వికు లీఁదుకొని కందకమును దాటిపోవచ్చునను ప్రస్తావము కూడ వచ్చెను. మహారాజు శత్రువులవైపునకుఁ జేతిని జూపుచు "మీరీఁదుకొనిపోవు లోపలనే శత్రువులు వచ్చిపడుదురు. అప్పుడు కాపురుషులవలె శత్రువులచే నందఱును హతులనై నిటిలో మునిఁగిపోవుదురు. వీరులవలెఁ గార్యముల సాధింపుఁడు. శత్రువులతోఁ యుద్ధమును జేయుఁడు. ఇంద్రనాథా! శత్రువుల నెదిరించుటకుఁ బొమ్ము" అనియెను.

"భృత్యుఁడు సాధ్యమగు నతనినుపాయంబుఁ గార్యమును జేయఁ గలఁడు" అని చెప్పి యింద్రనాథుఁడు ప్రత్యూహమును బన్నుకొనుటయందుఁ దత్పరుఁడయ్యెను. ప్రత్యూహము నర్ధచంద్రాకృతిగ శ్రేణీపంచకముగా నేర్పరించెను. ఒక్కొక్క శ్రేణికి మూఁడేసి యాశ్వికులు ప్రథమశ్రేణికి వెనుకవైపున ద్వితీయశ్రేణివారు నిలువవలయును. దానికి వెనుక మూఁడవశ్రేణి ఈ విధముగాఁ దన యేనూరాశ్విక దళమును నైదువరసలుగా నేర్పరించెను. యుద్ధమునందు మొదటి పంక్తివారు పరిశ్రాంతు లైనచో రెండవశ్రేణివారు ముందునకువచ్చి యుద్ధమును జేయవలయును. వారైనపిమ్మట వారివెనుకనున్నవారు ముందునకు రావలయును. ఇట్లు క్రమముగఁ బ్రతిశ్రేణిలోనివారును దమకు వెనుకనున్న వారికిఁ జోటిచ్చి తాము వెనుకకు జరగి నిలుచున్నచో యుద్ధమునకు విరతిలేకుండఁ బ్రతిశ్రేణిలోని వారును విశ్రాంతిని దీసికొనుచు యుద్ధమును జేయుట కవకాశముండుటయే కాక తమ మెసటనున్న శత్రువులనడ్డి వారి యాక్రమణ మాపవచ్చును. వెనుకవైపునఁ గందకమునందు నీరుండుటచేత నావైపునుండి శత్రువులువచ్చి పైఁబడుట కవకాశములేదు—ఈమధ్య కందకమునొద్దనున్న నాలుగైదు వృక్షములను గొట్టి దానికడ్డుకట్ట కూడ గట్టుకొనవచ్చును. ఇంద్రనాథుఁ డీవిధముగా నేర్పాటులను

గావించెను. అంతలో శత్రువులువచ్చి పైబడిరి. ఇంద్రనాథుని హృదయము ముత్సాహముచే బరిపూర్ణమయ్యెను.

ఈవిధముగ మూడునాలుగు మాసములనుండి మాంగీరు నగరమును ముట్టడించి, చిన్నచిన్న సైన్యము లప్పుడప్పు డక్కడక్కడ చెదరి యుద్ధములు సేయుచుండెను. కాని నేడు ఉభయపక్ష ములవారును ముఖాముఖి బాహాబాహిని గలసి భీషణసాహసముతో యుద్ధము చేయ దొడంగిరి. ఇట్లు వెనుక నెప్పుడును జరుగలేదు. వ్యూహమును భేదించినచోట దప్పక తోడరుమల్లు బందీయగునని యనుకొని శత్రుసైలు సముద్రతరంగములవలె వచ్చి మాటిమాటికిని భయంకరముగ నావ్యూహము నాక్రమింప ప్రారంభించిరి. కాని, యా వ్యూహము కదలునట్లుగాడలేదు. పర్వతశిఖరమువలె మాటిమాటికిని శత్రుసమూహ తరంగముల నెనుకకుం గొట్టుచుండెను. శత్రువులు విజయసంఖ్య గల వారనుమాట వారికంతగాం బ్రయోజనకారి యగుటలేదు. ఎందువలన ననఁగా—ఇంద్రనాథుఁడు పన్నియున్న వ్యూహ వ్యూహము ను శత్రువు లొక్కసారిగా నూర్గురు కంటె నెచ్చుమంది యాశ్వికులు వచ్చి యాక్రమించుట కవకాశము లేకుండెను. అదియునుగాక యిరుకుగ నున్న యా స్థలమునందు రెండువేల సైన్య మొక్కసారిగా వచ్చుటకు వలనుగాకుండెను. అయినను శత్రువులు వచ్చి మాటిమాటికిని సింహగర్జనము సేయుచు, సింహపరాక్రమమును జూపుచు, వీర మదోన్మత్తులై సారెసారెకును వీరాలాపములాడుచు దృఢతరముగ నున్న యా వ్యూహమును భేదింపుటకై ప్రయత్నించుచుండిరి. ఇంద్రనాథుని సైనికులుగూడ సాహసమునందు శత్రువులకు దీసిపోవుటలేదు. ఇప్పుడు వారు స్వయముగ దోడుపడుటచేత వారివారి యుల్లాసమునకును, నుత్సాహమునకును మేరలేకుండెను. ఇందరినా

థుఁడు శరవేగముతో వ్యూహమున కుభయపార్శ్వముల, సర్వత్రగుల్మ ముఁ దాటించుచు శత్రువునితోఁ దలపడి వారిని దునుమాడుచు నెను. అతఁడు మధ్యమధ్య తనసైన్యమున కుత్సాహముఁ గొల్పించుచున్నట్లుగ నుచ్చస్వరముతో ''నేఁడు స్వయముగ మహారాజచూడామణియే మీ యుద్ధమును జూచుచున్నాఁడు నేఁడు మహారాజమణి పరిరక్షణము మీచేతియందున్నది. నేఁడు ఢిల్లీశ్వరుని గౌరవమును, నేను, యశస్సును గాపాడవలయును'' అని హెచ్చరించుచుండెను. ఆయుత్సాహ వచనములను విని మాతనిసైనికులు ప్రాణసమముతోఁ బరిపూర్ణహృదయులై సింహనాదమును జేయఁగొడంగిరి. వారిభీషణగర్జనములచే నాకసము విదీర్ణమయ్యెను. శత్రుసైనికుల హృదయములు ప్రకంపితములయ్యెను.

అయినను రెండువేలసైన్యముతో నేనొకఁడు లక్షాశ్వికులు యుద్ధముచేయుట తలపఁబడినదికాదు. ఇంద్రనాథుని సైన్యములు దొరొక్కడొక్కఁడుగా హతులై పోవుచుండెను. శతసహస్రమానవసంఘాతమే కులు నిహతులైపోవుచుండిరి. కాని, రెండువేల సైన్యమును దనూన్నరుమున్నూరునుంది హతులైనంతమాత్రమున యుద్ధముకడనుకూలముగాదు. మహారాజగు తోడరు మల్లదినమాచి చిందాకొండతుఁడయ్యెను. ఒకసారి యింద్రనాథు నావలకుఁ బిలిచి ''ఇంద్రనాథా! నీవు నీసైనికులకుఁ జేయుచున్నరక్షణమును జూచి యాశ్చర్యనిమగ్నుఁడనైతిని కాని, సైనికులం దనేకులు నిహతులైపోవుచుండుటను జూచి బ్రదికియున్నవారు రణపరాఙ్ముఖులగుదు రేమో యని బెదరుగదురుచున్నది'' అనిచెప్పెను.

ఇంద్రనాథునకు ముఖమెఱ్ఱవడిపోయెను. అతఁడు ప్రత్యుత్తరముగా ''మహారాజా! నాసైనికులకు శత్రువులమారొక్కని ముఖాముఖిని బోరాడుటనేర్పియుంటిని. కాని, రణభంగమును జేసి పారిపోవుట నేర్పియుండలేదు.'' అని విన్నవించుకొనియెను.

సంధ్యాకాలచ్ఛాయ కర్రిమకర్రిమముగ యుద్ధక్షేత్రము నావరింపఁదొడఁగెను. అయిననుజమత్కారమగు నావ్యూహము భంగముకాలేదు ! ఒకయశ్వికుఁడు పడినవెంటనే మఱియొకఁడువచ్చి యాస్థలమున నిలఁబడుచుండెను ! ఆతడు హతుఁడైనచో మఱియొకఁడు వచ్చి నిలుచును. ఆక్షేణి క్షీణమైనకొలఁదిని సైనికులయుత్సాహోల్లాసము లభివృద్ధిగొందుచుండెను. తనసైనికులు పలాయన మనుమాట యెఱుంగరని యిందర్రినాథుఁడు చెప్పినమాట యదార్థమైనది. శత్రువులు హతాశులై భయంకరగర్జనులను జేయుచు గడపటిసారిమరల నాక్రమణము సేయనారంభించిరి. ఆరెండువేలయశ్వికులొనరించిన యాభీషణగర్జనములు నలుదెసల నిండి యొకకోసుదూరమువఱకు వినవచ్చెను. ఒకేకాలమునంటిన యారెండువేలతురంగముయొక్క-యుబదవిక్షేపముచే నిఖిలతలము కంపితమయ్యెను. కాని, యాశబ్దము శ్రోతలఁగాని, యాపదనిక్షేపముచేఁగాని యింద్రనాథుని వ్యూహము కదలలేదు. కపింతముగాలేదు యుద్ధముసాంగమయ్యెను. ఆయపరూప వ్యూహముభంగముకాలేదు.

ఇంతలో నాకందకమునకు సేతువు నిర్మింపబడియెను. మహారాజు కందకమునుదాటి దుర్గములోనికిఁబోయెను. రాజు సేమముగ దాటిపోయెనని విని యిందర్రినాథునిసైనికు లొక్కసారిగ సింహనాదములనుజేసిరి. ఆసింహనాదములు శత్రుశిబిరములలోనికి వినవచ్చెను. శత్రువులెందుకొఱకు రెండువేలసైన్యము లాకస్మికముగాఁబంపిరో అట్టివారి యుద్దేశము వ్యర్థమయ్యెను.

ముట్టడింపవచ్చినవారు భగ్నమనోరథులై నిశ్శబ్దముగ శిబిరాభిముఖులై బయలుదేరిరి. మహారాజగుతోడనుమల్లు సేతువును దాటిపోవువఱకును నింద్రనాథుఁడు తదేకదృష్టితో నాతనిఁజూచుచుండెను. మహారాజు సేమముగ దుర్గములోఁబ్రవేశించినాఁడని తెలిసిన

పిమ్మట నింద్రనాథుఁడు తనగుఱ్ఱమునుండి దిగుటకుఁ బ్రయత్నించెను. కాని, యాతఁ డాకస్మికముగఁ గ్రిందఁబడిపోయెను. మరల లేవలేక పోయెను. ఆతని సైనికులాతనిని లేవదీయుటకై ప్రయత్నించిరి. శత్రు భల్లములచే నాతని వక్షము విశేషముగ గాయపడియుండెను. ఆగాయములనుండి ప్రవహించుచున్న రక్తముచే నాతని శరీరమంతయు దడిసిపోయి యుండెను. ఆతఁడు బలహీనుఁడై క్రుంగిమూర్ఛగొని నేలపైఁబడిపోయెను—

ఇంద్రనాథుని సైనికులలో నసేకు లాసేతువును దాటిపోయిరి. శత్రువులు వెడలిపోవుచున్నప్పు డింద్రనాథుఁ డాహతుఁడై పడిపోవుట నుజూచి యుల్లాసముతోఁ జీత్కారముసేయుచు వారాతనినెత్తుకొని శిబిరాభిముఖులై వెడలిపోయిరి. ఇంద్రనాథుఁడు బందీయయ్యెను.

ఇరువదియేడవ ప్రకరణము

బందీ

The soldier's hope, the patriot's zeal,
For ever dimmed, for ever crossed,
Oh! who shall say what heroes feel,
When all but life and honor's lost,
The last sad hour of freedom's dream,
And valor's task moved slowly by,
while mute they watched till morning's beam,
Should rise and give them light to die.
There's yet a world where souls are free
Where tyrents taint not nature's bliss,
If death that world's bright opening be,
Oh! who would live a slave in this?

Moore.

శత్రువు లింద్రనాథు నచేతనావస్థయందు బంధించి శిబిరమునకుఁ దీసికొనివచ్చిరి. చాలసేపైనపిమ్మట నింద్రనాథుడు మూర్ఛనుండి తేఱుకొనియెను.

ఇంద్రనాథుఁడు తెలివిగాంచిచూచెను. ఆతనిచుట్టును శత్రువులు కూర్చుండియుండిరి. ఆతని యెదుట నొకయుగ్రాసనమున 'మాసుమీ' కూర్చుండియుండెను. ఆతని కుభయపార్శ్వముల యందును నుహోమాన్యులగు నుగ్రూవులును, మంత్రులును, కూర్చుండియుండిరి. వారియందుఁ దోడరుసుల్లునియెడ విద్రోహులై వచ్చిన సేనానులగు తర్క నుహాసయయూనులుఁజూచుట నింద్రనాథుడు చూచెను. ఇంద్రనాథునకు వెనుకఁ గుఠారహస్తుఁడై జల్లాదు (ఉరితీయువాఁడు, కాక, ప్రాణ దండనయైన మనుష్యుని శిరస్సును ఛేదించువాఁడు) నిలుచుండియుండెను. ఆతఁడు తెప్పవేయకుండఁ దనప్రభువువైపునకుఁ జూచుచుండెను. ప్రభువుసూనని, కాక, సంజ్ఞయైనతోడనే బందీ శిరచ్ఛేదనముచేయుటకు సిద్ధముగానుండెను. ఇంద్రనాథు డించుకయునుభయపడలేదు. మాసుమీని తీవ్రదృష్టితోఁ జూచుచుండెను.

ఇంద్రనాథుఁడు తెలివిగాంచుటనుజూచి మాసుమీ గంభీరస్వరముతో "హిందూ! నీవు వీరపురుషుఁడవు. కాని, విద్రోహాచరణమును జేయుచుంటివి విద్రోహాచరణము నకు దండనము శిరచ్ఛేదము." అనియెను.

ఇంద్ర—(భీషణస్వరముతో) యోధుడు మరణమునకుభయపడఁడు. మీయిష్టమువచ్చినట్లు చేయవచ్చును. నేను విద్రోహకార్యములను జేయువాఁడనుగాను.

మాసుమీ యింద్రనాథుని యుగ్రభావమునుజూచి కొంచెమైన గోపింపక "నీవు తోడరమల్లునితోఁ జేరి వంగదేశపు జాగీరుదారుల పైఁబడి యుద్ధమునుజేయుట విద్రోహాచరణముకాదా?" అనియెను.

ఇంద్రనాథుఁడు మరల గర్వముతో "వంగదేశాధీశ్వరుఁడు సమస్తభారతవర్షమునకును నధీశ్వరుఁడైయున్న యగ్బరుపాదుషా కొఱకు విద్రోహులైయున్న జాగీరుదారులతో యుద్ధమును జేయుచున్నాఁడు." అనియెను.

అక్కడనున్న వారందఱును నింద్రనాథుఁడు తనమరణమును దానే తెచ్చిపెట్టుకొనియెననియు, మూసుమీఁ, యాతని శిరస్సును త్తరించుట కప్పుడే యాజ్ఞనిచ్చుననియు యోచించుకొనుచుండిరి. కాని మహానుభావుఁడగు మూసుమీఁ యసహాయుఁడైయున్న యాహిందువు నినిర్భయత్వమునుజూచి కుపితుఁడుగాక కేవలాహ్లాదితుఁడయ్యెను. ఆతఁడు ధీరభావముతో "వీరవరుఁడా! నీయుగ్రత్వమును క్షమించితిని. నీవీరత్వమునుజూచి యానందించితిని. కాని, నీవు వంగదేశపు జాగీరుదారులను విద్రోహులని చెప్పవలదు. మేము మొగలాయీ సంతతివారము. మేము వంగవిజేతలము. మీ బొబ్బులబలముచేత నీ దేశము జయింపఁబడినది. మేమీ దేశమునకుఁ బ్రకృతప్రభువులము." అనియెను.

ఇంద్ర—(మొదటివలెనేగర్వముతో) వంగదేశమును జయించినవారని నేనొప్పుకొనకుండుటలేదు. కాని, సమ్రాట్టగు నగ్బరుని ప్రతాపముచే మీరాజయమును బొందియుంటిరి. ఇప్పుడాసమ్రాట్టునకు వికోధముగా యుద్ధమును జేసి విద్రోహాచరణులగుచున్నారు. విధి విధానముచే విరుద్ధాచరణాసక్తులై సుందరమగు నీవంగదేశము నన్యాయముగా రక్తప్రవాహములఁ దేలునట్లు చేసితిరి.

మూసు—ఇంద్రనాథా! నీవు హిందువుఁడవు. హిందువులగు మీరు విధివిధానముపై భారమునుబెట్టి నిశ్చేష్టులై యుందురు. సాహసికులగు మొగలులు జేహమునఁ బ్రాణమున్నంతవఱకు నిశ్చేష్టులై యుండజాలరు. స్వాధీనతను వారొప్పుకొనఁబోరు.

ఇంద్ర—పఠానులుగూడ నిట్టిమాటలనే చెప్పచుండెడివారు ఇప్పుడాపఠానులరాజ్య మెక్కడనున్నది? డిల్లీసమ్రాట్టునకు విరోధముగ మీరు యుద్ధమును జేయుటవ్యర్థము. వ్యర్థముగ వంగదేశమును రక్తనదులలో ముంచివైచుచుంటిరి.

మాను—హిందూ! నీజీవిత మరణములు నాచేతియందున్నవి నీవు నాయెదుట నింతటిశూరుడుట కెంతటిధైర్యముతో నుంటివి? నీకుఁ బ్రాణములపై నాశలేదా?

ఇంద్ర—నాకుఁ బ్రాణములపైఁ జాలగనాశయున్నది. కాని, మీచేతికిదొరకినప్పుడే నాప్రాణములపై నాశనువదలుకొంటిని.

మాను—ఎందువలన?

ఇంద్ర—సాహసికుఁ డగుపురుషుఁడు శత్రువునుజయించును. తన పక్షమునకు జయమునిశ్చయమని తెలిసియున్నయాతఁడు శత్రువును జయింప జాలఁడు. కాని, తనవిజయమునకు సంశయించుచున్న యాతఁడుమాత్రము శత్రువునెప్పటికిని జయింపఁడు.

చాలసేపుమాటలాడుచుండుటచే బలహీనమైయున్న యింద్ర నాథునిశరీరము క్రమముగ నవశమగుచుండెను. అందువలన నాతని వక్షమునఁదగిలిన గాయములనుండి మరల రక్తము ప్రవహించుటకుఁ బ్రారంభమయ్యెను.

మాను—(క్రోధాంధుడై) పామరుఁడా! కౌశలవాక్యములతో జీవితాపణమును బొందుట కాసింపఁబోకుము.

ఇంద్ర—(మొదటివలెనే గర్వముతో) నేనెట్టియాశను వెట్టుకొనియుండలేదు. జల్లాదువేగముగఁ దనకార్యమును ముగించుకొనవలయుననియే నాయాశ

కాని, జల్లాదుభీషణమగు తనకార్యమును జేయవలసిన యావశ్యకమగపడలేదు. ఇంద్రనాథుని గాయములనుండి వచ్చుచున్నరక్త

ప్రవాహము క్రమముగ హెచ్చయ్యెను. అందువలన నాతని శరీరము వేగముగ నవశమైపోయెను. మరల నాతఁడు చేతనరహితుఁడై నేలపైఁ బడిపోయెను.

నూసుమీహృదయస్వభావము కఠినమైనది కాదు. బలహీనుఁడై, చేతనరహితుఁడై పడియున్న యాతనిశిరస్సును ఖండించుట కాతఁడాజ్ఞయెసఁగలేదు—ఇంద్రనాథుని కారాగారమునకుఁ దీసికొని పోవలయునని యాజ్ఞ యిచ్చెను.

ఇంద్రనాథుని కారాగారమునకుఁ దీసికొనిపోయిరి.

ఇరువదియెనిమిదవ ప్రకరణము

రమణీవీరత్వము

The midnight passed, and to the massy door
A light step came-it Paused is moved once more.
Slow turns the grating bolt and sullen key—
Tis as his heart foreboded—that fair she!

Byron.

ఇరుకుగనున్న చీఁకటి చెఱసాలలో నొక వీరపురుషుఁడు గడ్డి ప్రక్కపైఁ బరుండియుండెను. ఆ చెఱసాలకుఁ గొనఁసున్న గవాక్షము గుండ రేఖాకృతిగ నించుక వెలుఁగ గగపడుచుండెను. ఆ యంధకారరాశియం దాసన్నని వెలుఁగు స్పష్టముగాఁ గానవచ్చుచుండెను. అసంఖ్యాకములగు నణువులును, అణువులవలెనున్న తెక్కల పురుగులును నా వెలుతురులో నాడుచుండెను. అటునిటు తిరుగుచుండెను. మీఁదికిపోవుచుండెను. క్రిందికి దిగుచుండెను. ఒకసారి వెలుఁగులో నగపడును. వేఱొకసారి చీఁకటిలో లీనములై పోవును. ఒకటిరెండు

చిన్నిచిన్ని పక్షులు వచ్చి గవాక్షములోఁ గూర్చుండును. మరల నెగిరిపోవును అవి బందాలు (చెఱపెట్టఁబడినవి) కావు. తెక్కలను విప్పుకొని చెట్టుచుండి చెట్టున కెగిరిపోయి కొమ్మలపై గూర్చుండును. అందందుఁ దిరుగును. జగత్సంసారము నందును, ఆకాశమండలము నందును భ్రమణము సేయును. తృణశయ్యపైఁ బరుండి యావీర పురుషుఁ డాగవాక్షమువంకఁ దదేకదృష్టితోఁ జూచుచుండెను. అంధ కారమునం దున్న లతాపల్లవము బాహువులను విస్తరించుకొని వెలుఁగునై పునకుఁ దిరుగునట్లు బందీకన్నులు గవాక్షమునై పునకుఁ దిరిగియుండెను. ఆబందీ చింతించుచున్న దేమి? ఆవెలుతురులో నెగురు చున్న యణువులఁ జూచుచున్నాఁడా? గవాక్షమునుండి వచ్చి కూర్చున్న పక్షులు మరలఁ దమపక్షములను విప్పుకొని పాతిపోవుటను జూచి వానితోఁ దానును దన మానసపక్షములను విప్పుకొని సుందర మగు నీ జగత్సంసారమునందును అనంతమగు నా నీలాకాశమునందును విహరించుచుండెనాయేమి?

ఇంద్రనాథుఁ డట్టివానిని గూర్చి చింతించుచుండుటలేదు. ఆతని హృదయమునందు మఱియొక చింత యుద్రేకించియుండెను. ఇంద్ర నాథుఁడు యోధునకు మరణమునందు భయములేదు. కాని, తాను మరణించినచో నితరులకుఁ క్లేశము కలుగునను చింతచే నాతఁ డస్థిరుఁడై యుండెను. ఆతనితండ్రియును బుణ్యాత్ముఁడునగు నగేంద్ర నాథుఁడు వార్ధక్యమున నేకపుత్రుని మరణవార్త విన్నచో బ్రాణములను విడుచును. నగేంద్రనాథునకు మఱెవ్వరును లేరు. భార్యలేదు. కూతుండ్రులేరు. మఱియొక కుమారుఁడులేఁడు. ఆ వృద్ధుఁడీ యేకపుత్రుని జూచికొని జీవములను నిలుపుకొనియుండెను. అట్టికుమారుని మరణవార్తను విన్నచో, నగేంద్రనాథుఁడు ప్రాణ త్యాగమును జేయును. ఈ పుత్రకుఁడును లేకుండఁబోయినచో నాతని గృహము శూన్యమైపోవును.

మతీయు, నేమియు నెఱుఁగని బిడ్డ—ప్రేమవిహ్వలయగు నా సరళ—సహాయహీనయు, సంపత్తిహీనయు, కుటీరవాసినియు నగు నాసరళ-ఆమెగతియేమి కావలసినది? ఇంద్రనాథుఁడేడవపూర్ణిమలోపల వెనుదిరిగివచ్చెదనని చెప్పియుండెను. ఏడుపూర్ణిమలును జరగిపోవును. ఆబాలిక యాశానేత్రములతో నెదురుచూచుచుఁ బుదకుఁ గన్నులను మూసివైచును. జీవనాభావముచే బరిస్ఫుటముకానిపూవువలెఁ బెదవులు గదపకుండ మౌనముగా నకాలమందు వాడిపోవును—చింతాపరంపరచే నింద్రనాథునితల తిరిగిపోవుచుండెను. కన్నులు దృష్టిశూన్యములయ్యెను. అప్పుడాతఁడు "భగవానుఁడా! నీయిష్టమువచ్చినట్లు చేయుము. విధివిధానమున జరుగవలసినది జరుగనిమ్ము. ఆచింతాయాతనను నేనిఁక సహింపఁజాలను" అని యనుకొనియెను.

శత్రువులలో నింద్రనాథునిగాయమునకుశుశ్రూషచేయువారెవ్వరును లేరు. కారాగృహద్వారమునఁ గావలివాఁడు భిన్నహస్తుఁడై నిశ్శబ్దముగ రేయుంబవలు జాగరూకుఁడైయుండెను. పగలుగడచిన పిమ్మట సంధ్యాకాలమున నొకబ్రాహ్మణుఁడు నిశ్శబ్దముగావచ్చి యాహారపదార్థములను, దెచ్చిపెట్టును. భోజనమైనపిమ్మట నొకదాసి మెల్లగవచ్చి భోజనముచేసినస్థలమును బాగుచేసి వెడలిపోవుచుండును వారిరువురుతప్ప వేఱొకరికి మఱెవ్వరును వచ్చుటలేదు. అట్టిశత్రుశిబిరమునందుఁగూడ నింద్రనాథునకొక బంధువుండుట యాతని యదృష్టవిశేషమనిచెప్పవలయును. సంధ్యాసమయమునవచ్చి చెఱశాలనూడ్చి బాగుచేయుచుండు నాస్త్రీ యింద్రనాథుని దుఃఖమునందు యథార్థదుఃఖినియై యుండెను. ఆమెప్రత్యహమును నిశ్శబ్దముగవచ్చి తనపనిచేసికొని చల్లగావెడలిపోవుచున్నదనుమాట నిజమే. కాని, యావీరునిదుఃఖమునుజూచి లోలోననే కన్నీటిని గ్రుక్కుకొనుచుండును. నిర్దయులగుశత్రువులు బందీయగునాతనిఁ జాలఁగష్టపెట్టుచుం

డిరి. పరుండుటకుఁగొంచెము గడ్డినిమాత్రముపడవైచిరి. ఆదాసి యింద్రనాథునికొఱకు తెచ్చినతనవస్త్రము నాగడ్డిపైఁబఱిచి వెడలిపోవుచుండును. శత్రువు లింద్రనాథునకుఁ బగటిపూటనొకసారిమాత్రమపకృష్టాహారమును బెట్టుచుందురు. దాసితా ననాహారిణియై నానావిధములగు పథ్యపదార్థములను దీసికొనివచ్చి యాతనికిఁ బెట్టుచుండును. శత్రువు లింద్రనాథునకుఁ జికిత్సనుజేయించుటలేదు—దాసి యాతని గాయములనుకడిగి మరలఁదెల్లనిగుడ్డతో వానినిగట్టుచుండును. ఆవిధముగనే సరియైనయౌషధమును దీసికొనివచ్చి యిచ్చుచుండును. ఆసపర్యలచే నింద్రనాథుని గాయములు మానఁదొడగెను. ఆత డాదినమునకాదిన మారోగ్యమును బొందుచుండెను. ఇంద్రనాథుఁడు తఱచుగఁ దనయోచనలచే వ్యస్తుఁడగుచుండును. కాని యాదాసి ప్రీతిపురస్సరమగు పరామర్శనుజూచి ముగ్ధుఁడగుచుండును. ఆచెఱసాలచీఁకటిలో బాగుగజూచుటకు వలనుగాకుండెను. మాటాడఁబోయినచో, దాసి కావలివానినైపునకుఁ జేతినిజూపుచు నాతనినూరకుండుమని సంజ్ఞసేయుచుండును. ఇంద్రనాథుఁ డీరీతికుండి మరలఁదనచింతచే నభిభూతుఁడగుచుండెను.

కావలివారలాదాసి స్వాభావికమగు మమతను బరామర్శనుజూచి యామెనువెక్కిరించుచు "ఏమేబీబీ! నిగ్నాహిందువు పెండ్లియాడునాయేమి?" అని యెగతాళి చేయుచుండిరి. వారిపరిహాసోక్తులకాదాసి విరక్తినొందక నమ్రభావముతో వారికిఁదగినప్రత్యుత్తరమును జెప్పుచుండును. అప్పుడప్పుడామె వారలకు సురనుదీసికొని వచ్చియిచ్చుచుండును. ఆకారణమునఁ గావలివారాదాసినిజూచినప్పుడెల్లసంతుష్టచిత్తులగుచుందురు: రాత్రియంతయును మేలుకొనికావలికాయువాఁడు పగటివేళ నవప్రస్ఫుటితపద్మమువలె సుందరియైయున్న యాదాసినిగూర్చి భావించుకొనుచుందురు నిలుచున్నపాళమునఁ గునికిపాటు

లను బొందుచుఁ భానదాయినియగు నామెపాత్రను స్వప్నములోఁ గాంచుచుండుదురు.

నేటిరాత్రి కావలిగాయు నిరువురు కావలివాండ్రకు సురను దీసికొనివచ్చి యిచ్చెదనని యామె యొప్పుకొనియుండెను. రాత్రి ప్రథమయామము ముగిసెను. అదాసి సురను దీసికొనివచ్చి వారికిచ్చెను. అప్పుడు కావలివారిరువురును బరమానందమును బొందిరి. క్రమముగా మత్తులకెక్కెను. రాత్రిరెండవజాములోపల కావలివారిరువురును మంచముక్కి మేనులెఱుంగకుండఁ బడిపోయిరి, వారికి మరల భానపాత్రనుగూర్చి నస్వప్నమే వచ్చుచుండెను. దాసి చెఱసాలలోనికిఁ బోయెను.

చెఱసాలలో నావీరపురుషుఁడు తృణశయ్యపై నిద్రించుచుండెను. ఇంద్రనాథునిలలాటము పరిష్కారమైయుండెను. ఓష్ఠమున మందహాసచిహ్న మగపడుచుండెను—ఆదుఃఖసాగరమునందు సుఖస్వప్నమును గనియెనాయేమి? నాఁడుపూర్ణిమయనియు, నాటియుద్ధమునఁ దాను జయమునంటినట్లును, జయమునుబొంది రుద్రపురమునకుఁబోయినట్లును, చాలకాలమైనసిమ్మటఁ దనహృదయేశ్వరియగు సరళనుబొంది యామెకుఁ దనహృదయమున స్థానము నిచ్చినట్లును, ఆమె యానందభాష్పములచేఁ దనవక్షస్థలమంతయుఁ దడిసిపోయినట్లును, అతఁడొకస్వప్నమును గనియెను—ఆకస్మికముగ నాతనికి నిద్రాభంగమయ్యెను. కన్నులను విప్పిచూచెను, ఆతని తృణశయ్యాపార్శ్వమున నిజముగ నొకయువతి కూర్చుండి యేడ్చుచుండెను—ఆకారాగృహదాసి నిశ్శబ్దముగా నక్కడఁగూరుచుండిదరవిగళితాశ్రుధారను విడుచుచుండెను.

ఇంద్రనాథుఁడు వడఁకెను. ఆతనిశరీరము గగుర్పొడిచెను. అదాసి దయయును, మమతయును జూచుచున్న యాతనిహృదయము

ద్రవీభూతమయ్యెను—ఆతఁడు కన్నీటి నాపుకొనఁజాలక పోయెను. పిమ్మట నామెనుగూర్చి 'ఈనిర్భాగ్యునినుఃఖమునందు నీవెందులకు దుఃఖినివగు చుంటివి? నాకిఁక బ్రాణములపై నాశలేదు. పరమేశ్వరుఁడు నిన్ను సుఖవతినిగాఁ జేయుఁగాత!' అనియెను.

దాసి ప్రత్యుత్తరముసీయ లేదు. సిరవయ్యెయేడువఁదొడఁగెను. ఇంద్రనాథుఁడు మరల 'నాయీకష్టకాలమున నీవు నాపై యెమతను జూపించియుంటివి. అందుకొఱకు జగదీశ్వరుఁడు నిన్ను సుఖవతిని జేయును—నీకేమైన బహుమానము నీయవలయునని తలంచితిని గాని నాయొద్దనిప్పు డేమియును లేదు. నేను బందీనైయుంటిని. ఈసువర్ణాంగుళీయకమును దీసికొనుము. నాకష్టదశయందు నాకనేక విధోపచారములను జేసి నన్నాదరించితివి. ఱేపటిదినమున ముసల్మానులచే నేను మరణించిన పిమ్మట నాయుంగరమును [illegible]చికొనుచు నప్పుడప్పుడు నన్ను స్మరించుకొనుచుండుము' అని చెప్పెను.

దాసి చాలసేపటివఱకును నేమియును మాటాడక యధోవదనయై కన్నీరువిడుచుచుండెను. తుదకుఁ జేయిచాచి యాయుంగరమునుదీసికొని మాటాడకుండఁగనే దానిని దనకంఠమునందున్న కంఠమాలలోఁ గట్టుకొనియెను. కొంచెముసేపైనపిమ్మట కన్నీటిని దుడుచుకొని యస్ఫుటస్వరముతో 'సైనికవరా! నీవు నావిషయమున సంతుష్టుడవైతివి. నావిషయమున సదయుఁడవైతివి. అందులకుగుఱుతుగా నీయుంగరమును దీసికొంటిని. అందులకు గుఱుతుగా నేనుబ్రదికియున్నంతవఱకును దీనినిధరించుచుండెదను. సేనాపతియగు నింద్రనాథుఁడీదాసిని మఱచిపోయెనాయేమి?' అని చెప్పెను.

కోకిలస్వరసదృశమగు నామె కంఠస్వరము నాలించి యింద్రనాథుఁడు చకితుడయ్యెను. ఆతడాకస్మికముగఁ బ్రక్కపైనుండి లేచికూర్చుండెను. ఆతఁడు వనగ్రామమునందలి మహేశ్వరమందిరమునం

దొకసారి యాస్వరమును వినియుండెను. గంగానదీవక్షమున నాస్వర మునుమరియొకసారి వినియుండెను గంగాజలమున మునిగిపోవుచున్న సమయమున నింద్రనాథు నుద్ధరించినయాస్త్రీ——అవిమలదాసీవేషము నుధరించి శత్రువుల శిబిరమునుండి, యింద్రనాథు నుద్ధరించుటకు మరల వచ్చియుండెను.

చింతాతరంగమాలిక లింద్రనాథుని హృదయమున నుచ్చ లితములగుచుండెను. ఆతనిహృదయ ముబ్బిపోయెను. కన్నులురెం డును నీటిచేనిండిపోయెను——తుదకాతఁడు విమలచేతులను బట్టుకొని కరుణమయమగు కంఠస్వరముతో నిట్లనియెను——''మానుషివో కాక దేవివో? నీవెవ్వరైనదియు నేనెఱుంగను. కాని, యాపత్కా లమున నీవునాకుఁ జిరసహాయవై యుంటివి. విపత్పూర్ణ మగు నిశత్రు శిబిరమునకు నన్నుద్ధరించుతలంపున నీవొక్కతెవే వచ్చియుంటివా? నిన్ను దాసిగాభావించి నీతో మాటాడియుంటిని. నీవు నాజీవనదానమును జేసితివని తుచ్ఛమగు ద్రవ్యమును నీకు బహుమానముగ నీయఁబోయితిని. నాయీసకలాపరాధములను దయయుంచి క్షమించెదవా?''

ఇంద్రనాథునిమాటలు విమల చెవులలోఁ బడియెను——ఆతని హస్తస్పర్శచే నామెశరీరము కంపించెను——గాత్రము కంటకితమయ్యె ను. కాని, విమల ప్రత్యుత్పన్నమతి. ధీర. ప్రయత్నముతో నామె తనహృదయమును గుమురుపఱచుకొని, మెల్లమెల్లగ నింద్రనాథుని చేతినుండి తనచేతిని విడిపించుకొని ధీరస్వరముతో నిట్లనియెను—— ''నీయపరాధమేమియును లేదు. నేను దాసీవేషమున వచ్చియుం టిని. అందువలన నీవు నన్ను దాసిగాభావించి యధేష్టముగ సౌజ న్యమును జూపించితివి. నీవు నాకిచ్చిన బహుమానము నాజీవము

న్నంతవఱకు నాహృదయమునందు ధరించుకొనియెదను. నేడు నీవు చూపిన యీస్నేహభావమెప్పుడును స్మరణయందుండును. కానీ, యిప్పుడామాటలన్నియును జెప్పుటకు సమయముకాదు. మఱియొక సంగతిని గూర్చి మాటాడుటకు నీయొద్దకు వచ్చియుటిని. నీయుద్ధారణమున కుపాయమును యోచించుకొని వచ్చియుంటిని. నీ వీస్త్రీయుడుపులను ధరించుకొని వెడలిపొమ్ము. కారాగారరక్షకులు చైతన్యశూన్యులై పడియున్నారు. కారాగారము వెలుపల సైనికులెవ్వరైనఁ జూచియడిగినచో నేను బికారిని. దాసిని.'' అనిచెప్పి వెడలిపొమ్ము.

ఇంద్రనాథుఁడామాటలనువిని స్తంభితుఁడయ్యెను. విమల సాహసమును స్థిరసంకల్పమునుజూచి విస్మితుఁడయ్యెను. కానీ క్షణమాత్రము యోచించినపిమ్మట నాతఁడు ''దేవీ! క్షమింపుము. నేను నిన్ను విపదంబుధిలోఁ ద్రోసివైచి పలాయనమగుట కిష్టపడువాఁడను గాను నీవు నన్నివిధముగాఁ దప్పించితివని తెలిసినచో నృశంసులగు శత్రువులు నిన్ను నిలుచున్నపాళమునఁ జంపినైతురు.'' అనియెను.

విమ—నాకొఱకుఁ జంతింపవలదు. నాయుద్ధారణమున కుపాయమున్నది. నేనుద్ధరింపఁబడకపోయినను హానిలేదు. నాకొఱకుఁ జింతించువాఁడను, నాకొఱకు శోకించువాఁడను, ప్రపంచమునందు నేఁచ్చుమందిలేరు. అనంతసాగరమునందొకజలబిందువు లీనమైపోవునట్లు జగత్సంసారమునం దొకయభాగినిమరిణ మశ్రుతమై యలక్షితమై పోవును. నీవు యశస్వివి. క్షమతాశాలివి వీరపురుషుఁడవు. నీవు సుఖముగానున్నచో నసేకులుసుఖులై యుందురు.

ఇంద్రనాథుఁడు విమలను దీర్ఘదృష్టితోఁ జూచుచుండెను. తుదకాతఁడు ధీరభావముతో ''దేవీ! నీవు నాయుద్ధారమునకై ప్రయత్నించినందుల కాజన్మమును నేను నీకు బాధ్యుఁడనైయుండెదను

కాని, నిన్నిస్థలమునంగుంచి నేను కారాగారమును విడిచిపోఁజాలను. ఇఁక నన్ను బలవంత పెట్టవలదు.'' అనియెను.

ఈసారి విమల పరాభూతయయ్యెను. ఆమె యనేకములగు ననునయవచనములను జెప్పుచు నాతని ననురోధించెను. అనేక కారణములను జూపెను. ఎట్లును నావీరపురుషుని మనసును ద్రిప్పలేక పోయెను. ఇంద్రనాథుఁ డన్నింటికి నొక్కటియే యుత్తరమును జెప్పుచుండెను.

''ఎన్నఁటి నాకొకసారి ప్రాణదానమునుజేసి మరల నీకష్టమునుండి తప్పించుటకు యత్నించుచున్నదో, అట్టియామెను విపదబుధిలోఁబడవైచి నన్ను తప్పించుకొనిపోవుమని ప్రార్థించుట తగదు. అట్టి యుద్ధారమువలన—అట్టి జీవనమువలన—నాకుఁ బ్రయోజనములేదు.''

విమ—(అతి కష్టముతో) విరహపురుషా! నీకిఁక వ్యవధిలేదు. నిర్దేనగాకాంక్షణి యగు సరళ యిప్పుడు చతురోపేష్టితో దుర్గమునం దాబద్ధయెయున్నది. నెంతనే నీవక్కడకుఁ బోయి నీవామె నుద్ధరింపకున్నఁగో దురాత్ముఁడగు నాశకుని యామెను దనభృత్యునకిచ్చి పెండ్లి చేయును.

ఇంద్రనాథుఁ డొకస్మికముగ వజ్రాహతపనవలె నిస్పందుఁడయ్యెను. ఆతని శరీరమంతయుఁ గంపితమయ్యెను. లలాటమున స్వేదబిందువులు పొడసూపుచుండెను. నిమిల సమస్తవ్యాపారము నాతని కెఱింగించెను. ఇంద్రనాథుఁడు మాటాడకుండ నంతయును వినియెను. ఆతఁడు తన హస్తమున లలాటమునుంచుకొని యధోవదనుఁడై నీరవుఁడై యుండెను. ఆతని తలనరము లుబ్బిపోయెను. కన్నుల నగ్నిస్ఫులింగములు రాలుచుండెను.

చాలసేపైనపిమ్మట నింద్రనాథుఁడు తలను బైకెత్తి ''భద్రా! నీమాటయే నెగ్గినట్లయ్యెను. నేను బయలుదేరిపోయెదను. కాని, నీ నొక ప్రతిజ్ఞను జేయవలయును''అనియెను.

విమ—ఏమిప్రతిజ్ఞ ?

ఇంద్ర—నేటిదినమున నీవు పట్టువడినచో, నృశంసులగు శత్రువులు నీకు మరణదండనమును విధించినచో, నీవు మాసుమిత్రుల యొద్దకుఁ బోయి మూఁడుదినములవఱకును నవకాశము నీయవలయునని వేఁడుకొనవలయును. అట్లుచేసెదనని శపథము చేయుము. నే నాతని స్వభావము నెఱుంగుదును. ఒక యబల వేఁడుకొన్నచో నాత డంగీకరింపకపోఁడు. మూఁడుదినములలో ననేకఘటనలు సంఘటింపవచ్చును.

విమల యట్లు చేయుట కొప్పుకొనియెను.

పిమ్మట విమల యింద్రనాథునకు స్త్రీవేషమును వైచెను. ఇంద్రనాథుఁడు తన క్రొత్తిరూపును జూచుకొని నవ్వుకొనియెను. మరల విమలనుజూచెను. అతఁడు ద్వేగముతో విమలచేతులను బట్టుకొని "భద్రా! రెండుసారులు నీవు నాప్రాణములు కాపాడితివి. జగదీశ్వరుఁడు నీకు మేలుచేయునుగాక! నేనిఋణమును దీర్చుకొనుటకుఁ బ్రయత్నించెదను" అనియెను. ఆమాటలను జెప్పుచున్నప్పటి యింద్రనాథుని వేఁడినిట్టూర్పులు విమల భాలతలకు సోకెను. ఆతని యధరోష్ఠము లామె కరపల్లవముల స్పృశించెను—గాలిచేఁ గొట్టఁబడిన తరుపత్రమువలె విమల శరీరము వడఁకెను. ఆమె తనులతయవశమయ్యెను. ఒకని నిమిషములో నింద్రనాథుఁడదృశ్యుఁడయ్యెను. విమల తనముఖమ్ముపైనున్న ఘర్మాంబువులను దుడిచికొని యంధకారి మయమగు నా కుటీరమునందుఁ జదికిలఁబడియెను—నిశాజగతి మున్ముందాంధకారముచే మూయఁబడియుండెను.

---

*

ఇరువదితొమ్మిదవ ప్రకరణము

పురుషనివీరత్వము

Heard ye the din of baffle bray,
Lance to lance and horse to horse.
Grey.

ఇంద్రనాథు నాకస్మికముగా దమ శిబిరమునందు గాంచిన యంతని సైనికుల విస్మయాహ్లాదములకు పారములేదు. కాని, యింద్రనాథుడు గంభీరస్వరముతో ''నన్నెవ్వరు నెట్టి ప్రశ్నయును వేయవలదు. నాయశ్వికులందఱు నస్త్రశస్త్రములను దీసికొని సిద్ధముగా నుండుడు. ఈ నిమిషమునసే శత్రువుల శిబిరములను ముట్టడించెదను''అనియెను.

సైనికులందఱును విస్మయాపన్నులైరి. కాని, వారెవ్వరు నా విషయమును గూర్చి ప్రశ్నింపలేక యాజ్ఞాప్రకారము రణమునకు సంసిద్ధులైరి. వారు సంసిద్ధులగు లోపల నింద్రనాథుడు భగవంతుని గూర్చి ధ్యానించుచుండెను. అతడు సాష్టాంగపడి ''ఓభగవానుడా! నేటివలె నసమసాహసకార్యమునందు నేనెప్పుడును దగులొకొని యుండలేదు. నీవిప్పుడు ప్రసన్నుడవైనచో నాకు జయమును గలిగింపుము! నాకుపకారమును జేసిన యీమె నుద్ధరించినసిమ్మట నేను మరణించినను హానిలేదు''అని ప్రార్థించెను.

రాత్రి మూఁడుజాములయ్యెను. చంద్రుడస్తమించెను. ప్రపంచకమంతయును గాఢాంధకారమయమై యుండెను. ఆకాశమునం దొకటిరెండు నక్షత్రములు కనఁబడుచుండెను. కాని, మరల మేఘరాశి క్రమ్ముకొనుటచేఁ జీకటులపైఁ జీకటులు క్రమ్ముకొనియెను. మధ్యమధ్య కీచురాలనిస్వనము వినవచ్చుచుండెను. సమీప

మునంగునున్న గంగాకల్లోలశబ్దము శ్రుతిగోచర మగుచుండెను. గంభీర మగు నాగాఢాంధకారమునం దింద్రనాథుని సైన్యము నిశ్శబ్దముగా శత్రుశిబిరాభిముఖమై బయలుదేరెను.

కొంచెముదూరము పోవునరి కొక వెలుగగపడియెను. ఆవెలుగొకసారి యగపడును. మరియొకసారి మాయమైపోవును. ఇంద్రనాథుడక్కడ నిలుచుండి దూతనొకని నాదిక్కునకుం బంపించెను. దూత నిశ్శబ్దముగా ముందునకుం బోయి మెల్లగ వెనుదిరిగివచ్చెను. ఆతడు "శత్రువుల రక్షకసైనికులు నలువురక్కడ గావలి కాయుచుండిరి" అని చెప్పెను. ఇంద్రనాథుడు పదిమంది విలుగాండ్రను బిలిచి, ముందునకుం బోవలయుననియు, అక్కడి రక్షకసైనికులలో నొక్కరైనం బ్రాణములతోం బాటిపోయినచో, శత్రువుల కీవార్త తెలిసి మిమ్ములను జంపివేయుదురనియు, కావున నందుల కవకాశ మీయరాదనియు, బోధించి ముందునకుం బోవుట కాజ్ఞయొసంగెను. ఆ పదిమంది విలుకాండ్రును మెల్లమెల్లగ ముందునకు జరగిపోయి యొక ముహూర్తములో నాలుగురు రక్షకసైనికులను భూదేవి కర్పించివైచిరి. ఇంద్రనాథుని సైన్యము ముందునకు జరగిపోవం దొడంగెను.

ముందుగూడ నాలుగైదుచోట్లం గాచుకొనియున్న రక్షకులు వెనుకటివలెనే యీవిలుకాండ్రు శరములపాలై మరణించిరి. కొలదిసేపటి లోనే యింద్రనాథుని సైనికులు శత్రువులకందకమునొద్దకుం బోయిరి. ఇంద్రనాథుని యాజ్ఞాప్రకారము సైనికు లాకందకమును దాటిరి,

కందకమున కావలనున్న ముసల్మాను లాకస్మికముగ శత్రు వులజూచి రణసన్నద్ధులు కాజొచ్చిరి. కాని, వారు సంసిద్ధు లగుట కుముందే యింద్రనాథునిసైనికులు కందకమునుదాటిపోయి వారిని జిదుకఁగొట్టి దూరముగఁ దరిమివైచిరి. ఇంద్రనాథుఁడు కందకమును

సంరక్షించుటకుఁ గొందఱు సైనికుల నక్కడనిలిపి తనతోఁ నేబదిమంది సైనికులనుదీసికొని యూర్ధ్వశ్వాసముతోఁ గారాగారమువైపునకు వేగముగఁబోయెను.

కారాగారద్వారమునకు నెలుపలఁ గొందఱుసైనికులు కావలి కాయుచుండిరి. ఇంద్రనాథుఁడు కారాగారమున దప్పటికిని బద్ధుఁడై యుండెనని యనుకొనుచుండిరి. ఆకస్మికముగ నింద్రనాథుని వజ్రనాదమునువిని, ఇంద్రనాథుడు కారాగారద్వారమునాక్రమించుటనుజూచి. వేగముగఁ బాఱిపోయిరి. ద్వారమునం దింద్రనాథుడు మొదటజూచి యున్న కావలివాండ్రిద్దఱు నప్పుడుగూడ సురాపానమత్తులై యచేతనులై యల్లెపడియుండిరి. వారియొద్ది దీపము వెలుఁగుచుండెను. ఇంద్రనాథుఁడా దీపమును జేతఁబట్టుకొని యింటిలోనికిఁబోయి చూచెను. చీఁకటిగానున్న యాయింటియందు నగ్నిపై విమల శాంతదేహలత లంబాయమానముగఁ బడియుండెను. కన్నులు మూసికొనియుండెను. విశ్వాసప్రశ్వాసములచే నామెవక్షోభాగము క్రిందికిని మీఁదికిని చలించుచుండెను.

ఇంద్రనాథుఁ డక్కడికివచ్చి మూహూర్తకాలము సజలనయనుఁడై భగవంతుని ధ్యానించుచుండి యాతనికి వందనమాచరించెను. పిమ్మట నొకనిమిషములో శీర్ణమైయున్న యాదేహలతను దృఢశయ్యతోఁ గూడ నెత్తికొని యావలికివచ్చెను — కొలఁదిసేపటిలోనే విమల మేలుకొని యింద్రనాథునిఁ జూచి 'సేనాపతి యింద్రనాథుడు నన్ను ధర్షించుటకై వచ్చియున్నాఁడా? భగవంతుడు నిన్నుఁగాపాడుగాక! నేను మరణించుటకు నిశ్చయించుకొంటిని. మరణకాలమందు జనకుని చూడలేదనుకొఱతచేఁ బ్లేశపడుచుంటిని. సేనాపతీ! నన్నుద్ధరింపుము! మఱియొకసారి పోయితండ్రిని జూచెదను' అనియెను.

ఆకాతరస్వరమును వినుటచే నింద్రనాథునికన్ను లశ్రుప్రపూర్ణములయ్యెను. కాని, యప్పుడు ప్రత్యుత్తరమునిచ్చుట కవకాశము

లేదు. ఇంద్రనాథుఁడు గుట్టముసెక్కెను. క్షీణించియున్న యాఁవిమలను బిడ్డనెత్తికొనినట్లేయెత్తికొని తనవెనుకఁగూర్చుండ బెట్టుకొనియెను—ఆమె పడిపోకుండఁ దననడుకట్టునువిప్పి దానిచే నామెను దనశరీరమునకు భద్రముగాఁ గట్టుకొనియెను.

ఇంద్రనాథుఁడు కందకమునుగాయుటకు నిలిపియుంచిన తనసైనికులయొద్దకు వచ్చి కలిసికొనియెను. నాలుగుదిక్కులనుండియు గారుమబ్బులవలె మూఁడునాలుగువేల శత్రుసైనికులు శరాసనధారులై వచ్చుచుండిరి—ఇంద్రనాథుఁడు సైన్యసమేతుఁడై దుర్గాభిముఖుఁడై వేగముగ గుట్టము నుడాయించుకొనిపోవుచుండెను. శత్రుసైనికుల సమీపించుసరి కాతఁడు మాంగీరునకుఁ బోయిచేరెను.

శిబిరమందిరమంతయు జయజయశబ్దములతో నిండిపోయెను. ఇంద్రనాథుఁడు చెఱసనుండి విడుగడయయ్యెననియు, పోయిశత్రువులనుగొట్టివచ్చెననియు, నాతఁ డేనూఱాశ్వికులతోఁబోయి కందకమును దాఁటి శత్రుశిబిరము సర్వనాశనముచేసివచ్చెననియు, నందఱును జెప్పుకొనసాగిరి. మొగలాయిసైనికులందఱు నుల్లాసోన్మత్తులై యీమాటలనే చెప్పుకొనుచుండిరి. తోడరుమల్లు సంప్రీతుఁడై యింద్రనాథు నాదరభావముతో నాలింగనముచేసికొనియెను. ఇంద్రనాథుఁడు విడుగడయైన విషయమునుగూర్చి యడుగులకెవ్వరికి నవకాశము లేదు.

కేవలము స్వల్పసైనికులుతక్క విమలవిషయము నెవ్వరు నెఱుంగరు. విమల నాఁటిరాత్రియే తండ్రిగృహమునకు వెడలిపోయెను—

ముప్పదియవ ప్రకరణము

పాపమునకుఁ బ్రాయశ్చిత్తము.

Out ! Out Brief candle !

Shakespeare.

వెనుకటిప్రకరణమునందుఁ జెప్పినఘటనావిశేషములు సంఘటిల్లిన మూఁడునాలుగు దినములైనపిమ్మట నొకనాఁటి సాయంకాల సమయమునందు మహారాజగు తోడరుమల్లును, ఇంద్రనాథుఁడును, దుర్గప్రాచీరముపైఁ బ్రచారముసేయుచుండిరి. వారిరువురును, జాల సేపటి వఱకును మాటాడుచుండిరి.

రాజు—ఇంద్రనాథా! యుద్ధమునందుఁ గేవలము సాహసము మాత్రమేచాలదు రణకౌశలమును గావలయును.

ఇంద్ర—మనము దుర్గమునువిడిచి బహిరంగస్థలమున నెదిర్చి పోరాడినచోఁ బరాభూతులమగుదుమని మీరు యోచించుచున్నట్లున్నది.

రాజు—యుద్ధమునుజేసినచోఁ బరాభూతులముకాము కాని, యెంతమంది యుద్ధమును జేయుదురు?

ఇంద్ర—మహారాజా! అట్లయినచో మనమెంతకాలమువఱకు దుర్గమునందీయవస్థలో నుండవలయును?

రాజు—హెచ్చుదినము లుండవలసినపనిలేదు. అటుచూడుము ఒకపాలకివచ్చుచుండుట కనఁబడుటలేదా? దానిలోవచ్చు నాతఁడిప్పుడే యిక్కడికువచ్చి కొలఁది దినములలోపలనే శత్రువినాశన మగుననియు, మనము యుద్ధముచేయకుండఁగనే జయమునుబొందుదు మనియు, మనకుఁ జెప్పును.

ఇంద్ర—మీయుద్ధకౌశలము జగద్విఖ్యాతమైయున్నది. కాని, మీరు భవిష్యత్తునుగూర్చి చెప్పుదురని నాకుఁదెలియదు.

పాలకి సమీపమునకువచ్చెను. దానిలోపలినుండి దివానుజీ సతీశచంద్రుఁ డీవలికిదిగివచ్చెను. ఇంద్రనాథుఁ డాతని జూచి మతియును విశేషముగ నాశ్చర్యమునుబొందెను.

సతీశచంద్రునకును మహారాజగు తోడరుమల్లునకును, జరగిన సంభాషణమునుగూర్చిన సవిస్తరవివరణ మావశ్యకములేదు. తోడ

రుమల్లు సతీశచంద్రుని, దేశమునందలి ముఖ్యులగు జమీందారుల యొద్దకుఁ బంపించియుండెను. సతీశచంద్రుఁడు కార్యదక్షుఁడు వక్త అంతియేకాక బుద్ధిమంతుఁడు అతఁడు జమీందారులయొద్దకుఁబోయి వారల కనేకవిధములఁజెప్పి, అనేక కారణములనుజూపి, యొక్కొక్కని శత్రుపక్షమునుండిత్రిప్పి స్వపక్షమునకు నవలంబించినట్లు చేసికొనివచ్చెను "అక్బరుపాదుసా హిందువులకుఁ బరమబంధుఁడు హిందువులమీఁదవైచిన యన్యాయపుబన్నాలను దీసివైచెను. హిందూశాస్త్రోచనమునే సేయుచుండును హిందూరమణిని బెండ్లిచేసికొనియుండెను. హిందువుల యాచారవ్యవహారములను గొంతవఱకవలంబించెను. వంగదేశమునకు హిందూసేనాపతిని హిందూశాసనకర్తను నియమించియుండెను. విజయలక్ష్మి స్వయముగ నాసేనాపతి ఛాయాస్వరూపిణియై యున్నది. అతఁడు వంగదేశమును రెండుసారులు జయించెను. మరల జయించును. జయించినచో నిద్రోపాఖ్యానము జమీందారులను శిక్షించును. ఇప్పుడు జమీందారులు తోడిరుమల్లునకు సాహాయ్యము చేసినచో నామహాత్మ్యమా వారియుపకారము నెప్పటికిని మఱువఁడు." అని యనేక ప్రలోభములను, భయమును జూపి సతీశచంద్రుఁడనేకులగు జమీందారులను బొగుసాపట్టిమునకు ద్రిప్పికొని వచ్చెను. ఆజమీందారులు శత్రుపక్షమువారికిఁ గావలసిన సామగ్రులను బంపమని యుప్పించుకొనియుండిరి. ఆకారణమున శత్రువులు ఆహారభావముచే నాలుగైదు దినములలోఁ రణమునుండి విముఖులై భాగలపురమునువిడిచి దిక్కులనుబట్టి పోవుదురని చెప్పుటకు సందేహములేదు.

తోడిరుమల్లు సతీశచంద్రుని సన్మానపురస్సరముగా వీడ్కొలిపెను. పిమ్మట నింద్రనాథునిజూచి "ఇంద్రనాథా! నేను చెప్పినది నిజమైనదికాదా!" అనియెను.

ఇంద్ర—మహారాజా! మీరు యుద్ధమునందే ట్లు జేయులో కౌశలమునందును నట్లే యసదృశులు! కాని—

రాజు—కాని, నేమి?

ఇంద్ర—నేనెవ్వరికిని విరోధముగా మాటాడుట కిష్టపడు వాడనుగాను. కాని, సతీశచంద్రుడు చెప్పినదంతయు నిజమనిమీరు నమ్మినట్లు తోచుచున్నది?

రాజు—తరుణసేనాపతి తోడరుమల్లునకు రాజనీతిసమర్థు డన్నాడా యేమి? ఎవ్వరినినమ్మవలయునో, ఎవ్వరిని నమ్మకుండవలయునో నాకంటెనింద్రనాథునకు విశేషముగ దెలియునా యేమి?

ఇంద్ర—మహారాజా! నాయపరాధమును మనసునందుంచుకొనవలదు. కాని, ఆసతీశచంద్రునివిషయమున మీరు దెలిసియున్నదాని కంటె నేను విశేషముగ నెఱింగియున్నవాడను.

రాజు—ఇంద్రనాథుడు తెలిసికొన్నంత నేనును దెలిసికొనియు యున్నాను. ఇంద్రనాథుని మనస్సునం దిప్పుడాతడు చింతించుచున్నది కూడ నేనెఱుంగుదును.

ఇంద్రనాథుడాశ్చర్యముతో మాటాడనేరక రాజు ముఖము వంక జూచుచుండెను. రాజు మొదటివలెనే నవ్వుచు నవ్వుచు "సమరసింహుని వధచేసిన యాతడా సతీశచంద్రుడు. ఇంద్రనాథుడు దానిని గూర్చియే మనసునం జింతించుచున్నాడు" అనియెను.

ఇంద్రనాథుడాశ్చర్యముతో సంజ్ఞాశూన్యునివలె నుండి "మహారాజా! తీర్మింపవలయును. మీరంతర్యాములు" అనియెను.

రాజు—(గంభీర స్వరముతో) ఇంద్రనాథా! భగవంతుడొక్కడే యంతర్యామి కాని, డిల్లీశ్వరుని సేనాని నలువైపులను సమాధానపెట్టకుండ నెట్టికార్యమునందును బ్రవృత్తుడుకాడు. యుద్ధ కార్యమునందే నాతల నెఱసిపోయినది. దైవానుగ్రహమువలన యుద్ధకౌశలము నించుక తెలిసికొనియుంటిని.

ఇంద్రనాథుఁ డించుకసేపు మౌనమును వహించియుండి పిమ్మట "మహారాజా! అట్లయినచో నీవు సమరసింహుఁడు చంపఁబడిన విషయమును దెలిసికొనియే యున్నారా?" అనియెను.

రాజు—(మొదటివలెనే) ఆ విషయమును నేనెఱుంగుదును. యథాకాలమునం దావిచారణమును జేసెదను. నాకుమానుని జంపినచో నేనా నరహంతకుని శిక్షింతును. కాని, సమరసింహునిఁ జంపిన హంతకు నెప్పటికిని శిక్షింపఁజాలను.

నేటిరాత్రి మొదటిజామున సతీశచంద్రుఁడు గంగాతీరమునం దూరక తిరుగుచుండెను. నేడాతఁడు రాజుచే సన్మానముమ బొందియుండెను. అతని హృదయము ముల్లాసముతోఁ బరిపూరితమైయుండెను. మానిని యగునాశ యాతనిచెవిలో సిట్లు చెప్పుచుండెను. "నీవొక్క సారి పాపమునకై దండింపఁబడుదుననని బెదరుచుంటివికాదా? ఆపాపమును జూచినవా రెవ్వరు? దండనమెక్కడ? ఎప్పుడును, దినదినమును నీకు సన్మానము వృద్ధియగుచుండనిమ్ము. పదవి హెచ్చుచుండనిమ్ము" సూర్యాస్తమయమగుటకుఁ బూర్వమునుండియు, కుహకిని యగు నాయాశ యీవిధముగా నాతని జెవిలో నూఁదుచుండెను. ఆ సూర్యదేవుఁడు మరల నుదయించుటకుముందే, ఆ శమాయావిని యనియు, కుహనికిని యనియు, మిథ్యావాదిని యనియు, సతీశచంద్రుఁడు దలిసికొనియెను.

సతీశచంద్రుఁడు వెన్నెలలో నాకస్మికముగా నొక దొంగను జూచెను. చూచుచుండఁగనే యాదొంగ ఖడ్గహస్తుఁడై సతీశచంద్రున కెదురుగఁ బరువెత్తుకొనివచ్చెను. సతీశచంద్రుఁడు పాటిపోవుటకై ప్రయత్నించెను. కాని, యాతని ప్రయత్నము వ్యర్థమయ్యెను. నరహంతకుఁడగు నాచోరుఁడు సతీశచంద్రుని కత్తితోఁ బొడిచెను. సతీశుని సేవకులు పరువెత్తుకొనివచ్చి యాదొంగను కత్తితో నరకి పడవైచిరి.

మృతప్రాయుఁడగు నాచోరుఁడు "సతీశచంద్రా! నీమరణము సన్నిహితమైయున్నది" అనియెను.

సతీ—నరాధమా! దేవుఁడే నన్ను రక్షించెను. నీవుచేసిన గాయమునుండి స్వల్పమాత్రముగ రక్తము వచ్చుచున్నది.

చోరు—నాయాఘాతముచే నీప్రాణము పోవును. నాకత్తికి విషము పూసితిని. ప్రభూ! మీరు నన్నెఱుగరా?

సతీగుఁడానెంటనే తన పురాతనభృత్యుని గుర్తించెను. గుర్తించి "నరాధమా! నీకింతటి ప్రభుభక్తిని నేర్పినవారెవ్వరు?" అనియెను.

భృత్యుఁడతి తీక్ష్ణమగు వికృతస్వరముతో "పాపాత్ముఁడగు శకుని" అనియెను.

సతీశచంద్రుఁడామాట విని క్రోధముచే నధీరుఁడై "నేనునన్నీయిదియాపామరునికృత్యమని తలంచితిని. ప్రపంచమునఁగానాతనివంటి మహాపాపియుండఁబోడు. నరకమునందుఁగూడలేఁడు కాని, నీవు నాకు పురాతనభృత్యుడవై యుండియు నన్నువధించుటకెట్లు సంకల్పించితివి?" అనియెను.

భృత్యు—(క్షీణస్వరముతో—"శ—శ—శకుని యనేక ప్రలోభములను జూపించెను. లోభమునఁబడినవానికి జ్ఞానముండదు. లోభమునకులోఁబడి పాపమునుజేసితిని ప్రాణమును బోఁగొట్టుకొనుచున్నాఁడను.

ఆతని నోటినుండి యింకమాటరాలేదు. ఆతని శరీరమునుండి ప్రాణము లెగిరిపోవునప్పుడు, పెదవులువడకుచుండెను. ఒకనిమిషములోనావడంకుపాటణఁగిపోయెను. కన్నులు రెండునునాకాశమువైపునకుఁ జూచుచుండెను ఆవెన్నెలవెలుఁగున సతీశచంద్రుఁడామృతదేహమును జూచుచు "ఓభృత్యుఁడా! నీకంటెవిశేషజ్ఞానియగువాఁడుగూడ లోభ

మనకులోఁబడి తనజ్ఞానమును భోఁగొట్టుకొనియెను. నీకంటెనతి భయంకరకృత్యమును జేసియున్నాఁడు. నీవలెఁబ్రాణములనువిడుచుటకు సిద్ధముగనున్నాఁడు పరమేశ్వరుఁడు నిన్నుక్షమించుఁగాక! నాపాపమునకు క్షమలేదు.'' అనియెను.

ప్రాతఃకాలమున దివాంజీసతీశచంద్రుఁడు మరణశయ్యపై నున్నాఁడని మహారాజునకుఁ దెలియవచ్చెను. రాజు తత్క్షణమే సతీశుడున్న యింటికిఁబోయెను. ఇంద్రనాథుడుగూడ నాతనివెంటఁబోయెను.

రాజు పోయిచూచుసరికి సతీశచంద్రుఁడు శయ్యపైఁ బరుండియుండెను మట్టును జికిత్సకులు కూర్చుండియుండిరి. కాని యాభయంకరవిషము శరీరమునందంతటను వ్యాపించుటచేత బ్రతికింపమేమియునగపడలేదు. రా జాయద్భుతఘటనమునకు గారణములను దెలిసికొనియెను. పార్శ్వమునందున్న యనుచరులందఱును సంగతులను దెలియఁజేసిరి పిమ్మట సతీశచంద్రుఁడు క్షీణస్వరముతో ''మహారాజా! నేనుపాపాత్ముడను. నన్నుక్షమింపుము.'' అనియెను.

రా నిస్తబ్ధుఁడయ్యెను. సతీశచంద్రుఁడు మరల నిట్లనియెను, ''నేను భీషణదోషమును జేసియుంటిని. నాయపరాధమును క్షమింపుము.'' అనియెను.

అప్పటికిని రాజుమాటాడలేదు. సతీశుఁడు మరలఁ జెప్పదొడఁగెను—''మహారాజా! నేను నరహంతకుఁడను. కాని, సకలాపరాధములకును క్షమాపణమున్నది. నన్నుక్షమింపుము. నేను నరహత్యకాదని, మృత్యుశయ్యయందును క్షమనువేడుచుంటిని దయయుంచి నన్నుక్షమింపుము.''

ఆకాతరస్వరమునువినిరాజికమౌనముగానుండఁజాలక ''సమరసింహునిజంపిన హంతకుని క్షమింతునని నేననుకొనలేదు. కాని, జగదీశ్వరుఁడు సేకుఁదగిన శాస్తిని జేసియున్నాఁడు నేను నిన్నుక్షమిం

చెదను. నీప్రాణవియో గమున కీకడడవుపట్టదు భగవంతుని ధ్యానిం పుము. ఆతడు దయాసాగరుడు మరణకాలమునందు పవిత్రమగు నాతనినామము స్మరించుకొన్నచో నీపాపములు నశింపఁగలవు." అని చెప్పెను.

సతీశచంద్రుఁడు చకితుఁడై మరల రాజునుజూచి "మహారాజా అట్లయినచోమీరు సమరసింహుని మరణకారణమును సవిస్తర ముగ నెఱిఁగియేయుంటిరా ?" అనియెను.

రాజా—ఎఱిఁగియున్నాఁడను.

సతీశచంద్రుఁ డాశ్చర్యనిమగ్నుఁడై నిస్తబ్ధుఁడైపోయెను.

చాలసేపటివఱకు మూరకుండి మరల నాతఁడిట్లు చెప్పఁదొడఁ గెను.

"మహారాజా! నాదొక మనవియున్నది. నేనుపాపాత్ముఁ డనే యగుదును, కాని, యీజన్మమున బాపినై యుండలేదు. ఈజన్మ మునందు నాజీవనము పవిత్రమైయున్నది. ఉన్నతమతినై ఉన్నతా శయే నున్నతప్రవృత్తులను గలిగియుంటిని—లోభమునందు—మహా లోభమునందుఁబడి యవియన్నియును బోయినవి. జీవితము పాప ముచే గలుషితమై పోయినది. ఇప్పుడు ప్రాణములను బోఁగొట్టు కొనుచున్నాఁడను,

సతీశచంద్రుని క్షీణస్వరము మరియును క్షీణించుచుండెను. నోటినుండి మాటవచ్చుట యూఁగిపోయెను. రాజు స్నేహపురస్సర ముగ నాతనిపెదవులపై నాలుగైదుపాలబొట్లను బోసెను. రసశూన్య ములై ముడుచుకొనిపోయిన పెదవులు మరలసిక్తములయ్యెను. సతీ శుఁడు మరల జెప్పఁదొడఁగెను.

"నేను పాపినేయగుదును. కాని నాకంటెఘోరతరపాపమును జేసిన మహాపాపి యింకొకఁడున్నాఁడు. యథార్థముగ సమరసిం

హుని జంపినవాఁడు నాభృత్యుడగుశకుని. ఇప్పుడునన్నుఁ జంపించిన వాఁడు నాతఁడె. మీరాతనిని విచారింపవలయును"

క్రోధముతోఁ దోడగుమల్లుని నేత్రములగ్నిగురియుచుండెను. కాని, యాతఁ డాకోపమునంత, నడంచుకొని మెల్లమెల్లగ "చింత లేదు. జగదీశ్వరుఁడు పాపిని దండించును." అనియెను

మరల నందఱును జాలసేపటివఱకును మౌనమునువహించి యుండిరి. సతీశచంద్రుని యూయూవృత్తుదమ్మట్టుచుండెను చాలసేపైన పిమ్మట నధికతరశ్రీణమగు కాతరస్వరముతో 'బిడ్డ—నాకుఁ బ్రాణమై యున్న నాబిడ్డవిమల—' అని చెప్పుచుఁడుగ మాటనిలిచిపోయెను.

రాజుమరలఁ దనవ్రేళ్ళులతో నాతని పెదవులపై నించుకపాలను జిలుకరించెను. సతీశుఁడుమరలఁ బెదవులను సవరించుకొని యిట్లు చెప్పదొడఁగెను.

'నిర్భాగ్య విమలా! నీకుఁ దల్లిపోయినది. నేఁడునీవు పితృహీన వైతిని' ఈమాట లనుచున్నప్పుడు పార్శ్వమునందున్న గదినుండి, హృదయ విదారకముగరమణీ కంఠస్వరముతో భయలువెడలిన యాక్రందనధ్వని వినవచ్చెను. ఆధ్వనినివినుచున్న సతీశచంద్రునినిష్పంద నేత్రములఁనుండిగూడ నశ్రువు లురులఁజొచ్చెను. వెంటనే విమల వేగముగఁ దండ్రియొద్దకువచ్చెను. ఆయిల్లంతయు జనులచేనిండిపోయి యుండెను. కాని, యట్టిసమయమున నాజ్ఞాన మూరమణికెట్లుండును?

ఇంద్రనాథుఁడు తనకుఁ బూర్వపరిచితయగు రమణి సతీశచం ద్రునికుమార్తయని తెలిసికొని విస్మితుఁడయ్యెను.

విమల తండ్రి నాలింగనముఁజేసికొని యాతనికాళ్ళపైఁబడెను. పవిత్రమగు నాయాలింగనముచే సతీశచంద్రుని హృదయ ముద్వేగ శోకమునుండి ప్రశాంతిసొందినదని తోఁచుచున్నది. ఆతనిముఖమం డలము శాంతభావమును వహించెను. కన్నులుస్థిరనిద్రచే ముద్రి తములయ్యెను.

సిమ్మట విమల తండ్రి మృతదేహమును మరలమరలనాలింగనము చేసికొని యుచ్చస్వరములో నేడువఁదొడఁగెను. నేడు విమల కనువెలుఁగారిపోయెను. నేడునాలుగుదిక్కులయందును గాఢాంధకారము క్రమ్ముకొనియెను, నేఁడామెహృదయము విదీర్ణమయ్యెను నేఁడు జగత్తుశూన్యమైపోయినది.

ఆదృశ్యమునుజూచుచు, రాజు తనచేతులతోఁ గన్నులను మూసికొని యాయింటినుండి వెలుపలకు వెడలిపోయెను. ఇంద్ర నాథుఁడు ఖడ్గముపై నానుకొనియుండి బాలునివలె సంతతాశ్రుధారలను విడుచుచుండెను.

ముప్పదియొకటవ ప్రకరణము

చతుర్వేష్టితదుర్గమునకు మరలవచ్చుట

If after every tempest come such calms,
May the winds blow till they have Wakend death.
Shakespeare.

నేఁడుపూర్ణిమాతిథి. కాని, యాకాశమునుజూచి నేఁడుపూర్ణిమయని చెప్పఁగలవారెవ్వరు? గభీరమగుధూమవర్ణమేఘరాశిచే నాకాశమంతయు నావరింపఁబడియుండెను. లోకమంతయు నంధకారముచే నావరింపఁబడియుండెను. నడుమనడుమ తటిత్కాంతి తళుక్కునవచ్చిపోవుచుండెను. ఆకాంతియాయంధకారమును ముహూర్తమాత్రె ముద్దీప్తముగా జేయుచుండెను. మరల మొదటికంటెను ఘోరతరముగ నాయంధకారము క్రమ్ముకొనుచుండెను. ధారాపాతముగఁ గురియు చున్న వర్షముచే, గ్రామము, మార్గము, ఘట్టము, మొరలుపన్నుపు నాగనాయక పోయ్రపుఁజెప. ఆయిమ్ము

వర్షము వృద్ధియగుచునే యుండెను. గాలినిలచినిలిచి భయంకరముగ శబ్దమును జేయుచు వీచుచుండెను. ఆకసాంతశబ్దముతో గలిసిమేఘ గర్జనములు జగమంతను గంపింప జేయుచుండెను.

అట్టిభయంకరర్భుంఝూమారుతము వీచుచున్నసమయముస, సరళ చతుర్వేష్టితమర్మమునందలి యంధకారమయమగు నుద్యానము లో నొకకుటీరమునందొంటిగనూర్చుండియుండెను. ఆమె యెందుల కట్లుకూర్చుండియున్నది? ఆబాలికహృదయమున భయములేదా? ఆ చీకటిలో—భయావహములగు మేఘగర్జనములలో—నాబాలిక హృదయమున భయములేదా ?

భయములేదు. ఇప్పుడాసరళహృదయమునందు భయమను నదిలేదు. ఇప్పుడాసరళ యెందులకును భయపడుటలేదు సుఖాశయును, జీవితాశయును నిప్పుడు తుదముట్టియున్నవి. ఆశ లేనివారికి భయ మనగానేమి ? సరళ మనోకాశమునుండి క్షణక్షణమును గన్నులమిటు మిల్లుగొలుపుచున్న భయంకరమగు విద్యుత్కాంతిని స్థిరదృష్టితో జూచుచుండెను. భయంకరముగ వినవచ్చుచున్న మేఘగర్జనములను స్థిరచిత్తముతో వినుచుండెను. ఇంద్రనాథుండు వెడలిపోయి నేటి కాఱుమాసములయ్యెను. అతడు సరళను మఱచిపోయెను. సామాన్యు డగు శకుని సరళను మఱియొకనికిచ్చి పెండ్లిచేయుటకు నిశ్చయించు కొని యుండెను.

ఒకసారి మనోమోహాల్భావస్పష్టికివచ్చెను. లోకమాన్యచరి త్రుడగు సమరసింహుని యేకమాత్రపుత్రిక యీవిశాలోద్యానము నందిపుగుచుండెను. తండ్రిభుజములపై గూరుచుండి యొకనారియొక పక్షిని బట్టుకొనుటకు ప్రయత్నించెను. అప్పుడు పక్షి యందకుండ నెగిరిపోయెను. జ్ఞానమెఱుంగని యాబిడ్డ యందుల కేడువఁజొచ్చెను. అప్పుడాయనాయికబాలిక తనజీవితాశలన్నియునాపక్షివలె నొక్క టొక్కటిగ బాటిపోవునని యెఱుంగదు !

పిమ్మట నాఱువత్సరములకాల మాహద్రపురమునందు గడచి పోయెను. అదరిద్రగ్రామమునందు —దరిద్రకుటీరమునందు— ఆయా ఱువత్సరముల కాలమును గడపినవై చినను, కొంచెమైనను సుఖముం డదు. దారిద్ర్యమువం దు దుఃఖముండు [illegible] ముబరమసుఖదాయకమైనపని సరళ [illegible] ప్రాణసఖియగునమల — ఆమెను [illegible] జూడ గలుగునా ? ప్రాతఃకాలమునం బ్రత్యహము నాపొరుగు [illegible] నదినుండి నీరునిదీసి కొనివచ్చుచుండెడిది. సాయంకాలమునం [illegible] యిష్టాలాపములు—సుఖసమయమున దమల స్మరనున్నచో నాసుఖ ముపదిరెట్లుగ గానిపించును. దుఃఖసమయమున దమల ప్రబోధ వాక్యములు దుఃఖశాంతిని జేయుచుండెడివి. [illegible] యిప్పుడెక్కడ నున్నది ? పక్షివలెనే యెగిరిపోయినది !

పిమ్మట వనగ్రామాశ్రమనివాసినియగు నాకమలజ్ఞాపికవచ్చెను ఆమె సరళ ననేకవిధములం బ్రేమించుచుండెడిది. తరువాతనాస్థ్యము నందున్న విమలజ్ఞాపికవచ్చెను. ఆమెకూడ సరళనువిశేషముగనా దరించుచుండెడిది. వారందఱు నిప్పుడెక్కడనున్నారు ? వారును నాపక్షి వలెనే యెగిరిపోయిరాయేమి ?

పిమ్మటనింద్రనాథుఁడు—ఆఱుమాసములనుండి యెవ్వనిచింత యందు సరళహృదయము పరిపూర్ణముగనిండిపోయినదో, ఇప్పటి కాఱుమాసములనుండి, యెవ్వనిపై నాశచేసరళ జీవములతో నిలచియు న్నదో, ఆయింద్రనాథుఁ డిప్పుడెక్కడనున్నాఁడు? బాల్యమున నిచ్చా మతీనదీతీరమునం దెవ్వనిపార్శ్వమునఁగూర్చుండి కథలనువినుచుండె డిదో, కథలనువినుచు తిరిగితిరిగియెవ్వనిముఖమువై పునపుకుఁజూచుచుం డెడిదో, యీవనప్రారంభమున నేప్రేమమయుని నోటినుండివెడలిన మాఁ [illegible] ను మనమునసర్వదా భావించుకొనుచుండెడిదో, భావించుకొని

మరల నెవ్వనిముఖమునుజూచి హృదయమున నుప్పొంగుచుండెడిదో, ఆయింద్రనాథుఁ డెక్కడనున్నాఁడు? రుద్రపురకుటీరపార్శ్వమున వెన్నెలలో నింద్రనాథుఁడు వీడ్కొనిపోయెను. ఆయింద్రనాథుఁడిప్పుడెక్కడనున్నాఁడు? అకటకటా! అతఁడును తెక్కలనువిప్పుకొని యెగిరిపోయియాయనంత సంసారసాగరమున విహరించుచుండెనాయేమి ?

సరళ యీవిధముగా యోచించుకొనుచుజ్ఞానవిహీనయయ్యెను ఆమెతలతిరిగినట్టయ్యెను. కాని కన్నులనుండి నీరు వచ్చుటలేదు. ఆ బాలికహృదయమునందు నాడు కలిగిన యాతన కన్నీటితో నివారణ కాలేదు. జీవితమునందాశయున్నంతవఱకు జీవనము సహనీయమై యుండును. కాని, సరళహృదయమునందున్న యాశలన్నియు నొక్కటొక్కటిగఁ గిరోహితములుకాఁజొచ్చెను. ప్రపంచకమా మెకు శూన్యమైయుండెను. సంసారము తమోమయమైయుండెను. నాట్యశాల యందలి దీపము లొక్కటొక్కటిగ నిర్వాణములై పోవుచుండెను. సరళ మెల్లమెల్లగ నానాట్యశాలను విడిచిపోవలయునను నాశచే నక్కడఁ గూర్చుండియుండెను.

కాని మన సుఖసౌభాగ్యములమధ్య ననేకసమయముల యందు విపత్తు కలుగుచుండును. మఱియు నిరాశమధ్యమున నాశా సంచారము కూడనుండును. సరళ కేదో యొకశబ్దమైనట్లు బోధయయ్యెను. ఆమె కుటీరమునువిడిచి వెలుపలకు వచ్చి చూచెను. కాని. నిబిడముగనున్న యాయంధకారమునందేమియు నగపడలేదు. మఱి యొకనాడైనచో సరళ బెదరియుండును. కాని, నేడా బాలిక హృయమున లవలేశమును భయములేకుండెను.

అసమయమున నుజ్జ్వలముగ నొకమెఱపుమెఱసెను. ఆవెలుతురులోసరళతనయెదుటఁజూచినదేమి? సరళయెదుటఁబడియడుగులదూరములో నొకమనుష్యాకృతి!—దీర్ఘమగునాకృతి! దీర్ఘబాహువులు;

ఉన్నతలలాటముపై యోద్ధునియుష్ణీషము — కటియందుకత్తి! ఆ యాకృతి — ఆవదనమండలము — ఉజ్జ్వలములగు నాకన్నులు, సరళ కపరిచితములైనవికావు! ముహూర్తకాలములోఁ బతనోన్ముఖమై యున్న సరళ కంపితదేహమును సేనాపతియగు నింద్రనాథుఁడు తన హృదయమునఁ జేర్చుకొనియెను!

మఱునాఁటియుదయమున నింద్రనాథుడు తనపడవనుండి కొందఱుసైనికులను బంపించి మహారాజగుతోడరుమల్లుని యాజ్ఞానుసారముగ శకునిని బందీగాబట్టుకొని యిచ్ఛాపురాభిముఖుఁడై వెడలిపోయెను. వెంటనే తోడరుమల్లు స్వయముగ నిచ్ఛాపురమునకు వచ్చునను సమాచారము వెలియవచ్చెను. మహాశ్వేత, సరళ, వినుల మొదలగు వారొకపడవపై బయలుదేరిరి. నాటిసంధ్యాసమయమున కిచ్ఛాపురమునకువచ్చి యింద్రనాథుఁడు తండ్రిపాదములకు నమస్కరించి యాతని విచారమును దూరముచేసెను.

ముప్పదిరెండవ ప్రకరణము

ఇచ్ఛాపురమునకు మరలవచ్చుట

When wild wars deadly blast was blown'
And gentle peace returning'
With many a sweet babe fatherless,
And many a widow mourning,
I left the lines and tented field,
Where long I'd been a lodger.
Turns.

చాలకాలమునకుఁ బిమ్మట నాత్మీయులందఱును బరస్పరమును లిసికొనుటచేఁ గలిగిన యపర్యవాప్తానందమును గూర్చి యెంతని

వర్ణించి వ్రాయఁగలము? నగేంద్రనాథుఁడు బహుకాలమునకుఁ గుమారుని మరలఁ గలిసికొని యపారానందసాగరమున నోలలాడు చుండెను. ఆతఁడు సారెసారెకును గౌఁగిలించుకొనుచుఁ బుత్రునకనే కాశీర్వాదములను జేసెను.

వనగ్రామమునుండి చంద్రశేఖరుఁడు భీమలను వెంటఁబెట్టుకొని యిచ్ఛాపురమునకు వచ్చెను. తనభర్తను వెంటబెట్టుకొని రుద్రపురము నుండి యమలయు వచ్చెను. మహారాజగు తోడరుమల్లు వచ్చునను వార్తను విని ప్రజల కీ[illegible] లన్నిపైపులనుండియు నిచ్ఛాపురమునకుఁ బాఱఁ దొడఁగిరి.

ఇంద్రనాథుఁడు జమీందారుండగు నగేంద్రనాథుని కుమారుఁడని యంతఃకరణపూర్వకముగ నమ్మఁజొచ్చెను. సరళ మొకనాఁ డింద్రనాథునితో నేకాంతముగా "[illegible] నిర్ముఁడగు నొక సాధారణమనుష్యుని కుమారుఁడని యం[illegible] సామాన్యముగ మాటాడుచుంటిని. నీవు [illegible] పెనవేసి [illegible] నీతో మాటలాడు టకు భయపడుచుంటిని. [illegible] మొదటనే తెలిసినచో నీతో మాటలాడకుందునను" అనియెను.

ఇంద్ర—(నగుమొగముతో) అందులకే మొదటి ప్రీతివిశ్వాసములను మఱవవలదు.

సరళ తన మనసున "ఎట్లు మఱవఁగలను?" అని యనుకొనుచు సిగ్గుచేఁ దలవంచుకొని వేగముగ నక్కడనుండి పాఱిపోయెను.

అమల రుద్రపురమునన్నప్పు డింద్రనాథుఁడు సామాన్య కాయస్థుని బిడ్డయని తలంచి యాతనిని వేళాకోళములు చేయు చుండెడిది. ఇప్పుడాతఁడు జమీందారుని కుమారుఁడని తెలిసికొని సిగ్గుపడి మాటాడఁజాలకుండెను, కాని, యింద్రనాథుఁడు స్వల్పమున కూరకొనువాఁడుకాఁడు. ఒకనాఁ డాతఁ డెవ్వరితోడను జెప్పకుండ

నవీనదాసుని యింటిలోనికిఁ బోయెను. ఆతనిఁజూచి యమల ముఖావరణవస్త్రమును ముఖముపై వైచుకొనియెను.

ఇంద్ర—(నవ్వుచు) నిజమే. ఇదియే పూర్వవిశ్వాసముకాదా?

అమల సిగ్గుపడిపోయెను. కాని యామె తన వేళాకోళమును మానలేదు. ఆమె మేలిముసుగునుండియే "మీరు పరుల యిండ్లలోఁ బ్రవేశించి కనఁబడిన స్త్రీలతో మాటాడుచున్నట్లున్నది. నేనీసంగతి సగళతోఁ జెప్పెదను!" అనియెను.

ఇంద్ర—అమలా! నీవు నన్ను, బరునిగా భావించితివి. నేనట్లు తలంచుటలేదు.

అమల యప్రతిభయయ్యెను ఆమెతనయవకుంఠనమునుదీసివైచెను—పిమ్మట 'క్షమింపుము. ఇఁకముందు నీయెదుట నేను సిగ్గుపడఁబోను అనియెను. ఆది మొదలుకొనియామెసిగ్గుపడుటమానివైచెను.

మహాశ్వేత సమరసింహుని మహిషియని దెలిసికొని జనులామెనుజూచి విస్మితులైరి. ఇప్పు డామహాశ్వేత దరిద్రురాలుకాదు. మహారాజగుతోడబుట్టువుని యాజ్ఞాప్రకారము సమరసింహుని సకలాధికారములును నాతని యర్ధాంగిహొందెను.

అందఱి సుఖమునుజూచి విమల తనదుఃఖము నించుకమఱచెను. సగళతోడియామెస్నేహము ప్రగాఢమయ్యెను. సరళ యిప్పుడు జనకుని యతులైశ్వర్యమునకును, జనిందారికిని నుత్తరాధికారిణి! పాపాత్ముడగు నాశకుని యిప్పుడుబంధీయయ్యెను. ఈసమస్తవిషయములను దెలిసికొని విమల తనదుఃఖము నించుక మఱచియుండెను.

చింతాశీలయగు కమల వీరందఱితోడనుండెను. ఆమె నగేంద్రనాథునియింటియందు వసియించుచుండెను. స్వయముగ వంటఁజేసి నగేంద్రనాథునకు భోజనము పెట్టుచుండును, నగేంద్రనాథు డామెను దనబిడ్డవలెఁ బ్రేమించుచుండెను.

ఇచ్ఛాపురమునం దానందప్రవాహము ప్రవహించుచుండెను. మహారాజగు తోడరుమల్లువచ్చునని యనేకోత్సవములు జరగింపఁ బడుచుండెను.

ముప్పది మూడవ ప్రకరణము

జమీందారుని పుత్రుఁడును, కోడలును.

She gazed-she reddend like a rose,
Sine pale like ony lily;
She sank within my arms and cried,
"Art thou my ain dear willie?"
"By him who made you sun and sky,
By whom true love's regarded,
I am the ; and thus may still
True lovers be rewarded"
Burns.

సాయంకాలము కావచ్చుచుండెను. కమల యొంటిగానటునిటు తిరుగుచు నిచ్ఛాపురమునకు సమీపమునందున్న యమునానదీతీరము నకువచ్చెను. ఒక్కతెయే యమునాతీరమునఁ గూర్చుండి ప్రకృతి నిస్తబ్ధభావమునుజూచుచుండెను—నీలాకాశమున నొకటిరెండు శుభ్ర మేఘములు తేలిపోవుచుండెను. శాంతమైయున్న యానదిపై నెన్నియో పడవలు తేలుచుండెను. మహారాజగుతోడరుమల్లుని యాగమనమును జూచుటకై యనేకదేశములనుండి జనులక్కడకు వచ్చుచుండిరి.

కమల సర్వదా చింతాశీల, కాని, నేడు విశేషచింతచేనభిభూతయై నట్లుండెను—ఆనదీతీరమునఁగూర్చుండి శాంతములగు నేత్రములనెత్తి యాకాశమువైపునకుఁ దదేకదృష్టితోఁ జూచుచుండెను.

తారావళీశాంతకాంతి ప్రశాంతములైయున్న యామె నేత్రములమీఁ
దను ముఖమండలమునిమీఁదను ప్రసరించుచుండెను. వేణీబద్ధముగాని
యామె కేశదామము వెన్నుపై వ్రేలాడుచుండెను. ఒకొక్కసారి
ముఖమండలము పింఛుకగప్పి వక్షముపై బడుచుండును—వదనమండ
లము బాహువుపై నానుకొనియుండెను.

కమల దేనినిగూర్చి యోచించుచున్నది?

కమల తనపూర్వకాలవృత్తాంతమును స్మరించుకొనుచుండెను,
తనమగనిమరణవిషయము జ్ఞప్తికివచ్చెను. దేవమూర్తివలెనున్ననిజే
శుని ముఖమండల మామె హృదయమున జాగరీతమగుచుండెను.
భర్తృప్రణయముచే హృదయము ద్రవీలితమయ్యెను. సంధ్యాసమీరణ
ముతో దనస్వామికంఠమునుండి వెడలిన సంగీతశబ్దము వినఁబడుచు
న్నట్లు యామెకుబోధయయ్యెను. సంగీతశబ్దమువలనఁ జకితయై యా
మె యావైపునకుఁ దిరిగిచూచెను. నదిపై దేవాకృతిగల యొకమనుష్య
డొంటిగ నొకనావను ద్రోసికొనివచ్చుచుండెను. ఆతఁడు మిన్నులుము
ట్టుకంఠస్వరముతో సంగీతమును బాడుచుండెను.

కమల మరల మరల నావైపునకుఁ జూడఁదొడఁగెను. ఆమె
హృదయమునం దనేకవిచారములు తలసూపెను. నౌకారోహి మరల
సంగీతమును ప్రారంభించెను. అసంగీతమువలనఁ గమలహృదయము
మరల నుద్రవీలితమయ్యెను. కమల యొకగంటనుండి యాసంగీత
మును వినుచున్నది. యీవనమునందుఁ గమలయీగానమునువినియు
న్నది. ఆగానమొకొక్క ప్రతిపదమునందును మాధురీరస ముప్పొం
గిపొరలిపోవుచుండెను. ప్రత్యక్షరమునందును నామెపూర్వస్మరణము
గ్రథితమైయుండెను. అదేమి! స్వప్నమా? కాకసత్యమేనా? కాక
పూర్వస్మృతిమాత్రమేనా?

ఆకాశమునఁ జంద్రోదయమయ్యెను. అసీలాకాశమును అయు
నంతవృక్షావళిని ఆనదిని దనవెన్నెలచేఁ ప్రకాశింపజేయుచు చంద్రుఁ

డుదయించెను. నౌకలేలుడు దేలుచు నదీతీర సమీపమునకు వచ్చెను. కమలయూచంద్రాలోకమునందు, ఆనౌకారోహి ముఖమండలమును జూడఁదొడఁగెను. పతివ్రతయగునారి ఒతకంఠస్వరమును మఱచిపోదు—పతిదేవమూర్తినిమఱచిపోదు—గాలిచేగొట్టబడినతరు ప్రతమువలె గమల దేహలత ప్రకంపితమయ్యెను. నిమిషములో నామె మూర్ఛితయై నేలపైఁబడిపోయెను.

కొంచెముసేపైన పిమ్మట మూర్ఛతెలిసిచూచెను. ఆమెహృదయేశ్వరుఁడామెను దనహృదయమునఁజేర్చుకొనియుండెను. జాగరూకతతో లలాటమునుపైనీటిని జల్లుచుండెను. స్నేహానుభావములతో నామె యోష్ఠములను ముద్దుపెట్టుకొనుచుండెను. చిరకాలమహతభాగిని యైయున్నయాకమల. యాసౌభాగ్యస్పర్శచే వడకెను. ఆమెమరలఁగన్నులనుమూసికొనియెను. ఆమె తనమనస్సునందే "భగవానుడా! ఇదిస్వప్నమైనచో నీసుఖనిద్ర జాగరితముగాకుండఁజేయుము!" అని ప్రార్థించెను.

ఆవెన్నెలలో, జనశూన్యమైయున్న యానదీతీరమునందునిబిడములగు వృక్షములపార్శ్వమున, నుపేంద్రనాథుఁడు, తెప్పవేయనికన్నులతో బహుకాలమునకు వెనుకఁజూచియున్న యావదనమండలమును మరలమరలఁజూడఁదొడగొను. అదేసుందరలలాటము-అదేనిబిడకృష్ణవర్ణ భ్రూయుగళము—అదేస్నేహప్రపూర్ణనేత్రయుగళము—అదేమధురాధరము—అదేనిబిడకృష్ణకేశదామము—అదే యున్నతహృదయము—అదే సుసౌష్ఠవ బాహుయుగ్మము—ఉపేంద్రనాథుడు మాటిమాటికిని జూచుచుఁ బిచ్చివానివాలెఁ దనహృదయప్రతిమనసేకపర్యంకముమీద్దుబెట్టుకొనియెనుజగత్తునందు భాగ్యవతియగు కమలదేవసదృశుఁడగు తనపతినిబొందినది! పులకితమగుచున్న యామె శరీరము పతియాలింగనమునం దాబద్ధమైయుండెను. పతియోష్ఠమునం దామెయోష్ఠము! పతిహృదయమునం దామెహృదయము!!

చాలసేపైనపిమ్మట నుపేంద్రనాథుఁడు తనహృదయేశ్వరిని లేవఁదీసి "నికుంజవాసినీ! కమలా! నాపడవ మునింగిపోయినపిమ్మట నేను బ్రదికితిని. కాని, నిన్నుఁ బొందగలననునాశ నాకులేదు. గ్రామమునకు వచ్చి నిచారించితిని. గ్రామవాసులు నీవు రోగముచేఁ గాల ధర్మముసొందితివని చెప్పిరి" అనియెను.

కమ—హృదయేశ్వరా! మీమరణవార్తనువిని నేను మంచముపట్టితిని. కాని, చాలకాలమునకుఁ బిమ్మట నారుగ్నతశమించెను. రోగవిముక్తనై నేను వనగ్రామాశ్రమముననుంటిని.

ఉపే—జగదీశ్వరుఁడు మనలనురక్షించినాఁడు. నీవాతనిపవిత్ర నామమును స్మరించుకొనుము. రమ్ము. నిన్ను నీమామగారి యింటికిఁ దీసికొనిపోయెదను.

కమ—మా మామగారి యిల్లెక్కడనున్నది?

ఉపేంద్రనాథుఁడు కమలనుదీసికొని జమీందారగు నరేంద్ర నాథుని యింటికిఁబోయెను. సంగతులన్నియు వివరముగాఁ దెలియు వచ్చినపిమ్మట నాప్రాసాదమునఁగలిగినసంభ్రమోత్సాహములకు మేర లేకుండెను. మేముదానినిగూర్చి వర్ణించుట కసమర్థులమై యుంటిమి జమీందారుని జ్యేష్ఠపుత్రుఁడు బహుకాలమునకుఁబూర్వము మరణించెనని యందఱును నమ్మియుండిరి. ఆజ్యేష్ఠకుమారుఁడిప్పుడు గృహమునకుఁ దిగివచ్చెను. లక్ష్మీనలెనున్న కోడలుగూడవచ్చి గృహమునలంకరించెను ఆవార్త జమీందారునియింటియందును గ్రామమునందును దేశమంతటను వ్యాపించెను, ఇచ్ఛాపురనగరము జయభేరీస్వనములతో నిండిపోయెను. ప్రాసాదములనుండి పర్ణకుటీరములవఱకును, నన్నియుఁ బతాకములచేఁ బరిశోభితములయ్యెను. రేయింబవలు జనుల యానందధ్వనులతో మారుమ్రోగుచుండెను.

వృద్ధుడగు నగేంద్రనాథుడు దనపెద్దకుమారుని మాటిమాటికి నాలింగనముచేసికొనుచు బాష్పబిందువుల గురియింపసాగెను. బిడ్డ వలెనున్న కమల కోడలని తెలిసికొని యత్యంతసంతోషభరితస్వాంతుడై యామెనాశీర్వదించెను.

మాంగల్యములయందును, ఘట్టములయందును, గృహములయందును, కుటీరములయందును, నానందఘోషములును శంఖధ్వనులు వినబడఁజొచ్చెను. పురవాసులు వేంద్రనాథునిపైఁ బుష్పవృష్టినిగురిపించిరి. ప్రభాతమునుండి సంధ్యవఱకును సాయంసమయమునుండి ప్రభాతమువఱకును పురజనులయందును పురగాగీమాములయందును నానంద ప్రవాహము ప్రవహించుచుండెను.

మఱునాఁటియుదయమున సురేంద్రనాథుఁడు పోయి యన్నకు సాష్టాంగనమస్కారములాచరించి యశ్రులోచనుఁడై "అన్నా! నీయజ్ఞాతవాసమునందు, మాంగీరుపట్టణమున నిన్నుగూర్చి యించుక యశ్రద్ధనుజూపియుంటిని. నీవుతీమించుము నాకేమియును దెలియదు. భ్రమ మూలకముగజరిగినది." అనిచెప్పెను.

ఉపే—సురేంద్రనాథా! తీమనువేడవలసిన యావశ్యకత లేదు. ప్రపంచమునందు నీవంటిసోదరుఁడుదుర్లభుఁడు నీసాహసవీరకృత్యములచేతను యుద్ధకౌశలముచేతను గలిగినయశస్సుచే వంగదేశము పరిపూర్ణముగనిండిపోయినది. అంతియె కాక నీదయయుఁ బ్రజావాత్సల్యమును మొదలగు సద్గుణములచే మనదేశమంతయు నిండి యానంద మయమైయున్నది. ధనమును, అధికారమునుగలవాఁడు నీవలె నిష్కపటులై యున్నచో నీభూమియే స్వర్గముగాఁ బరిణమింపఁగలదు.

మూప్పదినాల్గవ ప్రకరణము

విచారణము

Behold where stands
The usurper's cursed head.
Shakespeare

మహారాజగు తోడరుమల్లు నేడిచ్ఛాపురమునకు వచ్చియుండెను. ఇచ్ఛాపురనివాసులందఱును నేడానందోన్మత్తులైయుండిరి.

విస్తీర్ణమగు నొకరంగస్థలమున రాజసభ యమర్పఁబడియెను ఆసభామండపమునకుఁ బైభాగమునసత్య త్తమచంద్రాతపము కట్టఁబడియెను. పట్టువస్త్రముచే నిర్మింపఁబడిన యాచంద్రాతపసువర్ణ పట్టికలచే నలంకృతమై కన్నులమిఱుమిట్లుగొలుపుచుండెను. ఆచంద్రాతపమునుండి సుందరసుగంధపుష్పమాలికలు నేలనంటునట్లుగఁ దూగాడుచుండెను. తెలుపు, నలుపు, ఎఱుపు, పచ్చన మొదలగువివిధవర్ణపుష్పములచే నావితానము మఱియు నధికముగ శోభిల్లుచుండెను. నేలపై నొకముదుగుకంబళము పఱపఁబడియెను. దానిపై పారశీకదేశపురత్న కంబళము పఱపఁబడియెను. దానిమీఁద సుందరపుష్పములును, సుందర లతలును, విచిత్రపత్రములును చిత్రింపఁబడియుండెను. అవియతి మనోహరముగఁ గనఁబడు నారత్నకంబళముపైఁ గాలుం చుటకు సంకోచమును బుట్టించుచుండెను. సభామధ్య ప్రదేశమునదంతనుచేతను, వెండిచేతను నిర్మింపఁబఱి సువర్ణముచే నలంకరింపఁబడిన సింహాసనమొప్పుచుండెను. దానిచుట్టును యోధులును, జమీందారులును జేరియుండిరి. మధ్యమధ్య స్తూపాకారముగ సుందరపుష్పములు సజ్జితములైయుండెను. నాలుగువైపులను భృత్యులు బహుమూల్య వస్త్రములచే శోభితులై చామరవ్యంజనములను వీచుచుం

డిరి. యోద్ధులును జమీందారులును, సువర్ణఖచితములగు నమూల్య వస్త్రములచేతను, రత్నఖచితాభరణములచేతను నలంకృతులై యుండిరి.

సభమూఁడువైపుల నశ్వారోహకులు ఖడ్గహస్తులై ప్రస్తర ప్రతిమలవలె నిలుచుండియుండిరి. వారికివెనుక నసేకవిధములుగ నలంకరింపఁబడిన యేనుఁగులు వరుసలుతీరియుండెను. ఈవిధముగ సభ మూఁడు వైపులును సైన్యసామంతులచే నావరింపఁబడియుండెను. ఎనుట రాజు వచ్చుటకొఱ కొకప్రశస్తమార్గ మేర్పఱుపఁబడియుండెను. ఆమార్గ మెఱ్ఱనివర్ణముగల మొకమలుచేఁ గప్పబడియుండెను. ఆమార్గమునకుభయపార్శ్వముల యందును వెనుకటివలెనే సైన్యములు నిలిచియుండెను. సమీపమునఁ బతాకహస్తులై సైనికులు వరుసగ నిలిచియుండిరి. వారికివెనుకవైపున నాశ్వికులు కృపాణపాణులై నిలిచియుండిరి. తరుణారుణకిరణములయందు, నిష్కోపితములగు వారిఖడ్గములు ఝళఝళ మెఱయుచుండెను. ఆ ప్రభాతకాలమునందుఁ జల్లనిగాలిలో నెత్తబడియున్న పతాకములన్నియును బటపటశబ్దమును జేయుచు నెగురుచుండెను. లెక్కలేని యుద్ధక్షేత్రముల యందెగరుచున్న పతాకములన్నియు నేడాయిచ్ఛాపురమున వరుసగ నెగరుచుండుటను జూచి పురవాసులందఱును నానందరసనిమగ్నులై యుండిరి. యోద్ధులహృదయములు సాహసోత్సాహములచే నిండిపోయియుండెను.

భాగుగ సూర్యోదయమైనపిమ్మట మహారాజగుతోడరుమల్లుసభకు విజయమునుజేయుటను జూచి సభాసదులందఱును నేకకంఠముగ 'మహారాజునకుజయమగుగాక!' అని జయజయశబ్దములను జేయసాగిరి. వారావిధముగ జయఘోషణములను జేసిని స్తబ్ధులైనపిమ్మట సైనికులు క్రమముగ నుచ్చస్వరముతో నాజయస్తుతిని మరల నుచ్చ

రించిరి. ఆజయజయనాదము లాచుట్టుపట్టలనున్న గ్రామములకన్నిటి కిని వినవచ్చుచుండెను. దిగంతవ్యాపియగు నామేఘగర్జనము గిరగహ్వ రములలో మాటిమాటికిని ప్రతిధ్వనించినట్లు వినవచ్చెను.

రాజు మెల్లమెల్లగ సభకువచ్చుచుండెను. ఆతనికి వలకేల నగేంద్రనాథుడును, ఉపేంద్రనాథుడును, వచ్చుచుండిరి. మరియొక వైపున సురేంద్రనాథు డుండెను. వారిప్రక్క నించుకదూరమున సంపన్నులగు జమీందారులును, సైనికవీరులును, మన్ననలఁజూపుచు వెంబడించి వచ్చుచుండిరి. మహారాజువచ్చి సింహాసనముపైఁ గూరు చుండెను—

తోడనే యొక్కసారిగ జయభేరీశబ్దములు ప్రేమోగనారంభిం చెను. దిగంతవ్యాప్తమై, సుశ్రావ్యమైయున్న యాగంభీరరణనిస్వా నము గ్రామగ్రామమునకును వినవచ్చుచు నిర్మలమగు నాప్రాతఃకాలా కాశమునఁ జేరిపోయెను. ఆశబ్దమునువినుటచే సైనికులకు రణో త్సాహము జృంభికివచ్చెను. ఒక్కమారుగ వేనవేలకత్తులు ఝణఝణశబ్ద ములతో నొఱనుండి వెలువడి రవికిరణములయందుఁ దళతళలాడ జొచ్చెను.

వాద్యఘోషము నిలిచినవెనుక నసేకవిధదర్శనములు క్రమ ముగఁ బ్రదర్శింపఁబడును. నేడుడిల్లీశ్వరుని సేనాపతియగు నాతని ప్రతినిధి వంగదేశమును జయించియిచ్చాపురమునకు వచ్చియున్నాడు! నేడు హిందూసేనాపతి వంగదేశమును బరిపాలించుటకు వచ్చి యున్నాడు! అందువలన వంగదేశమునం దెక్కడెక్కడ నేయేవిచిత్ర ములున్నవో వానినన్నిటిని మహారాజు సమ్ముఖమునఁ జూపుట కనే కులు వచ్చియుండిరి. దూరదేశమునుండి ఖ్యాతిసంపన్నులగు వాద్యకు లును, గాయకులునువచ్చి తమతమవిద్యలయందు నిపుణతనుజూసి, రాజును సభాసదులను సంతోషపెట్టిరి. పాటకురాండ్రువచ్చి తను

రాజు—వేగముగ విన్నవించుకొనుము—నీకిక విశేషముగ నాయువు లేదు.

శకు—(గంభీరముగ) నా యపరాధము సిద్ధమైనదని తెలిసినది, నేను బ్రాహ్మణుడను. బ్రాహ్మణుడవధ్యుడు! మీరు హిందూధర్మమునందు బరిపక్వులు. హిందూ శాస్త్రములందు విశారదులు. అందుచేతశాస్త్రానుసారముగ బ్రాహ్మణుడవధ్యుడని నేను నిర్భయుడనగు బందీని నేనెటులుచూచినను గాకుండునును శత్రువులే. అందువలన గాపట్యముగ మాటాడి నన్నుద్ధరించువారెవ్వరును లేరు. మీరాయిష్టమువచ్చినచో నన్నప్పుడే వధించగలరు. అట్లు వధ చేయుచినచో శాస్త్రమునకు విరుద్ధమైన కార్యము చేసినవారగుదురు. ఇప్పటికి బాలుడనని చిన్నచూపులు చూడకుము. ధర్మములను బ్రాహ్మణులు ధర్మమునకు విరోధియవకుండ రక్షించుటకుగనున్నను, వారాయనకు బ్రాహ్మణవధ చేసినవారెవ్వరును లేరని తోచుచున్నది. హిందూ ధర్మావలంబులును, బరమధార్మికులును, మహారాజులనగ మీరాప్తులేశ్వరానుగ్రహమున వంగదేశమునకు శాసనకర్తలు. నిష్కారణముగ బ్రాహ్మణవధచేయుట యెంతశాసనముల నతిక్రమించుటగావలయును? మహారాజా! ఇప్పుడు చేయబోవు బ్రహ్మకార్యముచే భవిష్యత్కాలము నాయుశేషమున్నదాయెనాను మనును. నేను నిరాయుధుడను బందీను. నన్ను వధించుటకొకడుమున్ముందు బ్రతుకును. ఇట్లు, మహారాజుతోడిదుమల్లుసి నిమ్మళింకయశ్రీకాశి మధ్యమున నీకార్యము కళింకి స్వరూపముగ నిలిచిపోవును. మహారాజుతోడిదుమల్లుసి పరాభ్రజీవితచరిత్రమునందు దురపిసియ్యమైన యీకళింకము శతశతాబ్దములకైనను విలీనముకాజాలదు. సమస్తభారతవర్షమునందును, ఈకళింకము ప్రసిద్ధిపొందుచుండును. ఇట్లనికుడు పలుకుచుండగ, సర్వులు నిశ్చేష్టులై

ను. ముసుములును, నాకళంకమును స్మరించుకొనుచుందురు. సహస్ర వర్షములకైనను బడిబాలురు హిందూస్థానపూర్వచరిత్రమునందు, మహారాజుతోడనుండిన వగదేశమునకువచ్చిన పిమ్మట మొట్ట మొదట బ్రహ్మహత్యను జేసినని చమపుకొనకమానరు. సహస్ర వత్సరములైనను, మహారాజుతోడనుండిన పిమ్మటనే కాలమున, సు తెరుబూరివ్వపు ముసల్మానులుకూడ జేయని బ్రహ్మహత్యను, తోడ రుమల్లువంగదేశమునకు వచ్చినపిమ్మట ప్రథమకార్యముగా జేసినవి వృత్తాంతములు చెప్పుకొందురు. మహారాజా! నాకు బ్రాహ్మణిడినమును విధించిన నధికారము మీకున్నది. కాని, దేశదేశాంతరములందున, యుగయుగాంతరములందును మీకళంకమపకీర్తిముగాక నిలిచిపోవును. బ్రహ్మహత్యాపాపమగు మహాపాపమునందు దిగంత వ్యాప్తయగు మీయశస్సు నాశమలిన మై పోవును.

అతండీవిధముగా నప్పి యూరకుండెను. అనుచరులందరు చిత్తశీలుడై తలనువంచి రహియైను. అధివారనిలయమంతయు నిండి నిస్తబ్ధమై యుండెను.

అప్పుడు నాటీకుడు లేచినిలచి "మహారాజా! మీరు బ్రహ్మాధిపత్యధర్మమును మానిన నాను. మీయశోగన ధర్మమును నుపవసించను. దోషియగు నాతలకే దినదినమును జేసి తీరవలయును" అనియెను.

అందరులకు ప్రాణభీతి పట్టుకొనెను.

అరేబ్రహ్మణుడా! నీవు—నీ స్త్రీపుత్రసమేతుడవు నశించెదవు, మా యందు నామము లడ్డుకొనును, దేవరవిని శరణ్యమేమున్నది? వారి విచారణమును జేయవలయును. దోషినిదండింపవలయును. దివాను సతీశ చంద్రుడు తన మరణకాలమునందివమరణమునుగూర్చి విచారింప వలయునని మిమ్ములను వేడికొని యున్నాడను.

రాజు ప్రత్యుత్తరము నీయలేదు.

సభాసదులు—మహారాజా! మీరు శిష్టులను బరిపాలింపవలయును. మీరే దండింపకున్నచో నామరూపాపని దండించువారెవ్వరు?

రాజు మాటాడలేదు.

అంతలో సభకించుక దూరమునందు గుదరగొళనుగుచుండుట వినవచ్చెను. దీర్ఘకాయయు, మలినవస్త్రయు, కృష్ణాంగియునగు నొక యబల సభయున్నకుఁ బరువెత్తుకొనివచ్చెను. ఆమె చీకాకుర మును జేయుచు నేలపై బడిపోయెను—ఆమెపిచ్చిదియగు నావిశ్వేశ్వరియే.

శకునికిని సభలలోని పెద్దలకును మతిపోయినట్లుండెను. కాసే, యూపచ్చి యాసని చూచినంతోడనే యాకస్మికముగ నాతఁడు పడుక నారంభించెను. అప్పచ్చిలేచి నిలుచుండియున్న చెప్పనొడగెను—మహారాజా! నన్ను రక్షింపవలయును! ఆపాపాత్ముఁడు నాతల్లిని చంపియున్నాడు. నేనాపిచ్చమును నాకన్నఅ చూచియుంటిని. నాతల్లి నికటముఖమిప్పుడాతఁడు నాకన్నులకుఁ గట్టినట్లున్నది. దాసిసిగూర్చి విచారణము చేయవలయునని వేఁడుకొనుచున్నదానను.

ఈమాటలనువిని సభవారందఱును నిశ్చేష్టులైపోయిరి. ప్రశ్నించుటకుఁ దగిన వాడుప్పటికి లేఁడు. నిజము చేయనియుయుక్తమార్గము గతులులేనట్లు తోఁచెను.

పిచ్చిది గొల్లజాతియువతి. ఆమెతల్లి యీగ్రామమునందున్న స్త్రీలలోఁ మిగులసౌందర్యవతిగా నుండెడిది. సౌందర్యవతియగు చాగొల్లవితంతునుజూచి యొకబ్రాహ్మణుఁడు మోహితుఁడయ్యెను. ఆతని కామాంధస్త్రీయందు శకునిపుట్టెను.

శకునితండ్రి జీవించియున్నంతవఱకు నాతఁడాగోపవనితను బహిరంగముగ స్వీకరించుటకు గలిగినసంకోచమువలన నిశ్చేష్టుఁడై కనబడకపోయి,

చుచుండెడివాఁడు. ఆబ్రాహ్మణుఁడు చనిపోయినపిమ్మట స్వల్పముగ సొన్న యాతని యూస్తిని శకునియే దీసికొనియెను శకునిసహదేవుని జారబుడని పిలుచుచుండుదురు. అంచువలన శకుని చిన్నతనముసుండే మనమున విచారపరంపరలు పరిభ్రమించెను. రెండుకారులు వృద్ధవర్తకులు మాత్రమే దరిద్రజనులని నిదానించుకొని పోనిచ్చుచుండిరి. ఈమె స్వల్పకాలములోనే యుగాంగీకృతశ్రేణిమువలనను, మనోన్యాయవలనను, బాగుగ్రహ్యయయ్యెను. ఆ గ్రామము వలసినవే కొంపు చనిపోయెను. పిమ్మట విశ్వేశ్వరి పలాయనస్థయై తల్లిస్మరణముఖముచే బిచ్చిదియయ్యెను. పరుని యూను హాపాతకమును జేసి నగరశ్రమని యుండుకివచ్చి, తాను బ్రాహ్మణుఁడ నని చెప్పుకొనియెను.

విశ్వేశ్వరి ప్రాణభయనివారణలను నెపమ్మాకిని గన బడకుండ మూరూ రం దిరుగుచుండెను పిమ్మట మహాశ్వేత. పరిణయము, వసుగ్రామ మును జేరి స్థిరనివిధ్రోబడి చనిపోవ్వేటి పిమ్మటనాటి వృత్తాంతములు జేయబడినదినమున నే విశ్వేశ్వరియు బంధనాగారమునుండి చేర్పబడి యెను—శకుని, తనజన్మకళంకసమాచారము భయపడినను భయమున విశ్వేశ్వరిని బందీగాబట్టుకొని యుండుటను గుంచను—

ఇప్పుడు శకుని ఆ రాత్రిన పిమ్మట విశ్వేశ్వరిని అనుసరించి నిమ్ము దలయ్యెవచ్చెను. కాని, చేయుచు నున్నప్పుడాయెకు జాలు నిస్తమాలను గలిగించుటచే రాత్రి యుప్పుడు శేలాన్వశిస్తరై యగాధమై యుండెను. అయినను, అమె వచ్చినదు తెయుయెవిలి, గర్భయు నిశ్శబ్దమును బ్రగాఢముగాస్థాలై గర్జింపసారంభించెను.

శకుని తనకిక్కడ బ్రాణాణము లేదని నిశ్చయించుకొనియెను. సిగ్రహ్మాధిపతియును, బ్రహ్మస్వాపహరియునగు నాయకుని నిర్భయముగిదినము ద్రోహపాయమునాలోచించుకొనియెను. అతడు తనబ్రహ్మయ మహాపాతకమును దాచుకొనిన చిన్నిపెట్టెను మెల్లగదీసికొని యాసభాసమూలసమీపమునకు దినవత్తు

మునఁబొడిచికొనియెను! నరకఁపడిన తరుపువలె గాత్రమిమ్మత దేహము నేలపైఁ బడిపోయెను!!

ముప్పదియైదవ ప్రకరణము

అంగుళీయప్రతిదానము.

Why let the sticken deer go weep,
The hart ungalled play,
While some must watch, while some must sleep,
Thus runs the world away.

Shakespeare.

కొన్నిదినములకైనసిమ్మట మహారాజగు తోడరుమల్లు డిచ్చాపురమునుండి తిరిగివెడలిపోయెను. సుచేంద్రనాయుఁడు జమీందారీభారమును పుష్పలకప్పఁజెప్పవలయునని నిష్టములవాఁడయ్యెను. తండ్రియాజ్ఞానుసారముగ సుచేంద్రనాయుఁడు, ఇచ్చాపురపు జమీందారీభారమును వహించెను. సుచేంద్రనాయుఁడు చతుర్వేష్టితదుపు జమీందారీభారమును వహించెను.

సుచేంద్రనాయుఁడు సరళను పెండ్లిచేసికొనియెను. ఆతఁడు మొదటివలెనే ప్రజావాత్సల్యముకలవాఁడై మొదటివలెనె దయాపరవశుఁడైయుండెను. అప్పుడప్పుడు మారువేషములతో గ్రామగ్రామమున కునుఁబోయి ప్రజలస్థితిగతులను దెలిసికొనుచుండును. సాధ్యమైనంతవఱకు వారిస్థితులు బాగుపడు ప్రయత్నములను జేయుచుఁ గును.

సురేంద్రనాథుడు తన మొదటిచెలికాడగు నవీనదాసుని తన కుమంత్రిగానియమించుకొనియెను. రుద్రపురమునందు పిచ్చిచిన్నెశ్వరి యమలచేతినిజూచి చెప్పినమాట యథార్థమయ్యెను. అమలయిప్పుడు దివానుని గృహిణి—అమల సరిళను మునుపటివలెనే సోదరిగా ప్రేమించుచుండెను. ఆమె ప్రాణపతి చెలికాడగు సింద్రనాథునితో మునుపటివలెనే [illegible] హాస్యకరసంభాషణలు సాగుచుండెను.

ఈ గ్రంథము నింతటితోడనే ముగింపవలయునని మేమిష్టపడుచున్నాము. కాని ప్రపంచకమునందలి యదృష్టమునందును సుఖమే యుండదుగదా. కొందఱికి చిరదృష్టమునందు సుఖముండును. కొందఱికి సుఖము లేదు. ఒకనికొకడు సుఖవచనములను చెప్పుకొండి దీనిని ముగింపజాలము

శత్రుశూన్యమువే మహాశ్వేతకు జీవనగ్రంథిస్వరూపమై యున్నదని పాఠకమహాశయు లెఱిగి యుందురు. ఆమె వృద్ధాప్యం దాటు వత్సరముల కాలము సుఖసముద్రమునందే మునిగియున్నది. అదియో యామె వదనముయొక్క ప్రబోధస్వరూపమై, జీవనమును కవలం బనస్వరూపమై యుండెను. స్పష్టమే నిశ్చయించెను. జీవనగ్రంథ శిల మయ్యెను. సరిళకు బెండ్లియైనప్పుడు గొన్నదినములలో నే పెట్టి నంజయును లేకుండ నెన్నో వ్యధయి నను భరింపకుండ మహాశ్వేత మృత్యుముఖమునం బడిపోయెను.

ఇక నామె—నిమల యున్నతచరిత్ర నయాపగాయ రూపలావణ్యసంపన్న. అట్టినిమలకేమైనది? నిమలసెంద్రి మరణించిన దినమునసే యామె హృదయము శూన్యమైపోయెను. నాడు మొదలు కొని నిమలపక్షమునందలి యీ హసంసారమే ధ్వాంతమయమై పోయెను. నాడుమొదలుకొని నిమల కెట్టి సుఖమును లేదు. ఎట్టికోరికయును లేదు. ఎట్టి సుఖాభిలాషయును లేదు. ఎట్టి సుఖభయమును లేదు.

మానవజాతి యేమూలమూజాలమున జడితమై జగన్నందలి సుఖదుఃఖముల ననుభవించునో వినుల కామూమూజాలము విచ్ఛిన్నమై పోయెను.

విమల తన ప్రియసఖియగు సరళకుఁ బెండ్లియైనపిమ్మట వన గ్రామమునందలి మహేశ్వరమందిరమునకు వెడలిపోయెను. సురేంద్ర మాస్టరు గారామెను చనుదేంచిన తరువాత కొన్నిమాసములు యుండనలయు నని యెంతయో బ్రతిమాలుకొనియెను. సరళ తన ప్రియసఖి కోరికలను బట్టుకొని, యనేకవిధముల వేడికొనియెను. కాని విమల తెచ్చి పెట్టికొనిన నగవుతో "జగన్నాటకమున నాలీలలు సాంగములైనవి. నీవు నాజోలికి రాక దయయుంచి విడిచిపెట్టుము" అనియెను. చేయు నదిలేక సురేంద్రబాబును సరళయును విమలకు సెలవొసంగి పంపించిరి.

విమల వనగ్రామమునందలి మహేశ్వరమందిరమునకు వెడలి పోయెను. ఆమె కావిచీరలను ధరియించెను. కంఠమున రుద్రాక్ష మాలలను ధరియించెను. రేయింబవలు మహేశ్వర సంస్తుతిని జేయు చుండును. మఱియును నాగ్రామమునందున్న దరిద్రజనులకు సాధ్యమైనంతవఱకుఁ దగిన సాహాయ్యమును జేయుచుఁ బుణ్యమయజీవనము నందుఁ గాలమును గడపుచుండెను.

చంద్రశేఖరుఁడు పుణ్యవతియగు నాయోనిని "తల్లీ!" యని పిలుచుచుండును. ఆశ్రమమునందున్న వారందఱును, ఆమెదయ, వాత్సల్యము, పరోపకారపారీణతలు మొదలగుమహోన్నతగుణములనుజూచి యామెనుభక్తిచేఁ బూజింపసాగిరి. ఆశ్రమవాసినియగు నావిమల పుణ్యజీవనము పవిత్రమగు నాసుఖమున దుఃఖాహంత్రియైయుండెను.

ఈవిధముగాఁ గొన్ననూసములు జరగిపోయెను. పిమ్మటసరళ యొకనాఁడు విమలనుజూచుటకై మహేశ్వరమందిరమునకు వచ్చెను. గురుఁడగు చంద్రశేఖరుని చరణములకు నమస్కరించెను.

సరళ, యోగినివేషధారిణియై యున్నవిమల చేతులను బట్టు కొని యశ్రువులను వర్షింపనారంభించెను. కొంతసేపైన పిమ్మట నామె కన్నులను దుడిచికొని 'అక్కా! నీవు నాపక్షమున్నందును, నాకష్టకాలమునందును, నన్ను సోదరభావముతో ప్రేమించియుంటివి. నేనిప్పుడు నీకించుక సేవను జేయగలనా?' అనియెను.

శాంతనయసయు, శాంతివదనయు నగువిమల హాసవదనయై యిట్లు ప్రత్యుత్తర మొసంగను.

''సరళా! నీవు స్నేహమయివి. నిస్పృహయోగినివి. కాని, నాకిప్పుడు వేనితోడ బనియున్నది?—నీవు చెప్పుము! ఈశాంతాశ్రమముకంటె బ్రపంచమున విశేషసుఖకరస్థానమింకి నెక్కడ నున్నది? పతియగు చంద్రశేఖరునికంటె విశేషస్నేహపాత్రులగు స్వజనులెక్కడనున్నారకుమార? కుశలసమయమున నన్ను జీవితసమయము నందును, స్వయముగ మహేశ్వరుడు జేసిన్న సమాధానపెట్టు చుండును. అతనినియమమునకు నడచుకొన్నచో నేనీజగత్తున క్లేశమునుబొందను'' విశేషించి శాంతినే పొందుచుందును.'

అప్రాణసఖులకిరువురకును జరిగెడున్న సంభాషణములో నాపగలంతియైను దగిపోయెను. ఆశ్రమమున సరళమొదట నెక్కడకుం బోయి చూడవలయునని యుప్పపడుచుండెనో యింతయాచోటులన్ని యును ప్రియసఖియగు విమలతోడ నరసివచ్చెను.

సంధ్యాసమయమునకు సరళ విమలను వెంటబెట్టుకొని వల్లకినెక్కను. విమల ప్రియసఖితోడ బల్లకివద్దకునువచ్చి ''సరళా!'' నీవిప్పుడు రాజమహిషివి, దరిద్రులగు నాశ్రమవాసులను నీకిప్పుడు ప్రేమయందురా?'' అనియెను?

సరళ—అక్కా? నిన్నెప్పటికిని నేను మఱువగలనా?

విమ—నిశరీరమే స్నేహమయమైనది. నీవు నన్నెన్నటికిని మఱువజాలవని యెఱుంగుదును. అయినను, నాస్మరణచిహ్నమొకటి నీయొద్ది నుండనిమ్ము. లవంగలతపుష్పమిడిపలదు.

ఇట్లుచెప్పిన విమల తనకంఠసూత్రమునుండి యొకస్వర్ణాంగళీయకమును విప్పితీసి దానిని సరళ చేలునంచుంచెను. సరళ యాశ్చర్యపడి "అక్కా! ఇదియేమి? ఇదిస్వర్ణాంగుళీయకము! నేను దీనిని దీసికొనను. పితండ్రి యాస్థియందు నీకుమిగిలియున్న యీయొకటి రెండువస్తువులను నేనుదీసికొందునా? అవి నిన్నొప్పి నేయుండదగినవి" అనియెను—

విమ—(నవ్వి) సరళా! అయోగ్యము నాపైతృకసంపత్తి కాదు. దానిని ధరించుటకు నాకధికారము లేదు. నివందులకధికారి జీవి. ఆజీవియును నీవుదానిని ధరింపుము. జగదీశ్వరుండు నీకు సుఖము నొసంగును.

సుధాన్యాచార్యులు విమల మాట్లు విన్నని మాటలకు భీతిల్లి వెడలిపోయెను—

సంపూర్ణము